అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 04-04-2025

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 సంచిక : 93 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50



హెచ్‌సీయూ భూముల్లో పనులు ఆపండి

తదుపరి ఆదేశాలిచ్చే వరకు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టొద్దు

నెలరోజుల్లో నిపుణుల కమిటీ వేసి, ఆరు నెలల్లో నివేదిక ఇవ్వాలి

ఆదేశాలు పాటించకపోతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిదే బాధ్యత

ఈనెల 16లోపు ఆ ప్రాంతాన్ని సందర్శించి అఫిడవిట్ దాఖలు చేయాలి : స్పష్టం చేసిన సుప్రీంకోర్టు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల్లో జరుగుతున్న పనులను ఆపివేయాలని సర్వోన్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు, మరే విధమైన కార్యకలాపాలు చేపట్టకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై నెల రోజుల్లో నిపుణుల కమిటీ వేసి, ఆరు నెలల్లో రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేసింది. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని పరిశీలించి ఈనెల 16లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తమ ఆదేశాలను పాటించకపోతే, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై దాఖలైన సుమోటో రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. తొలిత ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని న్యాయవాదులు కోరారు. ఈ అభ్యర్థను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం మధ్యాహ్నం 3.45 గంటలకు విచారణ చేపడతామని స్పష్టం చేసింది. అలాగే మధ్యాహ్నం 3.30 గంటలలోగా కంచ గచ్చిబౌలి స్థలాన్ని సందర్శించి మధ్యంతర నివేదిక ఇవ్వాలని ...13లో

సుప్రీం తీర్పును స్వాగతించిన సీపీఐ(ఎం)

హెచ్‌సీయూ భూములను కార్పొరేట్లకు అప్పగించొద్దు : రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ 6లో..

హెచ్‌సీయూలో హైకోర్టు రిజిస్ట్రార్ పర్యటన

ఆయన రాకతో బారికేడ్లు తొలగింపు

జేసీబీల పని నిలుపుదల

రిజిస్ట్రార్ వెళ్లిపోయాక యథాస్థితి

పోలీసుల వలయంలో విశ్వవిద్యాలయం 6లో..

సుప్రీం ఆదేశాలు పాటిస్తాం

డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు 6లో..

రేవంత్ సర్కార్‌కు చెంపపెట్టు

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు 6లో..

దేశానికి బీజేపీ ముప్పు

సమాఖ్య వ్యవస్థను కాపాడుకుందాం



రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికతత్వ పరిరక్షణకు పిడికిలి బిగిద్దాం

'ఫెడరలిజం-ప్రిన్సిపుల్ ఆఫ్ ఇండియా' సదస్సులో కేరళ, తమిళనాడు సీఎంలు పినరయి విజయన్, ఎమ్‌కే స్టాలిన్ పిలుపు

లౌకిక శక్తులు ముందుకు రావాలి : సీపీఐ(ఎం)నేత ప్రకాశ్‌కరత్

మదురై నుంచి బి.వి.యన్.పద్మరాజు

కేంద్ర ప్రభుత్వం చెబుతున్న నియోజకవర్గాల పునర్విభజన(డీ లిమిటేషన్)తో దేశంలోని రాష్ట్రాల మధ్య సమతుల్యత దెబ్బతింటుందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు సీఎం ఎమ్‌కే స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ విధానాలతో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకికత్వానికి ముప్పు పొంచి ఉందని వారు హెచ్చరించారు. వాటి పరిరక్షణకు పిడికిలి బిగించాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశంలోని సెక్యులర్ శక్తులు, లౌకిక పార్టీలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ (ఎం) 24వ అఖిల భారత మహాసభల్లో భాగంగా గురువారం తమిళనాడులోని మదురైలోగల రాజా ముత్తయ్య హాల్‌లో 'ఫెడరలిజం, ప్రిన్సిపుల్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కె.బాలకృష్ణన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు సీఎం ఎమ్‌కే స్టాలిన్ ముఖ్య వక్తలుగా ప్రసంగించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సమన్వయ కర్త ప్రకాశ్‌కరత్ కీలకోపన్యాసం చేశారు. కర్నాటక ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎమ్‌సీ సుధాకర్ కూడా పాల్గొని ప్రసంగించారు. తొలుత ప్రకాశ్‌కరత్ మాట్లాడుతూ... కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను ఏ విధంగా హరిస్తుందనే విషయాన్ని కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు ప్రత్యక్షంగా చవి చూశాయని తెలిపారు. బ్రిటీష్ పాలనలో వైస్రాయ్‌ల మాదిరిగా గవర్నర్ల వ్యవస్థను అడ్డు పెట్టుకుని కేంద్రం... రాష్ట్ర ప్రభుత్వాలను ఏ విధంగా ఇబ్బంది పెడుతుందో అందరికీ తెలుసునని అన్నారు. మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ పదకొండేండ్ల కాలంలో సహకార సమాఖ్య వ్యవస్థపై ఒక పద్ధతి ప్రకారం దాడి జరుగుతోందని వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు, అందుకు సంబంధించి రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలను మోడీ సర్కార్ యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని విమర్శించారు. తద్వారా ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వాలను ఆర్థికంగా, రాజకీయంగా అస్థిరపరిచేందుకు కుట్రలు పన్నుతున్నారని హెచ్చరించారు. భారతదేశం అనేది రాష్ట్రాలతో కూడిన సమాఖ్య వ్యవస్థ అంటూ రాజ్యాంగం నొక్కి చెప్పిన విషయాన్ని ...5లో



ప్రపంచగతిని నిర్దేశించిన దార్శనికుడు

చెన్నైలో కార్ల్‌మార్క్స్ విగ్రహం ఏర్పాటు : తమిళనాడు అసెంబ్లీలో సీఎం స్టాలిన్

చెన్నై: కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని రూపొందించి ప్రపంచానికి అందించిన కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని చెన్నైలో ఏర్పాటు చేస్తామని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అన్నారు. గురువారం శాసనసభలో ప్రకటన చేస్తూ, "ఈ ద్రవిడ మోడల్ ప్రభుత్వం ప్రపంచ గొప్ప మేధావి కార్ల్ మార్క్స్‌ను కీర్తించాలని, గౌరవించాలని కోరుకుంటోంది. 'ప్రపంచ కార్మికులారా ఐక్యంగా ఉండండి' అనే ప్రకటనను ప్రపంచ కార్మికులందరి నినాదంగా చేసి, ప్రపంచ గతిని మార్చిన విప్లవకారుడు కార్ల్ మార్క్స్. 'కోల్పోయేది ఏమీ లేదు – పొందే ప్రపంచం ఉంది' అనే నమ్మకం యొక్క విత్తనాలను ఆయన నాటారు. మేధో దార్శనిక ...3లో



వాణిజ్య యుద్ధం షురూ

50 దేశాలపై సుంకాలు విధించిన ట్రంప్ ప్రభుత్వం

భారత్ సరఫరాలపై 26 శాతం టారిఫ్

మోడీ మంచి స్నేహితుడని ప్రశంసిస్తూనే ప్రతీకార చర్యలు

దేశీయ ఎగుమతిదారుల్లో ఆందోళన

అమెరికాలోనూ పెరగనున్న ధరలు

వాషింగ్టన్/న్యూఢిల్లీ : అనుకున్నంతా అయింది. భారత్ నుండి దిగుమతి అవుతున్న వస్తువులు, ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 26 శాతం సుంకం విధించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ గొప్ప వ్యక్తి అని, మంచి స్నేహితుడని ...13లో



14లో..

విశ్వ గురువు పెదవి విప్పాలి

ట్రంప్ టారిఫ్ బాంబుపై బృందా కరత్

వక్ఫ్ బిల్లును ప్రతిఘటిస్తాం

వామపక్షాలను బలమైన శక్తిగా నిర్మిస్తాం



13లో..

దేశ ఆర్థిక వ్యవస్థ సర్వ నాశనం

అమెరికా సుంకాలపై మోడీ నోరు విప్పాలి

సర్కార్ సమాధానం చెప్పాలి

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



చలో సచివాలయం ఉద్రిక్తం

నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

హెచ్‌సీయూ భూముల అమ్మకం నుంచి ప్రభుత్వం వెనక్కి తగ్గాలి

సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థి వ్యతిరేక విధానాలను మానుకోవాలి

ఓయూలో సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలి : వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) భూముల వేలం పాటను నిలిపేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన చలో సచివాలయ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుని అరెస్టు చేసి హైదరాబాద్‌లోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. గురువారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి సచివాలయం వైపు వెళ్లేందుకు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ నాయకులు యత్నించారు. బుద్ధభవన్ సమీపంలో వారిని ...6లో

ఫార్మా భూములకు ఫెన్సింగ్

ఆర్డీఓ, తహసీల్దార్ ఆధ్వర్యంలో పనులు



అడ్డుకున్న పట్టా రైతులు

కోర్టు ఆర్డరున్న భూముల్లో హద్దురాళ్లను ఎలా గుర్తిస్తారని నిలదీత

వందలాది పోలీసు బలగాల మోహరింపు, పలువురి అరెస్టు

మేడిపల్లిలో ఘర్షణ వాతావరణం

నిషేధిత జాబితా నుంచి పట్టా భూములను తొలగించాలని డిమాండ్

నవతెలంగాణ-యాచారం

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి నక్కర్తలో ఫార్మాసిటీకి తీసుకున్న భూములకు ఆర్డీఓ అనంతరెడ్డి, తహసీల్దార్ అయ్యప్ప ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది గురువారం హద్దురాళ్ళ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. రైతులు అడ్డుకుంటారనే ముందస్తు సమాచారంతో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. పోలీసు బందోబస్తు మధ్య అధికారులు తమ పనులు పూర్తి చేశారు. ఈ విషయంపై రైతులకు, అధికారులకు మధ్య వాగ్వివాదం జరిగింది. దాంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మేడిపల్లి నక్కర్తలోని ఫార్మాసిటీ భూముల్లో హద్దురాళ్ళ ఫెన్సింగ్ వేసేందుకు ప్రయత్నించగా.. రైతులు అడ్డుకున్నారు. ఈ భూములపై కోర్టు స్టే ఉందని, అధికారులు భూములకు ఫెన్సింగ్ ఎలా ఏర్పాటు చేస్తారని రైతులు ప్రశ్నించారు. బాధిత రైతులంతా కలిసి ఆర్డీవోకు కోర్టు ఆర్డర్ ఉన్న పత్రాలను అందజేశారు. అధికారులంతా ...13లో

దేశాన్ని కేంద్రం తప్పుదారి పట్టిస్తోంది

వక్ఫ్ బిల్లులో న్యాయం కన్నా పక్షపాతమే ఎక్కువ

తక్కువ శుద్ధి, ఎక్కువ కుట్ర

తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్షాలు

బీజేడీ, వైసీపీల నిరసన

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లౌకికవాదం, మత స్వేచ్ఛను దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ కూడా ఆమోదించింది. లోక్‌సభలో మాదిరిగానే రాజ్యసభలోనూ ప్రతిపక్షాలు బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎనిమిది గంటలకుపైగా జరిగిన చర్చలో తరచూ గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల వాదనలను భంగపరచడానికి బీజేపీ సభ్యులు చేసిన ప్రయత్నాలు ఈ గందరగోళానికి దారితీశాయి. వక్ఫ్ ఆస్తులు, భూములపై బీజేపీ దేశాన్ని తప్పుదారి పట్టిస్తోందని ప్రతిపక్షం విమర్శించింది. ఈ బిల్లులో న్యాయం తక్కువగా ఉందని, పక్షపాతం ఎక్కువగా ఉందని తెలిపింది. అలాగే తక్కువ శుద్ధి, ఎక్కువ కుట్ర మిళితమై ఈ బిల్లు తీసుకొచ్చారని ధ్వజమెత్తింది. గురువారం రాజ్యసభలో వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై జరిగిన చర్చలో వివిధ పార్టీలకు చెందిన 27 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. వైసీపీ, బీజేడీ, బీఆర్ఎస్‌లు నిరసన వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది సమ్మిళిత చట్టమని, ముస్లిం మహిళలకు సాధికారత కల్పించడం, అన్ని ముస్లిం వర్గాల హక్కులను రక్షించడం లక్ష్యంగా ఉందని అన్నారు. ఆస్తుల నిర్వహణలో ...3లో




రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కిన బిల్లు

క్రైస్తవుల పేరుతో మొసలి కన్నీరు : సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్


వివరాలు 3లో..

ఆర్థిక ఆత్మహత్యలు



అప్పులు, దివాలాతో కఠిన నిర్ణయాలు

దేశంలో పలు కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి సంఖ్య తీవ్రమవుతున్నది. ఇందులో ఆర్థిక సమస్యలతో సూసైడ్ చేసుకుంటున్నవారి సంఖ్య కూడా అధికంగానే ఉంటున్నది. అప్పులు, దివాలా తీయటం వంటి సమస్యలతో ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నవారు పెరిగిపోతున్నారు. ఇలా ఆర్థిక ఇబ్బందులతో ప్రాణాల వదులుతున్నవారి సంఖ్య మహారాష్ట్రలో అధికంగా ఉన్నది. ఆ తర్వాతి స్థానాల్లో కర్నాటక, తెలంగాణ, ఏపీ, తమిళనాడు రాష్ట్రాలు ఉన్నాయి. ఇతర కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి సంఖ్య కూడా మహారాష్ట్రలోనే అత్యధికంగా ఉండటం ఆందోళనకరం. 2022 ఏడాదికి సంబంధించి పార్లమెంటులో కేంద్రం ఈ సమాచారాన్ని వెల్లడించింది.



మహారాష్ట్రలో సూసైడ్‌లు అత్యధికం

తర్వాతి స్థానాల్లో కర్నాటక, తెలంగాణ, ఏపీ, తమిళనాడు

పార్లమెంటులో కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీ : అప్పుల కారణంగా సంభవించిన మరణాలపై పార్లమెంటులో కేంద్రం స్పందించింది. 2022 ఏడాదికి సంబంధించి ఏయే రాష్ట్రాల్లో దీనికి సంబంధించిన సూసైడ్‌లు అధికంగా ఉన్నాయో వెల్లడించింది. దీని ప్రకారం మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఏపీ, తమిళనాడు రాష్ట్రాలు మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి.

మొదటి ఐదు స్థానాల్లో రెండు తెలుగు రాష్ట్రాలు

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) సమాచారం ప్రకారం.. మహారాష్ట్రలో అత్యధికంగా 1941 మరణాలు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానంలో కర్నాటక (1401) ఉన్నది. ఆర్థిక ఇబ్బందులతో అత్యధిక ఆత్మహత్యలు నమోదైన మొదటి ఐదు రాష్ట్రాల్లో రెండు తెలుగు రాష్ట్రాలు కూడా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. తెలంగాణ (1163), ఏపీ (912), తమిళనాడు (844)లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక కేంద్ర పాలిత ప్రాంతా(యూటీ)లలో చూసుకుంటే.. ఢిల్లీలో ఇలాంటి ఆత్మహత్యలు ఎక్కువగా నమోదయ్యాయి. అప్పుల బాధతో ఆత్మహత్యలకు పాల్పడినవారి సంఖ్య ఇక్కడ 28గా ఉన్నది.

ఈ ఐదు రాష్ట్రాల వాటా 89 శాతం..!

ఆర్థిక సమస్యల కారణంగా దేశవ్యాప్తంగా నమోదైన ఆత్మహత్యలలో అధికంగా పైన చెప్పిన ఐదు రాష్ట్రాల నుంచే ఉన్నది. అప్పులు, దివాలా కారణంగా నమోదైన ఆత్మహత్యలకు సంబంధించిన ఘటనల్లో ఈ ఐదు రాష్ట్రాల వాటా 89 శాతం కావటం గమనార్హం. వాస్తవానికి ఈ ఐదు రాష్ట్రాలూ ఆర్థికంగానూ మంచి స్థానంలో ఉన్నవే. అయితే, ఆర్థిక కార్యకలాపాలు ఎక్కువగా జరిగే చోట ఫైనాన్షియల్ రిస్క్ ఎక్కువగా ఉండే ...6లో

దంచికొట్టిన వాన



రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షం

తడిసిన ఆరబెట్టిన ధాన్యం

హైదరాబాద్ జలమయం

నాగర్‌కర్నూల్ జిల్లాలో పిడుగు పడి ఇద్దరు మహిళా కూలీలు మృతి

నవతెలంగాణ-విలేకరులు

రెండ్రోజులుగా ఆకాశం మబ్బులు కమ్ముకుని పలు జిల్లాల్లో వర్షాలు పడగా.. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. వర్షంతోపాటు పిడుగులూ పడ్డాయి. ఇప్పుడిప్పుడే కోతలు మొదలై కల్లాలకు చేరుకుంటున్న ధాన్యం తడిసిపోయింది. టార్పాలిన్లు ఉన్న చోట కప్పినా వరదకు కొట్టుకుపోయింది. హైదరాబాద్ మహానగరంలో రోడ్లన్నీ కాలువలను తలపించాయి. మరోవైపు పిడుగు పడి నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని పలు మండలాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. దీంతో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులు టార్పాలిన్లు కప్పేందుకు ఇబ్బందులు పడ్డారు. కామారెడ్డి జిల్లాలో పంట చేతికొచ్చే సమయంలో భారీ వర్షం కురిసింది. దోమకొండ, బీబీపేట్, మాచారెడ్డి, భిక్కనూర్ తదితర మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం సుమారు గంట నుంచి రెండు గంటలపాటు కురిసింది. నిజామాబాద్ జిల్లాలోని భీంగల్, మండల కేంద్రంలో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. రామారెడ్డి మండలంలో వరి ధాన్యం తడిసి ముద్దయింది. రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైటెక్ సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి, మియాపూర్ ప్రాంతాల్లో వర్షం పడి రోడ్లపై వరద పొంగిపొర్లడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. శంషాబాద్ మండలంలోని రైల్వే కమాన్, బస్ స్టేషన్, మధురనగర్ ఆదర్శ కాలనీలలోకి భారీగా నీరు చేరింది. శంకర్‌పల్లి మండలం సింగపూర్ వార్డులో పిడుగు పడి గేదె మృత్యువాత పడింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని పాములపర్తి, చేబర్తి, ఎర్రవల్లి తదితర గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం దంచికొట్టింది. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మార్కెట్ యార్డ్‌లో పొద్దు తిరుగుడు ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. రాయపోల్ మండలం అనాజ్‌పూర్, తిమ్మక్కపల్లి గ్రామాల ధాన్యాన్ని మార్కెట్లో విక్రయానికి ఉంచగా.. 10 రోజులుగా కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోయారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ఇశ్రితాబాద్‌లో బలరాం లచ్చయ్య చెట్టు కింద మేకలను మేపుతుండగా, పిడుగుపడి 20 మేకలు మృత్యువాతపడ్డాయి.

చెరువును తలపించిన సచివాలయం ముందు భాగం

హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో వాన ...3లో

కంచ గచ్చిబౌలి భూముల్లో పనులకు బ్రేక్

ఏడు వరకు ఆపండి

హైకోర్టు ఉత్తర్వులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని చెట్ల నరికివేత, ఇతర పనులను ఈనెల ఏడు వరకు నిలిపివేయాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలిచ్చింది. సర్వే నెం.25లో 400 ఎకరాలను టీజీఐఐసీకి కేటాయిస్తూ ప్రభుత్వం 2024 జూన్ 26న జీవో 54 జారీ చేసింది. దీనిని వాటా ఫౌండేషన్, శ్రీనివాసరావు ఇతరులు సవాల్ చేస్తూ పిటిషన్లు వేశారు. గురువారం మరో రెండు పిల్స్ దాఖలయ్యాయి. బుధవారం ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే అమలు చేయలేదనీ, గురువారం కూడా చెట్లను కొట్టేశారంటూ అనుబంధ పిటిషన్లను కూడా దాఖలైంది. వీటిలో ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. కౌంటర్ వేయాలని ఆదేశించింది. విచారణను ఈ నెల ఏడుకి వాయిదా వేస్తూ యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన బెంచ్ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ లాయర్ అభిషేక్ సింఘ్వీ, ఏజీ సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వం తరఫున వాదిస్తూ, ఇదే అంశంపై సుప్రీంకోర్టు విచారణ జరిపిందనీ, గడువు ఇస్తే కౌంటర్ వేస్తామని చెప్పారు. సుప్రీం కోర్టు ముందు వివాదం ఉన్న నేపథ్యంలో అప్పటివరకు విచారణను వాయిదా వేయాలని కోరారు. అది ఫారెస్ట్ ల్యాండ్ అనేందుకు ఆధారాలు లేవన్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులు, ఐదు లక్షల ఉద్యోగాల లక్ష్యంగా ఆ భూములను వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పిటిషనర్ల తరఫు సీనియర్ లాయర్ నిరంజన్‌రెడ్డి వాదిస్తూ, చెట్లను కొట్టివేయరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ గురువారం కూడా చెట్లను కొట్టేశారని చెప్పారు. వాటి ఫొటోలు తీస్తున్న విద్యార్థులను అరెస్ట్ చేశారన్నారు. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని రాష్ట్రాన్ని కేంద్రం కోరిందని అదనపు సొలిసిటర్ జనరల్ చెప్పారు. పోలీసులు దాడులకు పాల్పడుతున్నారని విద్యార్థుల లాయర్ చెప్పారు. విచారణ ఈ నెల ఏడుకి వాయిదా పడింది. అప్పటి వరకు పనులు ఆపాలని ఆదేశించింది.

ఖురాన్ స్ఫూర్తితో పని చేయడం లేదు

రాష్ట్ర వక్ఫ్ బోర్డుపై హైకోర్టు ఆగ్రహం

రివ్యూ పిటిషన్ డిస్మిస్ చేస్తూ తీర్పు

రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు, పిటిషనర్ల తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. పవిత్రమైన ఖురాన్ స్ఫూర్తిని వక్ఫ్ బోర్డు విస్మరించిందని వ్యాఖ్యానించింది. పేదల సంక్షేమాన్ని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేసింది. వక్ఫ్ బోర్డుతోపాటు పిటిషనర్ కూడా ఖురాన్ స్ఫూర్తితో పనిచేయలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఖురాన్‌లోని అంశాలను చదివేటప్పుడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక పాదరక్షలు విడిచి చెప్పారు. అప్పుడే పై విధంగా వ్యాఖ్యానించారు. పిటిషనర్ కూడా ఖురాన్ స్ఫూర్తిని మరిచిపోయారన్నారు. పేదల పక్షాన వక్ఫ్ బోర్డు పనిచేయడం లేదంటూ పవిత్ర ఖురాన్‌లోని పేరాలను జస్టిస్ నగేశ్ భీమపాక ఉటంకించారు. పాదరక్షలు విడిచి అందులోని అంశాలను ఉటంకించారు. వక్ఫ్ బోర్డుపై గతేడాది హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. అప్పటి విచారణ సందర్భంగా ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇబాదత్ ఖానాను స్వాధీనం చేసుకోవాలని 2023లో హైకోర్టు ఉత్తర్వులను జారీ చేసింది. దీనిపై నిర్వహణ కమిటీ వేయాలని అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. దారుషిపా ఇబాదత్‌ఖాన్ స్వాధీనం చేసుకుని ముస్లింలలోని అన్ని వర్గాలతో కమిటీని ఏర్పాటు చేయాలన్న తమ ఉత్తర్వులను అమలు చేయని వక్ఫ్ బోర్డు తీరును ఆక్షేపించింది. ఇబాదత్‌ఖాన్‌ను స్వాధీనం చేసుకుని షియా, ఇమామియా, అషరీ, అక్బరీ, ఉసులీ.. లకు సమాన ప్రాతినిధ్య కల్పిస్తూ నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలనే తీర్పును తిరిగి సమీక్ష చేయాలని వక్ఫ్ బోర్డులోని గత కమిటీ సభ్యుడైన మీర్ హస్నైయిన్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ తీర్పు చెప్పింది.

కేసీఆర్‌పై రైల్‌రోకో కేసు కొట్టివేత

తెలంగాణ ఉద్యమ సమయంలో 2011లో కేసీఆర్‌పై నమోదైన రోల్‌రోకో కేసును హైకోర్టు కొట్టేసింది. తనపై అన్యాయంగా కేసు నమోదు చేశారంటూ కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ పూర్తి చేసి గురువారం తీర్పు చెప్పారు. కేసీఆర్ రైల్ రోకోకు పిలుపు ఇచ్చారని మాత్రమే ఫిర్యాదులో ఉందనీ, సాక్షులు కూడా ఆ విషయాన్నే చెప్పారనీ, కేసీఆర్ రైల్‌రోకోలో పాల్గొన్నట్టుగా ఎవ్వరూ చెప్పలేదనీ, అందుకే ఆయనపై కేసును కొట్టేస్తున్నట్టు తీర్పులో పేర్కొన్నారు.

పెంచిన ఫీజుల కోసం ఒత్తిడి వద్దు

పీజీ మెడికల్ కోర్సులకు 2023-25 సంవత్సరాలకు పెంచిన ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేయొద్దని పీజీ మెడికల్ కాలేజీలకు హైకోర్టు గురువారం ఆదేశించింది. గతంలో హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన మేరకు చేయాలని యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన డివిజన్ బెంచ్ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. పీజీ మెడికల్, డెంటల్ కోర్సుల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు రూ.5.8 లక్షల నుంచి రూ. 24 లక్షలు, కన్వీనర్ కోటా సీట్లకు రూ.3.2 లక్షల నుంచి 7.75 లక్షలకు ప్రభుత్వం పెంపుదల చేసింది. 2020-23 మధ్య కాలంలో కూడా ఫీజులను పెంపుదల చేయడాన్ని సవాల్ చేసిన కేసులోని ఉత్తర్వులు ఇప్పుడు కూడా అమలు చేయాలంటూ పలువురు విద్యార్థులు వేసిన పిటిషన్లపై విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు సాయంపై..

రైతుల ఆత్మహత్యల ఘటనలపై అందిన ఫిర్యాదుల విచారణకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయడంపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. రైతు ఆత్మహత్య కుటుంబాలకు విచారణ చేయవలసిన త్రిసభ్య కమిటీ తీవ్ర జాప్యం వల్ల, అసలు విచారణ చేయకపోవడంతో బాధిత కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందంటూ రైతు స్వరాజ్య వేదిక తరఫున రాష్ట్ర కమిటీ సభ్యులు కొండల్ రెడ్డి పిల్ దాఖలు చేశారు. రాష్ట్రంలోని 23 జిల్లాలకు చెందిన 200 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారనీ, ఈ మేరకు మృతుల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నారనీ, ప్రభుత్వ అధికారులు వారిని 421, 194 జీవోల ప్రకారం గుర్తించటం లేదని పిటిషనర్ వాదన. ప్రభుత్వం త్రి సభ్య కమిటీ ద్వారా విచారణ జరిపించి బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రూ.6 లక్షలు సాయం అందించాలన్నారు. పిల్‌ను యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్ ఆధ్వర్యంలోని ద్విసభ్య ధర్మాసనం గురువారం విచారించింది. నాలుగు వారాల్లో పూర్తి వివరాలతో ప్రభుత్వ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. పిటీషనర్ తరుపున న్యాయవాది వసుధ నాగరాజ్ వాదించారు.

త్వరలో 10 లక్షల మంది కురుమలతో బహిరంగసభ

- రాష్ట్రంలో 5 లక్షల కురుమలే ఉన్నట్టు చూపటం దారుణం : బీజేపీ రాష్ట్ర నాయకులు బందారు విజయలక్ష్మి, తాడూరి శ్రీనివాస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కులగణనలో ప్రభుత్వం రాష్ట్రంలో ఐదు లక్షల మంది కురుమలే ఉన్నట్టు చూపటం దారుణమని బీజేపీ రాష్ట్ర నాయకులు బందారు విజయలక్ష్మి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ విమర్శించారు. త్వరలో 10 లక్షల మందితో పరేడ్‌గ్రౌండ్‌లో 10 లక్షల మంది కురుమలతో బహిరంగ సభ నిర్వహించి తమ సత్తా ఏంటో నిరూపిస్తామని ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందం ఆనంద్‌గౌడ్ అధ్యక్షతన కురుమ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అందులో కురుమల సమస్యలు, రాజకీయ అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే రెండో విడత గొర్ల పంపిణీ చేస్తామని హామీనిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కులగణనలో కురుమల సంఖ్యను కేవలం 5 లక్షలుగా చూపటాన్ని తప్పుబట్టారు. రాష్ట్రంలో కురుమలు 30 లక్షలకుపైగా ఉన్నారని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చీర శ్రీకాంత్, మహేశ్‌కురుమ, ప్రధాన కార్యదర్శులు నందనం దివాకర్, ఈశ్వరప్ప, ఉపాధ్యక్షులు సంజయ్ ఘనాటే, రాష్ట్ర కార్యదర్శి ప్యారసాని వెంకటేశ్, కోశాధికారి ఆకారం రమేశ్, అధికార ప్రతినిధి శంకరోళ్ల రవికుమార్, కార్పొరేటర్ చీర సుచరిత, మొంద్రా సంగీత, మంత్రి కళావతి, మాజీ కార్పొరేటర్ దేవర శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు మెయిల్

- తనిఖీలు చేసిన పోలీసులు
- బాంబు లేనట్టుగా నిర్ధారణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి గురువారం బాంబు బెదిరింపు వచ్చింది. కలెక్టరేట్‌ను పేల్చేస్తామని ఓ ఆగంతకుడు మెయిల్ పెట్టాడు. దాంతో కలెక్టర్ గౌతం పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే బాంబు స్క్వాడ్ పోలీస్ బృందాలు కలెక్టరేట్‌కు చేరుకుని మూడు ఫ్లోర్స్‌ను తనిఖీ చేశారు. కలెక్టరేట్ ప్రాంగణంతోపాటు కాంపౌండ్ వాల్ చుట్టూ తనిఖీ చేశారు. అనంతరం బాంబు బెదిరింపు తప్పుడు సమాచారం అని కలెక్టర్‌కు పోలీసులు తెలిపారు. బాంబు బెదిరింపుపై తదుపరి విచారణ చేయాలని వారిని కలెక్టర్ ఆదేశించారు. మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు పంపించారు అనే అంశంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. కాగా, కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు మెయిల్ నేపథ్యంలో ఉన్నతాధికారులు అత్యవసర సమావేశమయ్యారు. కరీంనగర్‌కు చెందిన మావోయిస్టు లక్ష్మణరావు పేరిట మెయిల్ వచ్చింది. అందులో చివరిగా అల్లాహు అక్బర్ అనే నినాదం ఉండటం గమనార్హం. తనిఖీల నేపథ్యంలో కలెక్టరేట్ ఉద్యోగులను 3 గంటలకే బయటికి పంపించినా భారీ వర్షం కారణంగా కలెక్టరేట్ ఆవరణలోనే ఉండి వర్షం కాస్త తగ్గుముఖం పట్టిన తర్వాత వెళ్లిపోయారు.

పాత బార్ల స్థానంలో కొత్త బార్లకు లైసెన్స్‌లు

ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఈ నెల 26 చివరి గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత సర్కార్ హయాంలో (2020లో) అనుమతిచ్చిన 40 బార్లకు కొత్తగా ఆబ్కారీ శాఖ దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ కమిషనర్ చేవూరి హరికిరణ్ బార్ల పునరుద్ధరణకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆసక్తి గలవారు ఈ నెల 26 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుకు రూ. లక్షతో పాటు మండలాలు, పట్టణాలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల వారీగా గరిష్టంగా రూ.42 లక్షల వరకు ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. లైసెన్స్ ఫీజు చెల్లించడంలో జాప్యం తదితర కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగేండ్లలో 40 బార్ల లైసెన్స్‌లను ఎక్సైజ్ శాఖ రద్దు చేసింది. సర్కార్ ఆదేశాల మేరకు ఆదాయం సమకూర్చుకునేందుకు తిరిగి వాటిని పునరుద్ధరించాలని నోటిఫికేషన్ జారీ చేసినట్టు సమాచారం. జిల్లాల వారీగా.... ఆదిలాబాద్‌లో 5, కరీంనగర్‌లో ఒకటి, వరంగల్‌లో 4, ఖమ్మంలో 2, నల్లగొండలో ఒకటి, మహబూబ్‌నగర్‌లో 5, మెదక్‌లో ఒకటి, నిజామాబాద్‌లో 4, రంగారెడ్డిలో రెండు బార్లు ఉన్నాయి.

ఆశాలకు రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

పదోన్నతులు, బీమా తదితర సమస్యలు పరిష్కరించాలి

వైద్యారోగ్యశాఖ కమిషనర్‌కు ఆశా యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆశావర్కర్లకు రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలనీ, పదోన్నతులు, బీమా, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి పి.గంగమణి హైదరాబాద్‌లో వైద్యారోగ్యశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు వినతిపత్రం సమర్పించారు. 2023 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఆశావర్కర్ల నిరవధిక సమ్మె సందర్భంగా ఉన్నతాధికారులు నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీల విషయమై అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలని అనేకసార్లు విజ్ఞప్తులు చేసినట్టు చెప్పారు. 2024 ఫిబ్రవరిలో, జులైలో, డిసెంబర్‌లో నిర్వహించిన ధర్నాల సందర్భంగా రూ.50 లక్షల బీమా, పదోన్నతులు, మట్టి ఖర్చులకు రూ.50 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామనీ, టార్గెట్స్, పదోన్నతులు కల్పిస్తామనీ కమిషనర్ హామీ ఇచ్చారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఏఎన్ఎం, జీఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో పదోన్నతులు కల్పించాలనీ, వెయిటేజీ మార్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె, మ్యానిఫెస్టో, ధర్నాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. బీమా రూ.50 లక్షలు, మట్టి ఖర్చులకు రూ.50 వేలు అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 10న ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు, ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు, 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు నిర్ణయిస్తూ, ఏఎన్సీ, పీఎన్సీ తదితర టార్గెట్స్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని కమిషనర్ ముందు డిమాండ్ పెట్టారు. ఆశాలకు రక్షణ కల్పించాలనీ, డ్యూటీలు వేసే సందర్భంగా వెహికల్‌తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు ఆశావర్కర్లకు సంబంధించిన పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.



తీర్మానం ప్రవేశపెడుతున్న హేమలత

లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా

ఉద్యమిద్దాం

కార్మికసంఘాల సమ్మెకు సంపూర్ణ మద్దతు

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 24వ మహాసభ తీర్మానం

సీతారాం ఏచూరి నగర్ (మదురై) నుంచి నవతెలంగాణ ప్రతినిధి

మోడీ నేతత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర అఖిల భారత సమాఖ్యలు మే20వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సమ్మెను జయప్రదం చేయాలని మదురైలోని సీతారాం ఏచూరి నగర్‌లో జరుగుతున్న సీపీఐ(ఎం) అఖిలభారత మహాసభ పిలుపునిచ్చింది. ఈ మేరకు మహాసభ తీర్మానం చేసింది. 'ఇరవై తొమ్మిది ప్రస్తుత కార్మిక చట్టాలను రద్దు చేసి వాటిని నాలుగు లేబర్ కోడ్‌లలో విలీనం చేసినట్టు మోడీ ప్రభుత్వం చెబుతోంది. నిజానికి ఈ 'కార్మిక చట్ట సవరణలు' కార్మికులు సాధించిన ప్రాథమిక హక్కులను హరించడా నికి ఉద్దేశించినవి. గణనీయంగా తగ్గించేందుకు రూపొం దించబడ్డాయి వీటిలో ముఖ్యంగా పని గంటలు, కనీస వేతనాలు, సామాజిక భద్రత, కార్మికుల సంఘటిత హక్కు, సమ్మె హక్కు వంటి అంశాలపై ఇవి తీవ్రమైన ప్రభావం చూపుతాయి.' అని పేర్కొన్నారు. ఈ చట్టాల వల్ల కార్మికులకు మేలు జరుగుతుందని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని తీర్మానంలో తెలిపారు. నిజానికి ఈ కొత్త కోడ్‌లు భారీ సంఖ్యలో కార్మికులను, చట్టాల పరిరక్షణ పరిధి నుంచి తొలగిస్తాయని, సామాజిక భద్రతను ప్రశ్నార్థకం చేస్తాయని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు నామమాత్రంగా మారుతాయని తీర్మానం తెలిపింది. ఫలితంగా బీడీ, ఇనుప ఖనిజం, మైకా, సున్నపురాయి, డోలమైట్ గనుల కార్మికుల భవిష్యత్ అనిశ్చితంగా మారనుందని వివరించింది. సులభతర వ్యాపారం (ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్) పేరుతో అమలు చేస్తున్న అన్ని చర్యలు, కార్మిక సంఘాలను బలహీన పరుస్తాయని, కార్మికవర్గాన్ని తీవ్రంగా అణగదొక్కి, దేశీ-విదేశీ పెద్ద కార్పొరేట్లకు అనుకూలంగా శ్రమ దోపిడీని కొనసాగించేందుకు ఉపయోగపడుతా యని వివరించింది. ఈ నాలుగు కోడ్‌లను 2019-20లో ఆమోదించినా, కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటిస్తున్నందున ఇప్పటివరకు వాటిని పూర్తిగా అమలు చేయలేకపోయారని పేర్కొంది. ఈ నేపథ్యంలో లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్న డిమాండ్‌తో మే20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) అన్ని కమిటీలను, శాఖలను, కార్యకర్తలను కోరింది. ఈ తీర్మానాన్ని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు కె. హేమలత ప్రవేశపెట్టగా, మరో కేంద్ర కమిటీ సభ్యులు అమియ పాత్ర బలపరచారు.



ఆర్ఎస్ఎస్, బీజేపీ

మతోన్మాదాన్ని తిప్పికొడదాం

ప్రజానీకంలో విస్తృత ప్రచారం చేయాలి : సీపీఐ(ఎం) మహాసభ పిలుపు

సీతారాం ఏచూరి నగర్ నుంచి నవతెలంగాణ ప్రతినిధి

ఆర్ఎస్ఎస్, బీజేపీ, సంఘపరివార్‌లు చేస్తున్న మతోన్మాద దాడులను ఎదుర్కునేందుకు ప్రజానీకంలో పెద్దఎత్తున విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని సీపీఐ(ఎం) అఖిలభారత మహాసభ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఒక తీర్మానాన్ని మహాసభ గురువారం ఆమోదించింది. 'ఆర్ఎస్ఎస్, బీజేపీ, సంఘపరివార్‌లు చేస్తున్న మతోన్మాద దాడులను, పెంచిపోషిస్తున్న మతపరమైన విద్వేషాన్ని, ముస్లింలు, ఇతర మైనార్టీలపై పెరుగుతున్న దాడులను తీవ్రంగా ఎదుర్కోవాలి. దీనికోసం పార్టీ యూనిట్లు సమర్థవంతమైన విస్తృత ప్రచారాన్ని చేపట్టాలి. సంఘ పరివార్ హిందుత్వ యొక్క అసలు ఎజెండా ఏమిటో ప్రజలకు అర్థమయ్యేలా చేయడానికి, ఈ దాడులను తీవ్రంగా తిప్పికొట్టడానికి ప్రజాసంఘాలను, లౌకిక, ప్రజాతంత్ర అభ్యుదయ శక్తులతో కలిసి అన్ని రకాల ప్రయత్నాలు చేయాలి' అని తీర్మానం పేర్కొంది. సంఘ పరివార్ వ్యూహాత్మకంగా చేస్తున్న మతపరమైన దాడులను మహాసభ తీవ్రంగా ఖండించింది. 'హిందూత్వ ఎజెండాకు మద్దతు పొందాలంటే సమాజాన్ని మతపరంగా ద్వేషంతో నింపడమే మార్గమని సంఘపరివార్ భావిస్తోంది. కేంద్రంలో, రాష్ట్రాల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చ లేకపోవడం వల్ల ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని పక్కదోవ పట్టించేందుకు ఈ దాడులు చేస్తున్నారు' అని తీర్మానంలో పేర్కొంది. ఇప్పటికే ఉన్న పాత సమస్యలకు అనేక కొత్త అంశాలను కూడా చేరుస్తున్నారని, రామనవమి, హనుమాన్ జయంతి వంటి హిందూ పండుగలను కూడా ముస్లింలపై దాడులకు ఉపయోగిస్తున్నారని తెలిపింది. రంజాన్ మాసంలో శుక్రవారం రోజున హెూలీ జరగడంతో ముస్లింలను లక్ష్యంగా చేసుకుని పలు ప్రాంతంలో చోటుచేసుకున్న బెదిరింపు సంఘటనలను కూడా తీర్మానంలో పేర్కొంది.

'ఇటీవల జరిగిన దాడుల్లో చిన్నపిల్లల్ని కూడా మినహాయించ లేదు. ఇది మరింత భయానకంగా మారింది. రాజస్థాన్‌లోని ఆల్వార్‌లో నెల రోజుల పసికందును పోలీసులే తొక్కిచంపిన ఘటన, మహారాష్ట్రలోని మాల్వాన్‌లో 15 ఏండ్ల ముస్లిం బాలుడిని నిరాధారంగా 'పాక్ జిందాబాద్' నినాదాలు పెట్టాడని ఆరోపిస్తూ జైలుకు పంపిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగించే అంశాలు. దీనికి తోడు చరిత్రను వక్రీకరించి ముస్లింలను కించపరిచే సినిమాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ఇటీవల విడుదలైన "ఛవ్వా" సినిమా ఔరంగజేబ్‌ను క్రూరుడిగా చూపించింది. అతనితో పాటు మొత్తం ముస్లిం సమాజాన్ని అపఖ్యాతిపరచేలా చిత్రీకరించారు. మహారాష్ట్ర మంత్రులు దీన్ని ముస్లింలను పండుగలు, యాత్రల నుండి వేరుచేయడానికి ఉపయోగించుకున్నారు. నాగపూర్‌లో జరిగిన ఘర్షణలు ఈ కుట్ర ఫలితమే. దీని కారణంగా అనేక మంది ముస్లింలను అరెస్టు చేసి, ఒక ముస్లిం నాయకుడి ఇంటిని బుల్డోజర్‌తో కూలగొట్టారు.' అని తీర్మానం వివరించింది. 'మసీదులను కూల్చి దేవాలయాలపై నిర్మించారని ఆరోపిస్తూ వాటిపై దాడి చేయడానికి న్యాయవ్యవస్థను ఉపయోగించుకునే ప్రయత్నాలు మరింత పెరిగాయి. అత్యంత దురదష్టకరంగా, పలు దిగువ కోర్టులతో పాటు మాజీ సీజేఐ డి.వై. చంద్రచూడ్ కూడా తమ వ్యాఖ్యలు, తీర్పుల ద్వారా ఈ మతపరమైన విద్వేషాన్ని ప్రేరేపించారు. దీనివల్ల ఎన్నో ప్రాంతాల్లో మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగాయి. ఉత్తరప్రదేశ్‌లోని సంపల్‌లో ఈ ఉద్రిక్తతల కారణంగా ఐదుగురు ముస్లిం యువకులను కాల్చివేశారు. వేలాది మంది హిందువులు, ముస్లింలు కలిసి జరుపుకునే సంపల్ పండుగను 'దేశద్రోహం' పేరుతో నిషేధించారు. ఇది మత సామరస్యంపై తీవ్రమైన దెబ్బ.' అని సీపీఐ(ఎం) పేర్కొంది.

'ఉత్తరాఖండ్‌లో అమలులోకి తెచ్చిన యూనిఫామ్ సివిల్ కోడ్ మహిళలు, ప్రేమజంటల హక్కులపై దాడి చేయడమే కాకుండా, ముస్లింల వ్యక్తిగత హక్కులను పూర్తిగా రద్దు చేసేలా రూపొందించారు.

ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు 'మతమార్పిడి నిరోధక చట్టాలు' తీసుకురావడమే కాకుండా, హిందూ మహిళ, ముస్లిం పురుషుడు కలిసి పెళ్లి చేసుకుంటే మరణదండన విధించాలనే ప్రతిపాదనను కూడా ముందుకు తెచ్చాయి. ఇటువంటి ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటించాలి.' అని మహాసభ పిలుపునిచ్చింది. ఈ తీర్మానాన్ని కేంద్ర కమిటీ సభ్యులు పి.రాజీవ్ ప్రతిపాదించగా, మధుగార్గ్ బలపరిచారు.



మహాసభలో మాట్లాడుతున్న రాజీవ్

దేశాన్ని కేంద్రం తప్పుదారి పట్టిస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

పారదర్శకత, జవాబుదారీతనం, సామర్థ్యాన్ని తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లోని మెజారిటీ సభ్యులు ముస్లిమేతరులు అనే ప్రశ్న తలెత్తదని అన్నారు. ప్రతిపాదిత చట్టానికి మతంతో సంబంధం లేదని, ఆస్తులతో మాత్రమే వ్యవహరిస్తుందని తెలిపారు. 2004లో రూ.4.9 లక్షల వక్ఫ్ ఆస్తులు ఉన్నాయని, ఇప్పుడు అవి రూ.8.72 లక్షలకు పెరిగాయని అన్నారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని పనులను సాధించడమే దీని లక్ష్యమని పేర్కొన్నారు. రక్షణ, రైల్వేలకు చెందిన ఆస్తులను పక్కన పెడితే, దేశంలోనే అతి పెద్ద ఆస్తులు వక్ఫ్ సంస్థకే ఉన్నాయని అన్నారు.

వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లులో ముస్లింల అభ్యంతరాలను పట్టించుకోలేదని అన్నారు. ఈ బిల్లు మత స్వేచ్ఛను హరించేలా ఉందని, ఏపీలో 50 లక్షల మంది ముస్లింలు ఉన్నారని, వారి ప్రయోజనాలను, వక్ఫ్ ఆస్తులను రక్షించడంలో టీడీపీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వక్ఫ్ బిల్లుకు టీడీపీ మద్దతు ఇచ్చి నిజ స్వరూపాన్ని బయటపెట్టిందని పేర్కొన్నారు. తమకు సిద్ధాంతాలు కంటే రాజకీయాలే ముఖ్యమని టీడీపీ వైఖరి స్పష్టం చేసిందని, ఈ పార్టీ ముస్లింల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు. ప్రజాస్వామ్యమంటే కేవలం ఓట్లే కాదని, విలువలను కూడా పాటించాలని అన్నారు. జేపీసీలో ముస్లింల అభ్యంతరాలను స్పష్టం చేసిందని, ఈ బిల్లు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని అన్నారు. ఈ బిల్లు చెల్లదని ఆర్టికల్ 13 స్పష్టం చేస్తోందని అన్నారు. మైనార్టీ ఆస్తుల వ్యవహారంలో ప్రభుత్వాల జోక్యం అనవసరమని తెలిపారు.

వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం :కాంగ్రెస్ ఎంపీ నసీర్ హుస్సేన్

వక్ఫ్ (సవరణ) బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ఇది ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకుంటుందని కాంగ్రెస్ ఎంపీ సయ్యద్ నసీర్ హుస్సేన్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ తన ఓటు బ్యాంకును బలోపేతం చేసుకోవడానికి సమాజంలో మత ఉద్రిక్తత రేకెత్తించడానికి ప్రతిపాదిత చట్టాన్ని ఉపయోగిస్తోందని విమర్శించారు. దేశాన్ని తప్పుదారి పట్టించడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. గత ఆరు నెలలుగా తప్పుడు సమాచారం ప్రచారంలో ఉందని, ఈ సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో బీజేపీ ఫేక్ కర్మాగారంలో పాల్గొందని పేర్కొన్నారు. బిల్లును పరిశీలించడానికి ఏర్పాటు చేసిన జేపీసీకి ప్రతిపక్ష సభ్యులు చేసిన సిఫారసులు ఏవీ అందులో చేర్చలేదని అన్నారు. దేశంలో ముస్లింలను రెండవ తరగతి పౌరులుగా పరిగణించడానికి ఈ బిల్లు ప్రయత్నిస్తుందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో 240 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగినందున, తన ఓటు బ్యాంకును బలోపేతం చేయడానికి బీజేపీ ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని విమర్శించారు.

మరో కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢి మాట్లాడుతూ 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వక్ఫ్ ఆస్తులను లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని అన్నారు. ముస్లింలకు న్యాయం అందించడం గురించి వారు మాట్లాడుతున్నారని, కానీ లోక్‌సభలో ఒక్క ముస్లిం ఎంపీ కూడా బీజేపీకి లేరని విమర్శించారు. తమ ప్రార్థనా స్థలాలను, తమ సమాధులను తమ నుండి తీసివేయవద్దని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ఈ బిల్లులో తక్కువ సంస్కరణలు, ఎక్కువ సందేహాలు ఉన్నాయన్నారు. ఈ బిల్లు రాజ్యాంగం ఇచ్చిన వాటిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు.

రాజ్యాంగ విరుద్ధం : టీఎంసీ ఎంపీ నదిముల్ హక్

ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని టీఎంసీ ఎంపీ నదిముల్ హక్ అన్నారు. "ఒక వ్యక్తి కనీసం ఐదేండ్లు ఇస్లాంను ఆచరించిన తర్వాత మాత్రమే వక్ఫ్‌ను పేర్కొనగలరనే షరతును ఈ బిల్లు పేర్కొంది. నేను అడగాలనుకుంటున్నాను. ఒక వ్యక్తి ముస్లిం అని ఎవరు సర్టిఫికెట్ ఇస్తారు? ఇది రాజ్యాంగ విరుద్ధం. ఆర్టికల్ 14కు విరుద్ధం" అని విమర్శించారు. అమెరికా విధిస్తున్న సుంకాలను నుంచి దృష్టి మరల్చేందుకే మోడీ సర్కార్ ఈ బిల్లును తీసుకొచ్చిందని శివసేన (ఠాక్రే) ఎంపి సంజయ్ రౌత్ విమర్శించారు.

ఈ ఆస్తులను ప్రభుత్వం ఇవ్వలేదు : మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడ

మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత హెచ్.డి. దేవెగౌడ మాట్లాడుతూ, 'నేను ప్రధానమంత్రిని అభినందించాలి. ఈ పేర్కొన్న ఆస్తుల విలువ దాదాపు రూ.1.2 లక్షల కోట్లు. ఈ ఆస్తులను ప్రభుత్వం ఇవ్వలేదు, దాతలు ఇచ్చారు. అవి దుర్వినియోగం చేయబడి, స్వార్థ ప్రయోజనాలకు ఉంటే ప్రధాని మోడీ దానిపై చట్టం చేస్తున్నారు' అని అన్నారు.



వక్ఫ్ బిల్లును లోక్‌సభలో 'బుల్డోజ్' చేశారు : సోనియా గాంధీ

వక్ఫ్ బిల్లును లోక్‌సభలో 'బుల్డోజ్' చేశారని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ విమర్శించారు. వివాదాస్పద పరిస్థితులు, ఉద్రిక్త వాతావరణం మధ్య లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు- 2024 ఆమోదం పొందిందని అన్నారు. వక్ఫ్ బిల్లు విషయంలో తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని సోనియా గాంధీ తెలిపారు. ఈ బిల్లును రాజ్యాంగంపై దారుణమైన దాడిగా ఆమె అభివర్ణించారు. ఈ బిల్లుపై లోక్‌సభలో 12 గంటల పాటు చర్చించినప్పటికీ ప్రతిపక్షాల సభ్యులకు ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ బిల్లు దేశ ప్రయోజనాలు, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మారుతుందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యసభలో వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పార్టీ సభ్యులకు సూచించారు. ప్రతిపక్ష పార్టీల సమన్వయంతో రాజ్యసభలో ఈ బిల్లును తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కేవలం కాగితానికి పరిమితం చేస్తూ మోడీ ప్రభుత్వం దేశాన్ని అగాధంలోకి నెడుతోందని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమని ఆమె ఆరోపించారు. దేశాన్ని తమ నిఘా నేత్రంగా మార్చుకోవాలని మోడీ ప్రభుత్వ ఉద్దేశాన్ని బహిర్గతం చేయాలని నేతలకు సూచించారు.

నల్ల దుస్తులతో ప్రతిపక్షాల నిరసన

వక్ఫ్ బిల్లు రాజ్యసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా డీఎంకే, సీపీఐ(ఎం), ఆర్‌జేడీ తదితర పార్టీల సభ్యులు నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు. సీపీఐ(ఎం) జాన్ బ్రిట్టాస్, ఎఎ రహీమ్, వి శివదాసన్ నల్ల చొక్కాలతోనే చర్చలో పాల్గొన్నారు

జేడీయూ వైఖరికి నిరసనగా ఆ పార్టీ నేత రాజీనామా

వక్ఫ్ బిల్లుపై జేడీయూ తీసుకున్న వైఖరికి వ్యతిరేకంగా ఆ పార్టీ నాయకుడు మహ్మద్ ఖాసిం అన్సారీ రాజీనామా చేశారు. ఈ బిల్లు దేశంలోని ముస్లింలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. బిల్లుపై పార్టీ వైఖరితో నిరాశ చెందానని పేర్కొన్నారు. బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీష్ కుమార్‌కు రాసిన రాజీనామా లేఖలో అన్సారీ తీవ్ర నిరాశను వ్యక్తం చేశారు. పార్టీ వైఖరి లక్షలాది మంది భారతీయ ముస్లింల విశ్వాసాన్ని దెబ్బతీసిందని పేర్కొన్నారు. "నా జీవితంలో చాలా సంవత్సరాలు పార్టీకి ఇచ్చినందుకు నేను నిరుత్సాహపడ్డాను" అని పేర్కొన్నారు.

రాజ్యాంగ విలువలను

తుంగలో తొక్కిన బిల్లు

క్రైస్తవుల పేరుతో మొసలి కన్నీరు : సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లౌకికవాదం, సమానత్వం, ప్రజాస్వామ్యం వంటి రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టిందని సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ ధ్వజమెత్తారు. రాజ్యసభలో వక్ఫ్ సవరణ చట్టంపై చర్చలో పాల్గొంటూ ఆయన మాట్లాడారు. 2014 మ్యానిఫెస్టోలో బీజేపీ వక్ఫ్ ఆస్తులను కాపాడతామని, వక్ఫ్ బోర్డులకు అధికారం కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఆ హామీని విస్మరించిందని విమర్శించారు. మతం పేరుతో ప్రజలను విభజించిన బీజేపీ, కేంద్ర ప్రభుత్వం దేవుళ్ల పేరుతో కూడా విభజన సృష్టించ డానికి ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. వక్ఫ్‌లకు వర్తించే నిబంధనలు దేవస్థానాలకు వర్తించవని ఏ ప్రాతిపదికన చెబుతున్నారు? ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు దేశ అంతర్గత శత్రువులు అనే ప్రతిచర్యాత్మక ఆలోచనపై కూడా వక్ఫ్ బిల్లు ఆధారపడి ఉందని విమర్శించారు. వక్ఫ్ కౌన్సిల్, బోర్డు ముస్లిమేతర సభ్యులతో సీట్లను భర్తీ చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన అన్నారు. వక్ఫ్ బిల్లు పేరుతో, క్రైస్తవుల పేరుతో మొసలి కన్నీరు కార్చే వారిని చూసుకునే జ్ఞానం మలయాళీలకు ఉందని అన్నారు. "దేశంలో ప్రతిరోజూ క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయి." అని ఆయన అన్నారు. గత రెండూ మూడు రోజులుగా కేంద్ర ప్రభుత్వం 'క్రైస్తవుడు... క్రీస్తు... మునాంబం' అని చెబుతోంది. కానీ ఈ వ్యక్తులు స్టాన్ స్వామిని ఏమి చేశారో మనం మర్చిపోగలమా? అని చెప్పారు. "కేంద్ర ప్రభుత్వానికి భారత రాజ్యాంగంపై కనీస విశ్వాసం ఉంటే వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలి" అని బ్రిట్టాస్ డిమాండ్ చేశారు.



ప్రపంచగతిని

నిర్దేశించిన దార్శనికుడు

(మొదటిపేజీ తరువాయి)

ఆలోచనాపరుడు! చరిత్రలో చాలా మంది పుట్టారు. చాలామంది చరిత్రకు దోహదపడ్డారు. కానీ కొద్దిమంది మాత్రమే చరిత్ర గతిని మార్చారు. ఆ కొద్దిమందిలో కార్ల్ మార్క్స్ నాయకుడిగా గౌరవించబడ్డారు" అని స్టాలిన్ అన్నారు.

మార్క్స్ ఆలోచనలు ప్రపంచ విప్లవాలకు, ప్రపంచం ఇప్పటివరకు సాధించిన వివిధ మార్పులకు పునాది వేశాయని ఆయన అన్నారు. "'అందరికీ ప్రతిదీ' అనే ఆలోచనతో మార్చి 14న ఆయన స్మారక దినోత్సవం సందర్భంగా జరిగిన అసెంబ్లీలో బడ్జెట్ నివేదికను సమర్పించాం" అని అన్నారు. భారతదేశం గురించి ఎవరూ రాయని సమయంలో, మార్క్స్ దానిని పరిపూర్ణంగా రాశారని సీఎం అన్నారు. "వివిధ జాతులు, వంశాలు, కులాలు, మత సిద్ధాంతాలు , ప్రభుత్వాల కలయిక ద్వారా కరగని వైరుధ్యాలతో సృష్టించబడిన భౌగోళిక ఐక్యతగా భారతదేశాన్ని మేము పిలుస్తాం" అని అన్నారు.

"భారతదేశంలో గతంలో రాజకీయాలు ఎలా మారినప్పటికీ, సామాజిక పరిస్థితులు మారలేదు. ఏది ఏమైనప్పటికీ, గొప్ప ఆకర్షణీయమైన దేశం మనది. అది ఏదో ఒక సమయంలో పునరుద్ధరించబడుతుందని మనం నమ్మకంగా ఆశించవచ్చు" అని స్టాలిన్ మార్క్స్‌ను ఉటంకించారు. ఈ కారణంగానే పెరియార్ "మార్క్స్-ఎంగెల్స్ రాసిన కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో"ను తమిళంలోకి అనువదించి 1931లో ప్రచురించారని ఆయన అన్నారు.

"వంద సంవత్సరాల క్రితం ట్రేడ్ యూనియన్ ఉద్యమం వికసించిన చెన్నై నగరంలో ఆ మేధావి విగ్రహాన్ని నిర్మించడం సముచితమని నేను భావిస్తున్నాను" అని స్టాలిన్ అన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకుడు పికె మూకయ్యదేవర్ జన్మస్థలం మధురై జిల్లాలోని ఉసిలంపట్టిలో ఆయన స్మారక చిహ్నాన్ని నిర్మిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

మూకయ్యదేవర్ ఏప్రిల్ 4, 1923న ఉసిలంపట్టిలో జన్మించారు. పసుంపొన్ ముత్తురామలింగ తేవర్ నమ్మకాన్ని సంపాదించిన తర్వాత ఆయన చిన్న వయసులోనే ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు.

భారత్, థాయిలాండ్‌ల మధ్య సాంస్కృతిక బంధం

- థాయి రామాయణాన్ని వీక్షించిన ప్రధాని మోడీ
- ప్రధాని షినవ్రతతో భేటీ

బ్యాంకాక్ : ఆరవ బిమ్స్‌టెక్ సదస్సులో పాల్గొనేందుకు రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ థాయిలాండ్ ప్రధాని పెటొంగ్‌టార్న్ షినవ్రతతో చర్చలు జరిపారు. ఉదయం ఆయన ఇక్కడకు చేరుకున్న వెంటనే గౌరవ వందనం స్వీక రించారు. థాయి రామాయణ్ ప్రదర్శనను తిల చించారు. భారత్, థాయిలాండ్ భవిష్యత్ భాగస్వామ్యానికి ఒక మార్గాన్ని రూపొందించడంపై ఇరువురు నేతలు విస్తృతాంశాలపై చర్చించారని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ పోస్టులో తెలిపారు. భారత్, థాయిలాండ్‌ల మధ్య గల సుసంపన్నమైన నాగరిక సంబంధా లను రామాయణ ప్రదర్శన కనబరిచిందని ప్రధానమంత్రి కార్యాలయం ఎక్స్ పోస్టులో పే ర్కొంది. "ఎవరికీ లేని ఒక సాంస్కృతిక బంధం! ఆకర్షణీయమైన థాయి రామాయణ ప్రదర్శనను వీక్షించాం. ఇరు దేశాల మధ్య గల సాంస్కృతిక, నాగరిక సంబంధాలను అందంగా, అద్భుతంగా ప్రదర్శించిన ఇదొక మంచి అనుభవం." అని ప్రధాని మోడీ ఎక్స్ పోస్టులో వ్యాఖ్యా నించారు. ఆసియాలోని అనేక ప్రాంతాల్లో ప్రజల హృదయాలను, సాంప్రదాయాలను ఈ రామాయనం కలుపుతుందని మోడీ పేర్కొన్నారు. సాయంత్రం బిమ్స్‌టెక్ సదస్సులో భాగంగా థాయిలాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల నేతలను కలుసుకున్నారు. బంగాళాఖాతం ప్రాంతంలో ప్రాంతీయాభివృద్ధి, అనుసంధానత, ఆర్థిక ప్రగతిని పెంపొందించే వేదిక బిమ్స్‌టెక్ అని మోడీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సముద్ర జలాల సహకారంపై ఒప్పందం కుదుర్చుకోనున్నారు. థాయిలాండ్‌లో పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ శ్రీలంక వెళతారు.



దంచికొట్టిన వాన

(మొదటిపేజీ తరువాయి)

దంచికొట్టింది. చాలా ప్రాంతాల్లో రోడ్లు నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నాలాలు, డ్రయినేజీలు పొంగి పొర్లాయి. పలు బస్తీలు, కాలనీల్లో ఇండ్లలోకి నీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఖైరతాబాద్‌లోని మెర్క్యురీ హెూటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. సచివాలయం ముందుభాగం చెరువును తలపించింది. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద ప్రవహించడంతో ట్రాఫిక్ జామ్ అయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. ఈ వర్షాల వల్ల చార్మినార్‌లోని ఓ మీనార్‌పై నుంచి పెచ్చులు ఊడిపోయి భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం ముందు పడ్డాయి. పెచ్చులుడిన భాగాన్ని గుర్తించిన పురావస్తు శాఖ అధికారులు.. మరమ్మతులు నిర్వహిస్తామని తెలిపారు. చైతన్యపురి ఫణిగిరి కాలనీలోని కొసగుండ్ల లక్ష్మీ నర్సింహ్మస్వామి దేవాలయం పక్కన శివాలయం మూసీ మధ్యలో ఓ బండపై ఉండగా.. అక్కడ ఇద్దరు మేస్త్రీలు దిమ్మెను నిర్మిస్తుండగా భారీ వర్షం కురవడంతో వారు అక్కడే చిక్కుకుపోయారు. అధికారులు వారిని రక్షించారు.



పిడుగుపాటుకు ఇద్దరు

మహిళా కూలీలు మృతి

నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలంలో ఘటన

ఉప్పునుంతల : పిడుగుపాటుకు ఇద్దరు మహిళా కూలీలు మృతిచెందారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలంలోని కోడోనిపల్లి గ్రామంలో గురువారం జరిగింది. ఎస్ఐ సర్దం హుస్సేన్, రెవెన్యూ ఆర్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం అకస్మాత్తుగా భారీ వర్షంతోపాటు పిడుగు పడింది. దీంతో వేరుశనగ పొలంలో పని చేస్తున్న సుంకరి సైదమ్మ(35), వీరమ్మ(55) అక్కడికక్కడే మృతిచెందారు. గాయపడిన సుంకరి లక్ష్మమ్మను స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ సర్దం హుస్సేన్, రెవెన్యూ శాఖ ఆర్ఐ శేఖర్ ఘటనా స్థలానికి వెళ్లి పంచనామా చేశారు.



నాజీ సెల్యూట్‌కి మొదటి ఓటమి

అమెరికాను 'మళ్లీ' గొప్ప దేశంగా తయారు చేస్తాననే నినాదం ఇచ్చి ట్రంప్ అధ్యక్ష పీఠాన్ని దక్కించుకోగలిగాడు. 'మళ్లీ' అనే మాటకు అర్థం ఏమిటో నినాదం ఇచ్చిన ట్రంప్ చెప్పాలి. మళ్ళీ అంటే కొలంబస్ అమెరికా ఖండాన్ని కనుగొని, స్థానిక జాతులను ఊచకోత కోసి ఆక్రమించిన కాలమా, లేక ఆఫ్రికా ఖండ ప్రజలను బానిసలుగా కొని తెచ్చుకుని, దేశ సంపదను పెంచుకున్న కాలమా, లేక 30 ఏండ్ల పాటు వియత్నాం ప్రజలపై బాంబుల వర్షం కురిపించిన కాలమా, లేక చిలీ దేశ అధ్యక్ష భవనంపైకి అమెరికా సైనికులను విమానం ద్వారా దింపి సోషలిస్ట్ అధ్యక్షుడు అలెండిని హత్య చేసిన కాలమా- ఇలా చెప్పుకుంటూ పోతే అమెరికా చేసిన పాపాల పుట్ట బద్దలవుతుంది- ఇందులో ఏది అమెరికాను గొప్పగా చేసింది?

ఏది ఏమైనా, అమెరికాను ప్రపంచం మొనగాడుగా తీర్చిదిద్దడానికి ట్రంప్ టీం చాలా ఆయాస పడుతున్నది. ట్రంప్ అమెరికాలో ఉండి ప్రపంచ దేశాలను బెదిరిస్తుంటే, ఆయన ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చిన్నచిన్న దేశాలు పర్యటిస్తూ వాటిని బెదిరిస్తున్నాడు. కుటుంబ సమేతంగా వాన్స్ గ్రీన్ ల్యాండ్ వెళ్ళింది..విహారయాత్రకు కాదు.. ఆ చిన్ని దేశాన్ని బెదిరించడానికి అని ఇప్పుడు అందరికీ అర్థమైంది.

అనుకున్నట్టుగానే, ఎవరి విజ్ఞప్తులకు లొంగకుండా ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్ కత్తి దూశాడు. ఈ కత్తి వేటునుంచి ప్రకతి వైపరీత్యాలతో తల్లడిల్లుతున్న దేశాలకైనా మినహాయింపు దొరకలేదు. చైనాతో సంబంధాలు ఉన్నాయని అనుమానం ఉన్న దేశాలకు మరింత వడ్డింపు జరిగింది. పాపం, అమెరికాను గొప్ప చేయడానికి ఎంత కష్టపడుతున్నాడో అర్థం చేసుకోవడానికి ట్రంపు నిన్న ప్రకటించిన జాబితా చూస్తే తెలుస్తుంది. మానవమాత్రులు లేని హెర్డ్ ద్వీపం మీద, మెక్డోనాల్డ్ ద్వీపం మీద కూడా టారిఫ్‌లు వేశాడు. ఈ టారిఫ్‌ల వడ్డన గురించి ట్రంప్ ఏమంటున్నాడో తెలుసా? 'ఇది మా ఆర్థిక స్వాతంత్ర ప్రకటన' అన్నాడు. ఈ టారిఫ్‌ల బారి నుంచి తప్పించుకునే 'సురక్షితమైన ప్రాంతం భూభాగం మీద ఎక్కడా లేదు' అని ఆస్ట్రేలియా ప్రధాని చమత్కరించాడు.

అమెరికాను గొప్ప దేశంగా చేయటం అంటుంచి, టారిఫ్ యుద్ధంతో దానిని ప్రపంచ శత్రువుగా చేయటం జరిగింది. ప్రపంచదేశాలలోనే కాదు, సొంత గడ్డపై కూడా ట్రంప్ టీంపై వ్యతిరేకత పెరుగుతున్నది. పాలస్తీనాకు అనుకూలంగా ఉన్న స్వదేశీ విద్యార్థులను నిర్దాక్షిణ్యంగా కటకటాల వెనక్కి నెట్టడం జరుగుతున్నది.

ట్రంప్, ఎలన్ మస్క్‌లు కూడబలుక్కుని ప్రత్యేకంగా సష్టించిన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిసియెన్సీ వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించి, భయపెట్టి ఇంటికి సాగనంపింది.

ప్రపంచంలోనే నెంబర్ వన్ కోటీశ్వరుడైన ఎలన్ మస్క్ అమెరికాలోని ఏ ఎన్నికల్లోనూ గెలవలేదు. అలాగని ప్రభుత్వ ఉద్యోగి కాదు. ట్రంప్ టీంలో చేరటానికి ఆయనకున్న ఒకే ఒక అర్హత ట్రంప్ గెలుపు కోసం 20 కోట్లు ఖర్చు పెట్టిన కుబేరుడు. దానికిగాను ట్రంప్ ప్రభుత్వంలో నంబర్ 2గా అందరి మీద పెత్తనం చెలాయిస్తున్నాడు. ఈ విధంగా ప్రభుత్వ పనిలో, ఇతర డిపార్టుమెంటుల పనిలో జోక్యం చేసుకోవడాన్ని అనేకమంది రాజ్యాంగేతర శక్తిగా చూస్తున్నారు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వాపోతున్నారు. ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవం రోజున మస్క్ వేదిక పైనుంచి నాజీ తరహా సెల్యూట్ చేయడం చాలా మందికి నచ్చలేదు. రాబోయే ఫాసిస్టు పాలనకు సూచనగా వారు భావించారు. ఆ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా టెస్లా కార్ల షోరూములు దాడులకు లక్ష్యం అయ్యాయి.

ఇప్పుడు తాజాగా, రెండు రోజుల క్రితం విస్కాన్సిన్ సుప్రీంకోర్టు జడ్జి ఎన్నికలలో ట్రంప్, మస్క్‌లు బలపరచిన రిపబ్లికన్ అభ్యర్థి బ్రాడ్ స్కిమెల్ ఓడిపోయాడు. స్కిమెల్‌ను గెలిపించటం ఒక్కటే లక్ష్యం కాదు, ప్రత్యర్థి డెమోక్రట్ అభ్యర్థి సుసాన్ క్రాఫోర్డ్ ను ఓడించడం చాలా అవసరమని మస్క్ భావించాడు. అందుకుగాను తీవ్రంగా కృషి చేశాడు. బ్రాడ్ స్కిమెల్ గెలుపు కోసం 25 మిలియన్ల డాలర్లు ఖర్చు చేశాడు. పొదుపు పేరిట ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్వాసన చెప్పిన మస్క్, బ్రాడ్ స్కిమెల్ గెలుపునకు డాలర్లు వెదజల్లాడు. సూసాన్‌కు వ్యతిరేకంగా పిటిషన్‌పై సంతకం పెట్టిన ప్రతి ఒక్కరికి 100 డాలర్లు ఇచ్చాడు మస్క్. సింపుల్‌గా చెప్పాలంటే గొప్పగా చెప్పుకునే అమెరికా ప్రజాస్వామ్యంలో చట్ట బద్ధంగా ఓట్లు కొనుగోళ్లు చేశాడు మస్క్. డబ్బుతో కొనలేనిది ఏమి లేదనేది మస్క్ మొదటి నుంచి నమ్మిన సిద్ధాంతం. డబ్బు ఖర్చు పెట్టి సుసాన్ ఓడించాలని అనుకున్నారు ట్రంప్, మస్క్‌లు. కారణం ట్రంప్ విధానాలను గట్టిగా వ్యతిరేకించే లాయరే గాక, కార్మిక హక్కులు, ఎల్‌జీటీబీక్యు, ఇతర సామాజిక సమస్యలపై పోరాడే వ్యక్తి సుసాన్ క్రాఫోర్డ్. అయినా ట్రంప్ అభ్యర్థి ఘోరంగా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. నవంబర్ లో జరిగిన అధ్యక్ష ఎన్నికలలో అక్కడ ట్రంప్‌కే ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఇప్పుడు పరిస్థితి తలక్రిందులయింది.

ఏప్రిల్ 2న ప్రకటించిన అమెరికా టారిఫ్‌ల విధింపు ప్రపంచ మంతటా ఒక సంచ లనం అయితే, విస్కాన్సిన్‌లో ట్రంప్ అభ్యర్థి ఓడిపోవడం అమెరికాలో మరో సంచలనంగా మారింది. దీనిని ట్రంప్ ఓటమిగానే అమెరికా ప్రజలు చూశారు.


గవర్నమెంట్ ఎఫిసియన్సీ డిపార్ట్మెంట్ ద్వారా చేసిన దుందుడుకు చేష్ట లకు ఈ ఓటమి తోడైంది. మస్క్ త్వరలోనే ట్రంప్ టీమ్ లో నుంచి బయటికి పోవ టమో/ పంపటమో జరుగు తుందని వార్తలు విన వస్తున్నాయి. ఇదే విషయాన్ని ట్రంప్ తన సహచరుల వద్ద చెప్పినట్టు తెలుస్తున్నది. ఇది ట్రంప్ కే కాదు, నాజీ సెల్యూట్‌కి కూడా మొదటి ఓటమి అవుతుంది.



- కర్లపాలెం

రేవంత్ సర్కార్‌కు 'సుప్రీం' షాక్!

సంపాదకీయం



హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూముల వ్యవహారం మళ్లీ భారత అత్యున్నత న్యాయస్థానానికే చేరింది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కేసును సుప్రీంకోర్టులో గెలిపించుకొచ్చామని గొప్పలకు పోయిన తెలంగాణ సర్కార్‌కు అదే ధర్మాసనం మొట్టికాయలు వేసింది. హెచ్‌సీయూ భూముల్లో పనులాపాలని కీలక ఆదేశాలు జారీచేసింది. నెలరోజుల్లో నిపుణుల కమిటీ వేసి, ఆరునెలల్లో రిపోర్టు అందజేయాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కంచ గచ్చిబౌలిని సందర్శించి ఈనెల పదహారులోపు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. దీన్ని పాటించకపోతే వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. హెచ్‌సీయూ భూములపై దాఖలైన రిట్ పిటిషన్‌ను గురువారం విచారించిన ద్విసభ్య ధర్మాసనం పైవ్యాఖ్యల్ని చేసింది. అంతకన్నా ముందు భూమి మాదంటే.. మాదేనని ప్రభుత్వం, అటు వర్సిటీ వాదించుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో భూముల్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి ఐక్య కార్యచరణ కమిటీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త ఆందోళన, అరెస్టు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వేలం పాటను ఆపి భూముల్ని వర్సిటీకే అప్పగించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్ పరస్పర ఆరోపణల పర్వం, సందట్లో సడేమి యాలా సర్కార్ మీద బీజేపీ ఒంటికాలుపై లేవడం.. వెరసి రాష్ట్ర రాజకీయమంతా ఒక్కసారిగా 'భూమి' చుట్టూ తిరిగింది.


ఈ భూముల వేలం వల్ల పర్యావరణం దెబ్బతింటున్నదని విద్యార్థులు చేస్తున్న ఆందోళనలో న్యాయముంది. అయినా సరే, సర్కార్ దొంగచాటుగా పనుల్ని చేపట్టింది. అక్కడి చెట్లను జేసీబీలతో తొలగించింది. బుల్డోజర్లతో తొక్కించింది. దీన్ని అడ్డుకున్నందుకు విద్యార్థులను జుట్టు పట్టుకుని ఈడ్చి మరీ పోలీసులతో వాహనాల్లో కుక్కింది. జరుగుతున్న ఘోరాన్ని చూస్తే ఎవరు న్యాయం కోసం పోరాడుతున్నది, ఎవరు అన్యాయానికి పాల్పడుతున్నది స్పష్టంగా కనిపిస్తున్నది. ఇప్పుడు భూమి ఎవరిదన్న సమస్య కాదు, అది వర్సిటీకే చెందాలనేది ప్రజల డిమాండ్. సుప్రీం ఆదేశాల్ని రేవంత్ సర్కార్ పాటించాలి. లేదంటే ప్రతిఘటన తీవ్రమవుతుంది!

హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో ఇప్పటిదేం కాదు, పాతదే. అయితే 'తిలాపాపం.. తలా పిడికెడు' అన్నట్టు పాలకులందరి పాపం ఇందులో దాగుంది. దీనికి సంబంధించిన కేసు ఏండ్లుగా కోర్టులో నడుస్తూ ఈ మధ్య ఓ కొలిక్కివచ్చింది. ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో వర్సిటీకి చెందిన నాలుగు వందల ఎకరాల భూమిని కార్పొరేట్ సంస్థ ఐఎంజీకి కేటాయించింది. తీసుకున్న భూమికి బదులుగా గోపన్‌పల్లిలో 397 ఎకరాల భూమిని వర్సిటీకి ఇచ్చింది. అయితే భూమిని తీసుకున్న ఐఎంజీ అక్కడ చేస్తామన్న క్రీడల్ని అభివృద్ధి చేయకపోవడంతో తర్వాత వైఎస్సార్ ప్రభుత్వం రద్దుచేసింది. అప్పుడు ఆ భూమి వర్సిటీకే చెందాలనేది విద్యావంతులు, మేధావుల వాదన. హెచ్‌సీయూ భూముల్ని ప్రయివేటు వ్యక్తులకు కేటాయించేందుకు యూజీసీ నిబంధనలు ఒప్పుకోకపోయినా వాటిని భేఖాతర్ చేసేలా అప్పటి ముఖ్యమంత్రి వ్యవహరించారు. అభివృద్ధి చేయకపోతే తిరిగి స్వాధీనం చేసుకుంటామన్న ఒప్పందం కూడా చేసుకున్నట్టు లేదు. దీంతో ఐఎంజీ సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. తీర్పు సర్కార్‌కే అనుకూలంగా రావడంతో సుప్రీంకోర్టు మెట్లెక్కింది. ఇంతకాలానికి ఆ పిటిషన్‌ను తోసిపుచ్చడంతో భూమి సర్కార్‌కే కేటాయించినట్లయింది.

ఇదంతా ఓవైపు నడుస్తుండగానే రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలోని కంచ గచ్చిబౌలిలో ఉన్న ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ)కి అప్పగించింది. కార్పొరేట్ల వ్యాపార ప్రయోజనాలకు కట్టబెట్టేందుకు వేలానికి సిద్ధమైంది. దీనిపై రాజకీయ చర్చ పెరగడంతో ముఖ్యమంత్రి అసెంబ్లీలో స్పందించాల్సి వచ్చింది. 'అక్కడ వన్య ప్రాణులున్నాయని ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయి. కానీ వాటికన్నా ఎక్కువ అక్కడ గుంటనక్కలే ఉన్నాయని' బీఆర్ఎస్‌ను ఉద్దేశించి కౌంటర్ ఇచ్చారు. అక్కడున్న చిన్నపక్షికి కూడా ఇసుమంత నష్టం కూడా వాటిల్లదని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్నదేమిటి? ముఖ్యమంత్రి చెబుతున్నట్టు అక్కడ గుంటనక్కలే ఉండొచ్చు కాక, మరి పశుపక్షాదులు, జింకలు, దుప్పులు ఎందుకు మృత్యువాత పడుతున్నాయి? నెమళ్లు దిక్కుతోచని స్థితిలో ఎందుకు కొట్టుమిట్టాడుతున్నాయి. బుల్డోజర్ల తాకిడికి, శబ్దానికి అక్కడున్న జంతువులు భయభ్రాంతులకు గురవుతున్నాయి, చచ్చిపోతున్నాయి. ఒక జింక మృత్యువాత పడ్డ దృశ్యం మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడం పలువురిని భావోద్వేగానికి గురిచేసింది. రేవంత్ దీనికేం సమాధానం చెబుతారు?

వర్సిటీ భూమిని ఇంచు కూడా ప్రభుత్వం తీసుకోవడం లేదని కొందరు మంత్రులు అంటున్నారు. కానీ సర్కార్ దాగుడుమూతల్ని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ కుండబద్ధలు కొట్టారు. వర్సిటీ ప్రాంగణంలో భూములకు సంబంధించి రెవెన్యూ సర్వేనే చేపట్టలేదని, అక్కడ ఐటీ, ఇతర ప్రాజెక్టుల ప్రతిపాదనల్ని అంగీకరించలేదని చెప్పారు. ఇది అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ భూముల వేలం వల్ల పర్యావరణం దెబ్బతింటున్నదని విద్యార్థులు చేస్తున్న ఆందోళనలో న్యాయముంది. అయినా సరే, సర్కార్ దొంగచాటుగా పనుల్ని చేపట్టింది. అక్కడి చెట్లను జేసీబీలతో తొలగించింది. బుల్డోజర్లతో తొక్కించింది. దీన్ని అడ్డుకున్నందుకు విద్యార్థులను జుట్టు పట్టుకుని ఈడ్చి మరీ పోలీసులతో వాహనాల్లో కుక్కింది. జరుగుతున్న ఘోరాన్ని చూస్తే ఎవరు న్యాయం కోసం పోరాడుతున్నది, ఎవరు అన్యాయానికి పాల్పడుతున్నది స్పష్టంగా కనిపిస్తున్నది. ఇప్పుడు భూమి ఎవరిదన్న సమస్య కాదు, అది వర్సిటీకే చెందాలనేది ప్రజల డిమాండ్. సుప్రీం ఆదేశాల్ని రేవంత్ సర్కార్ పాటించాలి. లేదంటే ప్రతిఘటన తీవ్రమవుతుంది!

వాస్తవికతతో నోబెల్ సాధించిన చైనా రచయిత


డాక్టర్ దేవరాజు మహారాజు

పన్నెండేళ్ళ వయసులో అక్షరాలపై ఉన్న మమకారమే గ్వాన్ మొయిని తర్వాత కాలంలో విద్యావంతుణ్ణి చేసింది. అక్షరాలతో పెనవేసుకుపోయిన గాఢమైన అనుబంధమే తర్వాత కాలంలో రచయితను చేసింది. సాహిత్య నోబెల్ సంపాదించి పెట్టింది. బడి మాన్పించి పశువుల్ని కాయమన్నప్పుడు గ్వాన్ మొయి (మో.యాన్ అసలు పేరు) అచ్చయిన కాగితపు ముక్కలన్నీ ఏరుకుని ఆబగా కూడ బలుక్కుని చదివేవాడు. చివరికి డిక్షనరీ దొరికితే దాన్ని కూడా చదివేవాడు. తెలిసీ తెలియక చేసిన ఆ పనులే అతనికి పదాలతో పరిచయమేర్పరిచాయి. పదాలకు అర్థాలు తెలియ జేశాయి. తర్వాత కాలంలో ఆ పరిజ్ఞానం పనికొచ్చింది. దూరంగా వినిపించే జానపద గీతాలు అతనిలో ఒక నూతన చైతన్యాన్ని నింపేవి. పాటల్లోని జన జీవితాన్ని, ప్రత్యక్షంగా తను చూస్తున్న జన జీవితంతో సమన్వయం చేసుకుని ఆలోచన పెంచుకునేట్లు చేశాయి.అందుకే ఆయన రచనలన్నింటా జానపద సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి, పైరు గాలి, మూగజీవాలు అన్నీ చోటుచేసుకున్నాయి. జనభాషను, జనయాసను, జన ఘోషను నింపుకుని అతని కలం ముందుకు సాగింది.

చైనా సాహిత్యరంగానికి తొలి నొబెల్ సాధించి పెట్టిన నవలాకారుడు, కథా రచయిత మో యాన్1955 ఫిబ్రవరి 17న షెండాంగ్ మండలంలోని గోఆమి గ్రామీణ ప్రాంతంలో పుట్టాడు. అసలు పేరు గ్వాన్ మొయి. కటిక దరిద్రం వల్ల ప్రాథమిక పాఠశాలలోనే చదువు మానుకోవాల్సి వచ్చింది. పశువుల్ని కాయాల్సి వచ్చింది. తినడానికి అన్నం లేక అడవిలో ఆకులు, గడ్డి, చెట్లబెరడు తిని కడుపు నింపుకోవాల్సిన పరిస్థితి. చదువుకోవడమన్నది అసలు ఊహలో లేని విషయం. సాంస్కృతిక విప్లవ నేపథ్యంలో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీలో మో యాన్ 1981లో సైనికుడిగా చేరాడు. పదేండ్లు సైన్యంలో వృత్తి ధర్మం నెరవేరుస్తూనే చదువుకోవడం ప్రారంభించాడు. ఒక్కొక్క పరీక్ష నెగ్గుకుంటూ 1991లో బీజింగ్ నార్మల్ యూనివర్సిటీ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ సాధించాడు. అతని అభిరుచిని గమనించి సైన్యంలోని సాహిత్య సాంస్కృతిక విభాగంలో ఉపాధ్యాయుడిగా నియమించారు.

సైనికుడిగా, ఉపాధ్యాయుడిగా ఉన్న గ్వాన్ మెయి రచయితగా మారగానే తన కలం పేరు మో యాన్ అని ఎందుకు పెట్టుకోవాల్సి వచ్చిందంటే - 1950లలో విప్లవ రాజకీయ ధోరణులు తీవ్రంగా ఉన్నందువల్ల "మనసులో ఉన్నది మాట్లాడకు" అని అతని తల్లిదండ్రులు అతణ్ణి హెచ్చరించారు. యువకులు, ఉద్రేకపరులూ అయినవారు సహజంగా నిజాయితీగా నిజాలు మాట్లాడి కష్టాలు కొని తెచ్చు కుంటారని పెద్దవాళ్ల భావన! ఆ హెచ్చరికల ప్రభావం వల్లనే గ్వాన్ మొయి తన కలం పేరు "మాట్లాడకు" (మో యాన్) అని అని స్థిరపరుచుకున్నాడు. మో యాన్ - అంటే చైనీస్ మాండరిన్ భాషలో "మాట్లాడకు" అని అర్థం! అయితే తను చెప్పదల్చుకున్నదంతా ఆపేరుతో రాసేసి, చివరకు నొబెల్ కూడా సాధించాడు.

మో యాన్ కథలు విరివిగా రాసినా ఆయనకు నవలా రచయితగానే గుర్తింపు వచ్చింది. తొలి నవల 'వసం తపు రాత్రిపై కురిసిన వర్షం 1981' తన ఇరవై ఆరవ యేట సైనికుడిగా ఉన్నప్పుడే వెలువరించాడు. రెండవ నవల 'వెల్లుల్లి గీతాలు'. ఈ రెండూ దాదాపు వ్యవసాయదారుల జీవితాల ఆధారంగా వెలువడినవే. తమ పంటల్ని తక్కువ ధరలకు కొంటున్న ప్రభుత్వ సంస్థల మీద రైతులు తిరుగుబాటు 'గార్లిక్ బాలెడ్స్'లో వర్ణించబడింది. తను పుట్టి పెరిగిన గో ఆమి పల్లె ప్రాంతంలోని మనుషులు, వారి నడవడి, ఆచార వ్యవహారాలు, జీవితం, సమస్యలు ఉన్నది ఉన్నట్లుగా చిత్రించడం వల్ల బహుశా ఈయనను వాస్తవ సృజనకారుడిగా నొబెల్ కమిటీ అభివర్ణించిందేమో! తర్వాత వెలువడిన నవల 'ఎర్రజొన్నలు'. జపాన్ వారు చొరబడడం, వారితో ఘర్షణ అన్ని రంగాలపై దాని ప్రభావం.. వివరంగా కాలానుగుణంగా వర్ణించిన నవల అది. దీని ఇంగ్లీషు అనువాదం ప్రపంచ పాఠకులకు అందగానే దీన్ని chronological Noveగా గుర్తించడంతో పాటు, టైం పత్రిక మోయాన్‌ను అత్యంత ప్రతిభావంతుడైన, ప్రసిద్ధుడయిన చైనా రచయితగా నమోదు చేసింది.

మనుషులకు మనుషుల్ని తినే అలవాటుంటే దాన్ని 'కెనబాలిజం' అంటారు. దాన్ని తాగుడుకు అన్వయించి మోయాన్ 'సారాయి స్వాతంత్ర్యం' అనే నవల రాశాడు. అంటే మనుషులు తెలిసి తెలిసి తప్పును తాము తినే ప్రక్రియగా తాగుడును- రచయిత వ్యంగంగా చిత్రీకరించాడు. వ్యంగ్య పైభావం వల్ల ఈ నవల ప్రజాదరణ పొందింది. అలాగే 'పెద్ద వక్షోజాలు వెడల్పాటి పిరుదులు' శీర్షికతో వెలువడ్డ నవల. పాఠకుల్ని, మార్కెట్‌ను ఆకర్షించ డానికి ఆ పేరు పెట్టి ఉంటారు. కానీ, అదేదో సెక్స్ నవల అనుకుంటే పొరపాటు. నిజానికి ఇది ఒక తల్లి ఏడుగురు కూతుళ్ల కథ. క్వింగ్ రాజవంశ పతనం నేపథ్యంలోంచి వచ్చింది. జపాన్ వారి బుల్లెట్లకు ఒక బొమ్మ రొమ్ములు తునాతునకలై పోవడం ఇతివృత్తం. చైనాలో జపాన్ చొరపాటు దారుల అఘాయిత్యాల్ని వర్ణించింది. అయితే ఇందులో జాంగువాన్ జున్టాంగ్ అనే పాత్ర తన పట్టణంలోని మహిళలనందర్నీ ఒక పండగ సందర్భంగా వారి వక్షోజాల్ని తాకి, ఆశీర్వదించడం జరుగుతుంది. ఇలాంటి కొన్ని సంఘటనల్ని వామపక్ష వాదులు వ్యతిరేకించారు. ఎంతో దుమారం చెలరేగింది. వివాదాస్పదమైంది. అయినా కూడా రెండు పెద్ద అవార్డులు ఈ నవలకు దక్కాయి. 2005లో కిరియము ప్రైయిజ్ 2007లో మ్యాన్ ఏసియన్ లిటరరీ ప్రైజ్ లభించాయి. వివాదాలకు దారితీసే అంశాలు కొన్ని ఉన్నా, స్థూలంగా జన సంఘర్షణను, ఉద్యమ స్ఫూర్తిని చిత్రించినందుకు రచయితకు ఆ గౌరవాలు దక్కాయి. 2011వ సంవత్సరంలో మావో డున్ లిటరరీ ప్రైజ్ సాధించి పెట్టిన నవల- కప్ప'. బలవంతంగా చేసే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు - వాటి పర్యవసానాలు ఇందులో లిటరరీ వర్ణించబడ్డాయి. ఆ అపరేషన్లకు ప్రత్యక్షసాక్షిగా ఉన్న ఒక మంత్రసాని దృష్టిలోంచి ఈ నవల రాయబడింది. ఈ రచయితకు మరొకరికార్డు కూడా ఉంది. జీవన్మరణాల ఇతి వృత్తంగా సాగినా నవలను (Life and death are wearing weout) కేవలం నలభైరెండు రోజుల్లో రాయ గలగడం, పైగా అందులో ఐదులక్షల పాత్రలకు రూపకల్పన చేసి వాటిని నిర్వహించ గలగడం!



మనుషులకు మనుషుల్ని తినే అలవాటుంటే దాన్ని 'కెనబాలిజం' అంటారు. దాన్ని తాగుడుకు అన్వయించి మోయాన్ 'సారాయి స్వాతంత్ర్యం' అనే నవల రాశాడు. అంటే మనుషులు తెలిసి తెలిసి తప్పును తాము తినే ప్రక్రియగా తాగుడును-రచయిత వ్యంగంగా చిత్రీకరించాడు. వ్యంగ్య పైభావం వల్ల ఈ నవల ప్రజాదరణ పొందింది. అలాగే 'పెద్ద వక్షోజాలు వెడల్పాటి పిరుదులు' శీర్షికతో వెలువడ్డ నవల. పాఠకుల్ని, మార్కెట్‌ను ఆకర్షించ డానికి ఆ పేరు పెట్టి ఉంటారు. కానీ, అదేదో సెక్స్ నవల అనుకుంటే పొరపాటు. నిజానికి ఇది ఒక తల్లి ఏడుగురు కూతుళ్ల కథ. క్వింగ్ రాజవంశ పతనం నేపథ్యంలోంచి వచ్చింది. జపాన్ వారి బుల్లెట్లకు ఒక బొమ్మ రొమ్ములు తునాతునకలై పోవడం ఇతివృత్తం. చైనాలో జపాన్ చొరపాటు దారుల అఘాయిత్యాల్ని వర్ణించింది. అయితే ఇందులో జాంగువాన్ జున్టాంగ్ అనే పాత్ర తన పట్టణంలోని మహిళలనందర్నీ ఒక పండగ సందర్భంగా వారి వక్షోజాల్ని తాకి, ఆశీర్వదించడం జరుగుతుంది. ఇలాంటి కొన్ని సంఘటనల్ని వామపక్ష వాదులు వ్యతిరేకించారు. ఎంతో దుమారం చెలరేగింది. వివాదాస్పదమైంది. అయినా కూడా రెండు పెద్ద అవార్డులు ఈ నవలకు దక్కాయి.

ఇంత అత్యాధునిక యుగంలోకి ప్రవేశించినా- ఈ చైనా రచయిత కలం, కాగితాన్ని మాత్రమే నమ్ము కున్నాడు. అత్యాధునిక సౌకర్యాలు ఎన్నివచ్చినా తన కలానికి, కాగితానికి మించినవి లేదంటాడు. ఆలోచిస్తూ ఒక్కొక్క మాట కలంతో కాగితంపై రాయడంలో ఉన్నా ఆనందం, సౌకర్యం, అనుభూతి మరే ఇతర సాధానాల్లో దొరక వంటాడు. 1998లో చీవబఘ్‌స్ అంతర్జాతీయ బహుమతి, 2010లో మోడరన్ లాంగ్వేజస్ అసోసియేషన్ వారి గౌరవ సభ్యత్వం మోయాన్‌కు లభించాయి. కొన్ని నవలలు చాలా చిత్రాలుగా రూపొందించి ప్రపంచ ఖ్యాతి నార్జిం చాయి. అందులో ముఖ్యంగా చెప్పుకోదగ్గవి Red Sorghum (1987), Happy Times (2000). ఈ రెండు చిత్రాలకు దర్శకుడు జాంగ్ యిమామ్. 2003లో వెలువడ్డ మరో చిత్రం Nmamకు దర్శకుడు హుఆ జియాంకి.

ఇరవయ్యవ శతాబ్దపు చైనా జీవితం, చరిత్ర, ఆంత్రపాలజీ, జానపద సాహిత్యం, కొన్ని కల్పనలు, ఎక్కువగా వాస్తవాలు కలగలిపి తన సృజనాత్మక సాహిత్యానికి రూపకల్పన చేసిన రచయిత మోయాన్. అంతేకాదు, మానవుడి అత్యాశను, అవినీతిని బాహాటంగా విమర్శించి సంచలనం సృష్టించిన రచయిత కూడా! ఒకానొక కాలంలో కమ్యూ నిస్టు పార్టీకి సన్నిహితంగా మెలిగినవాడైనా కొన్ని సందర్భాల్లో దానితో విభేదించాడు. అలాగే పార్టీ కూడా ఈయన రచనలను కొన్నిసార్లు విమర్శించింది. ఇది చైనా రచయితకు లభించిన తొలి సాహిత్య నొబెల్ పురస్కారమయినా, చైనా సంతతికి చెందిన పన్నెండుమందికి లోగడ నొబెల్ పురస్కారాలు అందాయి. అందులో ఆరు భౌతికశాస్త్రానికి, రెండు రసాయనిక శాస్త్రానికి, రెండు ప్రపంచశాంతికి, రెండు సాహిత్యానికి లభించాయి. అయితే అందులో పదిమంది అమెరికా, ఇంగ్లాండ్‌లలో స్థిరపడినవారే. గతంలో సాహిత్యానికి నొబెల్ స్వీకరించిన రచయిత ఫ్రాన్స్‌లో స్థిరపడ్డారు. ప్రస్తుతం నొబెల్ పొందిన వారు చైనాలో ఇద్దరున్నారు. ఒకరు పీస్ ప్రయిజ్ పొందిన లియుగ్జియాంబో జైళ్లో ఉండగా, మరొకడు సాహిత్యానికి నొబెల్ స్వీకరించిన వారు - మో యాన్!

వ్యాసకర్త: త్రిపురనేని రామస్వామి జాతీయ అవార్డు తొలి గ్రహీత

గూడులెగిరిపాయె... గుండెలవిసిపాయె...

సుదీర్ఘ కాలం కష్టపడి కట్టుకున్న తమ గూళ్లు క్షణకాలంలో గాల్లో కలిసిపోతున్నాయి. అనాది కాలంగా ఉన్న తన స్వంత నివాసాలు ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతున్నాయి. పుల్లలు, రెమ్మలు, ఆకులు కొమ్మలతో అందంగా నిర్మించుకున్న సుందర సౌధాలు రెప్పపాటు కాలంలో నేలకొరుగుతున్నాయి. పచ్చని పొదలనే పొదరిల్లుగా మలుచుకొని జీవించే సౌందర్య వన్యజీవుల ఆవాసాలు అరక్షణ కాలంలో ఆహుతి అయ్యాయి. యంత్రాల ధాటికి ప్రకృతి హరితవనాలు నిలవలేక ఓడి వాడిపోయాయి. నా ప్రాణాలు తీయుటకు కారణమేమని ప్రకృతి మాత హృదయం లేని యంత్రాలను ఎంత బతిమిలాడినా కనికరం లేని ఆ చలన యంత్రాలు వృక్ష కంఠాలను ఖండించాయి. గూళ్లలో పొదుగుతున్న తమ వంశపారపర్య పక్షి జాతులెన్నో ఆకస్మికత మానవ మృగదాడికి అంతమైపోయాయి. మేతకు వెళ్లిన తమ తల్లిదండ్రుల జాడలేక కాళ్లు, కళ్లులేని పసికూనలెన్నో అనాధలుగా మారిపోయాయి. ఆహారం కొరకు నోర్లు ఎగజాచి తల్లి పక్షి కోసం కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్న కూనపక్షుల నోళ్లల్లో మన్ను పడింది. ఇప్పుడే వస్తానని వెళ్లిన జింకతల్లి తన పిల్లలను ఎడబాసి కర్ణ కఠోరమైన శబ్దాల ధాటికి ప్రాణభయంతో పరుగులు తీసింది. ఎన్నో వన్యమృగాది పక్షుల జన్మనిచ్చిన పేగు బంధాలు




ఆత్మకూరి ప్రశాంతాచారి

తమ కన్న పిల్లల కోసం వెతుకుతూ మాతృ వేదనతో అల్లాడిపోయాయి. పాలు తాగే ప్రాయమున్న ఎన్నో పసి కూనలు ఆకలి అంటూ అరుస్తూ ఆర్తనాదాలు చేస్తున్నాయి. తమ స్వాధీన స్థలంలోకి ఎగబడి వచ్చే మానవ మృగజాతిని చూసి సమస్త వన్యమృగ జాతులు బెంబేలెత్తిపోతున్నాయి. ఇక ఈ భూమిపై జీవించే హక్కును కోల్పోయామంటూ మృగజీవులు బరువెక్కిన ఎదతో దు:ఖసముద్రంలో మునిగిపోయాయి. మానవాళి అసుర ప్రవర్తకు, స్వార్ధపూరిత పంతానికి బలైపోతున్న తమ ప్రకృతి మాతను కాపాడుకోలేక గోడున ఏడుస్తూ ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో సిగ్గుతో తలవాల్చుతున్నాయి. నిలువ నీడలేని బతుకులయ్యాయనే అనాధ భావనతో నిరాదరణ స్థితిలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నాయి. తమ కడుపుకోతకు కారణమైన వాళ్లకు మా కడుపు మంట తప్పక తగులుతుందనే శాపనార్థాలు పెడుతున్నాయి. హృదయ విధారకమైన ఘటనలో అవి ప్రాణభయంతో పరుగులు తీస్తున్నాయి. ఇదంతా కవిత్వం అనుకుంటున్నారా! కాదు మూగజీవి హృదయము నుంచి జాలువారే ఆక్రోశం. పచ్చని ప్రకృతిలో జీవించే వన్యమృగ పక్షులకు నేడు ఆవాసాలు లేకుండా అవుతుంది. చిటారు పొదల్లో , చిన్న కొమ్మలపైన జీవించే వన్య మృగాలు ఎన్నో అందమైన పక్షులు మనిషి నిలువెత్తు స్వార్థానికి వాటి నివాసాలను సైతం కోల్పోతున్నాయి. పర్యావరణ సమతుల్యతకు పాటుపడుతూ ఎలాంటి కాలుష్యానికి కారణం కాకుండా జీవించే అడవి మృగాలు అడవిలో జీవించే హక్కును కోల్పోతున్నాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రస్తుతం మనిషి చేసే ప్రకృతి విధ్వంసానికి జంతువులు, పక్షులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. నాడు భారతంలో అగ్నిదేవుడు ఖాండవ వనాన్ని దహించాలని చూసినప్పుడు ఖాండవ వన దహనంలో జరిత తన పక్షి పిల్లలను రక్షించుకొనుట కొరకు పరిపరి విధాల ప్రయత్నించింది. నేడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని పచ్చని అడవిని ప్రభుత్వమనే అగ్నిదేవుడు నిర్దాక్షిణీయంగా ధ్వంసం చేస్తుండగా ఎన్నో మాతృహృదయాలు గల జరిత లాంటి ఎన్నో వన్యమృగ,పక్షి జాతులు తమ పిల్లలను కాపాడుకోవడం కొరకు తల్లడిల్లిపోతున్నాయి. ప్రభుత్వ వైఖరిని ఎదిరించలేని ఆ మూగజీవాలు నిస్సహాయ స్థితిలో తమ గూడును కోల్పోయి దైనందిన బతుకును వెళ్లదీస్తున్నాయి. ఎటువైపు నుంచి ఏ ప్రమాదం ఏ క్షణంలో సంభవిస్తుందో అనే దినదిన గండ పరిస్థితుల్లో బిక్కుబిక్కుమంటూ కాలాన్ని గడుపుతున్నాయి. తాము నమ్ముకున్న ప్రకృతి మాత ప్రభుత్వం చేతిలో ప్రాణాలు వదిలే పరిస్థితిని చూస్తూ పరిపరి విధాల శోకిస్తున్నాయి. మానవుని దానవ స్వభావాన్ని తలుచుకొని గుండెదడతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నాయి. ప్రభుత్వ నిరంకుశ వైఖరికి అన్నెం పున్నెం ఎరగని మూగజీవాలు అకారణంగా బలవుతున్నాయి. ప్రకృతితో తమకున్న బంధాన్ని బంధుత్వాన్ని తలుచుకొని భవిష్యత్తులో ఆ బంధానికి తావుండదేమోనని మనోవేదనతో మగ్గిపోతున్నాయి. పాలక విపరీత దుశ్చర్యలకు మా మనుగడ అంతమవుతుందనే ఆవేదనతో అనుక్షణం అల్లాడుతున్నాయి. ఈ విపరీత ప్రకృతి అత్యాచారం భవిష్యత్ తరాలకు తీవ్ర శాపంగా మారుతుందనే సత్యవాక్కులను వెల్లడిస్తున్నాయి. భవిష్యత్తు ప్రపంచం సహజ ప్రకృతి రహితంగా అందవికార సౌందర్యంతో విరాజిల్లుతుందని దీవెనలను ఇస్తున్నాయి. మనిషి అమానవీయ వైఖరిని తలుచుకొని అసహ్యంతో అల్లంత దూరానికి ఆనవాళ్లు లేకుండా వెళ్లిపోతామని ప్రమాణం చేస్తున్నాయి. మేము మాట రాని మూగజీవాలం, ఎవరికి హాని చేయని పక్షి జాతులమంటూ తమ నిస్సహాయ స్థితిని ప్రకటించుకొని వైవిధ్యభరితమైన తమ జాతులను కాపాడమని దయా హృదయం లేని మానవ భూతాన్ని మరోమారు వేడుకుంటున్నాయి.

హెచ్ సియూ పరిధిలోని అటవీ ప్రాంతాన్ని ప్రభుత్వం నరికి వేయిస్తున్నందున, ఆ అడవిలో తలదాచుకుని నివాసాలను ఏర్పరుచుకున్న ఎన్నో వన్యమృగ, పక్షి జాతుల మనోవేదనను వర్ణనాతీతంగా రాసిన సందర్భంగా)

జీడీపీలో మూడో ఆర్థిక వ్యవస్థ...ఓ మైండ్‌గేమ్!

- సత్య

నరేంద్ర మోడీ అధికారానికి వచ్చిన తరువాత దేశ జీడీపీ 2015లో 2.1 లక్షల కోట్ల డాలర్ల నుంచి 2025లో 4.3 లక్షల కోట్ల డాలర్లకు చేరినట్లు, ఇది 105 శాతం పెరుగుదల అని ఐఎంఎఫ్ చెప్పింది. అయితే ప్రపంచంలో ఏ పెద్ద దేశమూ ఇంతటి అభివృద్ధి సాధించలేదని బీజేపీ ఐ.టి సెల్ అధినేత అమిత్ మాలవీయ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. జాతీయ, ప్రాంతీయ పత్రికలు కూడా ఈ వార్తకు పెద్ద ఎత్తున ప్రాచుర్యమిచ్చాయి. భజనపరుల సంగతి చెప్పేదేముంది, కీర్తి గీతాలు పాడుతున్నారు. బుర్రకు పని చెప్పకుండా చెవులప్పగించేవారుంటే కాకమ్మ కతలు ఎన్నైనా చెబుతారు. బీజేపీ పెద్దలు 2025 నాటికి ఐదు లక్షల కోట్ల డాలర్లకు పెంచుతామని గొప్పలు చెప్పుకున్న అంశం ఇక్కడ గుర్తుకు తెచ్చుకోవాలి. అలా ప్రచారం చేయటమే కదా ఆ పెద్దమనిషి ఉద్యోగం. వాస్తవం ఏమిటి, 2004లో మన్మోహన్ సింగ్ అధికారానికి వచ్చినపుడు బీజేపీ 709 బిలియన్ డాలర్లు కాగా 2014 నాటికి అది 2030 బిలియన్లకు పెరిగింది. ఏ ఎలిమెంటరీ స్కూలు విద్యార్థిని అడిగినా యుపిఏ పాలనా కాలంలో పెరుగుదల రేటు 186 శాతమని, 105 కంటే ఎక్కువని చెబుతారు. ఎవరన్నా గట్టిగా కాదు అంటే మున్సిపల్ అధికారులు వచ్చి నిబంధనలన్నీ సక్రమంగానే పాటించినా వారి ఇళ్ల గోడల నిర్మాణంలో ఇసుక, సిమెంటు పాళ్లలో తేడా కనిపిస్తోందని, హానికారక రంగులు వేశారంటూ వెంటనే బుల్డోజర్లతో కూల్చివేసే రోజులివి. వ్యంగ్యాన్ని భరించలేక ముంబైలో కునాల్ కమ్రా ప్రదర్శన జరిగిన హాలును ఎలా కూల్చివేశారో చూశాంగా!

టీవీ9 నిర్వహించిన సమావేశంలో ప్రధాని చెప్పిన కొన్ని అతిశయోక్తుల గురించి చూద్దాం. "నేడు ప్రపంచ కళ్లన్నీ భారత్ మీదే". 2014 మే 26న ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన మరుసటి రోజు నుంచీ పదాలు మార్పు ఉండవచ్చు తప్ప ఇదే పాట. ఏ ఒక్క అంతర్జాతీయ సమస్యలో అయినా లేదా వివాద పరిష్కారంలోనైనా భారత పాత్రను కోరిన దేశాలు గానీ, మోడీ ప్రమేయంగానీ ఉన్న ఉదంతం ఒక్కటంటే ఒక్కటి ఉందా? కానీ మోడీ చెప్పిందాన్ని మరోవైపు నుంచి చూస్తే నూటికి నూరు పాళ్లూ వాస్తవం. ఏమిటంటే మన మార్కెట్‌లో తమ వస్తువులను అమ్ముకోవటానికి, తమకు అవసరం లేని వాటిని మనకు అంటగట్టటానికి (ప్రపంచంలో నిషేధించిన అనేక పురుగుమందులు, రసాయనాలు, ఔషధాలు మన దగ్గర పుష్కలంగా దొరుకుతున్నాయి), ఇక్కడి కార్పొరేట్లకు మోడీ సర్కార్ ఇస్తున్న రాయితీల కారణంగా స్టాక్‌మార్కెట్లో పెట్టుబడులు పెట్టి లాభాలు తరలించుకుపోవటానికి మనవైపు చూస్తున్న మాట వాస్తవం.

"గత పదేళ్లలో జీడీపీని రెట్టింపు చేయటం అంకెలు కాదు, 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ దాటించి నూతన మధ్యతరగతిని సృష్టించాం.వారు కొత్త జీవితాన్ని ప్రారంభించారు, సచేతనంగా ఆర్థికవృద్ధికి తోడ్పడుతున్నారు". ప్రధాని చెప్తున్న ఈ మాటలకు వాస్తవ పరి స్థితికి లంకె కుదరటం లేదు. ఇరవై ఐదు కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి ఎగువకు లాగాం అంటూనే కనీసం ఆహార ధాన్యాలు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్న ఎనభై కోట్ల మందికి ఉచితంగా ఆహార భద్రతా పథకం కింద గోధుమలు, బియ్యం ఇస్తున్నామని అదే నోటితో చెప్పటం విన్నాం. ప్రపంచ ఆకలి సూచికలో తాజాగా 127లో 105వ దేశంగా ఉన్నాం. ఆకలిలేని (9.9), స్వల్ప (10 నుంచి 19.9), తీవ్రం (20 నుంచి 34.9), ఆందోళనకరం (35 నుంచి 49.9), అత్యంత ఆందోళనకరం (50 పైన) అనే ఐదు తరగతులుగా దేశాలను విభజిస్తే మన దేశం తీవ్ర తరగతిలో అంతకు ముందు గత పదేళ్లుగా కూడా ఉంది. అనూహ్య అద్భుతాలు లేదా నరేంద్ర మోడీకి కొత్తగా దైవిక శక్తులు వస్తే తప్ప దాన్నుంచి సమీప భవిష్యత్‌లో బయటపడే స్థితి దరిదాపుల్లో కూడా లేదు. పదేళ్లలో జీడీపీ రెట్టింపు అని గొప్పలు చెప్పుకుంటూ తమ భుజాలను తామే చరుచుకుంటూ శభాష్ అని చెప్పుకుంటున్నారు పాలకులు, ఆ పదేండ్లలో 2014



నుంచి 2024 వరకు మన ఆకలి సూచిక స్కోరు 28.2 నుంచి 27.3కు మాత్రమే తగ్గింది. దీనిలో అంత అభివృద్ధి ఎందుకు రాలేదు? అయినా సరే దీనికే పొంగిపోతున్నాం. ఇదే కాలంలో పాకిస్తాన్ స్కోరు 29.6 నుంచి 27.9కి తగ్గింది, మనకంటే మెరుగైన అభివృద్ధి అంటే పాకిస్తాన్ ఏజంట్లని ఎదురు దాడి చేస్తారు. పాక్ ర్యాంకు మన తరువాత 109, ఆకలిని ఎవరు ఎక్కువగా తగ్గించినట్లు? గత పదేళ్లలో చైనా స్కోరు ఐదు కంటే తక్కువే ఉందన్న వాస్తవాన్ని చెబితే నానా యాగీ చేస్తారు. అన్నం ఉడికిందా లేదా అని చూడటానికి ఒక మెతుకు పట్టుకు చూస్తే చాలు అన్నట్లుగా నరేంద్ర మోడీ అతిశయోక్తుల గురించి చెప్పుకోవటానికి ఈ ఒక్కటి చాలు.

ఆర్థిక విస్తరణలో జీ7, జీ20, బ్రిక్స్ దేశాలన్నింటి కంటే అసాధారణ వృద్ధి సాధించినట్లు వాణిజ్యశాఖ మంత్రి పియూష్ గోయల్ వర్ణించారు. త్వరలో జీడీపీలో భారత్ మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనుందని బీజేపీ పెద్దలు, వారి సమర్ధకులు నిత్యం ఊదరగొడుతుంటారు. ఇదొక మైండ్ గేమ్. ఆవు చేలో మేస్తుంటే దూడ గట్టున ఉంటుందా? ప్రస్తుతం జపాన్‌ను అధిగమించేందుకు మోడీ చూస్తున్నారని, 2027 తొలి ఆరు నెలల్లోనే 4.9 లక్షల కోట్ల డాలర్లతో జర్మనీని కూడా దాటించేస్తారని ఊదరగొడుతున్నారు. అవన్నీ గిడసబారిన దేశాలుగా మారుతున్నాయి. మనం పోల్చుకోవాల్సింది చైనాతో కదా! మన వృద్ధి రేటు చైనా, అమెరికా, జర్మనీ కంటే ఎక్కువగా ఉందని, గడచిన పదేళ్లలో భారత్ 105 శాతం పెరుగుదల సాధించగా చైనా 76, అమెరికా 66, జర్మనీ 44, ఫ్రాన్సు 38, బ్రిటన్ 28 శాతం పెరుగుదల సాధించిందని ఐఎంఎఫ్ చెప్పింది. లక్ష కోట్ల డాలర్ల మైలు రాయిని దేశం 2007లో దాటింది.తదుపరి 2014లో రెండు లక్షల కోట్లు దాటింది. 2032 నాటికి పది లక్షల కోట్ల డాలర్ల జీడీపీ కలిగిన దేశంగా మారుతుందని కొందరు ఆర్థికవేత్తలు జోస్యం చెప్పారు. వారి తర్కం ఏమిటి? 2021లో మూడు లక్షల కోట్లకు విస్తరించింది. కేవలం నాలుగేండ్లలోనే 4.3 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. ప్రతి 1.5 సంవత్సరాలకు (18 నెలలకు) ప్రస్తుత వేగంలో ఒక లక్ష కోట్ల డాలర్లు పెరుగుతున్నది. ఇదే కొనసాగితే 2032 నాటికి 10 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుంది.

కొంత మందికి అంకెలతో ఆడుకోవటం వెన్నతో పెట్టిన విద్య. అంతా అద్భుతంగా ఉందని చెబుతూనే 2025 ఆర్థిక సంవత్సరంలో వఅద్ధి రేటు 6.5 శాతం ఉంటుందని సన్నాయి నొక్కులు. రానున్న కొద్ది సంవత్సరాల్లో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నందుకు ఇప్పటి నుంచి సంబరాలు జరుపుకుంటున్నారు కొందరు. చెన్నయ్ కేంద్రంగా పని చేస్తున్న ఆర్థిక నిపుణుడు డి ముత్తుకృష్ణన్ ఉత్సవాలు జరుపుకోవాల్సినంత ఘనత ఏమి సాధించామని ప్రశ్నించారు. జీడీపీలో ఏ స్థానంలో ఉన్నామన్నది కాదు. తలసరి రాబడిలో ప్రపంచంలో మనం 140వ స్థానంలో ఉన్నామని, మనకంటే 139 దేశాలు ముందున్నాయని గుర్తించాలని చెప్పారు. పర్చేజింగ్ పవర్ పారిటీ (పిపిపి) పద్ధతి జీవన ప్రమాణాలను మెరుగ్గా వెల్లడిస్తుందని కొందరు చెబుతారు. దాని ప్రకారం చూసినా మన స్థానం 119 అని చెప్పారు. పదేళ్లలో మన జీడీపీ105 శాతం పెరిగిందని ఏ ఐఎంఎఫ్ చెప్పిందో అదే సంస్థ 2025 తలసరి జీడీపీలో 141వ స్థానం అని కూడా చెప్పింది. మనకంటే పేద దేశమైన కంపూచియా పైన ఉంది. దివాలా తీసిందని చెప్పిన శ్రీలంక 133, బంగ్లాదేశ్ 143, పాకిస్తాన్ 159, సీ జిన్‌పింగ్ ఏలుబడిలో కుప్పకూలి పోయిందని కొంత మంది చెప్పే చైనా 71వ స్థానంలో ఉందని కూడా ఐఎంఎఫ్ చెప్పింది. మన తలసరి రాబడి పదివేల డాలర్లకు చేరాలంటే కనీసం మూడు దశాబ్దాలు కష్టపడి పని చేయాలని, దానికి అనుకూలమైన ఆర్థిక పరిస్థితులు ఉండాలని ముత్తు కృష్ణన్ చెప్పారు. చైనా తలసరి జీడీపీ 2025లో 13,873 డాలర్లు. ఇప్పుడున్న మన 2,937 డాలర్ల నుంచి ఎదిగి ప్రథమ స్థానంలో ఉన్న మొనాకో 2,56,581 (2023 ప్రపంచ బ్యాంకు సమాచారం) లేదా డాలర్ దేవుడున్న అమెరికా 89,678 (2025 ఐఎంఎఫ్) స్థాయికి, చివరికి పడక కుర్చీ మేధావులు త్వరలో అధిగమించే దూరం ఎంతో దూరం లేదని నమ్మించేందుకు చూస్తున్న చైనాను అయినా కనీసం అధిగమించాలంటే ఎంత సమయం పడుతుందో ఆల్జీబ్రా లేదా వేద గణితం ఏదో ఒక అడ్డగోలు పద్ధతిలో లెక్క వేసుకోవాల్సిందే.

దేశానికి బీజేపీ ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిధులు, గ్రాంట్లు, ఇతర ఆర్థిక సాయాల విషయంలో బీజేపీయేతర రాష్ట్రాలకు కేంద్రం మొండి చేయి చూపిస్తోందని కరత్ ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాలు, వరదలు, విపత్తులు సంభవించిన సందర్భాల్లో ఈ విషయం సుస్పష్టమవుతోందని తెలిపారు. పునరావాసం, రోడ్లు, భవనాల పునర్ నిర్మాణం విషయంలో అనేక రాష్ట్రాల్లో ఇదే జరిగిందని గుర్తు చేశారు. ఇలాంటి చర్యలు సమాఖ్య వ్యవస్థకే కాదు.. రాజ్యాంగానికి కూడా విరుద్ధమేనని వ్యాఖ్యానించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు అందరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పినరయి విజయన్ మాట్లాడుతూ...గత ఏడు దశాబ్దాలుగా, రాజకీయ ఆర్థికపరంగా ప్రభుత్వ స్థాయిల మధ్య అధికారాలను పునర్ వ్యవస్థీకరించాలనే స్థిరమైన డిమాండ్లు దేశంలో ఉన్నాయని గుర్తు చేశారు. 1980ల్లోనూ, 2000వ దశాబ్దంలో, కేంద్ర ప్రభుత్వం సర్కారియా, పంచి కమిషన్లను నియమించిందని తెలిపారు. ఈ కమిషన్లు అనేక విలువైన సిఫారసులు చేశాయని అన్నారు. కానీ, వాటిలో అనేకం అమలులోకి రాలేదని చెప్పారు. అయినప్పటికీ, కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయని వివరించారు. మన రాజ్యాంగాన్ని అసాధారణ పరిస్థితుల్లో రూపొందించారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో, దేశ విభజన అనంతరం భయంకరమైన మత కలహాలు, రక్తపాతం చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. ఈ వాతావరణం ప్రభావంతో, రాజ్యాంగం లో బలమైన కేంద్రీకరణ లక్షణాలు, అత్యవసర నిబంధనలకు చోటు కల్పించారని వివరించారు. అయితే ప్రస్తుతం దేశం ఎటువైపు వెళుతోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సమాఖ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన ప్రమాదం ఇదేనని (ఆధిపత్య ధోరణి) వ్యాఖ్యానించారు. ఈ ధోరణిని ప్రజాస్వామికంగా ఎదుర్కో వాలని పిలుపునిచ్చారు. సామరస్యం, పరస్పర గౌరవం, రాష్ట్రాలకు రాజ్యాంగంలో కేటాయించిన శాసనాధికారాలను గుర్తించడమనేవి సమాఖ్య వ్యవస్థకు ఆధార సూత్రాలని తెలిపారు. కానీ, రాష్ట్రాలు ఇప్పుడు అసమతుల్యమైన ఆర్థిక పరిమితు లను ఎదుర్కొంటున్నాయని వాపోయారు. 15వ ఆర్థిక సంఘం కూడా దీనిని స్పష్టంగా పేర్కొందని తెలిపారు. రాష్ట్రాలకు మొత్తం ఖర్చులో 62 శాతం బాధ్యతలు ఉంటే, అందుకు అవసరమైన ఆదాయం సంపాదించడానికి కేవలం 38 శాతం హక్కులు మాత్రమే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కేంద్రం... రాష్ట్రాల్లోని స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా, ఏకరీతి నిబంధనలతో పథకాలను రూపొందిస్తోందని విజయన్ ఈ సందర్భంగా విమర్శించారు. రాష్ట్రాలతో కలిసి నిధులను వెచ్చించినా, ఈ పథకాలను తన పథకాలుగా ప్రచారం చేయాలంటూ కేంద్రం షరతులు విధించటం శోచనీయమని అన్నారు. ఇది కేవలం సమాఖ్య వ్యవస్థకే కాదు, ప్రజాస్వామ్యానికి కూడా వ్యతిరేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఈ రకంగా ఆర్థిక సంబంధాల్లో ఇంత అసమతుల్యత ఉంటే, రాజకీయంగా కూడా రాష్ట్రాలకు గణనీయమైన విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులు గవర్నర్ కార్యాలయాల్లో నెలల తరబడి నిలిచిపోతున్నాయని గుర్తు చేశారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు తమ హామీలను నెరవేర్చడానికి కట్టుబడి ఉంటాయనీ, అలాంటి కీలకమైన బిల్లులకు అర్థం లేని కారణాలతో అనుమతి ఇవ్వకపోవటం దారుణమని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా జరుగుతున్న దురుద్దేశపూరిత చర్యగా విజయన్ అభివర్ణించారు. ఒకేదేశం-ఒకే ఎన్నిక పేరిట రాజ్యాంగాన్ని సవరించేందుకు ఇప్పుడు కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజల వివేకాన్ని అణగదొక్కే చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసనసభలు, లోకసభ ఎన్నికలను ఒకే సమయానికి నిర్వహించేందుకు కేంద్రం ప్రయత్నించటం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని దుయ్యబట్టారు. వివిధ రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గించేందుకే జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్ వ్యవస్థీకరించబోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీని వల్ల జనాభా నియంత్రణ విధానాలను సమర్థంగా అమలు చేసిన రాష్ట్రాలు, ప్రత్యేకంగా కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు వాటి ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రాల హక్కులను రక్షించుకోవడం, స్థానిక ప్రభుత్వాలను బలపరచడం, కేంద్రీకరణ ధోరణులను అడ్డుకోవడమనేవి అత్యంత అవసరమని విజయన్ నొక్కి చెప్పారు.

స్టాలిన్ మాట్లాడుతూ...దేశ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా కొనసాగుతున్న బీజేపీ పాలన ముగిసినప్పుడే సమాఖ్య వ్యవస్థ వికసిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ఐక్య పోరాటాల ద్వారా కేంద్ర విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, లౌకికత్వ పరిరక్షణకు అందరం నడుం బిగించాల్సిన అవసరముందని సూచించారు. అయితే మార్పు అనేది ఒక్క రోజులో రాదనీ, అది ఒక సుదీర్ఘ ప్రక్రియని తెలిపారు. అయితే బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడటంలో భాగంగా 2019 నుంచి తమ రాజకీయ కూటమి పటిష్టంగా ముందుకెళుతోందని గుర్తు చేశారు. అయితే ఈ కూటమిలో చీలికలు తెచ్చేందుకు కాషాయ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. అవన్నీ విఫలమయ్యాయనీ, కూటమిలోని ఏ ఒక్కరూ వెనకడుగు వేయబోరని స్పష్టం చేశారు. బీజేపీ పాలకులకు ఫెడరలిజం అంటే ఎలర్జీ అని వ్యాఖ్యానించారు. భారతదేశం అనేది వివిధ రాష్ట్రాలతో కూడిన సమాఖ్య అంటూ రాజ్యాంగం స్పష్టం చేసిందని వివరించారు. అందుకే తాను 'కేంద్ర ప్రభుత్వం అని కాకుండా, కేంద్ర పాలన' అని సంబోధిస్తానని తెలిపారు. రాష్ట్రాల హక్కులను హరించి వేస్తోన్న మోడీ సర్కార్... కేరళ, తమిళనాడుకు చిల్లిగవ్వ కూడా ఇవ్వటం లేదని వాపోయారు. తనతోపాటు కేరళ సీఎం పినరయి విజయన్ గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలనా సంస్థలను కేంద్రం డమ్మీగా మార్చి, దేశాన్ని ఫాసిస్టు పాలన వైపు నడిపిస్తోందని హెచ్చరించారు. ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చటం, పార్టీల మధ్య చీలికలు తేవటం దానికి రివాజుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యలన్నింటినీ దేశ ప్రజానీకం నిశితంగా గమనిస్తోందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వీటిని సహించబోదని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఐక్య పోరాటాల ద్వారా బీజేపీ దొరల పాలన నుంచి దేశాన్ని విముక్తం చేయాలని స్టాలిన్ పిలుపునిచ్చారు. ఇందుకోసం కమ్యూనిస్టు మిత్రులు తమ శక్తినంతా ఉపయోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల అరెస్టులు అక్రమం

- సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్


హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడాన్ని నిరసిస్తూ గురువారం చలో సెక్రటేరియట్ నిర్వహిస్తున్న విద్యార్థులు, సంఘాల నాయకులను అరెస్టు చేయటం దుర్మార్గమని సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ విమర్శించింది. ఈ మేరకు గురువారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఒక ప్రకటన విడుదల చేశారు. హెచ్‌సీయూలో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. అమానుషమైన రీతిలో లాఠీచార్జికి, అరెస్టులకు పూనుకున్నదని తెలిపారు. విద్యార్థుల తలలు పగిలేలా కొట్టారని ఆరోపించారు. ఇలాంటి దుర్మార్గ అణిచివేత చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. పీడీఎస్‌యూ నాయకులు, రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ ప్రధాన కార్యదర్శి సాయి కుమార్, నరసింహారావు, వెంకటేష్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ విద్యార్థి నాయకుల అరెస్టు అక్రమమని పేర్కొన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. తొలి మ్యాచ్‌లో దంచికొట్టిన ఆరెంజ్ ఆర్మీ వరుసగా మూడు మ్యాచుల్లో చతికిల పడింది. 201 పరుగుల ఛేదనలో 120 పరుగులకు కుప్పకూలి 80 పరుగుల తేడాతో భారీ పరాజయం చవిచూసింది. వెంకటేశ్ అయ్యర్ (60), రఘువంశీ (50) మెరుపులతో కోల్‌కత తొలుత 200 పరుగులు చేసింది.

ఛేదనలో చతికిల

- కోల్‌కత చేతిలో హైదరాబాద్ ఓటమి
- హెడ్, అభిషేక్, కిషన్, నితీశ్ విఫలం

నైట్‌రైడర్స్ 200/6, సన్‌రైజర్స్120/10



నవతెలంగాణ-హైదరాబాద్


ఛేదనలో సన్‌రైజర్స్ చతికిల పడింది. 16.4 ఓవర్లలో 120 పరుగులకే కుప్పకూలింది. నైట్‌రైడర్స్ బౌలర్లు వైభవ్ అరోరా (3/29), వరుణ్ చక్రవర్తి (3/22), ఆండ్రీ రసెల్ (2/21) మెరవటంతో 8 వికెట్ల తేడాతో కోల్‌కత ఘన విజయం సాధించింది. సన్‌రైజర్స్ బ్యాటర్లు ట్రావిశ్ హెడ్ (4), అభిషేక్ శర్మ (2), ఇషాన్ కిషన్ (2), అనికెత్ వర్మ (6), నితీశ్ కుమార్ రెడ్డి (19) నిరాశపరిచారు. కామిందు మెండిస్ (27), హెన్రిచ్ క్లాసెన్ (33) ఫర్వాలేదనిపించే ఇన్నింగ్స్‌లతో హైదరాబాద్ మూడంకెల స్కోరు సాధించింది. తొలుత, వెంకటేశ్ అయ్యర్ (60, 29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులు), రఘువంశీ (50, 32 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) అర్థ సెంచరీలతో మెరవటంతో కోల్‌కత నైట్‌రైడర్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసింది.

ఆ ఇద్దరు మెరువగా :

టాస్ నెగ్గి తొలుత బౌలింగ్ ఎంచుకున్న సన్‌రైజర్స్ 15 ఓవర్లలో 122/4తో కోల్‌కత నైట్‌రైడర్స్‌ను సన్‌రైజర్స్ బౌలర్లు చక్కగా కట్టడి చేసింది. ఓపెనర్లు క్వింటన్ డికాక్ (1), సునీల్ నరైన్ (7) మూడు ఓవర్లలోనే డగౌట్‌కు చేరుకున్నారు. 16/2తో కష్టాల్లో కూరుకున్న నైట్‌రైడర్స్‌ను కెప్టెన్ అజింక్య రహానె (38), రఘువంశీ (50) ఆదుకున్నారు. మూడో వికెట్‌కు ఈ జోడీ అర్థ సెంచరీ భాగస్వామ్యం నమోదు చేసింది. ఐదు ఫోర్లు, 2 సిక్సర్లతో హాఫ్ సెంచరీ సాధించిన రఘువంశీ ఆ తర్వాత వికెట్ కోల్పోయాడు. రహానె, రఘువంశీ భాగస్వామ్యం కోల్‌కత ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టినా.. రన్‌రేట్ ఆశించిన స్థాయిలో లేదు. ఆఖరు ఐదు ఓవర్లలోనే వెంకటేశ్ అయ్యర్ (60), రింకు సింగ్ (32) ధనాధన్ మెరుపులతో నైట్‌రైడర్స్‌కు 200 పరుగుల భారీ స్కోరు అందించారు. మూడు సిక్సర్లు, ఏడు ఫోర్లతో దండెత్తిన వెంకటేశ్ అయ్యర్‌కు రింకు సింగ్ నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్‌తో జతకలిశాడు. ఈ జోడీ విధ్వంసంతో ఆఖరు 30 బంతుల్లోనే కోల్‌కత ఏకంగా 78 పరుగులు పిండుకుంది. 15 ఓవర్ల పాటు కోల్‌కతను కట్టడి చేసిన సన్‌రైజర్స్ బౌలర్లు.. డెత్ ఓవర్లలో లయ కోల్పోయారు. మహ్మద్ షమి, పాట్ కమిన్స్, జీషన్ అన్సారి, హర్షల్ పటేల్, కామిందు మెండిస్‌లు తలా ఓ వికెట్ ఖాతాలో వేసుకున్నారు.

స్వదేశానికి రబాడ

గుజరాత్ టైటాన్స్ వెల్లడి



అహ్మదాబాద్ : దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడ ఐపీఎల్18 నుంచి అర్థాంతరంగా స్వదేశానికి బయల్దేరాడు. బుధవారం రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌తో మ్యాచ్‌లో సైతం రబాడ ఆడలేదు. దీంతో ఆ జట్టు ముగ్గురు విదేశీ ఆటగాళ్లతోనే బరిలోకి దిగింది. వ్యక్తిగత కారణాలతో రబాడ సొంత దేశానికి వెళ్లినట్టు గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ ఓ ప్రకటనలో తెలిపింది. 'ముఖ్యమైన వ్యక్తిగత కారణాలతో రబాడ స్వదేశానికి తిరుగు పయనం అయ్యాడు' అని టైటాన్స్ తెలిపింది. దీంతో ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌కు కగిసో రబాడ అందుబాటులో ఉండటం లేదు. దక్షిణాఫ్రికా వెళ్లిన కగిసో రబాడ తిరిగి ఐపీఎల్18లో ఆడేందుకు వస్తాడా? అక్కడే ఉంటాడా? అనే విషయంపై టైటాన్స్ స్పష్టత ఇవ్వలేదు. ఈ సీజన్‌లో మూడు మ్యాచుల్లో టైటాన్స్ రెండు విజయాలు సాధించిగా.. రబాడ పంజాబ్, ముంబయితో మ్యాచుల్లో ఆడిన రబాడ రెండు వికెట్లు పడగొట్టాడు.

ఏసీసీ ప్రెసిడెంట్‌గా నక్వీ

కీలక పదవిలో పీసీబీ చైర్మెన్



దుబాయ్ : పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చైర్మెన్ మోషిన్ నక్వీ ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ప్రెసిడెంట్‌గా గురువారం బాధ్యతలు చేపట్టాడు. 2024 ఫిబ్రవరి నుంచి పీసీబీ చైర్మెన్‌గా కొనసాగుతున్న మోషిన్ నక్వీ ఇటీవల పాకిస్థాన్ వేదికగా ఐసీసీ 2025 చాంపియన్స్ ట్రోఫీని నిర్వహించటంలో ముఖ్యభూమిక పోషించాడు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ సభ్య దేశాలు గురువారం వర్చువల్‌గా సమావేశమై మోషిన్ నక్వీని ప్రెసిడెంట్‌గా నియమించారు. శ్రీలంక క్రికెట్ బోర్డు (ఎస్ఎల్‌సీ) అధ్యక్షుడు షమ్మి సిల్వ స్థానంలో మోషిన్ నక్వీ ఏసీసీ బాధ్యతలు చేపట్టాడు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరుగనున్న ఆసియా కప్ నక్వీకి తొలి సవాల్ కానుంది. ఆసియా కప్ హక్కులు భారత్ వద్ద ఉండగా.. భారత్, పాక్ ఇరు దేశాల్లో పర్యటించకూడదనే ఒప్పందం చేసుకున్నాయి. దీంతో హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్‌ను నిర్వహించాల్సి ఉంది.

నవచిత్రం

రేసీగా ఉంటూ.. ట్విస్టులు సర్‌ప్రైజ్ చేస్తాయి



వైష్ణవి చైతన్య, సిద్ధు జొన్నలగడ్డ

సిద్ధు జొన్నలగడ్డ, బొమ్మరిల్లు భాస్కర్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'జాక్ - కొంచెం క్రాక్'. నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ సినిమాను నిర్మిస్తోంది. వైష్ణవి చైతన్య హీరోయిన్. ఈ మూవీ ఈనెల10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. గురువారం ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, "టిల్లు, టిల్లు స్క్వేర్' కారెక్టరైజేషన్ ఏ మీటర్‌లో ఉంటుందో.. జాక్ అంతకు మించి ఉంటుంది. 'టిల్లు' అనేది క్యారెక్టర్ బేస్డ్ సినిమా అయితే.. జాక్‌లో క్యారెక్టర్‌తో పాటు అదిరిపోయే కథ కూడా ఉంటుంది. ఇంటర్వెల్‌లో వచ్చే ఛార్మినార్ ఎపిసోడ్ ఇంటర్నేషనల్ లెవెల్లో ఉంటుంది. జాక్ ఐడియానే అద్భుతంగా ఉంటుంది. ఆ ఐడియా నుంచి వచ్చిన సీక్వెన్స్ ఇంకా బాగుంటాయి. రొటీన్ యాక్షన్ సినిమాలా ఉండదు. చాలా రేసీగా ఉంటుంది. చాలా ట్విస్టులు ఉంటాయి. స్క్రీన్ ప్లే అద్భుతంగా ఉంటుంది' అని తెలిపారు.

రైటింగ్ స్టేజ్ నుంచే సిద్ధు చాలా ఇన్వాల్వ్ అయ్యాడు. జాక్ పాత్ర అద్భుతంగా ఉంటుంది. ప్రతీ ఒక్కరిలోనూ జాక్ ఉంటాడు. ఆ జాక్ ఎవరు? అనేది ఎవరిది వాళ్లే తెలుసుకోవాలి. బొమ్మరిల్లు భాస్కర్‌ను నమ్మి వచ్చే ఫ్యామిలీ ఆడియెన్స్‌ను నేను నిరాశ పర్చను. వైష్ణవి చైతన్య కళ్లతోనే నటించేశారు' అని బొమ్మరిల్లు భాస్కర్ చెప్పారు. వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, "బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో పని చేసే అవకాశం రావడం నా అదృష్టం. ట్రైలర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను' అని అన్నారు. "బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో సిద్ధు హీరోగా ఈ చిత్రాన్ని నిర్మించడం ఆనందంగా ఉంది. సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ తెలిపారు.



కళ్యాణ్ రామ్

'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' రిలీజ్ డేట్ ఫిక్స్

నందమూరి కళ్యాణ్ రామ్ నటిస్తున్న యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ తల్లిగా విజయశాంతి కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని ప్రకటించారు. ఈ సినిమా ఈనెల 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది.

రిలీజ్ డేట్ పోస్టర్‌లో కళ్యాణ్ రామ్ ఇంతకు ముందెన్నడూ చూడని మాస్, యాక్షన్ అవతార్‌లో కనిపిస్తున్నారు. తన ఇంటెన్స్ ప్రజెన్స్ సినిమాలోని క్యారెక్టర్ పవర్‌ఫుల్ వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరిస్తుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డీఓపీ : రామ్ ప్రసాద్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా.


యూనిక్ కథ..



నవీన్ చంద్ర

హీరో నవీన్ చంద్ర నటించిన నూతన సినిమా '28ఠీ%జ%'. ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీతో 'పొలిమేర' ఫేమ్ డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్ తెరకెక్కించారు. ఈ చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సాయి అభిషేక్ నిర్మించారు. నవీన్ చంద్ర సరసన షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా నటించారు. నేడు ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో హీరో నవీన్ చంద్ర మీడియాతో మాట్లాడుతూ, 'ఆరేళ్ల కిందట డా. అనిల్ విశ్వనాథ్ ఈ కథ చెప్పారు. చాలా యూనిక్‌గా అనిపించింది. 28 డిగ్రీల టెంపరేచర్‌లో తన జీవిత భాగస్వామిని కాపాడుకునే వ్యక్తి కథ ఇది. ఈ క్రమంలో ఆ జంట చేసిన ఎమోషనల్ జర్నీ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆసక్తికరంగా సాగుతుంది. ఈ సినిమా రెండు ప్రాంతాల్లో జరుగుతుంది. ఒకటి వైజాగ్, రెండోది జార్జియా. మన కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా సమస్య ఉంటే మనం ఎంతో జాగ్రత్తగా చూసుకుంటాం. అప్పుడు కష్టం కూడా ఇష్టంగా మారుతుంది. మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ అయిన కార్తీక్, అంజలి ప్రేమించుకుని పెళ్లి చేసుకుంటారు. వాళ్లిద్దరు డాక్టర్స్‌గా సెటిల్ అవుతారు. అయితే అంజలికి అనారోగ్య సమస్య వల్ల ఆమెను 28 డిగ్రీ టెంపరేచర్‌లోనే చూసుకోవాలి. ఇలా నిజంగా ఎవరికీ జరగదు. పుస్తకాల్లో ఉన్న ఒక థియరీని తీసుకుని దాన్ని సినిమాటిక్‌గా మలిచారు మా డైరెక్టర్. 'పొలిమేర' తర్వాత ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి ఈ సినిమా చూసి ఇంత మంచి ఎమోషన్, డ్రామా ఉన్న సినిమాను ఎందుకు రిలీజ్ చేయలేదు, నేను రిలీజ్ చేస్తా అని ముందుకొచ్చారు. థియేటర్‌లోనే కాదు టీవీ, ఓటీటీ ఏ వేదిక మీద రిలీజైనా ఈ సినిమాని ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది' అని చెప్పారు.

సరికొత్త అనుభూతినిచ్చే సినిమా



హెబ్బా పటేల్

తమన్నా నటించిన కొత్త చిత్రం 'ఓదెల 2'. సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వం వహించారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి.మధు నిర్మించిన ఈచిత్రంలో హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల17న థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ హెబ్బా పటేల్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

'ఓదెల రైల్వే స్టేషన్' సినిమా చాలా మంచి విజయాన్ని అందుకుంది. అయితే అప్పుడు కూడా ఈ సినిమాకి సీక్వెల్ ఈ స్థాయిలో ఉంటుందని, ఇంత గ్రాండ్ స్కేల్లో సీక్వెల్ వస్తుందని నేను ఊహించలేదు. 'ఓదెల1' అవుట్ అండ్ అవుట్ మర్డర్ మిస్టరీ. ఇది సూపర్ నేచురల్ థ్రిల్లర్. చాలా అద్భుతమైన ఎలిమెంట్స్ ఉంటాయి. ఆడియన్స్‌కి గ్రేట్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తాయి. ఇందులో తమన్నాతో నాకు కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి. తను నా సిస్టర్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఫస్ట్ పార్ట్‌లో నా క్యారెక్టర్ ఎంత ఇంపాక్ట్ చూపించిందో ఈ సెకండ్ పార్ట్‌లో కూడా అంతే ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. 'కుమారి 21ఎఫ్' సినిమా నాకు ఒక ఫేమ్ తీసుకొస్తే, 'ఓదెల' యాక్టర్‌గా నాకు ఒక క్రెడిబిలిటీ ఇచ్చింది. సంపత్ విజనరీ ఫిలిం మేకర్. అశోక్ తేజ చాలా క్లారిటీతో ఉంటారు. నిర్మాత మధు ప్రాజెక్ట్‌ని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లారు. నేను నటించిన ఓ రెండు సినిమాలు తెలుగులో రిలీజ్‌కు రెడీగా అవుతున్నాయి. ఒక కన్నడ సినిమా చేస్తున్నాను' అని హెబ్బా పటేల్ అన్నారు.

ఆ మధుర జ్ఞాపకాలు గుర్తొస్తాయి



ఆహా సబ్‌స్క్రైబర్స్ కోసం వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ 'హెూం టౌన్'. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్‌కు శ్రీకాంత్ రెడ్డి పల్లె దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు.

ఈ నెల 4వ తేదీ నుంచి ఈ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో ఈ వెబ్ సిరీస్ స్పెషల్ ప్రివ్యూను మీడియాకు ప్రదర్శించారు.

రాజీవ్ కనకాల మాట్లాడుతూ,'ఈ ప్రివ్యూ చూసిన వారిలో కొందరికి తమ సొంత ఊరు, మరికొందరికి తమ గత జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి ఉంటాయి. ఈ సిరీస్‌లో పిల్లల అల్లరి చూస్తుంటే 35 ఏళ్ల వెనక్కి వెళ్లిన ఫీలింగ్ కలిగింది. నవీన్ మేడారం ఈ వెబ్ సిరీస్‌కు బ్యాక్ బోన్‌గా ఉండి నడిపించారు. అలాగే మా డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పల్లె అందరికీ కనెక్ట్ అయ్యేలా సిరీస్ రూపొందించారు' అని తెలిపారు. 'నైన్‌టీస్' మిడిల్ క్లాస్ బయోపిక్ తర్వాత మా సంస్థలో చేసిన వెబ్ సిరీస్ ఇది. 'నైన్‌టీస్' మిడిల్ క్లాస్ బయోపిక్‌లో ఆ ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్ స్టార్స్ ఎలా అయ్యారో ఈ సిరీస్ రిలీజ్ తర్వాత కూడా దీనిలో నటించిన ముగ్గురు పిల్లలకు కూడా అలాంటి గుర్తింపు వస్తుంది. ఈ సిరీస్‌ను చేసే అవకాశం ఇచ్చిన ఆహా ఓటీటీకి థ్యాంక్స్' అని నవీన్ మేడారం అన్నారు.

డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పల్లె మాట్లాడుతూ, 'మనలో చాలా మంది ఊరి నుంచి సిటీకి వచ్చిన వాళ్లమే. విదేశాలకు వెళ్లినా మనకంటూ ఓ స్పెషల్ ప్లేస్ ఉంటుంది. అయితే మన సొంతూరుతో ముడిపడిన జ్ఞాపకాలను మర్చిపోలేం. అలాంటి ఎమోషన్స్ అన్నీ ఈ వెబ్ సిరీస్‌లో మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. చివరి ఎపిసోడ్ మాత్రం మిస్ కావొద్దు' అని చెప్పారు.

'ఎలాగా అయిపోయానే..'

సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది.

రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. 'ఎలాగుండే వాడ్నే ఎలాగా అయిపోయానే... అంటూ సాగే ఈ చిత్ర టైటిల్ సాంగ్ లిరికల్ వీడియోను గురువారం విడుదల చేసింది చిత్రబృందం.

ఈ టైటిల్ సాంగ్‌కు శ్రీ హర్ష ఈమని సాహిత్యం అందించగా, శరత్ సంతోష్ ఆలపించారు. రథన్ స్వరాలు అందించిన ఈ పాటకు మెయిన్ మాస్టర్ కొరియోగ్రఫీని అందించారు.

ఇదొక క్యూట్ అండ్ లవ్లీ ఎంటర్‌టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. పాటలోని ప్రతి ఫ్రేమ్ ఎంతో కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్, మాళవిక ఎంతో ఉత్సాహంగా కనిపించారు. వినగానే అందరికి నచ్చే యూత్‌ఫుల్ సాంగ్ ఇది. మణికందన్ తన సినిమాటోగ్రఫీ ప్రతిభతో ఈ పాటను ఎంతో అందంగా చిత్రీకరించాడు.



సుహాస్, మాళవిక మనోజ్

ఈ సందర్భంగా నిర్మాత హరీష్ మాట్లాడుతూ, 'ఎంతో యూత్‌ఫుల్‌గా కొనసాగే పాట ఇది. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు.

'రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరు పాటలు వేటికవే అనే విధంగా బ్యూటీఫుల్‌గా ఉంటాయి. ఇప్పుడు విడుదల చేసిన ఈ పాట కూడా అలాగే ఉంటుంది. పాటలోని సాహిత్యం, హీరో, హీరోయిన్ ఎనర్జీ, రథన్ సంగీతం పాటను మరో లెవల్‌కు తీసుకెళ్లాయి. పూర్తి వినోదాత్మకంగా రూపొందుతోన్న ఈ చిత్రం ఈ వేసవిలో ప్రేక్షకులకు కూల్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తుంది. సినిమాలోని ప్రతి పాత్ర ఎంతో బాగుంటుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ చాలా రోజుల తరువాత ఓ మంచి సినిమాను చూశామనే అనుభూతికి లోనవుతారు. ఈ సినిమా తప్పకుండా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నాం' అని దర్శకుడు రామ్ గోధల చెప్పారు.

హెచ్‌సీయూలో హైకోర్టు రిజిస్ట్రార్ పర్యటన

జేసీబీల పని నిలుపుదల

రిజిస్ట్రార్ వెళ్లిపోయాక యథాస్థితి

పోలీసుల వలయంలో విశ్వవిద్యాలయం

నవతెలంగాణ-మియాపూర్

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సీయూ)లో గురువారం హైకోర్టు రిజిస్ట్రార్ పర్యటించారు. సుమారు ఐదు కిలోమీటర్లు కాలినడకన పర్యటించి, వివరాలు సేకరించారు. కొన్ని రోజులుగా హెచ్‌సీయూలో భూ వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. 400 ఎకరాలు అమ్మాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం, దీన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. యూనివర్సిటీలో పర్యటించిన తమకు పూర్తి వివరాలు అందజేయాలని సుప్రీంకోర్టు.. రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. జంతువులు, చెట్ల నరికివేతపై వివరాలు ఇవ్వాలని కోరింది. దాంతో రిజిస్ట్రార్ యూనివర్సిటీ లో పర్యటించారు. అంతకు ముందు భారీగా ఏర్పాటు చేసిన బారికేడ్లతో విద్యార్థులను ఈస్ట్ క్యాంపస్‌కు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు రిజిస్ట్రార్ రాకతో వాటిని తొలగించారు. జేసీబీలను కూడా అక్కడి నుంచి పంపించారు. విద్యార్థి సంఘాల నాయకులు, ప్రొఫెసర్లు అందరూ రిజిస్ట్రార్‌ను కలిసి తమ సమస్యను విన్నవించారు. జేసీబీలతో ధ్వంసం చేసిన ప్రదేశాన్ని చూపించారు. రిజిస్ట్రార్ సైతం ఓపికగా అన్ని విషయాలను నోట్ చేసుకున్నారు. తన నివేదికను సుప్రీంకోర్టుకు అందజేస్తానని తెలిపారు. కాగా, రిజిస్ట్రార్ వెళ్లిపోగానే మళ్లీ భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. పోలీసులు తిరిగి చదును చేస్తున్న ప్రదేశాన్ని చుట్టుముట్టి అక్కడికి ఎవరిని వెళ్లకుండా అడ్డుకున్నారు. అలాగే యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద కూడా పోలీసు బలగాలు మోహరించాయి.

యూనివర్సిటీలో సంబురాలు

ప్రభుత్వం వేలం వేయాలని భావించిన 400 ఎకరాల భూమి విషయంలో సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని విద్యార్థి సంఘాల నాయకులు స్వాగతించారు. సుప్రీంతీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు.

ఆయన రాకతో బారికేడ్ల తొలగింపు





పోరాటం కొనసాగిస్తాం : విద్యార్థి సంఘాల నాయకులు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటం కొనసాగుతుందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. భవిష్యత్తు తరాలకు విద్యను అందించడంలో భాగంగా తమ పోరాటం సాగిస్తామన్నారు. తమకు ఎవరిపై కోపం, ద్వేషం లేదన్నారు. విద్యతో దేశ భవిష్యత్తు బాగుపడుతుందని అన్నారు. తమ పోరాటాన్ని గుర్తించి తమకు మద్దతు తెలిపిన వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు, సామాజిక వ్యక్తులకు ధన్యవాదాలు తెలిపారు.



సీసీఎస్ బిల్లును ఉపసంహరించుకోవాలి

- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూకల జగదీశ్ చంద్ర
- పోస్టల్ అధికారి కార్యాలయం ఎదుట నిరసన

నవతెలంగాణ-క్లాక్‌టవర్

కేంద్ర ప్రభుత్వం సీసీఎస్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూకల జగదీశ్‌చంద్ర డిమాండ్ చేశారు. సీసీఎస్ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్లు గురువారం నల్లగొండ జిల్లా పోస్టల్ అధికారి ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెన్షన్ ఎవరి దయాదాక్షిణ్యం, బిక్ష కాదు.. హక్కు అని అన్నారు. ఉద్యోగుల పెన్షన్ రూల్స్‌కు అతి ప్రమాదకరమైన సీసీఎస్ బిల్లును ప్రవేశపెట్టి లోక్‌సభలో, రాజ్యసభలో ఆమోదింపబడటం విచారకరమన్నారు. ఈ బిల్లు ద్వారా 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు నష్టం జరగడమే కాకుండా కోట్లాది మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, బీమా, బ్యాంకు, టెలికం రంగాల ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రమాదకరం అవుతుందన్నారు. టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ.. సీసీఎస్ బిల్లు మోడీ ఆశించే నయాభారత్‌లో పెన్షనర్లకు బిగుస్తున్న ఉరితాడన్నారు. ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి ఎండి అబ్దుల్ ఖాదర్, కార్యదర్శి గుండాల బిక్షమయ్య, బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రారెడ్డి, రామచంద్రం జయరామయ్య, నరసింహ, ప్రసాద్, కేసాని బిక్షంరెడ్డి, సిలువేరు మారయ్య, జి.భిక్షమయ్య పాల్గొన్నారు.

ఎన్టీపీసీకి రూ.99 కోట్ల జరిమానా

- అనుమతి లేని నిర్మాణాలపై రామగుండం నగరపాలక సంస్థ చర్యలు

నవతెలంగాణ- గోదావరిఖని

పెద్దపల్లి జిల్లాలోని ఎన్టీపీసీ రామగుండం విద్యుత్ కేంద్రానికి రామగుండం నగరపాలక సంస్థ రూ.99 కోట్లకు పైగా జరిమానా విధించింది. ఎన్టీపీసీ సంస్థకు సంబంధించి ఆరు నిర్మాణాలకు అనుమతులు తీసుకోనందున నగరపాలక సంస్థ నోటీసులు జారీ చేసింది. ఎన్టీపీసీ బీ టైప్స్ బిల్డింగ్స్‌కు రూ.39 కోట్ల 61 లక్ష 90154, హెచ్‌వోడీ బిల్డింగ్స్‌కు రూ.18 కోట్ల 50 లక్షల 70351, టైప్ డి బిల్డింగ్స్‌కు రూ.27 కోట్ల 29 లక్షల 72955, గెస్ట్‌హౌస్ బిల్డింగ్‌కు రూ.6 కోట్ల 61, లక్షల 64,044, ఏసీ రెస్టారెంట్ బిల్డింగ్‌కు రెండు కోట్ల 35 లక్షల 63705, కమ్యూనిటీ సెంటర్ బిల్డింగ్‌కు నాలుగు కోట్ల 83 లక్షల 62 వేల 341 రూపాయల జరిమానా విధిస్తూ నగరపాలక సంస్థ కమిషనర్ జరిమానా ఉత్తర్వులు జారీ చేశారు. అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలూ చేపట్టొద్దని, నాలాలు, ప్రభుత్వ స్థలాలు, రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.


వర్షమయం

- జీహెచ్ఎంసీ పరిధిలోనే 35 చోట్ల భారీ వర్షం
- భువనగిరి జిల్లా నారాయణపూర్‌లో 9.78 సెంటీమీటర్ల వాన
- రాష్ట్ర వ్యాప్తంగా 418 ప్రాంతాల్లో వర్షపాతం
- నేడూ పలు జిల్లాలకు వర్షసూచన
- శనివారం నుంచి ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగే అవకాశం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ మహానగరంలో వర్షం దంచికొట్టింది. మధ్యాహ్నం ప్రారంభమైన వాన రాత్రి వరకు కురుస్తూనే ఉంది. 37 ప్రాంతాల్లో భారీవర్షం కురిసింది. దీంతో పట్నం పూర్తిగా వర్షమయమైపోయింది. రాష్ట్రంలో గురువారం రాత్రి 9 గంటల వరకు 418 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. 37 ప్రాంతాల్లో భారీవర్షం కురిసింది. అందులో 35 ప్రాంతాలు జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉండటం గమనార్హం. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్‌లో అత్యధికంగా 9.78 సెంటీమీటర్ల భారీ వర్షం పడింది. 186 ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. మిగతా ప్రాంతాల్లో తేలికపాటి వర్షం పడింది. శుక్రవారం, శనివారాల్లో కూడా పలు జిల్లాల్లో చాలా చోట్ల వర్షం కురిసే అవకాశముందనీ, అక్కడక్కడా వడగండ్లు కూడా పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారానికి సంబంధించి ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్, జనగాం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఐదో తేదీకి సంబంధించి జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో హెచ్చరికను జారీ చేసింది. శనివారం నుంచి ఉష్ణోగ్రతలు మళ్లీ క్రమంగా పెరుగుతాయి. 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటే అవకాశముంది.



అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలు

ఆదిలాబాద్	39.8 డిగ్రీలు
ఖమ్మం	38.6 డిగ్రీలు
భద్రాచలం	38.6 డిగ్రీలు
రామగుండం	37.0 డిగ్రీలు
మహబూబ్‌నగర్	36.5 డిగ్రీలు

అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు

1.నారాయణపూర్(యాదాద్రి భువనగిరి)	9.78 సెంటీమీటర్లు
2.హిమాయత్‌నగర్(జీహెచ్ఎంసీ)	9.10 సెంటీమీటర్లు
3.డబీర్‌పురా(జీహెచ్ఎంసీ)	9.00 సెంటీమీటర్లు
4.సరూర్‌నగర్(జీహెచ్ఎంసీ)	8.95 సెంటీమీటర్లు
5.నాంపల్లి(జీహెచ్ఎంసీ)	8.80 సెంటీమీటర్లు
6.ముషీరాబాద్(జీహెచ్ఎంసీ)	8.78 సెంటీమీటర్లు
7.అంబర్‌పేట(జీహెచ్ఎంసీ)	8.50 సెంటీమీటర్లు
8.యాకుత్‌పుర(జీహెచ్ఎంసీ)	8.35 సెంటీమీటర్లు
9.తుర్కపల్లి(యాదాద్రిభువనగిరి)	8.30 సెంటీమీటర్లు
10.శారదామహల్(జీహెచ్ఎంసీ)	8.20 సెంటీమీటర్లు

పార్టీ ఫిరాయింపుల కేసులో వాదనలు పూర్తి

తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం

సీఎం సంయమనం పాటించాలి

లేదంటే కోర్టు ధిక్కరణగా పరిగణిస్తాం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో పార్టీ ఫిరాయింపులపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ ముగించింది. తీర్పును ఎనిమిది వారాలకు రిజర్వ్ చేస్తున్నట్టు స్పష్టం చేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్‌లు, బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై బుధవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జి మైస్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. గత విచారణ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీల తరపున సీనియర్ అడ్వొకేట్‌లు ఆర్యమ సుందరం, శేషాద్రి నాయుడు, స్పీకర్ కార్యాలయం తరపు సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహిత్గి వాదనలు ముగించిన విషయం తెలిసిందే. గురువారం అసెంబ్లీ సెక్రెటరీ తరుపున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.

స్పీకర్ తలపై గన్ పెట్టి నిర్ణయం తీసుకోమనలేం... సింఘ్వీ

ఈ వ్యవహారంలో స్పీకర్, స్పీకర్ ఆఫీసు స్పందించేందుకు మరికొంత సమయం కావాలని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ ధర్మాసనాన్ని అభ్యర్థించారు. కీషం కేసు తప్ప మరే ఇతర తీర్పు అనర్హత పిటిషన్లపై నిర్దిష్ట సమయ పరిమితిని పేర్కొనలేదని వాదనలు వినిపించారు. 'సహేతుకమైన కాలం' అనేది స్పీకర్ నిర్ణయించాలని, ఆరు నెలల సమయం సరిపోతుందని తెలిపారు. ఈ విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. 'సింఘ్వీ జీ.. ఇంకా సమయమా? అసలు మీ దృష్టిలో రీజనబుల్ సమయం అంటే ఎంతో ఇప్పటికైనా చెబుతారా? ఇంకా ఆరు నెలలు ఎలా అడుగుతున్నారు.' అని వ్యాఖ్యానించింది. ఇందుకు సింఘ్వీ బదులిస్తూ... స్పీకర్‌పై అనవసర ఒత్తిడి తీసుకురాకూడదని, 'స్పీకర్ తలపై తుపాకీ పెట్టి నిర్ణయం తీసుకోమనలేం' అని ఆయన బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలపై జస్టిస్ గవాయ్ స్పందిస్తూ, 'ప్రతి రోజూ ముఖ్యమైనదే' అనే విషయాన్ని మీరు మర్చిపోవద్దన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కోర్టుపై ఉందనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు.



అసెంబ్లీ గడువు ముగియాలా..

అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడానికి సింగిల్ బెంచ్ కేవలం నాలుగు వారాల టైం ఇచ్చిన విషయాన్ని విస్మరించవద్దని జస్టిస్ బీర్ గవాయి అన్నారు. ఇందుకు సింఘ్వీ బదులిస్తూ.... 'పదవ షెడ్యూల్ కింద స్పీకర్ విధుల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకునే అధికారం, స్పీకర్ నిర్ణయం తీసుకునే వరకు కోర్టు జోక్యం చేసుకోలేదు' అని వాదించారు. మధ్యలో బీఆర్ఎస్ తరుపు అడ్వొకేట్ ఆర్యమా సుందరం జోక్యం చేసుకొని... . 'కోర్టు జోక్యం చేసుకునే వరకు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ కాలేదు. ఇంతవరకు స్పీకర్ నుంచి ఎటువంటి రిప్లై లేదు. ఇలా వాళ్లు చెప్పినట్టు వింటే నాలుగేండ్ల సమయం అయిపోతుందేమో. రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కేవలం అధికారం మాత్రమే కాదు, పూర్తి న్యాయం చేసే బాధ్యత కూడా కోర్టులపై ఉంది. ఈ కేసు 2024 మార్చిలో ప్రారంభమైంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని హైకోర్టును ఆశ్రయించారు. 2024 సెప్టెంబర్ 9న హైకోర్టు సింగిల్ బెంచ్ నాలుగు వారాల్లో షెడ్యూల్ నిర్ణయించాలని స్పీకర్‌ను ఆదేశించింది.' అని బెంచ్ కు నివేదించారు. అయితే 'సహేతుకత సమయం'లో స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని మరోసారి అభిషేక్ మనుసింఘ్వీ వాదిస్తుండగా... ధర్మాసనం అభ్యంతరం తెలిపింది. 'ఇప్పటికే 14నెలలు గడిచించింది, ఇంకా ఆరునెలలు సమయం కావాలని అడుగుతున్నారు. అంటే 2028వ సంవత్సరం జనవరి లేదా ఫిబ్రవరి ఎన్నికలు వచ్చే వరకు ఉండాల్సిందే అంటారా?. అసెంబ్లీ పదవి కాలం ముగియడమేనా మీ దృష్టిలో ఉన్న రీజనబుల్ టైం' అని కామెంట్ చేశారు. ప్రత్యేకంగా ఇటువంటి కేసుల్లో సీనియర్ అడ్వొకేట్లు వాదిస్తోన్న తీరు న్యాయస్థానాలకు ఇబ్బందికరంగా ఉంటున్నాయని అభిప్రాయపడ్డారు. అన్ని వైపులా వాదనలు ముగించిన ధర్మాసనం తీర్పును ఎనిమిది వారాలకు రిజర్వ్ చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

సీఎం సంయమనం పాటించాలి... : ధర్మాసనం

తెలంగాణ సీఎం సంయమనం పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. లేదంటే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి ఉంటుందని పేర్కొంది. ఫిరాయింపులపై ఇటీవల అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పిటిషనర్ కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యమా సుందరం మరోసారి బెంచ్ దృష్టికి తెచ్చారు. 'బై ఎలక్షన్స్ రావు... స్పీకర్ తరపున కూడా చెబుతోన్నా' అంటూ సీఎం అన్నారని వివరించారు. అసెంబ్లీ (చట్టసభ)లో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని కామెంట్ చేశారని తెలిపారు. ఈ టైంలో స్పీకర్ సైతం సైలెన్స్‌గా ఉంటే ఏవిధమైన అభిప్రాయం ప్రజల్లోకి వెళ్తుందని వాదించారు. దీనిపై జస్టిస్ గవాయి స్పందిస్తూ... 'సీఎం కనీసం సంయమనం పాటించలేరా? గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విషయంలో ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా?' అని ప్రశ్నించింది. సుప్రీంకోర్టు సంయమనం పాటిస్తున్నప్పుడు... ప్రజాస్వామ్యంలోని ఇతర రెండు విభాగాలు కూడా అదే విధంగా వ్యవహరించాలి కదా? అని జస్టిస్ గవాయి సూచించారు. మధ్యలో సింఘ్వీ జోక్యం చేసుకొని... సీఎం వ్యాఖ్యలను ట్రాన్స్క్రిప్ట్ చేసి చదివారు. మరోసారి మధ్యలో జోక్యం చేసుకొన్న ధర్మాసనం... అసలు అంశం పట్టాలు తప్పుతోందని... అసలు అంశంపై వాదనలు కొనసాగించాలని ఆదేశించింది.

సుప్రీం తీర్పును స్వాగతించిన సీపీఐ(ఎం)

హెచ్‌సీయూ భూములను కార్పొరేట్లకు అప్పగించొద్దు : రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)కు చెందిన 400 ఎకరాల భూమిలో చెట్ల తొలగింపు, బుల్డోజర్లతో చదును చేయడాన్ని వెంటనే నిలిపేయాలంటూ సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ స్వాగతించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నంలో భాగంగా బుల్డోజర్లతో అక్కడి చెట్లను తొలగించి, భూమిని చదును చేసి, జంతువులకు తీవ్ర ఇబ్బంది కల్గించే చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. దీన్ని వ్యతిరేకించిన విద్యార్థులపై లాఠీఛార్జీ చేయడం, అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిందని తెలిపారు.

సుప్రీం కోర్టు స్టేను దృష్టిలో పెట్టుకుని ఈ భూములను వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలను ఆపకుం డా ముందుకెళ్తే భవిష్యత్‌లో విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజలు తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తారని హెచ్చరించారు. హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పగించొద్దని డిమాండ్ చేశారు.

ఆర్థిక ఆత్మహత్యలు

(మొదటిపేజీ తరువాయి)

అవకాశాలుంటాయనీ, దానితో అప్పులు, దివాలా వంటి ఆర్థిక సమస్యలు తలెత్తి అది ఆత్మహత్యలకు దారి తీయొచ్చని మానసిక, ఆర్థిక నిపుణులు చెప్తున్నారు.

ఆరు రాష్ట్రాల్లో అలాంటి ఆత్మహత్యలే లేవు

ఇక అరుణాచల్‌ప్రదేశ్, బీహార్, మణిపూర్, మేఘాలయ, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్.. ఈ ఆరు రాష్ట్రాల నుంచి ఇలాంటి ఆత్మహత్యలు ఏవీ నమోదు కాలేదు. 2022లో పశ్చిమ బెంగాల్‌లో 12,669 ఆత్మహత్యలు జరిగాయి. ఈ సంఖ్య ఏపీ (8908), తెలంగాణ (9980) రాష్ట్రాలలో నమోదైన ఆత్మహత్యల (వివిధ కారణాలతో) కంటే ఎక్కువే. అయితే, పశ్చిమ బెంగాల్‌లో నమోదైన ఆత్మహత్యల్లో ఏదీ కూడా ఆర్థిక ఇబ్బందులకు సంబంధించినది కాకపోవటం గమనార్హం.

మొత్తం ఆత్మహత్యలు కూడా మహారాష్ట్రలోనే అధికం

ఆర్థిక సమస్యలతోనే కాదు.. ఇతర కారణాలతోనూ నమోదైన ఆత్మహత్యలు 2022లో దేశవ్యాప్తంగా మహారాష్ట్రలోనే అధికంగా ఉండటం గమనార్హం. ఇక్కడ అత్యధికంగా 22,746 కేసులు రికార్డయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో తమిళనాడు (19,834), మధ్యప్రదేశ్ (15,386), కర్నాటక (13,606), పశ్చిమ బెంగాల్ (12,669)లు ఉన్నాయి. 2022లో దేశవ్యాప్తంగా నమోదైన మొత్తం ఆత్మహత్యల సంఖ్య 1,70,924గా ఉన్నది.

చలో సచివాలయం ఉద్రిక్తం



(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో విద్యార్థి సంఘాల నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విద్యార్థి సంఘాల నాయకులు సచివాలయంవైపు యత్నిస్తే పోలీసులు అడ్డుకుని దొరికిన వారిని దొరికినట్టుగానే అరెస్టు చేశారు. వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాలకు చెందిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్, పీడీఎస్‌యూ జాతీయ నాయకుడు మహేష్, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్, పీడీఎస్‌యూ విజృంభణ అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల భూములను అమ్మకుండా రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాలని డిమాండ్ చేశారు. వర్సిటీలో వందలాది ఎకరాల భూములను అమ్మడం వల్ల ప్రకృతి విధ్వంసం జరిగి భవిష్యత్తు అవసరాలకు స్థలం లేకుం డా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణ భారతదేశంలోనే ప్రత్యేక గుర్తింపు కలిగిన హెచ్‌సీ యూలో భవిష్య త్తులో అనేక ప్రయోగశా లలు, పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేస్తే వందలాది ఎకరాల స్థలం అవసరముంటుందని వివరించారు. వర్సిటీలోని భూములను రక్షించాలంటూ విద్యార్థులు శాంతియుతంగా ధర్నా చేస్తుంటే లాఠీచార్జీ చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా భూములను కార్పొరేట్ శక్తులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మే కుట్రను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్సిటీ భూములను జేసీబీలతో చదును చేస్తూ చెట్లు నరకడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయని అన్నారు. వర్సిటీని మొత్తం పోలీస్ బలగాలతో నింపారనీ, అది పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధమని చెప్పారు. రేవంత్ రెడ్డి గతంలో చెప్పిన మాటలకు ఇప్పుడు చేస్తున్న విధానాలకు పొంతనలేదని విమర్శించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో నిరసనలు చేయొద్దంటూ ఆంక్షలు విధిస్తూ అప్రజాస్వామికంగా సర్క్యులర్ ఇవ్వడం సిగ్గు చేటని అన్నారు. ఓయూలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. విద్యార్థి ఉద్యమాలను అణిచివేసే కుట్రలను మానుకోవాలని చెప్పారు. విద్యార్థి ఉద్యమాలతో పెట్టుకున్నా ఏ ప్రభుత్వమూ మనుగడ సాధించలేదన్నారు. ప్రజా ప్రభుత్వం పేరు చెప్పి పూర్తిగా పోలీసుల పాలన చేస్తున్నారని విమర్శించారు. హెచ్‌సీయూ భూములను అమ్మే ప్రయత్నాన్ని విరమించుకోవాలనీ, ఓయూలో అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో మరిన్ని సమరశీల ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు అశోక్ రెడ్డి, దామెర కిరణ్, హైదరాబాద్ అధ్యక్షులు లెనిన్ గువేరా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గ్యార క్రాంతి, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు రామకృష్ణ, పృథ్వీ, అనిల్, నాగరాజు, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వంశీ వర్ధన్ రెడ్డి, చైతన్య యాదవ్, మురళీ కృష్ణ, అరుణ్, ఆకాష్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయండి

సర్కారుకు సలహా ఇవ్వండి : ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి టీవీఏసీజేఏసీ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న దాదాపు 20 వేలమంది ఆర్టిజన్ కార్మికులను వారి విద్యార్హతల్ని బట్టి కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ కోరింది. ఈ మేరకు శుక్రవారం జేఏసీ చైర్మెన్ కే ఈశ్వరరావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కొండాపూర్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించింది. గతంలో 15 నుంచి 20 ఏండ్లు కాంట్రాక్ట్ పద్ధతిలో, ఏడేండ్లుగా ఆర్టిజన్లుగా కార్మికులు పనిచేస్తున్నారని వివరించారు.

ఆర్టిజన్స్ కన్వర్షన్ వల్ల ఉద్యోగ భద్రత ఏర్పడుతుందే తప్ప, ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడబోదని తెలిపారు. కార్మికుల విద్యార్హతల ఆధారంగా జేఎల్ఎం, జేపీసీ, జూనియర్ అసిస్టెంట్, సబ్ ఇంజినీర్, ఆఫీస్ సబార్డినేట్‌గా కన్వర్షన్లు చేయాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణ భాస్కర్, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ, టీజీఎన్పీడీసీఎల్ సీఎమ్‌డీ వరుణ్‌రెడ్డికి కలిసి వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు. విధినిర్వహణలో ఇప్పటి వరకు దాదాపు మూడు వేలమంది ఆర్టిజన్ కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, పెద్ద సంఖ్యలో రిటైర్ అవుతున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో మొత్తం ఉద్యోగులు 48,403 మంది ఉంటే, వారిలో 20వేల మంది ఆర్టిజన్ కార్మికులే ఉన్నారని ఉదహరించారు. వినియోగదారులు సంఖ్య ఏటా పెరుగుతున్నదనీ, ప్రస్తుతం 1.80 కోట్ల మంది ఉన్నారని వివరించారు. క్రింది స్థాయిలో పనిచేస్తున్న ఆర్టిజన్స్‌పై పనిభారం తీవ్రంగా ఉందనీ, ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్‌ను అమలు చేస్తూ, కన్వర్షన్‌కు అనుకూలంగా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లాలని కోరారు. ప్రభుత్వ సలహాదారును కలిసిన వారిలో టీవీఏసీజేఏసీ కో చైర్మెన్ వెన్నమల్ల నరేందర్, కో కన్వీనర్ కందికొండ వెంకటేష్, నాయకులు ధనరాజ్, శ్రీకాంత్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

రేవంత్ సర్కార్‌కు చెంపపెట్టు

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కంచ గచ్చిబౌలి పర్యావరణ పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు చెంపపెట్టని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు వేర్వేరుగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. విద్యా ర్థుల నిస్వార్థ పోరాటంతోనే సానుకూల తీర్పు వచ్చిందనీ, ఇది వారి విజయ మని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది పరాకాష్ట అని పేర్కొన్నారు. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టి కాయలు, నేడు హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం అక్షింతలు వేసిందని గుర్తు చేశారు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేస్తామంటే, చట్టం చూస్తూ ఊరుకోదని వారు హెచ్చరించారు. పర్యావరణాన్ని కాపాడటంలో ప్రభు త్వాలు వైఫల్యం చెందినపుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండటం శుభ పరిణామమని పేర్కొన్నారు. హెచ్‌సీయూ భూములు కాపాడుకునేందుకు ఎంత గానో పోరాటం చేసిన విద్యార్థులకు, తెలంగాణ సమాజానికి వారు అభినందనలు తెలిపారు.

సుప్రీం ఆదేశాలు పాటిస్తాం

డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ మేరకు వారు గురువారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. భూములకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామని చెప్పారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసముందనీ, న్యాయం గెలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని అదనపు డీజీ (ఇంటెలిజెన్స్), సైబరాబాద్ కమిషనర్లను ఆదేశించినట్టు తెలిపారు.

హెచ్‌సీయూ భూములపై 'గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కమిటీ' నియమించిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ ఆఫ్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయు) భూములపై 'గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కమిటీ' ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అందులో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారు. హెచ్‌సీయు అధికారులు, జేఏసీ, సివిల్ సొసైటీ గ్రూప్స్, విద్యార్థి ప్రతినిధులు, ఇతర ప్రముఖులతో ఆ కమిటీ సంప్రదింపులు జరుపుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

తెలంగాణ రియల్టర్స్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాలకృష్ణ గౌడ్

నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్



తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మునుకుంట్ల బాలకృష్ణ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరసన్న, ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు నియమక పత్రాన్ని గురువారం బాలకృష్ణ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రియల్టర్లు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గడిచిన కొంత కాలంగా భూ క్రయ విక్రయాలు పూర్తిగా నిలిచిపోయాయని, ఫలితంగా అన్ని రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి బాలకృష్ణ గౌడ్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

ఆక్రమణలను తొలగించిన పోలీసులు

నవతెలంగాణ-మలక్‌పేట్



దిల్‌సుఖ్‌నగర్ నుంచి ముసరాంబాగ్ వెళ్లే రహదారి మార్గంలో అడ్డుగా ఉన్న ఆక్రమణలను గురువారం ఎస్ఐ రామస్వామి పర్యవేక్షణలో పోలీసులు తొలగించారు. రహదారి మార్గంలో చిరు వ్యాపారులు రోడ్డుపైకి రావడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో స్పందించినట్టు పోలీసులు తెలిపారు. గతంలోనూ పలుమార్లు ఎన్ఫోర్స్మెంట్, ట్రాఫిక్, పట్టణ ప్రణాళిక అధికారులు అక్రమణలను తొలగించిన కొద్దిరోజుల తర్వాత సమస్య యథావిధిగా వచ్చిందని, గతంలో నిర్మించిన దుకాణదారులే కాక నూతన దుకాణాలు వెలుస్తున్నాయని స్థానికులు వాపోయారు. కొంతమంది ఆయా స్థలాలను అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పెరిగిన వాహనాల కారణంగా నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య ఉత్పన్నం అవ్వకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

'తెలంగాణ సాయుధ పోరాట

తొలి అమరుడు దొడ్డి కొమురయ్య'



నవతెలంగాణ-మీర్‌పేట్

నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేక పోరాటం చేసిన యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య అని బాలాపూర్ మండల సీపీఐ(ఎం) నాయకులు దాసరి బాబు అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి బాబు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, వెట్టి చాకిరీ ముక్తి కోసం పెద్దఎత్తున పోరాటం జరిగిందని గుర్తు చేశారు. ఇన్నూరు గుండాల తూటాలకు బలైన నాటి వీర తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య చెప్పారు. నాటి దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి పేదలకు వేల ఎకరాల భూములను ఎర్ర జెండా నాయకత్వనా భూ పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు శేఖర్ యాదవ్, గిరిజన సంఘం కార్యదర్శి రఘు, సీనియర్ నాయకులు యాదగిరి చారి, మాజీ కార్పొరేటర్లు సిద్దాల బీరప్ప, అనిల్ కుమార్ యాదవ్, సిద్దాల శ్రీశైలం, నర్సింహ, మల్లికార్జున్, సిద్దాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి పోటీ ప్రపంచంలో

డిగ్రీ, పీజీలతో ఉద్యోగాలు కష్టం



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి మొలుగరం కుమార్

నవతెలంగాణ- నాగోల్

నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు పొందాలంటే కేవలం డిగ్రీలు, పీ జీలతో కాదని.. నైపుణ్యం, సమయస్ఫూర్తి, కష్టపడే తత్వం, చాలా అవసరం అని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి మొలుగరం కుమార్ విద్యార్థులకు సూచించారు. గురువారం నాగోలు డివిజన్లోని కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన అవంతి డిగ్రీ, పీజీ విద్యార్థుల (తరంగ్ 2025) 34 వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశంలో సాంకేతికత మరియు డిజిటలైజేషన్ గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు నైపుణ్యాలను, వనరులను అనుసరించాలని సూచించారు. సాంకేతికంగా ప్రపంచం ఎంతో ముందుకెళుతుందని, దానిని దృష్టిలో పెట్టుకొని నేటి విద్యార్థులు మరింత నైపుణ్యాలను పెంపొందించుకొని ముందుకు సాగాలని అన్నారు. అవంతి గ్రూప్ ఆఫ్ చైర్మెన్, మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ డిగ్రీ కోర్స్ చదివినా నైపుణ్యం ఉంటే ఏ వృత్తిలోనైనా రాణించగలరని అన్నారు. అవంతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ గత 24 సంవత్సరాలుగా ఇరు తెలుగు రాష్ట్రాలలో ఐదు లక్షల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసించారని శ్రీనివాసరావు తెలిపారు. రాబోయే రోజుల్లో అవంతి గ్రూప్‌ను యూనివర్సిటీ స్థాయిలో తీసుకురావడమే తమ లక్ష్యం అని అన్నారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభను కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. తర్వాత విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని టాస్క్ సీఈఓ శికాంత్ సిన్హా, చార్టెడ్ అకౌంటెంట్ చిన్న సీతా రాణి రెడ్డి, బ్రహ్మ కుమారీస్ సమాజ్, హిమాయత్ నగర్ బ్రాంచ్, అంజలి సిస్టర్, అవంతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్స్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

- 3185 కిలోమీటర్ల పైపులైన్, 2.50 లక్షల మ్యాన్ హోళ్లలో డీ-సిల్టింగ్ పనులు
- సమిష్టి కృషి వలనే మంచి ఫలితాలన్న ఎండీ అశోక్ రెడ్డి

180 రోజులు..

పూర్తైన స్పెషల్ డ్రైవ్..



నవతెలంగాణ-సిటీబ్యూరో

సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ- హైదరాబాద్, ఇంకుడు గుంతల నిర్మాణమే లక్ష్యంగా జలమండలి చేపట్టిన 90 రోజులు స్పెషల్ డ్రైవ్ రెండో విడత పూర్తయింది. గాంధీ జయంతిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఈ డ్రైవ్ ప్రారంభమైన విషయం తెలిసిందే. స్పెషల్ డ్రైవ్ విజయవంతంగా డిసెంబర్ 31న పూర్తికావడంతో సీఎం రేవంత్ రెడ్డి జలమండలి అధికారులు, సిబ్బందిని అభినందించి మరో 90 రోజులు పొడిగించాలని ఆదేశించారు.

ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతో సీఎం ఆనందం వ్యక్తం చేశారు. వర్షాకాలం నాటికి సీవరేజ్ పైపులైన్లు, మ్యాన్ హెూళ్లలో వ్యర్థాలు లేకుండా చూడాలని సూచించారు. అప్పటి నుంచి మార్చి 30 నాటికి నగరంలోని ప్రాంతాల్లో నిర్విరామంగా డీ-సిల్టింగ్ పనులు నిర్వహించారు. అక్టోబర్ 2 నుండి మార్చి 30 నాటికి మొత్తం 180 రోజులు డీ సిల్టింగ్ పనులు చేపట్టారు. ఫలితంగా ఇప్పటి వరకు ఈ డ్రైవ్ ద్వారా 24,146 ప్రాంతాల్లో 3,185 కిలో మీటర్ల సీవరేజ్ పైపులైన్, 2.50 లక్షల మ్యాన్ హెూళ్లలో డీ-సిల్టింగ్ పనులు పూర్తి చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఫలితంగా రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు 20 నుంచి 30 శాతానికి తగ్గాయి.

రోజూ వారీ పర్యవేక్షణకు డాష్ బోర్డ్..

స్పెషల్ డ్రైవ్ పనుల్ని రోజూవారీగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక డాష్ బోర్డ్ ఏర్పాటు చేశారు. సీవరేజ్ ఓవర్ ఫ్లో, కలుషిత నీరు, రోడ్లపై సిల్ట్ తదితర వాటిపై ఎంసీసీకి వచ్చే ఫిర్యాదులను ఆయా క్యాన్ నంబర్లను జీపీఎస్ ఆధారంగా గూగుల్ మ్యాప్‌లో నమోదు చేశారు. ఈ నమోదు ఒక్కో ప్రాంతంలో ఎన్ని సార్లు ఫిర్యాదులు అందినవి, ఎన్నిసార్లు పరిష్కరించిన వివరాలను ఆ మ్యాప్‌లో ఒక బబుల్ (బుడగ)లా కనిపించేలాగా ఏర్పాటు చేశారు. వచ్చిన ఫిర్యాదుల సంఖ్యను బట్టి.. ఆ బబుల్ పరిమాణం మారేలా ఏర్పాటు చేశారు. దీని వల్ల సమస్య తీవ్రతను బట్టి దాన్ని పరిష్కరించారు. ఇదే కాకుండా.. అలాగే ఈ డాష్ బోర్డును ఇప్పటి వరకు శుభ్రం చేసిన పైపు లైన్ల పొడవు, మ్యాన్ హెూళ్ల సంఖ్య వివరాలు ఫొటోలతో సహా.. అప్ లోడ్ చేసేలా రూపకల్పన చేశారు. సిల్ట్ కార్టింగ్ వాహనాలు తిరిగే ప్రాంతాలు జీపీఎస్ సహకారంతో తెలుసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు. ఎక్కడైనా కొత్త పైపులైన్ల నిర్మాణ ప్రతిపాదనను సైతం నమోదు చేసేలా రూపొందించినట్లు పేర్కొన్నారు. అన్ని రకాల రిపోర్టులను తయారు చేసి, వాటిని విశ్లేషించుకునే సౌకర్యం సైతం కల్పించారు.

మూడేళ్ల ఫిర్యాదుల విశ్లేషణ..

ఈ స్పెషల్ డ్రైవ్ పకడ్బందీగా అమలు చేసేందుకు గత మూడేళ్లలో వచ్చిన సీవరేజ్ ఫిర్యాదుల్ని విశ్లేషించారు. ప్రధానంగా వినియోగదారుల ఇళ్లల్లో చోకేజీ, రోడ్లపై సీవరేజ్ ఓవర్ ఫ్లో సమస్యల్ని గుర్తించారు. రోజూ వచ్చే ఫిర్యాదుల్లో 60 శాతం ఇవే రావడంతో వాటిపై దృష్టి సారించి పరిష్కరించారు.

జలమండలి అధికారులు, సిబ్బంది కృషి అమోఘం..



సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభించామని, ఈ స్పెషల్ డ్రైవ్ విజయవంతం కావడంలో జలమండలి అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందని ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. అందరి సమిష్టి కష్టం వల్లే ఇది సాధ్యమైందన్నారు. రాబోయే రోజుల్లో ఇంతకు మించి సామర్థ్యంతో కష్టపడతామని చెప్పారు. ఇదే స్ఫూర్తి తో జూన్ నాటికి మిగతా మాన్ హోల్స్ కూడా డీ సిల్టింగ్ పూర్తి చేయాలని సూచించారు.



నగరం జలమయం













నవతెలంగాణ-మలక్‌పేట్

మండే ఎండలతో నగరవాసులు కొద్దిరోజులుగా తల్లడిల్లారు. గురువారం వాతావరణంలో మార్పు వచ్చి అకాల వర్షం కురిసింది. దీంతో నగరంలో ట్రాఫిక్ ఎక్కడికక్కడే స్తంభించిపోయింది. రెండు గంటల పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో మలక్‌పేట రైల్వే వంతెన దగ్గర నాలుగు అడుగుల లోతు నీరు నిలిచింది. వంతెన కింద భాగంలో నీరు ఎక్కువగా ఉండటంతో వాహనదారులు దిగటానికి ధైర్యం చేయలేదు. కారులోకి నీరు చేరి నిలిచిపోవడంతో ట్రాఫిక్ పోలీసులు పక్కకి నెట్టారు. బస్సు నిలవడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం జరిగింది.

నవతెలంగాణ - కొత్తపేట

అకాల వర్షం కారణంగా మారుతీ నగర్, చైతన్యపురి, కొత్తపేట్‌లోని కాలనీల రోడ్లు జలమయం అయ్యాయి. కొన్ని ప్రాంతాలలో రాకపోకలు నిలిచిపోయాయి, నాలాలు ఉప్పొంగాయి. అంతేకాదు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కాలనీలు అందకారంగా మారాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్ / కొత్తపేట

అకాల వర్షం కారణంగా చైతన్యపురి డివిజన్ పరిధిలోని మూసీ నదిలో ఇద్దరు వ్యక్తులు చిక్కుకున్నారు. మూసీ నది మధ్యలో నున్న ఓ ఆలయంలో పనులు చేయడానికి వెళ్లిన ఇద్దరు వరద కారణంగా అక్కడే ఉండిపోయారు. ఆ వ్యక్తులు ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వగా.. ఆలయ నిర్వాహకులు డివిజన్ కార్పొరేటర్ నర్సింహా గుప్తకు సమాచారం అందించారు. మూసీ నదిలో ఇద్దరు వ్యక్తులు చిక్కుకున్న విషయాన్ని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు కార్పొరేటర్ నర్సింహా గుప్త ఫోన్ ద్వారా వివరించారు. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ వెంటనే స్పందించి సరూర్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాతను అలెర్ట్ చేశారు. చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ అధికారులకు మేయర్ గద్వాల విజయలక్ష్మి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌లకు కూడా సమాచారం ఇచ్చారు. దీంతో రిస్క్ టీం, డీఆర్ ఎఫ్ బృందం, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది హైడ్రా అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సదరు ఇద్దరు వ్యక్తులను కాపాడటానికి అధికారులు, సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు.

నవతెలంగాణ- బడంగ్ పేట్

అకాల వర్షాలకు లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 18వ మాజీ కౌన్సిలర్ కే.లక్ష్మీనారాయణ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీలో సాయంత్రం కురిసిన అకాల వర్షానికి కాలనీలో ఉన్న డ్రైనేజీ గుంతలు నిండి రోడ్లు జలమయం కావడంతో మాజీ కౌన్సిలర్ కే.లక్ష్మీనారాయణ మున్సిపల్ సిబ్బందితో కలిసి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. డ్రైనేజీల్లో పేరుకపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది ఎప్పటికీ అప్పుడు తొలగించి.. వర్షపు నీరు నిలువఉండకుండా చూసుకోవాలన్నారు.



సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలి



చిలుక ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించాలని సామాజిక సేవకులు, తెలంగాణ యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి సూచించారు. ఆర్కేపురం డివిజన్ సౌభాగ్య పురం శ్రీ అలివేలు మంగ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ గురువారం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు భక్తులకు ఆరోగ్యాన్ని అందించే ఉచిత వైద్య సేవలు కూడా అందించాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తనవంతు తోడ్పాటు నిత్యం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకమండలి చైర్మెన్ చంద్రశేఖర్, వైస్ చైర్మెన్ కెవి రమణయ్య, కార్యదర్శి కె.వెంకట్ రెడ్డి, కోశాధికారి ఎం. రామకృష్ణమూర్తి, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి బి. నర్సింహా రెడ్డి, మాజీ చైర్మెన్ సుధాకర్ గుప్త, కృష్ణమూర్తి, కరుణ, అనిల్ చంద్రకాంత్, రఘు తదితరులు పాల్గొన్నారు.

మూసీలో చిక్కుకున్న ఇద్దరు కూలీలు

- రక్షించిన డీఆర్ఎఫ్ బృందం
- చైతన్యపురిలో ఘటన

నవతెలంగాణ-దిల్ సుఖ్ నగర్

మూసీ నదిలో శివాలయం వద్ద చిక్కుకున్న ఇద్దరు కూలీలను డీఆర్ఎఫ్ బృందం రక్షించి బయటకు తీసుకువచ్చారు. వివరాల్లోకెళ్తే.. చైతన్యపురి డివిజన్ పరిధిలోని శివాలయం వద్ద గురువారం వరద కారణంగా వీరయ్య, నరేంద్ర అనే ఇద్దరు కూలీలు చిక్కుకున్నారు. చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ నర్సింహా గుప్త, సరూర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాత సంఘటన స్థలానికి చేరుకున్నారు. జీహెచ్ఎంసి అధికారులు సిబ్బంది, డీఆర్ఎఫ్ బృందం సహాయంతో వీరయ్య నరేంద్రలను బయటకు తీసుకురావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ప్రహరీ కూలి ఆటోపై పడటంతో ఇద్దరికి గాయాలు

నడుస్తున్న ఆటో పై నిర్మాణంలో ఉన్న ప్రహరీ కూలి పడటంతో ఇద్దరికి గాయాలు అయ్యాయి. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కర్మాన్ ఘాట్ నివాసి నేనావత్ అనిల్ తన కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఆటోలో ప్రయాణిస్తుండగా కర్మాన్‌ఘాట్‌లో నిర్మాణంలో ఉన్న ప్రహరీ గోడ కూలి ఆటోపై పడింది. దాంతో ఆటోలో ప్రయాణిస్తున్న అనిల్, సరోజకు గాయాలు కాగా సమీపంలోని ఒక ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

మీర్‌పేట్‌లో మహనీయుల

జయంతిని అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ - మీర్‌పేట్



మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని బాలాపూర్ ఎమ్మార్పీఎస్ నాయకులు మున్సిపల్ మేనేజర్ చంద్రప్రకాష్ రెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలాపూర్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి మహనీయుల జయంతి, వర్ధంతి ఉత్సవాలు అధికారికంగా జరుపడం లేదని అన్నారు. ఈ ఏడాదినుండైన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్, పూలే జయంతి, వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా జరపాలన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు కాలనీలలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్, పూలే విగ్రహాలను శుభ్రం చేయించి, పెయింటింగ్ వేయించి పూలతో అలంకరించి జయంతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా అధికారికంగా నిర్వహించవలసిందిగా కోరారు. వినతి అందజేసిన వారిలో బాలాపూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ముచ్చర్ల ఆనంద్ మాదిగ, ఆలంపల్లి అంజయ్య మాదిగ, కె. కృష్ణ మాదిగ, సిహెచ్ వెంకటేష్ మాదిగ, పగడాల వెంకటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆటిజంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్



సంపూర్ణ ఆరోగ్యంతో శిశువులు జన్మించడానికి గర్భస్థ సమయంలో అలవాట్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని హైటెక్ సిటీ యశోదా హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ ఎం. విజయ సారథి సూచించారు. ప్రపంచ అటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా కొత్తపేటలో గురువారం ఆటిజం పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు పాత్ర, ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎం. విజయ సారథి మాట్లాడుతూ.. ఆటిజం ఉన్న పిల్లలు మానసిక, శారీరక వికలాంగులు కాకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఆటిజం ఉన్న పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. భూమి ఆకర్షణ శక్తిని కనుగొన్న ఐజాక్ న్యూటన్, శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, మన పురాణాలలో అష్టావక్రుడు, నేటి తరంలో ఎలాన్ మాస్క్ వివిధ రకాల ఆటిజం లక్షణాలు ఉన్నప్పటికీ ప్రపంచ స్థాయిలో ప్రతిభను చాటుకున్న వారేనని గుర్తు చేశారు. కాబోయే తల్లుల విషయంలో రామకృష్ణ మిషన్ నిర్వహిస్తున్న ఆర్యజనని కార్యక్రమాలను కొనియాడారు.

సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాల బయో కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.పావని కిరణ్మయి మాట్లాడుతూ శిశువులు రెండు మూడు నెలల వయస్సు ఉన్న సమయంలో సరిగ్గా నవ్వని పరిస్థితి ఉంటే ఆటిజం లక్షణాలు గుర్తించే అవకాశం ఉందన్నారు. పిల్లల పెరుగుదల విషయంలో లోపాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రారంభ దశలోనే గుర్తించి, చికిత్స తీసుకుంటే పిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు. పిల్లలు ఒక రోజులో మూడు గంటల కంటే ఎక్కువగా మొబైల్ ఫోన్లు చూస్తే తీవ్ర దుష్ప్రభావం చూపే అవకాశం ఉందని వివరించారు. ఉమ్మడి కుటుంబాలు కాకుండా భార్య, భర్త ఇరువురు కూడా ఉద్యోగ ఉపాధి బాధ్యతలు కారణంగా పిల్లల పెంపకంలో తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. సెంటర్ ఫర్ డిఎన్ఏ, ఫింగర్ ప్రింట్ అండ్ డయాగ్నోస్టిక్‌లో శాస్త్రవేత్త డాక్టర్ చిలుకోటి నీరజ మాట్లాడుతూ జన్యుపరమైన రుగ్మతలు అరుదైన వ్యాదులు మీద అధ్యాయనం చేయడానికి దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 16 కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆటిజం రావడానికి ఏ ప్రత్యేక జన్యువు కారణంగా ఇప్పటి వరకు గుర్తించలేదని వివరించారు. ప్రకృతి పర్యావరణ కారణాలు తోడవడంతో ఆటిజం కేసులు అధికంగా నమోదు అవుతున్నాయని తెలిపారు. మెడికల్ జెనెటిక్స్ అందుబాటులోకి రావడంతో అవసరమైన సందర్భాలలో వైద్యులు సలహా మేరకు క్రొమోసోమల్ ఎర్రే, జీనోమ్ సీక్వెన్సింగ్ వంటి పరీక్షలు చేయించుకుంటే రుగ్మతలకు కారణాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. అరుదైన వ్యాదులపై అధ్యయనం చేస్తున్న డాక్టర్ అంజన్ కర్ మానసిక రుగ్మతలపై అవగాహన పెంపొందించడం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో సెంటర్ ఫర్ డిఎన్ ఎ, ఫింగర్ ప్రింట్ అండ్ డయాగ్నోస్టిక్స్ రూపొందించిన వీడియోలను ఆయన ఈ సందర్భంగా ప్రదర్శించారు. అనంతరం దివ్యాంగజన పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథిలను, తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మానస సైకాలజీ హెడ్ జకియా మన్సూర్, మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాలు అధ్యయన సంస్థ ఉపాధ్యాయులు, దివ్యాంగజన పిల్లలు, తల్లిదండ్రులు, థెరిపిస్టులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 విజేత కళ్యాణ్‌కు సన్మానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలోని యువత గ్రూప్-1లో విజయం సాధించిన కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల. శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రీన్ హెూమ్స్ కాలనీకి చెందిన ముద్దగోని కళ్యాణ్ గౌడ్ ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో 173వ ర్యాంకు సాధించారు. ఈ మేరకు గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్‌ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీరాములు కళ్యాణ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, స్థానిక మాజీ కార్పొరేటర్లు, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, రామోజీ అమిత శ్రీశైలం చారి, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు మాజీ చైర్మెన్ పెత్తుల పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీఎస్ఓ ఫైనల్ లెవెల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

నవతెలంగాణ - చంపాపేట్



ఐఎన్‌టీఎస్ ఓ ఫైనల్ లెవెల్లో శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా చాటారు. గురువారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫణి మాధవి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధ్యాపక బృందం విద్యార్థుల కృషితో జాతీయ స్థాయిలో చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు ఈ విజయం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పాఠశాలకు చెందిన 373 విద్యార్థులు గోల్డ్ మెడల్స్ ఇతర బహుమతులు గెలుచుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం సతీష్ కుమార్, ఆర్ఐ రవీందర్ రెడ్డి, అకాడమీక్ కోఆర్డినేటర్ రఘువంశీ, వైస్ ప్రిన్సిపాల్ సుందర్ సింగ్, డీన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల విక్రయాన్ని నిలిపివేయాలి

- ఐద్వా కాప్రా సర్కిల్ ప్రధాన కార్యదర్శి సఫియ సుల్తానా



నవతెలంగాణ - చర్లపల్లి

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమి వేలా న్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఐద్వా కాప్రా సర్కిల్ ప్రధాన కార్యదర్శి సఫియ సుల్తానా డిమాండ్ చేశారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడు తూ.. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఉన్నత విద్యా సంస్థల భూము లను ప్రయివేటీకరించకుండా రక్షించాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలకు భూము లు పబ్లిక్ ఆసెట్‌లు విద్యార్థుల సంక్షేమం, పరిశోధన, విద్యా అభివృద్ధి కోసం ఉపయోగించాలన్నారు. వాటిని కమర్షియల్ అభివృద్ధి, ఇతర ప్రయోజనాలకు విక్రయించడం విద్యార్థులకు నష్టం కలిగించే చర్య అని స్పష్టం చేశారు. ఈ అంశంపై విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు తమ మద్దతును తెలియజేస్తూ, భూముల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎన్యూమరేటర్లకు ఇన్సెంటీవ్ ఇవ్వాలి

-ఆశా వర్కర్ల యూనియన్ సహాయ కార్యదర్శి కోమలత



నవతెలంగాణ-అల్వాల్

సమగ్ర కుటుంబ సర్వేలో పనిచేసిన ఎన్యూమరేటర్లకు ప్రభుత్వం ప్రకటించిన ఇన్సెంటివ్ వెంటనే చెల్లించాలని ఆశా యూనియన్ సహాయ కార్యదర్శి కోమలత డిమాండ్ చేశారు. గురువారం అల్వాల్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఎన్యూమరేటర్లు డిప్యూటీ కమిషనర్‌కు లేఖ అందజేశారు. సర్వే చేసి ఐదు నెలలు పూర్తయినా నేటికీ ఇన్సెంటివ్ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పగలు, రాత్రి తేడా లేకుండా సర్వే పూర్తి చేయిచుకున్నారని, కానీ ఇన్సెంటివ్ అడిగితే మాత్రం దాటవేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంతో సర్వే చేయించుకున్నప్పుడు ఇన్సెంటివ్‌ను ఇప్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అధికారులు ఇప్పటికైనా ఇన్సెంటివ్ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్‌లోని ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సినీ టైలర్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

జమ్మిగడ్డ సాయిలోక్ కాలనీలో భరత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మి నారాయణ ఏర్పాటు చేసిన సినీ టైలర్ షాప్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేష్ గౌడ్, డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : బండారి



నవతెలంగాణ-కాప్రా

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా డివిజన్ పరిధిలోని వంపు గూడ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేస్తున్న బంగారు మైసమ్మ దేవాలయ నిర్మాణానికి ముఖ్యతిథి గా హా జరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆ బంగారు మైసమ్మ ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కిట్టు ఆలయ కమిటీ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు చేస్తాం

కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ - చర్లపల్లి

దశలవారీగా అభివృద్ధి పనులు చేస్తూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఓల్డ్ మల్లాపూర్ పరిధిలోని వివిధ బస్తీల్లో రూ.60 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీరోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు నిర్మాణం నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, రామారావు, బస్తీ వాసులు పైళ్ల ప్రవీణ్, అల్లాడి కృష్ణ యాదవ్, మల్లేష్, ఆంజనేయులు, శ్రీనివాస్, ఉస్మాన్, మెండ రఘు, నర్సింగ్, శ్రీనివాసరావు, నర్సింగ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



- ట్యాంక్ బండ్‌పై విగ్రహం ఏర్పాటు చేయాలి
- కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గోరిగె మల్లేష్

నవతెలంగాణ-ఉప్పల్

దొడ్డి కొమురయ్య ఆశయసాధనకు కృషి చేయాలని కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి హైకోర్టు న్యాయవాది గోరిగె మల్లేష్ అన్నారు. ఉప్పల్, రామంతాపూర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 98వ జయంతి ఉత్సవాలను ఉప్పల్ రింగ్ రోడ్డు, రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరిగే మల్లేష్ మాట్లాడుతూ.. బహుజనులు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కురుమలకు 10 శాతం టికెట్లు ఇచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ జోన్ అధ్యక్షులు రేవు కృష్ణ కురుమ, వెలుగు గుట్ట దేవాలయం చైర్మెన్ జన్ని రఘుకురుమ, శాగ రవీందర్, బాలం భిక్షపతి, జంగయ్య, శ్రీధర్, యాదయ్య వల్లూరు మల్లయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

కోనో కార్పస్ చెట్లను తొలగించాలని వినతి



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ ప్రధాన రహదారి మధ్యలో గత ప్రభుత్వం హరితహారం పేరిట నాటిన కోనో కార్పస్ చెట్లను తొలగించాలని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ కాప్రా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ జగన్‌ను గురువారం ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నాటిన కోనో కార్పస్ మొక్కలు నేడు మహా వృక్షంలా మారాయన్నారు. ఆ చెట్లతో కుషాయిగూడ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు. కోనో కార్పస్ చెట్లు వదిలే కార్బన్ డయాక్సైడ్ పీల్చడంతో ప్రజలు ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని చెప్పారు. వాటి స్థానంలో వేరే మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చల్లా ప్రభాకర్, కొడకండ్ల యాదయ్య, క్యాత దినేష్, కృష్ణ తదితరులున్నారు.

నీటి ఎద్దడి, పాత బోర్స్ రిపేర్‌పై సమీక్ష

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మల్కాజిగిరి డివిజన్ ఓల్డ్ మల్కాజిగిరిలో బోర్ వెల్ రిపేర్, భూగర్భ మురుగు నీటి వ్యవస్థపై కార్పొరేటర్ శ్రవణ్ వాటర్ వర్క్స్ అధికారులతో గురువారం శివపురిలోని ఆయన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులతో కలిసి ఓల్డ్ మల్కాజిగిరిలో పాడై పోయిన బోర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరిత గతిన వాటిని బాగు చెయ్యాలని అధికారులను కోరారు. బస్తీ వాసులు బోర్లు పాడై పోకుండా జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. రానున్న వేసవి లో నీటి సమస్యలు పెరగనున్నాయని, జాగ్రత్తగా వాడటం ద్వారానే దీన్ని అధిగామించచ్చునని అన్నారు. ఈ కార్యక్రమం ఏఈ నవీన్, పరమేష్, ధనుజయ్, బీజేపీ అధికార ప్రతినిధి సునీల్ యాదవ్, డివిజన కార్యదర్శి రవి, జిల్లా కోశాధికారి ప్రభు గుప్త, శ్రీకాంత్, తదువమ్మా సంతోష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పథకాన్ని వినియోగించుకోవాలి

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు



నవతెలంగాణ-శామీర్ పేట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు లబ్దిదారులకు సూచించారు. గురువారం శామీర్‌పేట మండల పరిధిలోని చౌక ధరల దుకాణం (షాప్ నెంబర్ 3312025)లో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను ఇన్‌చార్జి సివిల్ సప్లయ్ అధికారి (డీఎస్ఓ) సుగుణబాయ్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. శామీర్‌పేట రేషన్ షాప్ పరిధిలో ఎంత మంది లబ్దిదారులు ఉన్నారు.. రేషన్ సరుకులు సరఫరా ఎంత అవుతున్నాయి.. క్రమం తప్పకుండా నెలవారీగా ఎంత మంది లబ్దిదారులు రేషన్ సరుకులు తీసుకుంటున్నారు.. సరుకుల వివరాలను సంబంధిత రిజిస్ట్రర్లలో నమోదు చేస్తున్నారా.. లేదా అని క్షుణ్ణంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బియ్యం పంపిణీ నిర్వహిస్తున్న ఫింగర్ ప్రింట్ స్కానర్‌ను, రశీదులను, తూకాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్దిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.ప్రతి రేషన్ కార్డుదారు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సన్నబియ్యం పంపిణీలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని డీలర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూడీ తహశీల్దార్లు సంయుక్త, శృతి, సంబంధిత అధికారులు, డీలర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమురయ్య జయంతి కమలానగర్ ఆఫీసులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలే, అంబేద్కర్ స్ఫూర్తి గ్రూప్ నాయకులు గద్దల నరసింహారావు, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియా యూనియన్ అధ్యక్షులు సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యాదగిరిరావు మాట్లాడుతూ.. ప్రజలను హింసకు గురిచేసిన నిజాం సర్కార్‌కు, భూస్వాములకు, దేశ్‌ముఖులకు వ్యతిరేకంగా విప్లవ పోరాటం నడిపించారని తెలిపారు. ఆ పోరాటంలో మొదటి అమరుడు దొడ్డి కొమరయ్య మరణించడంతో తెలంగాణ సాయుధ పోరాటం ఉధృతంగా నడిచిందన్నారు. గద్దల నరసింహారావు మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య జనగాం జిల్లా కడివెండి గ్రామంలో జన్మించి దేశ్‌ముఖులు, జాకీర్దారులకు వ్యతిరేకంగా సంఘం కట్టి పోరాటం చేశారని చెప్పారు. ఆ గుండాల చేతిలో అమరుడు దొడ్డి కొమరయ్య 19 ఏటనే మరణించారని తెలిపారు. ఆయన ప్రాణత్యాగంతో రైతులు, ఆడ, మగ, పిల్లలందరూ దొరికిన దాన్ని దొరికినట్లు ఆయుధంగా చేసుకుని నిజాం సర్కారు సైన్యాన్ని, జాకీర్దారుల కిరాయి మూకలను తిప్పి కొట్టారని చెప్పారు. ఆ పోరాట ఫలితంగానే వేల ఎకరాలు ప్రజలకు పంపిణీ చేశారని తెలిపారు. సామాజిక ఉద్యమ నేత జయరాజు మాట్లాడుతూ..కొమరయ్య పోరాటం వృధా కాలేదని, ఆయన చేసిన పోరాట ఫలితంగా గొప్ప మహోద్యమాన్ని నిర్మించగలిగిందన్నారు. కాగా ఛత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా పలు విషయాలు మాట్లాడారు. శివాజీ శూద్రుడు కావడంతో బ్రాహ్మణీయ దుర్మార్గాలు ఆయనను ఎంతో ఇబ్బంది పెట్టాయన్నారు. ఇటు బ్రాహ్మణీయ దుర్మార్గులు, అటు మొగల్ సామ్రాజ్యవాదుల దాడులను తిప్పికొడుతూ దీర్ఘకాలం ఒక మహోన్నత రాజ్యాన్ని స్థాపించారని అన్నారు. వారికి సందర్భంగా నివాళులర్పిస్తున్నామని చెప్పారు. ప్రముఖ జర్నలిస్టు గుమ్మడి హరిప్రసాద్ గారు, జి శివరామకృష్ణ గారు, లక్ష్మయ్య గారు ప్రసంగించారు. అనంతరం సభ్యులందరూ దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం. శ్రీనివాసరావు, సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, విద్యావేత్త శరత్, లక్ష్మయ్య, గద్దల నరసింహారావు, శివరామకృష్ణ, గుమ్మడి హరిప్రసాద్, అంజలి, వాసు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్ సబిత

నవతెలంగాణ - పోచారం

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా లేక రియల్ ఎస్టేట్ వ్యాపారా అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.సబిత ప్రశ్నించారు. గురువారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప అంబేద్కర్ విగ్రహం వద్ద మండల సీపీఐ(ఎం) నాయకులు నిరసన తెలిపారు. హెచ్‌సీయూపై పోలీసు నిర్బంధం ఆపాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్.సబిత మాట్లాడుతూ.. దేశానికి అత్యున్నత స్థాయి అధికార యంత్రాంగాన్ని, శాస్త్రవేత్తలను అందిస్తున్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములను ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల్లో నూతన కోర్సులను ప్రవేశపెట్టి పరిశోధనలకు అధిక నిధులను వెచ్చించడం మానేసి విశ్వవిద్యాలయ భూములను ప్రయివేటు వ్యక్తులకు ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణకు పోరాడుతున్న విద్యార్థుల పట్ల పోలీసులు కర్కశంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులు చేస్తున్న పోరాటాలకు మద్దతుగా నిరసన తెలిపిన సీపీఐ(ఎం) నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వ భూములు అమ్ముకోవడానికి రేవంత్‌రెడ్డిని సీఎం చేయలేదన్నారు. విద్యార్థులు, నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకొని భూములను విశ్వవిద్యాలయానికి అందించే వరకు విద్యార్థుల పక్షాన పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో చల్లగొండ అరుణ, గ్రామ శాఖ కార్యదర్శి సునీత దేవి, కే.అనసూర్య భారతమ్మ పార్వతమ్మ, లలిత, సరళ, గౌరీ, శ్రవంతి, వైష్ణవి, వాణి, జానకి, జయమ్మ, సుజాత, శాంతి తదితరులున్నారు.

శ్రీరంగవరంలో శ్మశాన వాటిక స్థలం కబ్జా..

- ఓ వెంచర్‌కు దారి కోసం సమాధుల మీద మట్టి పోసి పూడ్చిన వైనం
- పరిశీలించిన రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలో భూ బకాసురులు బరితెగించి ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. చివరికి శ్మశాన వాటికలను సైతం వదలకుండా కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. అడ్డుగా ఉన్న సమాధులపై మట్టిపోసి ఓ ప్రయివేట్ వెంచర్ దారి కోసం రోడ్డును నిర్మించారు. వివరాల్లోకి వెళ్తే.. మేడ్చల్ మండల పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలోని ప్రభుత్వ శ్మశానవాటిక సర్వే నంబర్ 218కి అవతలి వైపు ఓ ప్రయివేట్ వెంచర్‌ను ఏర్పాటు చేశారు. కాగా సదరు వెంచర్‌కు వెళ్లడానికి దారి లేదు. దీంతో శ్మశాన వాటికలోని ప్రభుత్వ స్థలాన్ని యథేచ్ఛగా ఆక్రమించి మట్టిపోసి రోడ్డును నిర్మించారు. అడ్డుగా ఉన్న సమాధులపై మట్టి పోసి రోడ్డును ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు వెంచర్ నిర్వాకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రెవెన్యూ అధికారుల పరిశీలన

శ్రీరంగవరం గ్రామ శ్మశాన వాటికలోని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా రోడ్డు నిర్మించారని అందిన ఫిర్యాదుల మేరకు ఆర్ఐ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు గురువారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు శ్మశాన వాటికలోని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా రోడ్డును నిర్మించినట్లు గుర్తించామని తెలిపారు. వెంచర్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విచారణలో ఆర్ఐ కుమార్, రెవెన్యూ సిబ్బంది రాజులు ఉన్నారు.

తూంకుంట మున్సిపల్ కమిషనర్‌కు కన్సిస్టెంట్ అచీవర్ అవార్డు



నవతెలంగాణ-శామీర్ పేట

తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకట గోపాల్ కన్సిస్టెంట్ అచీవర్ అవార్డును అందుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి సంస్థలో నిర్వహించిన రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ల సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను 85శాతం పైగా ఇంటి పన్నులు వసూలు చేసినందుకు కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చేతుల మీదుగా అందజేశారని తూంకుంట మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ కు పలువురు అభినందనలు తెలిపారు.

విద్యార్థుల్లోని ప్రతిభ వెలికి తీయాలి



పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ సింధూర

నవతెలంగాణ-ఉప్పల్

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయాలని రెయిన్బో పిల్లల ఆస్పత్రి (హిమాయత్ నగర్) సీనియర్ కన్సల్టెంట్ వైద్యులు డాక్టర్ సింధూర మునుకుంట్ల అన్నారు. ఏవే మారియా స్కూల్లో గురువారం పీపీ వన్ నుండి ఒకటో తరగతి వరకు ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాల పంపిణీ, గ్రాడ్యుయేషన్ డేకు హాజరై మాట్లాడుతూ..ప్రతి విద్యార్థిలో ప్రతిభ, సృజనాత్మ కత శక్తి ఉంటుందని వాటిని వెలికి తీయడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిస్తారని, విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయానికి తగ్గట్టుగా క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

ఆటిజం స్పెక్ట్రమ్ డిసార్డర్ పై అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

టోటల్ సొల్యూషన్ రిహాబిలిటేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆటిజం స్పెక్ట్రమ్ డిసార్డర్ (ఏఎస్ డి) గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటిజం ఉన్న వ్యక్తు ల హక్కులు, శ్రేయస్సు కోసం టోటల్ సొల్యూషన్ రిహాబిలిటేషన్ సొసైటీ ఏప్రిల్ 2న ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వ హించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆటిజం పై ప్రజలకు అవ గాహన కల్పించేందుకు పలు కార్యక్రమా లు నిర్వహిస్తున్నామని, ఆటిజం అంటే ఏమిటి, దాని లక్షణాలు, కారణాలు, చికిత్స విధానాలపై అవగా హన కల్పిస్తున్నామన్నారు. ఆటిజం పట్ల సమాజంలో నెలకొన్న అపోహలు, అజ్ఞా నాన్ని తొలగించేం దుకు కృషి చేస్తున్నామని అన్నా రు. ఆటిజం ఉన్న వ్యక్తుల ప్రతిభను, సామర్థ్యాలను గుర్తించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులకు, సంరక్షకులకు మానసిక మద్దతు అందించేందుకు కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించి పిల్లల సంరక్షణలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు సూచనలు చేస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగేష్ నాయర్, పూజ రాగేష్, దీప, తదితరులు పాల్గొన్నారు.

చిల్కానగర్‌లో కార్పొరేటర్ పర్యటన




నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ గురువారం సీతారామ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సీతారామ కాలనీ మాజీ అధ్యక్షులు బజార్ జగన్నాథ్ గౌడ్, కాలనీ సభ్యులు తమ కాలనీలోని పలు రోడ్లను మంచినీళ్ల పైపులైను కోసం తవ్వడంతో రోడ్లు గుంతలమాయంగా మారాయని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కార్పొరేటర్‌కు తెలిపారు. స్పందించిన కార్పొరేటర్ కలిసి సీతారామ కాలనీలోని పలు వీధులను సందర్శించి దెబ్బతిన్న పనులకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో కాలనీలో నూతనంగా ప్రతిపాదన పెట్టిన అన్ని సీసీ రోడ్లకు వీలైనంత తొందరలో నూతన సీసీ రోడ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కోకుండ జగన్ ,బంటి శ్యామ్, కాంగ్రెస్ నాయకులు మాజీ అధ్యక్షులు బజారు జగన్నాథ్ గౌడ్, కాలనీ బోటు రాజేష్, కాలనీ సభ్యులు సుబ్బా రావు, ధనంజయ, రాము, అంజి రెడ్డి, రంగారెడ్డి, తదితరులున్నారు.

అధికారంలో ఉన్నా.. లేకున్నా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్స్‌లోని సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వినతి



నవతెలంగాణ- నేరేడ్‌మెట్, అల్వాల్

అధికారంలో ఉన్నా. లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ల మేనేజర్లు, రైల్వే మేనేజర్ భర్తేష్ కుమార్ జైన్, లోకేష్ విష్ణోయిలను ఎమ్మెల్యే మర్రి మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలను పరిష్కారించాలని వినతి పత్రం అందజేశారు.

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని రాధాకృష్ణ నగర్ వద్ద నిర్మించిన రైల్వేస్టేషన్‌కు రాధాకృష్ణ నగర్ స్టేషన్‌గా నామకరణం చేయాలని కోరారు. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ముంపును నివారించేందుకు కొత్త బస్తీ నాలా వద్ద రైల్వే టన్నెల్ విస్తరించాలని, బొల్లారం బజార్, అల్వాల్ రైల్వే స్టేషన్ మధ్యలోని జనప్రియ అపార్టుమెంట్ వద్ద ఆర్.యు.బి.ని విస్తరించాలని పేర్కొన్నారు. అల్వాల్ డివిజన్ పరిధిలోని మహాబోధి స్కూల్ వద్ద స్టార్మ్ వాటర్ డ్రెన్‌ను ఆర్‌సీసీ బాక్స్ డ్రెన్‌గా మారిస్తే ప్రజలకు వరద ముంపు నుండి విముక్తి కలుగుతుందని తెలిపారు. మౌలాలి డివిజన్ పరిధిలోని జెడ్‌టీసీ హనుమాన్ నగర్ లో డ్రయినేజీ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. మౌలాలి టీఎస్‌పీఐఐసీ/ఐ ఎల్ ఎ ఇండస్ట్రియల్ ఏరియాలో సివరేజి లైన్ ఏర్పాటు చేయాలని, శ్రీనగర్ కాలనీలో డ్రయినేజీ సమస్య పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్‌లు విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, అమీనుద్దీన్, ఢిల్లీ పరమేష్, బైరు అనిల్, ఉష శ్రీ, సంతోష్ నాయుడు, శరణ్, గిరి, తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణం తొలగింపు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సంజీవయ్య నగర్‌లో అక్రమ నిర్మాణాన్ని అధికారులు తొలగించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సంజీవయ్య నగర్‌లో సామాజిక భవనం కోసం నిర్దేశించిన ఖాళీ స్థలంలో ఓ వ్యక్తి నిర్మిస్తున్న పునాదులను పట్టణ ప్రణాళిక అధికారులు బుధవారం కుల్చివేశారు. సుమారు 242 చదరపు గజాల స్థలాన్ని సామాజిక భవనం కోసం కేటాయించారు. అయితే ఆ స్థలం తన దంటూ ఇటీవల 59 జీవో కింద పొందిన ధ్రువపత్రాలు చూపించారు. స్థానికుల సంక్షేమ సంఘం సభ్యుల అభ్యర్థన మేరకు సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ స్పందించి కూల్చివేతలకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ ప్రణాళిక సెక్షన్ అధికారి రమేష్ తమ సిబ్బందితో కలిసి వెళ్లి ప్రొక్లెయినర్‌తో పునాదులు తొలగించారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-బాలానగర్

ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నరసింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ జిల్లా దామరగడ్డ గ్రామానికి చెందిన మాల నరేశ్, మంగమ్మ ఇద్దరు ప్రేమ వివాహం చేసుకున్నారు. వారు బతుకుదెరువు కోసం బాలానగర్ చరబండరాజు కాలనీలో నివాసం ఉంటున్నారు. నరేష్ లేబర్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మార్చి 24న ఇంటి నుంచి వెళ్లిన నరేశ్ తిరిగి ఇంటికి చేరుకోలేదు. అతడి సెల్‌ఫోన్ కూడా ఆఫ్‌లో ఉంది. స్నేహితులు, బంధువుల వద్ద వెతికినా ఆచూకి లభించలేదు. దీంతో భార్య మణెమ్మ బాలానగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తన భర్త స్వర్ణ అనే మహిళతో కలిసి వెళ్లినట్టు అనుమానం ఉందని ఫిర్యాదులో అతని భార్య తెలిపింది. ఆమె వివరాలను కూడా సేకరిస్తున్నామని సీఐ నరింహ రాజు తెలిపారు.

ప్రజలకు వైద్య సేవలు అందించాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంలు డాక్టర్లకు సూచించారు. బాలాజీనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐజెక్స్ ఆయుర్వేదం హాస్పిటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని పంచకర్మ విభాగంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాహకులకు చైర్మెన్ నూకతోటి నాగరాజుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండగుల యాదగిరి, కాంగ్రెస్ యూత్ నాయకులు శివ చౌదరి, రమణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ, జ్యోతి, పవన్, ఆస్పత్రి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లిలోని పౌరసరఫరాల శాఖ పంపిణీ కేంద్రంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

తెగిపడిన విద్యుత్ తీగలు..



నవతెలంగాణ-నిజాంపేట్

నిజాం పేట్ బండారి లేఔట్‌లో గురువారం సాయంత్రం విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. దీంతో ఈ కాలనీలో విద్యుత్ సప్లై నిలిచిపోయి వినియోగదారులు అసౌకర్యానికి లోనయ్యారు. బండారి లేఔట్‌లోని రోడ్డు నెంబర్ 10లో ఈ సంఘటన చోటుచేసుకుంది. సాయంత్రం వేళలో కొద్దిపాటి వర్షం కురవడం కారణంగా విద్యుత్ వైర్లు తెగిపడినట్లు ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు తెలిపారు. సాయంత్రం వేళ వర్షం పడుతుండగా సమీపంలోని అపార్ట్‌మెంట్ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు నైటీను విద్యుత్ తీగలపై వేసిన కారణంగా ఒక తీగకు మరో తీగకు నైటీ చుట్టుకోవడంతో ప్రమాదం జరిగి వైర్లు తెగిపోయినట్టు విద్యుత్ సిబ్బంది తెలిపారు. అయితే వైర్లు తెగి పడగానే ఆ ప్రాంతమంతా విద్యుత్తు ఆగిపోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. సమాచారం అందుకున్న విద్యుత్ సిబ్బంది హుటాహుటిన విద్యుత్ తీగలు తెగిపడిన ప్రాంతాన్ని సందర్శించి, అందుకు కారణాలను నిర్ధారణ చేసుకున్నారు. అనంతరం మరమ్మతులు పూర్తి కావడంతో తిరిగి విద్యుత్ సప్లైను అందించారు.

కృత్రిమ మేధస్సును ఉపయోగించాలి



● జేఎన్‌టీయూ హెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. కిషన్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఆధునిక ప్రపంచంలో కృత్రిమ మేధస్సును ప్రతి రంగంలో ఉపయోగించి అద్భుతమైన ప్రగతి సాధిస్తారని జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఐటీ తరపున సీఆర్సీలో స్పిరిట్ 2025 ఫెస్టివల్ భాగంగా గురువారం జనరేటివ్ "ఏఐ వర్క్ షాప్" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జివి.నర్సింహ రెడ్డి, హెచ్ఓడీ ప్రొఫెసర్ ఉమారాణి, వక్తలుగా రవితేజ ఫౌండర్ ఆఫ్ వర్టోసిటి, డి.నిహార్, కో ఫౌండర్ ఆఫ్ కోడ్ డెల్ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు రంగంలో విద్య, ఉపాధి, వ్యాపార పరంగా ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన అవకాశాలు ఉందన్నారు. విద్యార్థులు గతంలో జరిగిన పరిశోధనల్లోని లోపాలపై, నూతన ఆవిష్కరణల కొరకు బలమైన లక్ష్యాలు నిర్దేశించుకొని కష్టపడి ఇష్టంతో చదివుకొని ప్రకృతి కనుగుణంగా ముందుకు సాగలని సూచించారు. నూతన పరిశోధనలు చేసి కృత్రిమ మేధ స్సు ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని తెలిపారు. ఈ కార్యకమంలో వర్క్ షాప్ ఫ్యాకల్టీ నవీణ్ కుమార్, స్టూడెంట్ కోఆర్డినేటర్ సుకుమార్ రెడ్డి, కార్తీకేయ శర్మ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోల్డెన్ జూబ్లీ భవన ప్రారంభోత్సవం..

జేఎన్‌టీయూహెచ్‌లో గోల్డెన్ జూబ్లీ భవన ప్రారంభోత్సవంలో జేఎన్‌టీయూహెచ్ వైస్-చాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు. అనంతరం వైస్-చాన్సలర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ భవనం విద్యార్థులకు అధునాతన సౌకర్యాలను అందించడంతో పాటు, స్టార్టప్‌లు, ప్లేస్‌మెంట్ సెల్, పరిశోధన కార్యకలాపాలకు కేంద్రంగా మారనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ రెక్టర్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు, అనుబంధ విభాగాల డైరెక్టర్లు, యూనివర్శిటీ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, జేఎన్టీయూహెచ్ క్యాంపస్ ఉద్యోగ సంఘాలు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



ఎమ్మెల్యే అక్రమాలను బయటపెడతాం..



నవతెలంగాణ-బాలానగర్

ఎమ్మెల్యే అవినీతి అక్రమాలను సాక్షాధారాలతో సహా బయట పెడతామని కూకట్ పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. హెచ్‌సీయూ భూముల వివాదాన్ని విద్యార్థులను ముందు పెట్టి రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. కూకట్‌పల్లి శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు హెచ్‌సీయూ భూములపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం ముఖ్యమంత్రిని విమర్శించడంపై ఆయన ఘాటుగా స్పందించారు. దొంగే దొంగ అన్నట్లు కృష్ణారావు తీరు ఉందన్నారు. గత 10 ఏండ్లలో కూకట్ పల్లి నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, శిఖం భూములు చివరకు నాలాలను సైతం వదలకుండా కబ్జా చేసాడని వీటన్నింటి వ్యవహారం బయటకు తీస్తామని ఎమ్మెల్యే తీరును ఎండగడతామని రమేష్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వానికి చెందిన ప్రతి ఇంచు భూమిని కాపాడుకుంటున్నామన్నారు. హౌసింగ్ బోర్డ్‌కు చెందిన ప్రతి ఖాళీ స్థలానికి ఫెన్సింగ్ వేస్తున్నామన్నారు. యూనివర్సిటీకి చెందిన ఒక అడుగు భూమి కూడా ప్రభుత్వం తీసుకోదని విద్యార్థులు ఆందోళన విరమిం చాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ మల్లిగారి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ పుష్పా రెడ్డి, సీనియర్ నేత తూము వేణు,బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో కాంగ్రెస్ భారీ ర్యాలీ



నవతెలంగాణ-నిజాంపేట్

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో గురువారం కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించారు. గత కొన్ని రోజులుగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాల ద్వారా పార్టీ మైలేజీని పెంచడానికి ఈ కార్యక్రమం చేపట్టింది. గురువారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 10,11,12 డివిజన్ లోని పలు బస్తీలలో ఈ కార్యక్రమం భారీ ర్యాలీలతో జరిగింది. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ సీనియర్ నాయకుడు కొలను శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు వివరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అన్ని బస్తీలలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అవమానపరిచేటట్టు వ్యవహరిస్తున్న భారతీయ జనతా పార్టీ వైఖరిపై ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్లు కొలను వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, రఫీయా బేగం, కడియాల ఇందిర, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ జెండాలతో ప్రధాన రహదారులను పూర్తిగా నింపివేశారు.

కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పాదయాత్ర



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వెంకటపాపయ్య నగర్‌లో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాదయాత్ర చేశారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, వెంకటపాపయ్య నగర్‌లో డ్రయినేజీ, రోడ్డుకు సంబంధించి సమస్యలు ఉన్నాయని, కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. కార్పొరేటర్ వెంకటపాపయ్య నగర్‌లో ఏఈ.శ్రావణి, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వెంకటపాపయ్య నగర్ కాలనీలో కొంతమేర డ్రయినేజీ లైన్ పూర్తయిన సీసీ రోడ్డుకు ప్యాచ్ వర్క్ పనులు పూర్తిచేయవలసి ఉంది. కాబట్టి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పనులు పూర్తిచేస్తామని కాలనీ వారికి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాగేశ్వర రావు, జూపల్లి జనార్ధన్ రావు, దేవేందర్ రావు, నరసింహులు, జీవన్ రెడ్డి, విక్కీ, ఎల్లయ్య, వెంకటస్వామి గౌడ్, అశోక్, వెంకట్ రెడ్డి, అంకంరావు తదితరులున్నారు.

నాలాను పరిశీలించిన తూము



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బబ్బుగూడ నాలాను మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ పరిశీలించారు. గురువారం కురిసిన అకాల వర్షం వల్ల బబ్బుగూడ నాలా నిండి, ఇండ్లలోకి నీరు వచ్చే ప్రమాదం పొంచి ఉందని.. స్థానికులు మాజీ కార్పోరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ నాలా ప్రాంతంలో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నాలాలో చెత్తా చెదారం పేరుకుపోయి ప్రవాహానికి అడ్డు తగులుతుందన్నారు. ఫోన్ ద్వారా అధికారులను సంప్రదించి సమస్యను వివరించారు. నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని సూచించారు. లేని పక్షంలో నాలా నిండి ప్రక్కనే ఉన్న ఇండ్లలోకి నీరు చేరుతుందని తెలిపారు. దానికి సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే సమస్య రాకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరుపతి, కాలనీల అధ్యక్షులు బోడ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మాజీద్, వెంకటేష్, హరిబాబు, రాజ్ కుమార్, సుందర్, మణి రాజ్ గౌడ్, ఆజామ్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీర యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్



● జనసేన కూకట్‌పల్లి నియోజక వర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నైపుణ్యం కలిగిన నాయకుడు, వీర యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం కేపీహెచ్‌బీ 5వ ఫేజ్‌లో జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి ఆయన హజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అతను గెరిల్లా యుద్ధంలో నిపుణుడు,రహస్య సైనిక కార్యకలాపాలను ప్లాన్ చేశాడని అన్నారు. అతని రహస్య యుద్ధం కారణంగా అతన్ని తం చుగా 'పర్వత ఎలుక' అని పిలుస్తారన్నారు. శివాజీ మహారాజ్‌కి రామాయణం, మహాభారతం గురించి చాలా తెలుసన్నారు. మరాఠా యోధుడు రాజు యుద్ధభూమిలో శౌర్య సాహసాలకు గుర్తుగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, వేముల మహేష్, కాలిగినీడి ప్రసాద్, ఆత్మురి మోహన్, పాదం సూర్య, మండల రమేష్, శేఖర్, మారుతి, రమహిళ యాళ్ల శిరీష తదితరులు పాల్గొన్నారు.

5,6 తేదీల్లో రామాలయం రోడ్డు మూసివేత



ఆలయ ఈఓ ఆంజనేయులు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శ్రీరామనవమి సందర్భంగా కూకట్‌పల్లి రామాలయం రోడ్డులో ఈ నెల 5,6 తేదీల్లో వాహనాల రాక పోకలు నిలిపివేయనున్నట్టు ఆలయ ఈవో ఆంజనేయు లు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుని ప్రయాణించాలని తెలిపారు. కూకట్‌పల్లిలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో, శ్రీరామనవమి వేడుకల సందర్భంగా.. ఈనెల ఐదు ఆరవ తేదీలలో రామాలయం రోడ్డును పూర్తిగా మూసివేయడం జరుగు తుందన్నారు. కావున కూకట్‌పల్లి వాసులు, స్థానిక ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకుని వెళ్లాలన్నారు. శ్రీ రామ నవమి వేడుకలకు సహకరించాలని, ఆలయ ఈవో ఆంజనేయులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా ఎంతో వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవ వేడుకలకు ఆలయ ప్రాంగణంతో పాటు, పరిసర ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రామాలయం నుంచి వెళ్లే దారి నుంచి కాకుండా ఇతర దారుల నుంచి స్థానికులు రాకపోకలు సాగించి, కళ్యాణం ఉత్సవానికి సహకరిం చాల్సిందిగా ఆయన కోరారు.

పనులను సత్వరమే పూర్తి చేయాలి



● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గంలో చెరువులు, నాలాల అభివృద్ధికి గతంలో నిధులు మంజూరై ప్రారంభించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో కలిసి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు ఎమ్మెల్సీ నవీ న్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్ట్యా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునే విధంగా ఉండాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నియోజ కవర్గంలోని తొమ్మిది చెరువులు నాళాలు అభివృద్ధి చేసేటప్పుడు వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. సున్నం చెరువుకు కల్వర్టు నిర్మించాలని అక్కడున్న స్థాని కులకు సరైన ఏర్పాట్లు చూడాలని సూచించారు. ఐడిఎల్ చెరువు నుంచి కూకట్‌పల్లి డిపో వరకు నాలా అభివృద్ధి పనులను పర్యవేక్షించి, చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు. ఫతేనగర్‌లోని దీన్ దయాల్ నగర్ నాలా వద్ద అక్కడ నిరుపేదలకు ఇబ్బంది లేకుండా స్థలాన్ని సేకరించి కల్వర్టు నిర్మాణ పనులు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. బోయిన్‌పల్లి అస్మత్ పేట చెరువుకు సంబంధించి రోడ్డు నిర్మాణం చేపట్టి చెరువుసుందరీకరణం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దిన్, పండాల సతీష్ గౌడ్, ముద్దం నరసింహ యాదవ్, పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసిద్దీన్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నాయకులతో విస్తృత స్థాయి సమావేశం..

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన నివాస క్యాంప్ కార్యాలయంలో , శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. హెచ్‌సీయూలో జరుగుతున్న విధ్వంసం, ప్రజలకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఇప్పటికే ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. నాడు కెసిఆర్ ప్రకృతిని కాపాడుతూ, హరితహారం పేరుతో చెట్లు నాటి జీవరాశులకు, భవిష్యత్ తరాలకు ప్రాణాధారమైన ఆక్సిజన్ శాతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా, చెరువులు, కుంటలు ప్రాజెక్టులతో జలకళతో తెలంగాణ రాష్ట్రం పరిపూర్ణంగా ఉండేదని తెలిపారు. కానీ నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని, ఎక్కడ చూసినా ఎండిన చెరువులు, కుంటలు, అభివృద్ధి పేరుతో చెట్లు నరకడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ నెల 27వ తేదీన జరుగు ప్లీనరీ కార్యక్రమాన్ని విజయం వంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, భద్రయ్య గిరిబాబు సంతోష్ గోపరాజు, శ్రీనివాస్ రావు, తదితరులున్నారు.

అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం..

శ్రీరామ నవమి వేడుకల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాల చరిత్ర గల కూకట్‌పల్లి రామాలయంలో, శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడతాయి. కావున భక్తులందరూ కూడా ఈ వేడుకలకు విచ్చేసి, ఆ సీతారామ చంద్రుల కృపకు పాత్రులు కాగలరని కొరారు. ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా కూకట్‌పల్లి రామాలయంలో, శ్రీరామనవమి ఏర్పాట్లకు సంబంధించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌లు అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతల విషయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఎక్కడికి అక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రజలకు ముందే తెలిపే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, పగుడాల బాబురావు, చైర్మెన్ తులసిరావు ఆలయ ఈవో ఆంజనేయులు, ఆలయ స్తపతి వల్లి నాయకం తదితరులు పాల్గొన్నారు.



వర్షానికి జలమయమైన రోడ్లు



నవతెలంగాణ-కంటోన్మెంట్

గురువారం కురిసిన కొద్దిపాటి వర్షానికి పాత బోయిన్‌పల్లి సమతా నగరంలో వర్షం నీటితో రోడ్లు జలమయం అయ్యాయి. పార్కింగ్ చేసిన కారు బైకులు సైతం నీటిలో మునిగాయి. 15 ఏండ్ల క్రితం భూగర్భ వర్షపు నీరు వెళ్లే కాలువ నిర్మించిన కాలువలు మట్టితో నిండిపోయాయి నీళ్ళు రోడ్డుపై నిలుస్తున్నది. ఫలితంగా రోడ్డుపై ఆనుకుని ఉన్న 10 ఇండ్లలోకి నీరు చేరింది.



సనత్‌నగర్ నియోజకవర్గంలోని బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని బంద మైసమ్మ నగర్‌లో వర్షం నీరు రావడంతో నివసిస్తున్న ప్రజలు అయోమయంలో పడ్డారు. ఇంట్లో ఉన్న వస్తువులన్నీ నీటిలోమునగడంతో ఎక్కడ తలదాచుకోవాలో తెలియక, అన్నం వండుకునే పరిస్థితి కూడా లేక.. మరల వర్షం పడితే పరిస్థితి ఏంటి అని ఆందోళన చెందుతున్నారు. నవతెలంగాణ-బేగంపేట్

పోలీస్ నిర్బంధం బాధాకరం



- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి

నవతెలంగాణ-ఓయూ

ప్రజా పాలనలో నిరసన వ్యక్తం చేసే అవకాశం లేకుండా అరెస్టులతో విద్యార్థి నాయకుల మీద పోలీస్ నిర్బంధం బాధాకరమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి అన్నారు. చలో సెక్రటేరియట్ సందర్భంగా గురువారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ పరిశోధక విద్యార్థి ఆర్.ఎల్ మూర్తిని ఉదయం 5 గంటలకు ఇంట్లోకి వచ్చి పోలీసులు అరెస్టు చేసి వారసిగూడ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ.. హెచ్‌సీయూ ల్యాండ్స్ పరిరక్షించాలని, ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు దారాదత్తం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని, భూమినీ యూనివర్శిటీకి రిజిస్ట్రేషన్ చేయాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, రిమాండ్‌లో ఉన్న విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా చలో సెక్రటేరియట్ సందర్భంగా ముందస్తు అరెస్టు అయిన విద్యార్థి నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరారు.

సమస్యలపై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్


పాత బోయిన్‌పల్లి 119 డివిజన్ సమస్యలు పరిష్కారం కోసం గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కలిసి మూసాపేట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రధానంగా చెరువులు, నాళాలు అభివృది చేయాలని పాత బోయిన్‌పల్లి బోయిని చెరువు పనులు, సీసీ రోడ్స్ రిటర్నింగ్ వాల్ సుందరీ కరణ పనులు, రోడ్డు విస్తరణను త్వరగా పూర్తియాలని ఎమ్మెల్యే కోరారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పోస్టర్స్ విడుదల చేసిన డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరగనున్న తెలంగాణ ఉద్యమకారుల ఫ్లీనరీ సమావేశానికి ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారులు ఏకమై ఏప్రిల్ 21న ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫల్‌మండీ జీహెచ్ఎంసీ ఫంక్షన్ హాల్‌కి రావలని నిర్వహకులు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి హాజరుకావాలని వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫ్లీనరీ పోస్టర్లను డిప్యూటీ మేయర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల హామీలు 250 గజాల ఇంటి స్థలం, 25000 పింఛన్లను అమలు చేయాలని, అలాగే కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం తప్పనిసరిగా గుర్తిస్తుందని వారి విషయాలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గుండు దయానంద్, జనరల్ సెక్రెటరీ పి సురేందర్ రెడ్డి, చైర్మెన్ చీమ శ్రీనివాస్, కన్వీనర్ ఏ శివకుమార్ నేత, చైర్మెన్ డా. సి శ్రీనివాస్, హైదరాబాద్ వైస్ చైర్మెన్ ఆర్కే భూపాల్, జర్నలిస్ట్ కొండ స్వామి, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ జగన్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ జానకి రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ జంపాల లక్ష్మణ్ ముదిరాజ్, కో కన్వీనర్ తోట భాస్కరరావు, జనరల్ సెక్రటరీ మామ జాంగిర్ పాల్గొన్నారు.



6న నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి రావాలంటూ కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమకు ఆహ్వానాలు అందాయి. గురువారం అమీర్‌పేట్ కార్యాలయంలో ఆమెను అమీర్‌పేట్‌లోని కుమ్మరి బస్తీ హనుమాన్ దేవాలయం ఈవో జయంతి, సూపరింటెండెంట్ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. నవతెలంగాణ-బేగంపేట్

బోయిన్‌పల్లిలో దొడ్డి కొమురయ్య జయంతి



నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతిని ఓల్డ్ బోయిన్‌పల్లిలో కురుమలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొని దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు అలంకరించారు. కూకట్‌పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, స్థానిక కార్పొరేటర్ ముద్దమ్ నరసింహ యాదవ్ హాజరై ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిజాం, రాజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన యోధుడు దొడ్డి కొమురయ్య అని గుర్తు చేసుకున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న తర్వాత నిజాం నియంతృత్వాన్ని ఎదిరించిన గొప్ప వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కీర్తించారు.

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్
- గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో వర్క్‌షాప్





నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం గోల్కొండ క్రాస్‌రోడ్డులోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన వర్క్‌షాప్‌కు ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ సర్కార్ కార్మిక వర్గాన్ని, వారి హక్కుల్ని తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్లను పార్లమెంటులో పాస్ చేసిందన్నారు. గతంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న అనేక చట్టాలు లేబర్ కోడ్‌ల మూలంగా మరుగున పడిపోయి వారికి హక్కులు లేకుండా పోతాయన్నారు. చారిత్రక మేడే పోరాటం సాధించిన విజయం 8 గంటల పని విధానం లేబర్ కోడ్‌ల మూలంగా 12 గంటలకి మారుతుందన్నారు. గతంలో శాశ్వత పనికి శాశ్వత పద్ధతిలో కార్మికుల్ని నియమించుకునే స్థానంలో కాంట్రాక్టు విధానం, ఔట్‌సోర్సింగ్ విధానం గత ప్రభుత్వాలు తీసుకొస్తే మోడీ ప్రభుత్వం ఏకంగా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో కార్మికులను రోజువారి కూలీలుగా మార్చేసిందన్నారు. బోనస్ చట్టం, కనీస వేతనాల చట్టం, భద్రతా చట్టం, ఐడీ ఆక్ట్ లాంటి అనేక చట్టాలను మరుగున పడేసిందన్నారు. కేవలం యాజమాన్యాల లాభాల కోసం మాత్రమే ఈరోజు మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకువచ్చే ప్రయత్నం చేసిందన్నారు. గతంలో రైతులు మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఏడాది పాటు పోరాడి మోడీ ప్రభుత్వం మెడలు వంచి ఆ నల్ల చట్టాలను వెనక్కి కొట్టారన్నారు. రైతు పోరాటం స్ఫూర్తితో కార్మిక వర్గం లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడి వాటిని వెనక్కి పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కేవలం కార్మిక వర్గమే కాదు రైతులు, వ్యవసాయ కూలీలు సైతం భుజం భుజం కలిపి కార్మిక కర్షక మైత్రిగా పాల్గొంటున్నారన్నారు. మొత్తం దేశంలోనే అత్యధిక ప్రజలు పాల్గొనే సమ్మెగా మే 20న జరగబోయే సమ్మె ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోకుండా కార్మిక వర్గాన్ని మోసం చేసే ప్రయత్నంలోనే ఉంటే జరగబోయే సమ్మె బీజేపీ ప్రభుత్వం పతనానికి దారితీస్తుం దన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ గ్రేటర్ హైదరా బాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష, కార్యద ర్శులు జె.కుమారస్వామి, ఎం.వెంకటేష్, నగర ఉపాధ్యక్షులు జి.రాములు, ఎం.సత్య నారాయణ, టి.మహేందర్, సి.మల్లేష్ నగర నాయకులు ఎం.అజ య్ బాబు, పి.మల్లేష్ వివిధ యూనియన్ల నాయకులు టీవీకే ప్రసాద్, ఆరోగ్యమ్మ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ నగరం విస్తరిస్తున్నది

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్
- బాధితుల కోసం గ్రామసభ నిర్వహించిన రెవెన్యూ అధికారులు
- డిప్యూటీ కలెక్టర్ కలెక్టర్ అపర్ణ



నవతెలంగాణ-కంటోన్మెంట్

హైదరాబాద్ నగరం విస్తరిస్తుందని, వాహనాలు పెరిగిపోతున్నాయని ఈ నేపథ్యంలో రోడ్ల విస్తరణ అనివార్యమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. రాజీవ్ రహదారిపై ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట్ ఓఆర్ఆర్ వరకూ నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా భూ సేకరణ, బాధితులకు పునరావాస, పునరుపాధి కల్పనకై తిరుమలగిరి టీచర్స్ కాలనీ, కమ్యూనిటీ అధికారులు గ్రామ సభ నిర్వహించారు. జిల్లా డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో క్యారిడార్ నిర్మాణంలో ఆస్తులు కోల్పోతున్న బాధితులతో నిర్వహించిన సభకు ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం విస్తరిస్తుందని, వాహనాలు పెరిగిపోతున్నాయని ఈ నేపథ్యంలో రోడ్ల విస్తరణ అనివార్యమని అన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల వలన సామాన్యులు నష్టపోకుండా చూస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. స్వార్థపూరిత ఆలోచనతో కొంత మంది అనుమానాలు సృష్టిస్తున్నారని వారి మాటలు నమ్మి ఆందోళనలో పడవద్దని ఎమ్మెల్యే స్పష్టత ఇచ్చారు. ఈ కారిడార్‌లో భూములు కోల్పోతున్న వారికి మార్కెట్ రేటు కన్నా అధికంగా సంతృప్తి కరంగా పరిహారం ఇప్పించే బాధ్యత తనదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కొంత మంది కోర్టుకు వెళ్లడం ద్వారా మిగతా వారందరికి నష్టం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా తిరుమలగిరి ఎమ్మార్వో కార్యాలయంలో ఒక కౌంటర్ ఏర్పాటు చేసి అధికారులు వాళ్ల సందేహాలు నివృత్తి చేస్తే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే సలహా ఇచ్చారు. ఈ సలహాపై వెంటనే అమలు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ గ్రామసభలో పాల్గొన్న వారు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు డీఆర్ఓ వెంకటాచారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ఆక్విజేషన్) అపర్ణ, ఓఎస్డీ మనోహర్, తహశీల్దార్ అశోక్, హెచ్ఎండీఏ డీఈఈ సత్యప్రసాద్, ఏసీపీ రమేష్, కంటోన్మెంట్ అధికారులు, కాలనీ ప్రతినిధులు, ఎలివేటెడ్ కారిడార్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



నవతెలంగాణ-కంటోన్మెంట్

చిన్నపాటి కటోన్మెంట్ బోర్డ్ ఆరో వార్డులోని సీతారాంపూరి కాలంలో రోడ్లు జలమయమయ్యాయి. రోడ్లపై మోకాల్లోతు నీరు వచ్చి రాకపోకలకు అంతరాయం కలిగించింది.

ఓయూలో కెనడా ప్రతినిధి బృందం



నవతెలంగాణ-ఓయూ

ఓయూలోని వివిధ విభాగాలతో కలిసి పనిచేసేందుకు ఉత్సాహంగా ఉన్నామని కెనడాకు చెందిన ప్రభుత్వరంగ విండ్సర్ విశ్వవిద్యాలయ ప్రతినిధి బృందం అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ మేరకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ ఫోరం ఆధ్వర్యంలో కెనడా విండ్సర్ విశ్వవిద్యాలయ ప్రతినిధి బృందం గురువారం ఓయూ పరిపాలనా భవనంలో వీసీ ప్రొ. కుమార్ మొలుగరంతో భేటీ అయింది. ఈ సందర్భంగా ఓయూ వీసీ ప్రొ. కుమార్, ఓయూ విస్తృతి, విద్యా, పరిశోధనా రంగాల్లో చేస్తున్న కృషి, విదేశీ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేసేందుకు ఉన్న అవకాశాలపై మాట్లాడారు. విదేశీ విద్యార్థులకు ఓయూ చక్కని వేదికగా అభివర్ణించిన వీసీ రానున్న విద్యాసంవత్సరానికి విదేశీ విద్యార్థుల సంఖ్య వెయ్యికి చేర్చే లక్ష్యంతో ఆఫీస్ ఆఫ్ ది ఇంటర్నేషనల్ అఫైర్స్ పనిచేస్తోందని అన్నారు. లెర్నింగ్ అండ్ టీచింగ్, పరిశోధన, ఆవిష్కరణలు, మౌలిక వసతుల కల్పన నాలుగు పిల్లర్లుగా ఓయూ పనిచేస్తుందని చెప్పారు. విండ్సర్ విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేసేందుకు విద్యా, పరిశోధన, బోధనా రంగాల్లో ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విండ్సర్ విశ్వవిద్యాలయ ప్రతినిధి బృందం నుంచి ఉపాధ్యక్షులు డా. క్రిస్ బుచ్, ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజినీరింగ్ డీన్ డా. బిల్ హైస్ట్ లు ఓయూతో కలిసి పనిచేసందుకు ఉద్దేశించిన విభాగాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. డ్యూయల్ డిగ్రీతో పాటు గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, పరిశోధనల్లో పరిశోధనా భాగస్వామ్యం, స్టూడెంట్ ఎక్చేంజ్, ఉమ్మడి అకడమిక్ కార్యకలాపాలు, పరిశ్రమలతో అనుసంధానం, నూతన ఆవిష్కరణల్లో భాగస్వామ్యం కోసం ఓయూతో కలిసి పనిచేసే అవకాశాల కోసం ఎదురు చూస్తున్నామని వివరించారు. ప్రత్యేకంగా ఎంబీఏ, సైబర్ సెక్యూరిటీ ఇన్ కంప్యూటర్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, హెల్త్ కేర్, మెడికల్ సైన్సెస్, సామాజిక శాస్త్రాల్లో కలిసి పనిచేసేందుకు పరస్పర అవగాహనా ఒప్పందం చేసుకునేందుకు విండ్సర్ విశ్వవిద్యాలయ ప్రతినిధి బృందం ఆసక్తి కనబరిచింది. ఈ విషయమై తదుపరి కార్యాచరణ కోసం కృషి చేయాలని ఇరు పక్షాలు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొ. జితేందర్ నాయక్, ఓఐఏ సంయుక్త సంచాలకులు డా. మహ్మద్ హమీద్, డా. ఆమంచి నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు. జీఈసీఎఫ్ నుంచి లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వర్, డా. సౌందర్య జోసఫ్, అధికారులు పాల్గొన్నారు.

400 ఎకరాల భూమిని వర్సిటీ పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలి

- ఓయూ లెఫ్ట్ విద్యార్థి సంఘాలు
- ఎన్‌సీసీ గేటు వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఓయూ

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో భూముల వేలం నిలిపివేయాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, తక్షణమే 400 ఎకరాల భూమిని తక్షణమే హెచ్‌సీయూ పేరు మీద ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయాలని, ఓయూలో ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు నినాదాలు చేయకూడదని ఇచ్చినటువంటి అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని గురువారం ఓయూ ఎన్‌సీసీ గేట్ దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. 1969 ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమం తర్వాత అప్పట్లో కేంద్రంలో ఉన్నటువంటి ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉన్నటువంటి గ్రామీణ పేద మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ విద్య, ఉపాధి అవకాశాలు అందించాలనే లక్ష్యంతో 1973లో భారత రాజ్యాంగంలో 32వ రాజ్యాంగ సవరణ ద్వారా 371 (ఈ) అనే ఆర్టికల్ చేర్చి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ నగరంలో కంచె గచ్చిబౌలి గ్రామం శేర్లింగంపల్లి మండలంలో సుమారుగా 2500 ఎకరాలు కేటాయించి యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. కానీ కాలక్రమంలో రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి కార్యక్రమాల సాకు చెబుతూ యూనివర్సిటీ భూములను లాక్కోవడం లేదా ఇతర సంస్థలకు కేటాయించారు. ఇటీవల 400 ఎకరాల హెచ్‌సీయూ భూమిని 2003 లో ఒక సంస్థ కేటాయించమని ఆ సంస్థ ఎటువంటి అభివృద్ధి పనులు చేయనందున దానిని తిరిగి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న తరుణంలో వచ్చినటువంటి సమస్యలో న్యాయపోరాటం చేసి ఆ యొక్క భూమిని హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఆ భూమిని కాపాడిందని కావున ఆ భూమి రాష్ట్ర ప్రభుత్వానికి చెందుతుందని వాదిస్తూ మొత్తం సమాజాన్ని ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా సమాజంలో వచ్చే అనేకమైనటువంటి సమస్యలను పరిష్కరించడానికి యూనివర్సిటీలలో నూతన కోర్సులను ప్రవేశపెట్టి విద్యను బోధించే అవసరం ఉంటుందని కావున యూనివర్సిటీలకు భూమి అవసరం అవుతుందని అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ లకు భూములను కేటాయించాలి కానీ లాక్కోకూడదని హితవు పలికారు. లేకపోతే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసాన్ని కూడా ముట్టడిస్తామని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్, పరిపాలన అధికారులు విద్యార్థులను కలవకుండా వారి సమస్యలు పరిష్కరించకుండా పైగా ధర్నాలు చేయకూడదని, నినాదాలు ఇవ్వకూడదని అప్రజాస్వామిక, నియంతృత్వ సర్క్యులర్‌ను విడుదల చేసింది. సర్క్యులర్‌ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరసన తెలిపే హక్కు ఏడో గ్యారెంటీ అని తెలియజేసినటువంటి రేవంత్ రెడ్డి ఎందుకు యూనివర్సిటీ విద్యార్థులను నిర్బంధిస్తున్నారని వాపోయారు. తక్షణమే అప్రజాస్వామికంగా ఇచ్చినటువంటి సర్క్యులర్‌ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఓయూ ఉపాధ్యక్షులు అజయ్, నాయకులు జస్వంత్ రాజ్, విష్ణు, ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు అశ్వన్, ఆదర్శ యాదవ్, విజయ్, ఆకాష్, సందీప్ పాల్గొన్నారు.

ఓయూ టెక్నాలజీ కళాశాలలో లెక్చర్ సిరీస్



నవతెలంగాణ-ఓయూ

ఓయూ టెక్నాలజీ కళాశాలలో యూనివర్సిటి కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, ఓయూ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అల్యుమినీ అసోషియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. వి.రమేష్ కుమార్ ఓయూసిటీ అలుమిని అసోసియేషన్ లెక్చర్ సిరీస్ లెక్చర్ నంబర్-4లో భాగంగా అమెరికాలోని అజ్టెక్ టెక్నాలజీస్ ప్రెసిడెంట్ రూప్ కుమార్ ఆటోమేషన్ అండ్ డిజిటలైజేషన్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ అనే అంశంపై గురువారం కాలేజ్ సెమినర్ హాల్‌లో లెక్చర్ సిరీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.సాదం ఐలయ్య కన్వీనర్‌గా, రమణా రావు కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఓయూసిటీ అల్యుమిని అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సి.పి. రాములు, శ్రీ విద్యా భూషణ్, కళాశాల అధ్యాపకులు డా.టి.జ్యోతి, డా.విజయ్ కాంత్, డా. ఎ. రవీందర్, డా. నర్మద, పూర్వ విద్యార్థులు, సుబ్బారావు, డా.రమాకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య దేశంలో అంతిమ తీర్పు న్యాయ వ్యవస్థయే

- రాజకీయలాకతీతంగా సమావేశం
- క్రైస్తవ సంఘాల ఐక్యవేదిక



నవతెలంగాణ-బంజారాహిల్స్

లౌకిక ప్రజాస్వామ్య దేశంలో అంతిమ తీర్పు న్యాయ వ్యవస్థయే అంటూ క్రైస్తవ సంఘాల ఐక్యవేదిక హితవు పలికింది. ఇటీవలే ఏపీలో మృతిచెందిన పాస్టర్ ప్రవీణ్ పాగడల కేసు దర్యాప్తు జరుగుతున్న తరుణంలో రాజకీయ లబ్ది కోసం కొందరు చేస్తున్న విష ప్రచారం మానుకోవాలని, ఇది రాజకీయలాకు అతీతంగా జరుగుతున్న సమావేశమని గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఐఏఎస్ శామ్యూల్ మాజీ డీజీ ఆనంద్ కుమార్, ఐపీఎస్ మధ్యప్రదేశ్ కే బాపురావు, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్‌లు అన్నారు. కుట్ర పూరిత వాతావరణం ఆశాస్త్రియా దర్యాప్తు చేస్తున్నట్టు అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. ఆయనను కొందరు హత్య చేస్తామని హెచ్చరించారు. కానీ ప్రభుత్వం ఆయన పట్ల ప్రత్యేక చొరవ తీసుకోలేదు కాబట్టి ఈ హత్య జరిగినట్టు ఆరోపించారు. పోస్ట్ మార్టంలో కొన్ని అనుమానాలు చోటు చేసుకున్నాయి. అందులో ముఖ్యంగా కొందరు వైద్యులను నియమించుకుని వీడియో రికార్డు చేస్తూ.. మరింత అనుమానం కలిగించేలా పోలీసులు, ఉన్నత అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. దీంతో పాటు విజయవాడ ప్రాంతంలో సీసీ కెమెరాల డేటా రికవరీ కోసం కృషి చేస్తున్నట్టు సమాచారం ఇచ్చారు. మద్యం సేవించి వాహనం నడిపి మృతి చెందారనీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొందరు క్రైస్తవ మతంలో చేరిన వారు, ఈ మతంతో సంబంధం లేనివారు సామాజిక మాధ్యమాల్లో ఒకరిపై మరొకరు చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నానట్టు పేర్కొన్నారు. దీన్ని పోలీసు ఉన్నత అధికారులు దర్యాప్తు చేసి అసలు నిజాలు తెలుస్తారని దీనిపై అవగాహనలేమితో సామజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏఐ యుగంలో ఎవరికి అనుకూలంగా వారు మార్చుకోవచ్చని దీన్నే ప్రధాన ఆధారంగా తీసుకొని ప్రచారాలు చేసుకునే వారిపై స్పందించాల్సిన అవసరం లేదని దయచేసి సంయమనం పాటించాలని తెలిపారు. కొందరు కావాలని మత కలహాలకు ఆజ్యం పొసెట్టు చేస్తున్న దుష్ప్రచారలపై పోలీసులు దర్యాప్తు చేసి అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన ఆత్మకు అసలు శాంతి జరగాలంటే దయచేసి సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న ప్రచారాలను వదిలేయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్‌లు రెవరెండం జీవన్ కుమార్, ఏంజెలీనా వేరోనికా, విద్య స్రవంతి, బిషప్ విల్సాన్, దీపక్ జన్, మోహన్ బాబు, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఓవైపు భారీ వర్షం కురుస్తున్నా ద్విచక్ర వాహనంపై కొకైన్, ఇతర మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తూ.. అమ్ముతున్న వ్యక్తిని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 11లో స్టేట్ టాస్క్‌ఫోర్స్ ఎక్సైజ్ టీం, జూబ్లీహిల్స్ ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం గొల్లవాని తిప్ప గ్రామం, భీమవరం మండలం వెస్ట్ గోదావరి జిల్లాకు చెందిన కొప్పర్తి సాయి మణికంఠ జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 11లో తాడిపత్రి బిర్యాని సెంటర్ వద్ద తన బైక్‌పై వెళుతుండగా వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద 0.7 గ్రాముల కొకైన్, 3.7 గ్రాముల ఎట్టాసి పిల్స్, నార్కోటిక్స్‌ను సరఫర చేస్తూ పోలీసులకి దొరికి పోయాడు. పోలీసులు అతనిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. బైక్, సెల్‌ఫోన్‌ను సీజ్ చేశారు. అతను డ్రగ్స్ ఎక్కడ నుంచి తీసుకొస్తున్నాడు, ఎప్పటి నుంచి సరఫరా చేస్తున్నాడు అనే కోణంలో నిందితుడిని విచారిస్తున్నట్టు వాసుదేవరావు మీడియాకు తెలిపారు.

20 వరకు 'ది బ్రిలియన్స్ డైమండ్ జువెలరీ' షో

నవతెలంగాణ-బంజారాహిల్స్



పంజగుట్ట బ్రాంచి నందు 'ది బ్రిలియన్స్ డైమండ్ జ్యువలరీ షోను ఈ నెల 20 వరకు ప్రదర్శించనున్నట్టు జోయలుక్కాస్ చైర్మెన్ అండ్ ఎండీ జాయ్ అలుక్కాస్ పేర్కొన్నారు. గురువారం జరిగిన 'ది బ్రిలియన్స్ డైమండ్' ఈ గొప్ప ఎగ్జిబిషన్ ఈ ఏడాది అతి పెద్ద డైమండ్ జ్యువలరీ ప్రదర్శనగా పేర్కొన్నారు. లక్ష రూపాయలు అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువలరీని కానుగోలు చేసిన కస్టమర్‌లు 1 గ్రాము గోల్డ్ కాయిన్‌ను ఉచితంగా పొందవచ్చని ప్రకటించారు. ఈ ఎగ్జిబిషన్‌లో డైమండ్స్, అన్ కట్ డైమండ్స్, ఫ్రెషన్ జ్యువలరీ ప్రత్యేకమైన కలెక్షన్‌ను ప్రదర్శించనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెండు తెలుగు రాష్ట్ర ప్రజలకూ కోరారు.

నగరంలో భారీ వర్షం అప్రమత్తమైన హైడ్రా







● యుద్ధప్రాతిపదికన చెట్ల తొలగింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో/బంజారాహిల్స్

హైదరాబాద్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి, భారీగా వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షంకురిసింది. ఈ నేపథ్యంలో హైడ్రా అధికారులు, డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యారు. ఈదురు గాలులతో పాటు వర్షానికి నేలకొరిగిన చెట్లను హైడ్రా 'డీఆర్ఎఫ్' బృందాలు యుద్ధ ప్రాతిపదికన తొలగించాయి. పలుచోట్ల వరద నీరు నిలిచిపోగా తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. వృక్షాలు పడిన ప్రాంతాలను, నీరు నిలిచిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేరుగా పరిశీలించారు. ఖైరతాబాద్ సోమాజిగూడ ఆర్‌టీఏ కార్యాలయానికి చేరువలో రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షాన్ని 40 నిమిషాల్లో అక్కడి డీఆర్ఎఫ్ బృందాలు తొలగించాయి. సైదాబాద్ స్టేట్ బ్యాంక్ కాలనీ, బషీర్బాగ్, నెక్లెస్ రోడ్డు, ముషీరాబాద్, అసెంబ్లీ రోడ్డు, బంజారాహిల్స్ తదితర ప్రాంతాలలో కూడా రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షాలను తొలగించాయి. ఓల్డ్ అల్వాల్, ఎల్.బీ.నగర్, బేగంపేట, మాదాపూర్, మేహిది పట్నంలోని ఎస్ఎండీసీ వద్ద మోకాళ్లకుపైగా నిలిచిపోయిన వరద నీటిని హైడ్రా డీఆర్ఎఫ్ బృందాలు తొలగించాయి.

హిల్స్‌లో పరిస్థితులు దారుణం..

అధికారులు వచ్చిన యంత్రాంగం వచ్చినా సహాయక చర్యలు చేసిన రహదారులు తవ్వకాలు మంచినీటి మురుగునీటి పైపులైన్ పనులు విద్యుత్ అధికారుల తక్షణ చర్యలు లేకపోవడంతో ప్రజలు చీకటిలోనే గడపే పరిస్థితి నెలకొంది. స్థానిక ప్రజాప్రతినిధులు గల్లీ లీడర్లు అధికారులను పదేపదే ఫోన్లు చేయాగా అధికారులు తాము విధుల్లోనే ఉన్నామని చెప్పారు. మహానగరంలో మాయ చేసిన మాయ వర్షానికి ప్రజలు మురుగునీటిలోనే అర్ధరాత్రి వరకు గడుపే పరిస్థితి నెలకొంది. ప్రధాన బస్తీలు సోమాజిగూడ చింతల్ బస్తీ, బీఎస్, ఎంఎస్ మక్త, హరిగేట్, ఎల్లారెడ్డి గూడ, వెంకటేశ్వర కాలనీ డివిజన్ లోన్లో నూర్ నగర్,సింగడ కుంట,దేవరకొండ బస్తీ, బంజారాహిల్స్ శ్రీ రామ్ నగర్, ఎన్ బి, ఎన్‌బిటి నగర్‌లు, భోళా నగర్, జూబ్లీ హిల్స్, ఫిల్మ్ నగర్ 18 బస్తీలు, ఇందిరా నగర్‌లో భారీ వర్షానికి కొన్ని నివాసాల్లో నీరు నిలిచింది.

కోఠిలోని కేంద్రీయ సదన్ వద్ద టాప్రా ఆందోళన



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కేంద్ర పౌర సేవల సీసీఎస్ (పెన్షన్) నిబంధనల సవరణలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం కోఠిలోని కేంద్రీయ సదన్ వద్ద తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) రాష్ట్ర కమిటీ , రైల్వే, పోస్టల్, బీఎస్ఎన్ఎల్, ఇన్ కం టాక్స్, సేల్స్ టాక్స్ పెన్షనర్లతో పాటు అనేక కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ సంఘాలు వేలాది మంది పెన్షనర్లతో నిరసన ప్రదర్శనను నిర్వహించాయి. దీనికి టాప్రా డిప్యూటీ సెక్రటరీ జనరల్ నామాల సోమయ్య అధ్యక్షత వహించగా వి క్రిష్ణమోహన్ పర్యవేక్షించారు. జాతీయ కమిటీ చైర్మెన్ ఎంఎస్ రెడ్డి, టాప్రా ప్రధాన కార్యదర్శి పి క్రిష్ణమూర్తి, నాగేశ్వర్ రావు, డాక్టర్ ఎల్ అరుణ, టి. సీతారాం, ఎం క్రిష్టారావు, ఎస్. బ్రహ్మాచారి, నర్సింగరావు, జి అశోక్, ఎస్. రమేష్, జి. స్వామి, ఎంఎ రహీం తదితరులు పాల్గొనగా దీనికి రాష్ట్ర ప్రభుత్వ, ఈపీఎస్ పెన్షనర్లు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ చట్టం ప్రకారం 01.01.2026 తరువాత ఉద్యోగ విరమణ చేసే పెన్షనర్లకు మాత్రమే వేతన/పెన్షన్ సవరణ జరుగుతుందన్నారు. ఇప్పుడు పెన్షనర్లుగా ఉన్నవారికి ఎటువంటి ప్రయోజనం ఉండదని తెలిపారు. ఈ చట్టం ద్వారా పెన్షనర్లను రెండు గ్రూపులుగా విభజిస్తున్నారని, 01.01.2026కు ముందు ఉద్యోగ విరమణ చేసినవారు ఒక గ్రూపు, తదుపరి ఉద్యోగ విరమణ చేసినవారు ఇంకొక గ్రూపు అని చెప్పారు. ఇప్పుడు ఉన్న పెన్షనర్లకు 01.01.2026 కు ముందు అంటే 31.12.2025 వరకు ఉద్యోగ విరమణ చేసే వారికి 8వ వేతన సవరణ కమిషన్ సిఫారసులు వర్తించవని మండిపడ్డారు. ఈ మార్పులను 01.06.1976 నుంచి అమలు అయ్యేవిధంగా రూపొందించారు కాబట్టి ఇప్పటి దాకా వేతన సవరణ కమిషన్ ఇచ్చిన సూచనల ప్రకారం లబ్ది పొందిన పెన్షనర్లందరి నుండి ఏక మొత్తంలో లక్షల రూపాయలు వసూలు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం తన దగ్గర పెట్టుకుందన్నారు.వేతన సవరణ కమిషన్ సూచనలను ప్రభుత్వం ఎప్పుడు, ఎలా అమలు చేయాలన్నది ఇకముందు నుంచి ప్రభుత్వం చేతిలోనే ఉంటుందన్నారు. అలాగే వేతనాన్ని కూడా తమ ఇష్టం వచ్చిన తేదీ నుంచి అమలు చేసే అధికారం ప్రభుత్వానికి వచ్చిందని తెలిపారు. అంతే కాదు బకాయిల చెల్లింపు అనేది ఉండదన్నారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. సీజీహెచ్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి భార్గవ చారి, ఎస్ మనీష్, ఆల్ ఇండియా రైల్వే రిటైర్మెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్ శ్రీధర్, బీఎస్ఎన్ఎల్ సర్కిల్ కార్యదర్శి రామచంద్రుడు, పాలకుర్తి కష్ణమాచారి, సీసీజీజీఓ చైర్మెన్ వి కష్ణమోహన్, మీడియా ఇన్‌చార్జి గడ్డం అశోక్, పెద్ద ఎత్తున రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

చార్మినార్ నుంచి ఊడిన పెచ్చులు

● తప్పిన ప్రమాదం..

నవతెలంగాణ-ధూల్‌పేట్





చారిత్రాత్మక చార్మినార్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచిన ఓ మినార్ పెచ్చులు ఊడి పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇలా గతంలో పలు మార్లు ఈ ఘటనలు చోటు చేసుకున్నాయి. అయినప్పటికీ వాటిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తరచూ ఈ ఘటనలు చోటు చేసుకుంటున్నాయనే ఆరోపణలు వినపడుతున్నాయి. ప్రస్తుతం కట్టడంపై నాలువైపులా ఉన్న భారీ మినార్‌లలో ఒక మినార్‌లోని పెచ్చులు గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో కురిసిన వర్షంతో ఒక్క సారిగా ఊడి పడ్డాయి. తూర్పు వైపున ఉన్న మినార్ డిజైన్ భాగం ఆకస్మాత్తుగా క్రింద పడింది. పెద్ద శబ్దం రావడంతో భాగ్యలక్ష్మి దేవాలయంకు వచ్చిన భక్తులు, సందర్శకులు పరుగులుతీశారు. ఈ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. విషయం తెలుసుకున్న సందర్శకులు చార్మినార్ మినార్‌ను చూసేందుకు ఆసక్తి కనబరిచారు. పునరుద్ధరణ పనుల్లో చార్ మినార్‌ల పనులు కొనసాగుతూనే ఉన్న క్రమంలో పడిపోవడం విశేషం. అయితే.. ఈ విషయమై సంబంధిత అధికారులను వివరణ కోరగా.. చార్మినార్ సుదరికరణ మారమ్మతుల పనుల్లో భాగంగా మినార్‌పై చేసిన ప్లాస్టర్ మాత్రమే ఊడి పడిందని చార్మినార్ మరమ్మతుల పనులు నడుస్తున్నాయని పురా వస్తూ శాఖ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో పెచ్చులు ఉడిన భాగంలో కూడా మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. పురావస్తూ శాఖ అధికారులు నిపుణులతో చార్మినార్ కట్టడం ఎక్కడెక్కడ శిథిలావస్థకు చేరుకుందో గుర్తించి నిపుణులతో మరమ్మతులు చేయించాలని పలువురు వ్యక్తం పరుస్తున్నారు. చార్మినార్ చుట్టూ పది ఫిట్ల వరకు ఎవరు వ్యాపారాలు చేయకుండా బారికేడ్లు ఏర్పాట్లు చేయాలనీ, లేనిచో పై నుంచి పెచ్చులు ఊడి ప్రజల పై పడితే పెను ప్రమాదం లేకపోలేదు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు భాద్యత వహిస్తారని ప్రజలు కోరుతున్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my Client Smt. **PARVATHI SINHA,** D/o. Tarak Kumar Sinha, aged about 39 years, Occ: Pvt. Employee, Resident of Flat No.612, Block B, A2A Life Spaces Apartment, Adjeetpura Nagar, Balanagar Township & Mandal, Medchal-Malkajgiri District, Telangana - 500037 has entered into an agreement of sale in respect of **the House bearing No.05/036/06/20, consisting of Ground + 2 Upper Floors & Pent House, on Plot No.20/Part, land admeasuring 190.0 Sq. Yards or 159.92 Sq. Mtrs., in Survey No.48/1, (Covered Under Block No.05), Situated at Petbasheerabad Village, Quthbullapur Mandal & GHMC Circle, Medchal-Malkajgiri District, Telangana,** and bounded by North: Plot No.20/Part, South: Plot No.19, East: 20'-0" Wide Road, West: Plot No.20/Part, with Sri MERIKANAPALLI KRISHNAIAH, S/o. Late Sri M. Venkateshwarlu, aged about 63 years, Occ: Pvt. Employee, R/o. H.No.05/036/06/20, Plot No.20/P, S.V. Nivas, Sai Colony, Near Church, Jeedimetla Village 1st Lane, Petbasheerabad, Jeedimetla, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana-500055 by paying substantial amount as advance. The said Sri **MERIKANAPALLI KRISHNAIAH** assured my client that he shall register the said property by receiving agreed balance sale consideration.

If any person / persons have any right, title, interest, claim whatsoever in and over the said property premises, may approach the undersigned with all relevant documents within 10 days from the date of this notice or send objections in writing through registered post with all relevant documents, if my client has not received any objection in respect of the above said sale transaction from anybody within the above stipulated time, my client shall get registered sale deed in respect of the said property after completion of the above said period of 10 days, later any objection shall not be entertained in any manner.

G. MALYADRI YADAV, Advocate,
H.No.48-348/1, Ganesh Nagar,
Chintal, Hyderabad-500 054
Contact No: **7799473803**

[redacted]

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRTICT & SESSIONS JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT MALKAJIRI.
I.A.No.650 of 2024
in
O.S.No. 111 of 2024

Between:
S.A.Mahaboob Basha.
....Petitioner/Plaintiff
AND
1. E. Keerti Bhaskar.
2. Sri Mettu Kishore Reddy.
3. Smt. Mettu Roja.
....Respondents/Defendants.

To,
1. Sri Mettu Kishore Reddy S/o Sri Mettu Krishna Reddy, R/o H.No.5-10-24/56, MIGH-56, APHB Colony, Moula Ali, Secunderabad.
2. Smt. Mettu Roja W/o Sri Mettu Kishore Reddy, R/o H.No.5-10-24/56, MIGH-56, APHB Colony, Moula Ali, Secunderabad.

This is to inform you that the above named Petitioner/plaintiff has filed the above I.A. No.650 of 2024 for impleading you as defendants 2 and 3 in the main suit. The Hon'ble Court issued notices to you on several occasions, but the same were returned unserved. Hence the Hon'ble Court ordered paper publication of notice to you as substitute service and posted the matter on 08-04-2025.

Therefore you are required to appear before the Hon'ble Court on **08-04-2025** at 10:30 A.M. in person or through Advocate, otherwise the Hon'ble Court will pass necessary orders in this regard.

// By order of the Court //
MOHD. SHAFIUDDIN
ADVOCATE B.Com., LL.B.
Enrolment No: A.P./32/1978 High Court Computer Code No. 3028
Cell No: 9394090786

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRTICT & SESSIONS JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT MALKAJIRI
I.A. NO.649 OF 2024
IN
O.S.NO. 111 OF 2024

Between:
S.A.Mahaboob Basha.
..Petitioner/Plaintiff.
AND
1. E. Keerti Bhaskar.
2. Sri Mettu Kishore Reddy.
3. Smt. Mettu Roja.
.....Respondents/Defendants.

To,
1. Sri Mettu Kishore Reddy S/o Sri Mettu Krishna Reddy, R/o H.No.5-10-24/56, MIGH-56, APHB Colony, Moula Ali, Secunderabad.
2. Smt. Mettu Roja W/o Sri Mettu Kishore Reddy, R/o H.No.5-10-24/56, MIGH-56, APHB Colony, Moula Ali, Secunderabad.

This is to inform you that the above named Petitioner/plaintiff has filed the above I.A.No.649 of 2024 for consequential amendments in the main suit. The Hon'ble Court issued notices to you on several occasions, but the same were returned unserved. Hence the Hon'ble Court ordered paper publication of notice to you as substitute service and posted the matter on 08-04-2025.

Therefore you are required to appear before the Hon'ble Court on **08-04-2025** at 10:30 A.M. in person or through Advocate, otherwise the Hon'ble Court will pass necessary orders in this regard.

// By order of the Court //
MOHD. SHAFIUDDIN
ADVOCATE B.Com., LL.B.
Enrolment No: A.P./32/1978 High Court Computer Code No. 3028
Cell No: 9394090786

IN THE COURT OF THE HON'BLE I ADDL. SR.CIVIL JUDGE: M.M.DISTRICT: AT NEREDMET.
E.P.No. 98 OF 2022
IN
ABR/CF/No.172 OF 2014

Between:
M/S.Margadarsi Chit Fund Pvt Ltd.,
...Decree Holder.
And
Mr.T.V.R.Vara Prasad and Others.,
...Judgment Debtors.

To
JDR.No.01:- Mr. T.V.R. Vara Prasad, Slo. Krishna Rao, R/o. H.No. 1-8-22/1, Flat No.G-2, Sarathi Apts.. North Kamala Nagar, ECIL (P), R.R.Dist.

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned E.P., the below mentioned property is brought for Sale to realize the Decree Debt of Rs.33,21,728/-. Auction is going to be held on 26.04.2025 at Court premises at 10.30 A.M., Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

SCHEDULE PROPERTY BELONGING TO JDR.No.1 Mr.T.V.R.VARA PRASAD, REGISTERED VIDE. SALE DEED No. 7826/2007, Dt: 21.06.2007.

All that the Agriculture Land admesuring Ac-0-07 ½ Guntas or 0.7.5 Hectares in Survey No.488/A, Situated at Rampally Dayar, H/o. Rampally Village and Gram Panchayat. Rampally Dayara Mandal Keesara, Sub Dist: Shameerpet R.R.Dist Registered under the SRO: Shameerpet, R.R.Dist and bounded as follows:- North:Agricultural Land of D.Satyanarayana, South: Agricultural Land of G.Srisailam East: Agricultural Land of K.Bal Reddy & Others,West: Agricultural Land of G.Narsimha

The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.

(BY ORDER OF THE COURT)
K.YADAGIRI RAO,
ADVOCATE,
#104, ADITHYA TOWERS,
VINAYAKA NAGAR,
NEREDMET, SECUNDERABAD.

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO: 5250 OF 2021

BETWEEN:
CANARA BANK (ERSTWHILE SYNDICATE BANK) ASHOK NAGAR BRANCH, Hyderabad.
...PETITIONER/PLAINTIFF
AND
MRS. SANGEETHA KANDURU

To,
MRS. SANGEETHA KANDURU, Occ: Business - Sangeetha Home Foods; R/o 16-11-310/6/2/2, Saleemnagar Colony – II, Malakpet,Hyderabad – 500036.

Please take notice that the Plaintiff herein has filed the above said case against you for Recovery of money. The said case is posted for **09-06-2025** for your appearance, hence you shall appear either in person or through an advocate before the said court on **09-06-2025** at 10:30 am or else the matter will be settled as per law.

BY ORDER OF THE COURT
THIRUMAL RAO MAMIDALA
THIRU LEGAL ASSOCIATES
HARI PRIYA
ADVOCATE
CHAMBERS: SRI ROI VILLA APARTMENT 101 & 102, 8-2-293/K, SAGAR SOCIETY
SRINAGAR COLONY,
HYDERABAD – 500073
MOBILE NO: 8790806999

IN THECOURT OF THE HON-BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.NO. 1031 OF 2025

BETWEEN:
Smt. Jamuna Bai & Ors
...Plaintiffs
AND
Tahsildar, Nampally Mandal & All Concerned
..Defendauis

To,
All Concerned.
...Respondents.

TO WHOMSOEVER IT MAY CONCERN/ALL CONCERNED

Please take notice that the above maned plaintiffs have filed the suit for Declaration of Legal Heir of Late, Hari Omprakash Yadav, this notice is issued to all concerned. Hence, anyone interested or having any objections, are hereby directed to appear before the Hon'ble XX Junior Civil Judge Court, on 09-04 2025 at 10.30 A.M. at City Civil Court at Hyderabad, either in person or through an advocate, failing which the case shall be decided in your absence in accordance with law.

//By order of the Court//
VISHWANATH YADAV
ADVOCATE
O/o.#15-7-81/9,Opp
Yadav function Hall,
Bhagwangunj, Begum Bazar,
Hyderabad, 500012
Mobile: 8885600002,

IN THE COURT OF THE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT:HYDERABAD.
O.S.No.5403 Of 2022.

Between:
Sri Ganji Kumara Swamy, S/o Ganji Shantha Ram aged 45 Years Occ: Business R/o 13-3-76 9/A/1, Laxmi Narsimaha Nagar, Ziaguda, Asifnagar, Karwan Sahu, Hyderabad City, Telangana..
Aadhar No: 4171 0559 8921
...Plaintiff
AND
BADUGU NARENDER S/O B PENTAIAH, aged about 47 years, Occ: Buisness R/o 13-2-584/A, Nagari Nivas, Rahimpura Janda, Hyderabad-500 006
Shop at 14-1-323/1, Mahalxmi Bajji Shop, Beside Boiguda Kamman, Adj to Bone setting & Physio therapy centre, Boiguda Kamman, Hyderabd-500 001
...Defendant

To
BADUGU NARENDER S/O B PENTAIAH aged about 47 yrs, Occ: Buisness R/o 13-2-584/A, Nagari Nivas, Rahimpura Janda, Hyderabad-500 006
Shop at 14-1-323/1, Mahalxmi Bajji Shop, Beside Boiguda Kamman, Adj to Bone setting & Physio therapy centre, Boiguda Kamman, Hyderabd-500 001

WHEREAS, the above named Plaintiff has filed the above suit against you for Recovery of Rs. 9, 37,050.00/ (Rupees Nine Lakhs Thirty seven Thousand Fifty Only) Take Notice that, the above suit stands posted to 21-04-2025 for your appearance in the said Court at 10.30 A.M. If you fail to appear in the above said Court either in person or through Advocate, the suit will be heard and decided Ex-parte.

// BY ORDER OF THE COURT//
M/s. P.Prabhakar,
(Advocate)
FLAT No.411, Patabhi Towers
Opposite Saptagiri Theatre,
RTC Cross Road, Hyderabad
500020. 9948670077
COUNSEL FOR PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.4613 OF 2024

Between:
1)Smt.Janagam Nirmala Reddy, W/o.Late J.Bhoopal Reddy, Aged about 63 years, Occ: Housewife,
2)J.Swetha Reddy, D/o.Late J.Bhoopal Reddy, Aged about 37yrs, Occ: Housewife,
3)Mr.Shiva Karan Reddy, S/o. Late J.Bhoopal Reddy, Aged about 32yrs, Occ: Pvt. Employee, Presently R/o.H.No.16-2-835/A/30, Karan Bagh, New Saidabad, Hyderabad - 5000 59. & Permanent R/o. H. No. 2-3-237/2, Road No. 2, Adarsh nagar colony, Nagole, R.R. dist. - 5000 68.
...Plaintiffs
AND
1)Mr.A.Vinod Khanna, S/o.Late A.Satish, aged 46 years, Occ: Private employee, R/o.H.No. 2-2-1075/1/3, Near Ram Mandir Temple, Amberpet, Hyd- 13.
2)All concerned
...DEFENDANTS

Notice To:
Mr.A.Vinod Khanna, S/o.Late A.Satish, aged 46 years, Occ: Private employee, R/o.H.No. 2-2-1075/1/3, Near Ram Mandir Temple, Amberpet, Hyd-13.
...Defendant No.1

Whereas the above named plaintiffs filed the suit for declaration as they are the legal heirs of Late Janagam Bhoopal Reddy. If any person/ persons got any objection for issuance of legal heir certificate, they should attend personally or though their pleader on 16-04-2025 at: 10: 30 A.M. before the Hon'ble XIX Junior Civil Judge: City Civil Court, Hyderabad.

P.JITHENDER REDDY
Advocate
#16-11-781/6/1/4, Moosarambagh
HYDERABAD-36
Mobile: 9246534604.

IN THE COURT OF HON'BLE I ADDI JUNIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT AT : HAYATHNAGAR.
O.S. NO. 288 OF 2024.

Between:
Smt. Gopisetty Saraswathi
...PLAINTIFFAND
Amireddy Ravinder Reddy.
.....DEFENDANT

To,

NOTICE

Amireddy Ravinder Reddy S/o A. Krishna Reddy, aged about 50 years, Occ: Advocate, Rio H.No. 11-14-70, Janapriya Gardens, Haripuri Colony, Kothapet, Saroor Nagar, Hyderabad-500035.
...DEFENDANT

Sir,
Please take notice that the plaintiff has filed suit for perpetual injunction in O.S.No. 288 of 2024 in respect of plaint schedule-A to C described suit Plot No. 102 adm. 300 Sq. yards, 103 adm 300 Sq yards and 104 adm 300 Sq. yards in Sy. Nos.224 and 231 situated at Pasmamla Village, Abdullapurmet Mandal, Ranga Reddy District against you and the same is posted to **22-04-2025** at 10.30 A.M. for your appearance.

(BY ORDER OF THE COURT)
M/s Y.KONDAL REDDY
Advocates
COUNSEL FOR PLAINTIFF.
OFF: 8-3-678/E/6, Flat No.309
My Home Mountview Apartment,
Navodaya Colony, Srinagar
Colony, Hyderabad-500073.
Cell: 9848296495, 9440496495

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM XIII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: RAJENDRANAGAR
O.S.NO. 71 OF 2025

Between:
Yampati Shoba W/o Yampati Prabhakar, R/o.Flat No.E-1-208, 2nd Floor, Chitrapurihills Colony, Manikonda Jagir, Ranga Reddy District. And others
...Petitioners
AND
All Concerned
...Respondent

To,
All Concerned
...Defendants

Whereas the above-named Plaintiffs has instituted the above suit in O.S.No:71 of 2025 for Declaration to declare them as the legal heirs of deceased Yampati Prabhakar S/o Yampati Maha lingam. You the Defendants, in the above suit, are hereby summoned to appear before the court in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 30th Day of April 2025, at 10:30 A.M, if you fail to appear before the court, the suit will be heard and determined your absence. Take notice that in default of your appearance the suit will be heard and determined your absence.

SUIT SCHEDULE PROPERTY

All that the residential Flat/Unit no. 208, in 2nd floor, in EWS Block-1, having a super built-up area 278 Sq. feet, proportionate undivided share of land admeasuring 18.94 Sq. Yds or equivalent to 15.92 Sq.Mtrs (out of total admeasuing Ac.67-16 gts)., in Sy.Nos.246/1, situated at Manikonda Jagir village, and GP Rajendranagar Mandal, Ranga Reddy District, Telangana State, and the same bounded by:
North: Flat no. 207
South: Open Sky
East : Open Sky
West: Corridor

(BY ORDER OF THE COURT)
N. SRINIVAS
Advocate
#4-103, 2nd Floor, Chenna Complex, Dilsukhnagar.
Cell: 9849084345

IN THE COURT OF HON'BLE I ADDI JUNIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT AT : HAYATHNAGAR.
I. A.NO.189 OF 2024
IN
O.S. NO. 288 OF 2024.

Between:
Smt. Gopisetty Saraswathi
---PETITIONER/PLAINTIFF
AND
Amireddy Ravinder Reddy.
---RESPONDENT/DEFENDANT

To

NOTICE

Amireddy Ravinder Reddy S/o A. Krishna Reddy, aged about 50 years, Occ: Advocate, Rio H.No. 11-14-70, Janapriya Gardens, Haripuri Colony, Kothapet, Saroor Nagar, Hyderabad-500035.
...RESPONDENT/DEFENDANT

Sir,
Please take notice that the petitioner/plaintiff has filed petition in I.A.No. 189 of 2024 in O.S.No.288 of 2024 in respect of plaint schedule-A to C described suit Plot No. 102 adm.300 Sq. yards, 103 adm.300 Sq. yards and 104 adm 300 Sq yards in Sy.Nos.224 and 231 situated at Pasmamla Village, Abdullapurmet Mandal, Ranga Reddy District and the same is posted to **22-04-2025** at 10.30 A.M. for your appearance.

(BY ORDER OF THE COURT)
M/s Y.KONDAL REDDY
Advocates
COUNSEL FOR PLAINTIFF.
OFF: 8-3-678/E/6, Flat No.309
My Home Mountview Apartment,
Navodaya Colony, Srinagar
Colony, Hyderabad-500073.
Cell: 9848296495, 9440496495

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DIST JUDGE CUM FAMILY COURT, RANGA REDDY DISTRICT, AT : KUKATPALLY
M.C. No. 49 OF 2022

Between :
Deverla Sandhya & others
...Petitioners
A N D
Deverla Suresh ...Respondent

.To,
Deverla Suresh S/o Yellaiah, Age : 35 years Occ : Employee in TSPGCL Kakatiya Thermal Power Project, Chelpur, Jayashankar (Dist) T.S. 506170 Native of H. No. 15-7-136/12/1, Ramannapet, BattalaBazar, Warangal District T.S. 506002. Cell No. 9989583121
...Respondent/Respondent.

Please take Notice that the Above named petitioner has filed the above case against you in M.C. No. 49 of 2022 and Crl. M.P. No. of 2022 in M.C. No. 49 of 2022 for Minatenance on the file of the Hon'ble VI Additional Dist Judge cum Family Court, Ranga Reddy Dist at Kukatpally the above case is posted on **09-04-2025** and you are hereby called upon to appear in the court on that day at 10.30 AM either in person or through an Advocate. If you failed to attend the Court on that day the case will be disposes as Ex-Party against of you.

// BY ORDER OF THE HON"BLE COURT//
S/d
M. Krishna Murthy &
U. Ashwitha, Advocates of M/s.
Ingenious Law Group,
Flat No.101, First Floor, Shakthi Sai Complex, Chapel Road, Abids,
Hyderabad-500 001,
Telangana State
Cell No. 8978997439.

IN THE COURT OF THE SENIOUR CIVIL JUDGE AT: KALWAKURTHY
OS NO.137 OF 2024

BETWEEN:
Talasani Anitha
And
---Petitioner/Plaintiff
Mucharla Mohan Reddy and (3) others

To,
----Respondents/Defendants
D3.Mula Mamatha W/o Venkateswar Reddy, Age: 35 Yrs, Occ: House Hold R/o Plot No. 99/100, Padma Nagar Colony,Kharman Ghat, Hyderabad.

WHEREAS the above named petitioner/plaintiff has filed the above suit against you and others for partition and separate possession in the suit schedule lands Bearing Sy No. 104, an Extent Ac.01-34, Sy No. 333 an extent Ac. 02-29 Gts,Sy No. 334 an extent Ac. 02-22 Gts, and Sy No. 346 an extent Ac. 03-00 gts total an extent Ac. 10-05 gts situated at Urkonda Village and Mandal, Nagarkarnool District. The said suit stands posted on 07-04-2025 for your appearance and your are here by directed to appear before Juniour Civil Judge court, At:Kalwakurthy between 10:30 A.M on the said date in persons or through advocates otherwise the matter will be decided Ex-parte on the material available on records.

"BY ORDER OF THE COURT"
Counsel for the petitioners / Plain tiffs
C.KRISHNAIAH
S.MALLESH
ADVOCATES
KALWAKURTHY

IN THE COURT OF THE HONOURABLE P.D.S.J. CUM F.C., MALKAJGIRI-MIDCHAL DISTRICT TELANGANA AT KHUSHAIGUDA, HYDERABAD
I.A. NO.39 OF 2025,
I.A. NO. 40 OF 2025 & 1.1. NO. 41 OF 2025. (COMMON NOTICE)
IN
A.S. NO. 8 OF 2011

Between:
Smt. V. Krishna Kumari, W/o. V. Satyanarayana, aged 54 years, Occ: Business, Rio. Flat No. G-1, Plot No. 81, Manikonda Homes, Sainathpuram, ECIL Post, Rangareddy District-500 062.
.....Petitioner/ Appellant
1. Sri Satya Sai Builders, AND Rep. by its Managing Partner, Sri. K. Seeta Rama Rao, S/o. Late Kotsiah, aged 88 years, R/o. 1/209, Bhavani Nagar, Malkajgiri, Hyderabad-500 047 & Others
...Respondents

To,
7. Smt. K. Durga Kumari., W/o. Late K. Sheshagiri Rao. D/o. K.Seetharama Rao Aged about:62 years. Occ:Pvt. Employee, R/o. plot.no. 54, Venkatapuram colony, Padmarao Nagar, Secunderabad.

Please take notice that I.A. No. 39 of 2025 condone delay petition filed under Sec.5 of the Limitation Act, I.A. No. 40 &. 41 of 2025 to set aside the abatement, Order XXII Rule 9(2), Order XXII Rule 4 to add you as Legal Representative of 2nd Respondent respectively in A.S No 8 of 2011 are posted on **8-4-2025** for your appearance and counters in person or through your counsel, failing to be present on the above said date and filing counters, the matter will be decided in your absence as per rules.

///By Order of the Court///
G. SUDHA(4717),
Counsel for the Appellant
H. No. 10-3-16/2, Humayun Nagar,
Hyderabad 500 028
Cell: 99858 04288;
E mail:sudhaghatrazu@gmail.com

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL JUDICAL MEGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DISTRICT AT L.B.NAGAR
I.A.No. 83 OF 2024
IN
O.S.NO.567 OF 2023

Between:
K.Mokha Lingam
....Petitioner/Plaintiff
AND
P.Veera Reddy
...Respondent/Defendant
AND
Smt. P.Chandra Kala W/o P.Veera Reddy Aged about 65 Years, Occ: Housewife R/o H.No.1-5,Nizampet , Medipally, Pudur Mandal, Ranga Reddy District-501501

Please take notice that the above named petitioner has filed the petition in I.A.No.83 of 2024 in O.S.No.567 of 2023 the injunction. Petition the case is posted on **22-04-2025** at 10:30 AM. If you having any objections and claims you may appear before the above Hon'ble above said court through your counsel or advocate, otherwise you may be set ex-parte and the matter will be decided as per law.

// BY THE ORDER OF THE **COURT //**
Ramesh
Advocate
Venkatreddy Nagar, Uppal,
Hyderabad
Cell: 9912084344

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S.NO. 5292 OF 2022

Between:
Canara Bank, I S Sadan Branch, Hyderabad
....Petitioner/Plaintiff
And
Sri Mudavath Ravi Kumar
...Respondent/Defendant

To,
Sri Mudavath Ravi Kumar S/o Mudavath Achya, aged about 43 years, Occ: Business, R/o 17-1-391/G/N/86, Singareni Colony, Saidabad, Hyderabad.
PH NO: 9553390193.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.2,78,876/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **10th April, 2025,** at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N. Venugopala Rao
Advocate
1-2-234/2/1, PLOT NO.2/P, ROAD NO.4, BRL COLONY, KOTHAPET, HYDERABAD
PH:98492 64568

CHANGE OF NAME

I, Kotachary Chamarthi S/O Lingaiah Chamarthi R/O H.No: 4-1/1/B2/F26 Siddhi Plots, Bachupally (vil &Mdl)Medchal Malkajgiri District. Telangana. Pin Code-500090. That my son name is Chamarthi Vishnu, & I intend to change my son name as **Vishnuvardhan Chamarthi** (new name) in Aadhaar Card.My son name is changed as per Birth Certificate for his Education purpose.

CHANGE OF NAME

I, Kotachary Chamarthi S/O Lingaiah Chamarthi R/O H.No: 4-1/1/B2/F26 Siddhi Plots, Bachupally (vil &Mdl)Medchal Malkajgiri District. Telangana. Pin Code-500090. That my son name is Chamarthi Harsha, & I intend to change my son name as **Harshavardhan Chamarthi** (new name) in Aadhaar Card.My son name is changed as per Birth Certificate for his Education purpose.

IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE Cum II ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: AT: MALKAJGIRI
O.S.No.73 OF 2024

BETWEEN:
UNION BANK OF INDIA, OLD ALWAL BRANCH
...PLAINTIFF
AND
M/s.SRI VENKATESWARA MEDICAL AGENCIES and another
....DEFENDANTS

01. M/s.SRI VENKATESWARA MEDICAL AGENCIES, Represented by its Proprietor D.No.2-2-69/6/NR, Ground Floor, Tirumala Enclave Macha Bollarum, Alwal, SECUNDERABAD-500 010.
02. VANAJA REDDY PATI, C/o.N.Lakshmikanth Reddy D.No.2-2-69/6/NR, Ground Floor, Tirumala Enclave, Macha Bollarum Alwal, SECUNDERABAD-500 010.

The Plaintiff above named filed the above suit for recovery of money against the Defendants and the matter now posted to 28.04.2025 for your appearance. If you fail to appear before the Honorable Court on **28.04.2025** at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
JAYANTH MAKTHAL
V.PRAMOD KUMAR
and N.SUJATHA
ADVOCATES
H.No.1-18-8, Sri Ramnagar
Colony Trimulghery Post, Alwal
SECUNDERABAD-500 015.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | www.navatelangana.com



పద్మశ్రీ కిన్నెర మొగులియ్యను రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు గురువారం ఘనంగా సన్మానించారు. ఆయనలో అద్భుతమైన ప్రతిభ ఉందని ఆ ప్రతిభను గుర్తించి పద్మశ్రీ అవార్డుతో సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి, జి.రామారావు, సిహెచ్ ఉపేందర్ కొంత గోవర్ధన్ రెడ్డి, మంత్రి రవీందర్, డి రామ్ రెడ్డి ,నర్సింగ్, నాగేశ్వర్ ,కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ - ముషీరాబాద్



బీసీ బిల్లు పై ఢిల్లీలో జరిగిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే శ్రీరామ భద్రయ్య, లేబర్ బోర్డ్ మాజీ వైస్ చైర్మెన్ నాగభూషణం, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరీ కష్ణ గౌడ్, నాయకులు రాంమోహన్ రావు, గడ్డం శ్రీధర్ గౌడ్ తదితర నాయకులు. నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరగాలి



- ఆ దిశగా గర్భిణీలను వైద్య సిబ్బంది చైతన్యపర్చాలి
- ప్రయివేటులో సి-సెక్షన్ డెలివరీ వివరాలు ఆడిట్ చేయాలి
- సక్రమంగా విధులు నిర్వహించని ఆశా వర్కర్‌లను తొలగించాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు చేసుకునేలా గర్భిణీలను ఆశా, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది చైతన్య పర్చాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో వివిధ ప్రోగ్రామ్ అధికారులు, ఎస్‌పీహెచ్‌వోలు, వైద్య అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందనీ, ఆ దిశగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని సూచించారు. ప్రతి పీహెచ్‌సీల్లో గర్భిణీల రిజిస్ట్రేషన్ సంఖ్య పెరగాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను ఆస్పత్రి వైద్యాధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. గర్భిణీల నమోదు రిజిస్ట్రేషన్, ప్రసవాలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, రాష్ట్రీయ బాల స్వస్తియ కార్యక్రమం, అసంక్రమిత వ్యాధులు, కుష్టు వ్యాధి నివారణ, క్షయ వ్యాధిపై వైద్య విభాగాల వారీగా సమీక్షించారు. గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్‌లో ఆశా, ఏఎన్ఎంల పాత్ర ప్రముఖంగా ఉండాలనీ, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 68 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రులు, 42 శాతం ప్రయివేట్‌లో జరిగాయని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 72శాతం వరకు పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో బీసీజీ 129శాతం, ఓపీవి 120 శాతం, హైపర్ టైటిస్‌బి 94 శాతం, పెంటా వాక్సిన్ 129 శాతం చేపట్టడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది ఈ కార్యక్రమాల నిర్వహణ సంబంధించిన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆర్బీఎస్‌కే కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 147 కేసులను రిఫరల్ ఆస్పత్రులకు పంపి న్యూరో, ఆర్తో, డెంటల్, అనీమియా కేసులకు మెరుగైన వైద్యం అందించామన్నారు. అసంక్రమిత వ్యాధులను నివారించుటకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ధూమాపానం, మద్యం సేవించుట, ఆహారపు అలవాట్లపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు మానసిక వ్యాధి నిపుణుల ద్వారా అవగాహన కల్పించి ఆత్మహత్యలు నివారణకు ప్రత్యేక కృషి చేశారని తెలిపారు. ఎన్‌సీడీ ద్వారా డయాబెటిస్, బ్లడ్ ప్రెషర్, క్యాన్సర్, హార్ట్ స్ట్రోక్, బ్రెస్ట్ క్యాన్సర్‌లపై పెద్ద ఎత్తున్న ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కార్యచరణ చేపట్టాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయమాలిని, చల్లాదేవి డీడీసీవో డాక్టర్ సరస్వతి, ఇన్‌చార్జి అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో చల్లా దేవి, మాస్ మీడియా అధికారి జె.రాములు,. డిప్యూటీ డెమో నరసింహ , జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎస్‌టీహెచ్‌వోలు, వైద్యా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన..

నగరం అస్తవ్యస్తం



- ప్రధాన రహదారులన్నీ జలమయం
- ఉక్కపోతతో అల్లాడుతున్న జనానికి భారీ ఊరట..

నవతెలంగాణ-సిటీబ్యూరో

భానుడి భగభగతో అల్లాడుతున్న నగరవాసులకు ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో కాస్త ఉపశమనం లభించింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ముఖ్యంగా నగరంలో భారీ వర్షం దెబ్బకు ప్రధాన రహదారులు, కాలనీలు చెరువులను తలపించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నాలాలు, డ్రెయినేజీలు పొంగి పొర్లాయి. పలు బస్తీలు, కాలనీలోని ఇండ్లలోకి వర్షం నీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారుల చాలా ఇబ్బంది పడ్డారు. నగరంలోని హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, విద్యానగర్, కోఠి, అబిడ్స్, మేడ్చల్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యురీ హెూటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపించిగా...వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహించడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. చార్మినార్‌లోని ఓ మీనార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. పెచ్చులుడిన భాగాన్ని గుర్తించిన పురావస్తు శాఖ అధికారులు వర్షభావ పరిస్థితుల అనంతరం మరమ్మత్తులు నిర్వహిస్తామని తెలిపారు. భారీ వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి వరద నీటిని నాలాల్లోకి మళ్లించారు.

ప్రాంతం	సెంటీమీటర్లలో
హిమాయత్‌నగర్	9.1
చార్మినార్	9.0
షేక్‌పేట్	8.0
సరూర్ నగర్	8.9
దబీర్ పురా	8.73
నాంపల్లి	8.40
అంబర్‌పేట్	8.50
కంచన్ బాగ్	8.00
చార్మినార్	7.93
బంజారాహిల్స్	7.80
బాలానగర్	7.53
మారెడ్ పల్లి	7.35
సైదాబాద్	7.30
ముషీరాబాద్	6.98



వరద నీటిలోని చెత్తా చెదారాన్ని స్వయంగా తొలగించిన సీఐ

- 'భారీ వర్షంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నారాయణగూడ ట్రాఫిక్ సీఐ ఎం.సత్యనారాయణ కృషి

నవతెలంగాణ-హిమాయత్ నగర్



నగరంలో రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షంతో ప్రధాన రోడ్లు చెరువులను తలపించాయి. హిమాయత్ నగర్ స్ట్రీట్ నెంబర్.6, ప్రధాన రోడ్డుపై వరద నీరు చెత్త, చెదారంతో నిండి భారీగా మురికి నీరు రోడ్డుపై ప్రవహించడం వల్ల ప్రజలు, వాహనదారులు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామైంది.దీంతో పరిస్థితిని గమనించిన నారాయణగూడ ట్రాఫిక్ సీఐ ఎం.సత్యనారాయణ స్వయంగా వరద నీటిలోని చెత్త, చెదారం, భారీ క్రేడ్లను తొలగించారు. దీంతో పాదాచారులు, వాహనదారులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి



- కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యురాలు డాక్టర్ ఎస్‌పీ భారతి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలుగు సంస్కృతిసంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యురాలు డాక్టర్ ఎస్ పీ భారతి అన్నారు . ఉగాది పండుగను పురస్కరించుకొని సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ ఆధ్వర్యంలో కళ్యాణ్ హంపి థియేటర్ లో నిర్వహిస్తున్న వసంతోత్సవ వేడుకలలో నాలుగో రోజు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని సంస్థ అధ్యక్షురాలు పద్మ కళ్యాణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పద్మ కళ్యాణి అనేక విలక్షణమైన కార్యక్రమాలకు శ్రీకరం చుట్టి కళలు, కళాకారులను ప్రోత్సహించడమే కాకుండా తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతున్నారని కీర్తించారు. సభకు ముందు డాక్టర్ జి. కుమార స్వామి బందం చెక్క భజనతో పాటు కూచిపూడి డ్యాన్స్ గాయత్రి స్కూల్ వ్యవస్థాపకురాలు కె. జ్యోతి శేఖర్,విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో న్యాయవాది, ప్రముఖ సినీ నటుడు సివిల్ నరసింహారావు, అడ్వకేట్ సి. అనురాధ (బతుకు జట్కాబండి ఫేమ్) పాల్గొన్నారు.

వాన.. వరదా...

నవతెలంగాణ - ధూల్ పేట్



కార్వాన్, లంగర్ హౌస్‌లో సాయంత్రం కురిసిన భారీ వర్షంతో రోడ్డు పై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దాంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. మహబూబ్ ఫంక్షన్ హాల్ దగ్గర లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ ఎస్సై, కానిస్టేబుల్ ఇద్దరు వరద నీరు పోయేలా రహదారుల్లో చెత్త తొలగించారు.

ప్రశాంత వాతావరణంలో శోభయాత్ర పూర్తి చేయాలి

- 2000 మందితో భద్రత కట్టుదిట్టం
- నగర సీపీ డీజీ సీవీ ఆనంద్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రశాంత వాతావరణంలో శ్రీరామనవమి శోభ యాత్ర పూర్తిచేయాలని నగర సీపీ డీజీ ఆనంద్ తెలిపారు. శోభయాత్రకు 2000మందితో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నామని తెలిపారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా సీతారామ్ బాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో అన్ని శాఖల అధికారులతో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. సీపీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీరామ నవమి శోభా యాత్ర 2010లో ప్రారంభమై అనతి కాలంలోనే దేశ వ్యాప్తంగా ఖ్యాతి పొందిందని గుర్తు చేశారు. శ్రీరామనవమి శోభా యాత్ర సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామ శాల వరకు కొనసాగుతుందన్నారు. శ్రీరామ నవమి శోభా యాత్ర శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని పీస్‌కమిటీ సభ్యులు, నగరవాసులకు సీపీ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రారంభం నుండి ముగింపు వరకు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. శోభా యాత్ర శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు, ఉత్సవ సమితి నిర్వాహకులు పోలీసు వారితో సహకరించాలన్నారు. శోభా యాత్ర మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. నిఘాలో భాగంగా డ్రోన్లు ఉపయోగిస్తామని, అయితే డ్రోన్లు ఉపయోగించాలనుకుంటే ముందస్తుగా స్థానిక పోలీసుల వద్ద పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. శోభా యాత్రలో ఇతర వర్గాలను కించ పరిచే విధంగా పాటలు, స్పీచ్‌లు లేకుండా చూసుకోవాలని నిర్వాహకులను కోరారు. శోభా యాత్రకు హైదరాబాద్ సిటీ పోలీసు అన్ని విభాగాలతోపాటు స్పెషల్ పోలీసులను రంగంలోకి దించుతున్నామని తెలిపారు. దాదాపు 20000 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. జీహెచ్ఎంసీ, విద్యుత్, ఆర్టీసీ, వాటర్‌బోర్డుతోపాటు అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



- బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు ముఠా జై సింహ

నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో అభివద్ధి పనులు త్వరగా పూర్తిచేసే ప్రజలకు అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు ముఠా జై సింహ అన్నారు. ముషీరాబాద్ డివిజన్ హౌజర్ గల్లీ సెయింట్ పైయస్ స్కూల్ వీధిలో గత కొన్ని రోజులుగా మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదు రావడంతో ఎమ్మెల్యే ముఠా గోపాల్ వాటర్ వర్క్స్ అధికారులకు సమస్య వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. స్పందించిన అధికారులు వెంటనే మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పనులను వాటర్ వర్క్స్ సిబందితో కలిసి ముఠా జై సింహ పర్యవేక్షించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యక్షులు కొండా శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఆకుల అరుణ్, తల్లారి శ్రీకాంత్ ముదిరాజ్, దీన్ దయాల్ రెడ్డి, టెంట్ శ్రీనివాస్, సత్యనారాయణ బాబు, నిఖిల్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

సంపద పెంచడమంటే ప్రభుత్వాస్తులు అమ్మడమేనా.. ?

- సీపీఐ(ఎం) చార్మినార్ జోన్ కార్యదర్శి అబ్దుల్ సత్తార్..

నవతెలంగాణ - ధూల్ పేట్



సంపద పెంచడం అంటే ప్రభుత్వాస్తులు అమ్మడమేనా అని సీపీఐ(ఎం) చార్మినార్ జోన్ కార్యదర్శి అబ్దుల్ సత్తార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివ ర్సిటీ భూముల పై ప్రభుత్వ వైఖరిని ఉద్దేశించి గురువారం ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలన అని గర్వంగా చెప్పుకుం టున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్‌సీయూ భూముల్ని అమ్మి సంపద ను పెంచి పేదలకు పంచుతారా..? అన్నారు. ప్రజాపాలన లో ప్రభుత్వ భూములను, విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాల్సిన ప్రభుత్వమే విద్యార్థుల్నిపై లాఠీ చార్జి చేస్తున్నదన్నారు. నిర్బంధాల్ని ప్రయోగిస్తు న్నారన్నారు. ఇదేనా ప్రజాపాలన? అని ప్రశ్నించారు. హెచ్‌సీయూ భూముల్ని కార్పొరేట్ సంస్థలను అమ్మడం, విద్యార్థులపై కేసులు పెట్టడం ప్రజా పాలన కాదన్నారు. విద్యా ర్థులపై లాఠీచార్జీలు, కేసులు, అక్రమ అరెస్టులు, ప్రజా వ్యతిరేక విధానాలు పాల్పడటంతో గత ప్రభుత్వాన్ని ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాం ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటదని, ప్రజా వ్యతిరేక నిర్ణ యాలు తీసుకునే ఏ ప్రభుత్వం బతికి బట్ట కట్టలేదన్నారు. హైదరాబాద్‌కు ఆక్సి జన్ అందిస్తున్న యూనివర్సిటీ భూమిని అమ్మడం తీవ్రమైన అన్యాయమన్నారు. అలాంటి నిర్ణయాలు, విద్యార్థులపై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ భూములు అమ్ముకొని పాలన సాగిస్తారా

- బీఆర్ఎస్ యువ నాయకులు సాయి గౌడ్

నవతెలంగాణ - ముషీరాబాద్



సంపద సృష్టించడం చేతకాక ప్రభుత్వ భూములు అమ్ముకుని పాలన సాగిస్తారా అని బీఆర్ఎస్ యువ నాయకులు సాయి గౌడ్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. 400 ఎకరాల హెచ్‌సీయూ భూములను యూనివర్సిటీకే కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్మటం ద్వారా ఆర్థిక వ్యవస్థను నడపాలని భావించడం ఏంటని ప్రశ్నించారు. అమ్ముకోవడానికి హెచ్.సి.యు భూముల దొరికాయా.. రాష్ట్ర ప్రజలను మోసగిస్తూ వేల ఎకరాలు అక్రమంగా దోడ్డిదారిన ఆక్రమించిన నాయకుల భూములను స్వాధీనం చేసుకొని అభివద్ధికి కేటాయించాలి కానీ హెచ్‌సీయూ భూముల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రకతి జోలికి వస్తే ప్రకృతి కోపానికి గురికాక తప్పదని హెచ్చరించారు. వన్యప్రాణుల అర్తనాదాలను వినపడడం లేదా వాటి ధ్ఖానికి కారణమైన మిమ్మల్ని నిర్బంధించి మీపై కేసులు పెట్టాలని అందుకు న్యాయంగా పోరాడుతున్న విద్యార్థుల ను నిర్బంధించడం కేసులు పెట్టడం ఏంటి అని ప్రశ్నించారు. వెంటనే హెచ్‌సీయూ భూములను వేలం వేయడం ఆపి ప్రకతిని పరిరక్షించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

హామీలు నెరవేర్చే వరకు పోరాటం ఆగదు...

- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ
- కోఠిలోని డీఎంహెచ్ఎస ప్రాంగణంలో రెండవ ఏఎన్ఎంల ధర్నా



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండో ఏఎన్ఎం లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం ఆగబోదని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ అన్నారు. గురువారం కోఠిలోని డీఎంహెచ్ఎస్ ప్రాంగణంలో రెండవ ఏఎన్ఎంలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో సమ్మె సమయంలో ఆ తరువాత జరిగిన పోరాటాల సమయంలో వయసు రీత్యా పరీక్షకు అర్హత లేని వారిని 100 శాతం గ్రాస్ శాలరీ తోపాటు 7 నెలల పీఆర్సీ వేతన బకాయిలు, 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, 10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్, సబ్ సెంటర్ అద్దెపకాయలు, ఏవీడీ వ్యాక్సిన్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్టు ఆయన గుర్తు చేశారు. ఫిబ్రవరి 17న జరిగిన చర్చల్లో భాగంగా మార్చి 31వ తేదీ లోపు ఏడు నెలల పీఆర్సి ఏరియర్స్ చెల్లిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. 2020లో పీఆర్సి ప్రకటన చేస్తే 11 జూన్ 2021న పీఆర్సీ అమల్లోకి వచ్చిందన్నారు. తర్వాత ఏడు నెలల తర్వాత వేతనాలు పెరిగాయని గుర్తు చేశారు. ఆ తర్వాత ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలలో పీఆర్సీ బకాయిలను చెల్లిస్తామని చాలాసార్లు హామీ ఇచ్చి నెరవేర్చ లేదన్నారు. వీరితో పాటే పని చేస్తున్న ఈసీ ఏఎన్ఎంలకు 2023వ సంవత్సరంలోనే పీఆర్సి బకాయిలు చెల్లించారని కానీ రెండవ ఏఎన్ఎం లకు ఇంతవరకు చెల్లించక పోవడం శోచనీయమన్నారు. ఎమ్మెస్సార్బి వారు విడుదల చేసిన నోటిఫికేషన్ 2/2023 పరీక్ష ఫలితాలను కూడా వెంటనే విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వంలో 2018 వ సంవత్సరంలో వెలువడిన నోటిఫికేషన్ కు 2019వ సంవత్సరంలో పరీక్షలు నిర్వహించగా 2023వ సంవత్సరములో ఫలితాలు వెల్లడించారని ఈ నోటిఫికేషన్ కూడా ఆ విధంగా చేస్తే ఒప్పుకునేది లేదన్నారు. ఏఐటీయూసీ పోరాట ఫలితంగా 52 సంవత్సరాలు దాటిన వారికి కూడా పరీక్ష రాయటానికి అర్హత వచ్చిందని ఇప్పుడు ఫలితాలు వెలువడితే ఐదు ఆరు సంవత్సరాలు పాటు వారు రెగ్యులర్ ఏఎన్ఎంలుగా విధులు నిర్వర్తించే అవకాశం ఉందన్నారు. కానీ ఫలితాలు వెలిగించడానికి ఆలస్యం అయితే తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. కావున అధికారులు సత్వరమే స్పందించి పరీక్ష ఫలితాలను విడుదల చేయాలన్నారు. శాంతియుతంగా చేసే ధర్నాకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారని యువత జిల్లాలలో ముఖ్యంగా ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలలో దాదాపు 200 మందిని ముందస్తు అరెస్టులు చేయడం సహించలేని విషయం అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు, సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జక్కుల పద్మ బోయిని శ్యామల, రాష్ట్ర కార్యదర్శులు తన్వీర్ సుల్తానా, పి జయమ్మ, ఎస్ సంధ్యారాణి, ఉపాధ్యక్షులు కే. పద్మ, కృష్ణవేణి, పార్వతి, భారతి, కోశాధికారి రాజేశ్వరి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదాలక్ష్మి, సరస్వతి, రాణి, బాలనాగమ్మ, గిరిజా రెడ్డి, ఆబేద, సునీత, వినోద, సల్వాది నిర్మల, వనజ, శ్రీలక్ష్మి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

ఆర్.కృష్ణయ్యకు పూలే ఎక్సలెన్సీ అవార్డు

నవతెలంగాణ-హిమాయత్ నగర్



బీసీ దళపతి, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య 'మహాత్మా జ్యోతిరావు పూలే ఎక్సలెన్సీ అవార్డు-2025'కు ఎంపికైనట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ మహమ్మద్ ఆలీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి ఒక్కరికి మాత్రమే ఇచ్చే ఈ అవార్డుకు ఆర్.కష్ణయ్యను ఎంపిక చేయడం గొప్ప విషయమన్నారు.పూలే జయంతిని పురస్కరించుకుని, ఈ నెల 11న ఉదయం 11 గంటలకు విద్యానగర్ లోని తన నివాసం బీసీ భవన్ సమావేశ హాల్‌లో ఆర్.కృష్ణయ్యను శాలువా, పూలమాల, మెమెంటో, సన్మాన పత్రంతో ఘనంగా సన్మానించి అవార్డును ప్రదానం చేయనున్నట్టు వారు తెలిపారు.కష్ణయ్య ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్ఎం మొదటి ర్యాంక్, 1982లో ఎంఏ యూనివర్సిటీ మెరిట్ రెండో ర్యాంకు, 1984, 1982 ఉస్మానియా యూనివర్సిటీ పీజీ లా కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా 95 శాతం ఓట్లు సాధించారు.1973-75 హాస్టల్ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా, 1978లో రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసి, 1987లో బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారని తెలిపారు. 1980లో రాష్ట్రంలో ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలలు స్థాపించినప్పుడు బీసీలకు 25 శాతం అప్పటి సీఎం డాక్టర్ చిన్నారెడ్డితో చర్చలు జరిపి విజయం సాధించారన్నారు. ఈబీసీలకు స్కాలర్ షిప్ మంజూరు చేయాలని, ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో బ్రాహ్మణ, వైశ్య, రెడ్డి, వెలమ, కమ్మ, కాపు తదితర కులాల్లో అప్పటి సీఎం టి.అంజయ్యతో చర్చలు జరిపి ఈబీసీలకు స్కాలర్ షిప్ పెట్టాలని ఒత్తిడి చేసి విజయం సాధించారన్నారు.ప్రతి సమస్య పరిష్కారానికి ధర్నాలు, ప్రదర్శనలు, రాస్తారోకోలు, ఆఫీసుల ముట్టడి, అసెంబ్లీ ముట్టడి లాంటి ఆందోళన ఉద్యమాలు చేస్తూ 50 ఏండ్లుగా నిరంతరం బీసీ సంక్షేమ అభివద్ధికై ఎనలేని కృషి చేశారన్నారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియ మాకాల్లో 27 శాతం రిజర్వేషన్లు అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావుతో చర్చించి విజయం సాధించారని, ఏ పార్టీ కృష్ణయ్యను నాయకుడిగా తయారు చేయలేదని, ఆయన కృషితో రాత్రింబవళ్లు నిజాయితీగా సేవ చేయడంలో ఉద్యమాలకు న్యాయకత్వం వహించడంలో ప్రజలే ఆయనను నాయకుడిగా గుర్తించారని చెప్పారు.

విద్యార్థులతో ప్రభుత్వం చర్చలు జరపాలి

- బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

నవతెలంగాణ - ముషీరాబాద్



హెచ్‌సీయూ 400 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయ డాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. గురువారం విద్యానగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూములుగా వాటిని విక్రయించరాదని విద్యార్థులు, వివిధ విద్యార్థి సంఘాలు, అధ్యాపకులు, పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర సమాజం వ్యతిరే కిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ముందుకు వెళుతూ పోలీస్ నిర్బంధంతో ఆందోళనకారులపై లాఠిచార్జి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. హెచ్‌సీయూ భూములను వేలం వేసే కంటే గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వివిధ ప్రయివేటు కార్పొరేట్ కంపెనీలకు కేటాయించిన భూముల్లో ఎలాంటి పరిశ్రమలు పెట్టకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన, చేస్తున్న లక్షలాది ఎకరాల భూములను స్వాధీనం చేసుకోని ప్రభుత్వ అభివద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ సమాజం, ఎస్సీ సమాజం నుంచి ప్రభుత్వం అభినందనలు పొందుతున్న సమయంలో విద్యార్థులపై పోలీసులు లాఠిచార్జి చేయడం ప్రభుత్వానికి నష్టదాయ కమన్నారు. గతంలో ఇందిరా గాంధీ హెచ్‌సీయూ విద్యాభివద్ధికోసం కేటాయిం చిన భూములను ఇందిరమ్మ రాజ్యమని చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేలం వేసి వివాదంలోకి వెళ్లడంతో భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు.

బొద్దింకలు వేధిస్తున్నాయా?

ఎండ వేడిమి పెరగడంతో వంట గదిలోకి అనుకోని అతిథిలా బొద్దింకల బెడద ఎక్కువవుతోంది. వంటగది అల్మారాలు, గోడ పగుళ్ల ఎక్కడ చూసినా బొద్దింకలతో నిండిపోయాయి. వీటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటో చూద్దాం..

మురికి ఉండకూడదు

మీరు మీ వంటగదిలో శుభ్రత పాటించకపోతే, బొద్దింకలు చాలా త్వరగా మీ వంటగదికి ఆకర్షితుల వుతాయి. బొద్దింకలను నివారించడానికి మీరు ముందుగా అల్మారాలు, క్యాబినెట్‌లు, వంటగదిలోని అన్ని మూలలను శు



భ్రం చేయాలి. వంటగదిలో ఏదైనా గడువు ముగిసిన పదార్థాలను తొలగించాలి. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి గాలి చొరబడని సీసాలు ఉపయోగించాలి.

శుభ్రం చేయండి

వంటగదిని బాగా శుభ్రంగా ఉంచుకోవాలి. వంటగదిలోని ప్రతి మూలను శుభ్రం చేయాలి. దీనివల్ల బొద్దింకలను వదిలించుకోవడం ఈజీ అవుతుంది.

రంధ్రాలను మూసేయండి

వంటగదిలో పైపులు, కిటికీలు మొదలైన వాటికి ఏమైనా రంధ్రాలుంటే కవర్ చేయండి. సింక్‌లను రోజూ కడగాలి. పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ■

శరణ్య జయకుమార్... 85 ఏండ్ల వయసులోనూ ఎంతో ఉత్సాహంగా పోటీ పడుతున్నారు. ఆమెకు పోటీ పడటం అంటే ఎంతో ఉత్సుకత. తద్వారా జ్ఞానాన్ని పొందవచ్చని ఆమె ఆలోచన. అయితే తెలివిగా ఆలోచించడం, స్పందించడం కేవలం పురుషులకే సాధ్యం అని భావించే సమాజం మనది. అటువంటి పురుషాధిక్య ప్రదేశంలో ఓ మార్గదర్శకురాలిగా దాదాపు ఆరు దశాబ్దాలుగా ప్రశ్నలను వెతుకుతున్నారు. చర్చిస్తున్నారు, సమాధానాలు కనుగొంటున్నారు. నేర్చుకోవడం ఆపకుండా గడుపుతున్నారు. నేర్చుకోవడం ఎప్పుడూ ఆగదని ఆచరణలో నిరూపిస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...



ప్రశ్నలు అడుగుతూ.. సమాధానాలు వెదుకుతూ..

శరణ్య మొదటిసారి క్విజ్ పోటీలోకి అడుగుపెట్టినప్పటి నుండి దశాబ్దాల తర్వాత కూడా ఆమెలోని జిజ్ఞాస, మక్కువ, కొత్త విషయాలు నేర్చుకోవాలనే కోరిక అలాగే ఉన్నాయి. 'నిన్ననే నేను ప్రకృతి, భౌగోళిక శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ రస్సెల్ వాలెస్ ఊహించినట్లుగా ఆసియా, ఆస్ట్రేలియా మధ్య జీవభౌగోళిక సరిహద్దు అయిన వాలెస్ లైన్ గురించి చదువుతున్నాను' అని ఆమె ఓ వెబ్‌సైట్‌తో పంచుకున్నారు.

మహిళలు చాలా తక్కువ

ఆమెకు క్విజ్‌తో పరిచయం 1950లలో ప్రారంభమైంది. ఆ సమయంలో క్విజ్ పోటీలో పాల్గొనే మహిళలు చాలా తక్కువ. అదీ ఉన్నత వర్గాలకు చెందిన వారే ఉండేవారు. అప్పట్లో ఇంటర్ కాలేజియేట్ క్విజింగ్ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. చెన్నైలో రెండు ప్రధాన పోటీలు మాత్రమే జరిగాయి. మద్రాస్ స్టూడెంట్స్ యూనియన్ క్విజ్, ప్రతిష్టాత్మక జాన్సన్ కప్. పచ్చయ్యప్ప కళాశాల ప్రొఫెసర్ వీటికి ఆతిథ్యం ఇచ్చారు. క్వీన్ మేరీస్ కళాశాల విద్యార్థిగా, తర్వాత ప్రెసిడెన్సీ కళాశాలలో విద్యార్థిగా ఉన్న శరణ్య క్విజింగ్ రంగంలో సంచలనం సృష్టించే కొద్దిమంది మహిళలలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్నారు. 'అప్పట్లో మహిళలు ఎక్కువగా లేరు. కానీ మేము దాన్ని ఆడామగా మధ్య జరిగే యుద్ధంగా ఎప్పుడూ చూడలేదు. పోటీ పడటానికి, గెలవడానికి మాత్రమే అక్కడ ఉన్నాము' అంటూ పంచుకున్నారు. ఇలా పోటీల్లో పాల్గొని ఆమె విజయం సాధించారు, జాన్సన్ కప్‌ను అనేకసార్లు గెలుచుకున్నారు.

ఉనికి నిలబెట్టుకున్నారు

విద్యారంగంలో మహిళలు ఇప్పటికీ అడ్డంకులను ఛేదిస్తున్న సమయంలో క్విజింగ్‌లో శరణ్య తన ఉనికిని నిలబెట్టుకోవడం నిజంగా గొప్ప విషయం. పెండ్లి తర్వాత ఆమె కలకత్తాకు వెళ్లారు. అప్పుడు ఆమెకు క్విజింగ్ గతానికి సంబంధించినదిగా అనిపించింది. ఎందుకంటే ఆమె నలుగురు పిల్లలను పెంచడంలో బిజీగా గడుపుతున్నారు. క్విజింగ్ పట్ల ఆమెకున్న మక్కువను పక్కన పెట్టి పిల్లల పెంపకానికి పరిమితమయ్యారు. కానీ ఇలా ఎక్కువ కాలం ఉండలేకపోయారు. 1978లో ఓ వార్తాపత్రికలో వచ్చిన నార్త్ స్టార్ క్విజ్ గురించి ప్రకటన చూశారు. అదే ఆమెను తిరిగి ప్రారంభించేలా చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆమెను క్విజింగ్ రంగంలోకి రెండవ ఇన్నింగ్స్‌కు నడిపించింది.

కొద్ది విరామం తర్వాత

భర్త మేనల్లుడు పత్రికలో ప్రకటనను చూసి శరణ్యను పాల్గొనమని సూచించాడు. దాంతో ఆమె తిరిగి క్విజింగ్ ప్రపంచంలోకి ప్రవేశించారు. ఈసారి ఆమె 'మోట్లీ క్రూ' అనే కొత్త జట్టుతో కలిసి రంగంలోకి దిగారు. ఆ జట్టు అతితక్కువ కాలంలోనే కలకత్తాలోనే క్విజింగ్ సర్క్యూట్‌లో ఒక బలమైన ఉనికిగా మారింది. లెజెండరీ క్విజ్ మాస్టర్ నీల్ ఓ బ్రియన్ నీడలో జట్టు అనతికాలంలోనే ర్యాంకులతో ఎదిగింది. డల్హౌసీ ఇన్‌స్టిట్యూట్‌తో పాటు పెద్ద పెద్ద ఈవెంట్‌లలో పోటీ పడింది. 'అదంతా నా జీవితంలో గొప్పగా చెప్పుకోవల్సిన కాలం' అని శరణ్య చెప్పారు. 1986లో ఆమె చెన్నై (అప్పటి మద్రాస్)కి తిరిగి వచ్చి అక్కడ కూడా క్విజింగ్‌ను కొనసాగించారు. 'మెమరీ బ్యాంక్' అనే మరో జట్టును ఏర్పాటు చేశారు. ఈసారి ఆమె కొడుకుతో పాటు అతని వైద్య కళాశాల స్నేహితులు జట్టులో ఉన్నారు. వీరితో కలిసి 1990లో ఆల్ ఇండియా నార్త్ స్టార్ ట్రోఫీని గెలుచుకున్నారు.



మార్పు అనివార్యం

'గతంలో జ్ఞాపకశక్తిని పెంచే, జ్ఞానాన్ని కేంద్రీకరించే క్విజ్ పోటీలు బాగా జరిగేవి. కానీ నేడు పరిస్థితి చాలా మారిపోయింది. ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్‌ల వాడకం పెరిగిపోవడంతో ప్రజలు గుర్తుపెట్టుకోవడమే మర్చిపోయారు. అయితే గతం కంటే సమాచారం సులభంగా, తొందరగా దొరుకుతుంది. ఈ రకమైన మార్పు అనివార్యం. అయితే ఇన్ని మార్పులు ఉన్నప్పటికీ క్విజ్‌కు సంబంధించిన కొన్ని ప్రాథమిక అంశాల్లో ఎలాంటి మార్పు వుండదు. ముఖ్యంగా భూగోళశాస్త్రం, చరిత్ర, క్లాసిక్ సాహిత్యం వంటి కొన్ని విషయాలు ఎప్పటికీ మారవు. నేను విద్యార్థిగా ఉన్నప్పుడు 'క్విజ్' అనే పదాన్ని నేను ఎప్పుడూ వినలేదు. ఎప్పుడూ లైబ్రరీలో గడిపేదాన్ని. మా ఇంగ్లీష్ ప్రొఫెసర్ నగరంలో నిర్వహించే కొన్ని క్విజ్ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా నన్ను ప్రోత్సహించేవారు' అంటూ ఆమె క్విజ్‌తో తన ప్రయాణాన్ని పంచుకున్నారు.

నిరంతర పాఠకురాలు

'నేను చదవడం ఎప్పుడూ ఆపలేదు. మొదట్లో కాల్పనిక, థ్రిల్లర్ నవలలతో చదవడం ప్రారంభమైంది. కానీ నేను క్విజ్‌లోకి వచ్చిన తర్వాత చరిత్ర, పురాణాలు, కళలను కూడా చదవడం ప్రారంభించాను. జారెడ్ డైమండ్ రాసిన గన్స్, జెర్మ్స్, స్టీల్‌ను ఇటీవలె పూర్తి చేసాను. అయితే డిటెక్టివ్ నవలలు మాత్రం మిగిలిపోయాయి. జాన్ లే కారే, లెన్ డీటన్ రచనలు నాకు చాలా ఇష్టమైనవి' అంటూ అధ్యయనం పట్ల ఉన్న ఆసక్తి గురించి పంచుకున్నారు. జ్ఞానం పట్ల ఆమెకున్న ప్రేమ ఆమెను రూప పబ్లికేషన్స్ కోసం ప్రపంచ మతాలపై ఒక క్విజ్ పుస్తకం రాయించింది. అయితే సాంప్రదాయ క్విజ్ పుస్తకాల మాదిరిగా కాకుండా బహుళ ఎంపిక ప్రశ్నలకు మించి, ప్రతి విభాగంలోనూ ఆకర్షణీయమైన కథనాలను ఇందులో పొందుపరిచారు. 'నేను ఇందులో ప్రశ్నలను ఆసక్తికరంగా మార్చాలనుకున్నాను' అని తాను రచించిన పుస్తకం గురించి వివరించారు.

నేర్చుకోవడం ఆపలేరు

నేడు ఎనభై ఏండ్లు దాటిన శరణ్య చెన్నై క్విజ్ వర్గాలలో ఒక ప్రియమైన వ్యక్తిగా మిగిలిపోయారు. 1987లో చెన్నై క్విజ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా నుండి ఆమె ఇటీవలె 'జీవితకాల సాఫల్య పురస్కారం' కూడా అందుకున్నారు. ఇన్నేండ్లు గడిచినా ఆమె ఇప్పటికీ ప్రశ్నలు అడుగుతూనే ఉన్నారు, సమాధానాలను వెతుకుతూనే ఉన్నారు. ఉత్సుకత ముందు వృద్ధాప్యం ఓడిపోతుందని నిరూపించారు. 'ఆసక్తి ఉంటే మీరు నేర్చుకోవడం ఎప్పటికీ ఆపలేరు' అంటూ తన మాటలు ముగించారు.

అల్లంతో ఆరోగ్యం...

ఆహారం రుచి, వాసనను పెంచేందుకు అల్లంను ఉపయోగిస్తారు. ఆహారం రుచిని పెంచడమే కాకుండా, మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరచడంలో, గ్యాస్ సమస్యను తగ్గించటంలో ఇది బాగా ఉపయోగపడుతుంది. ప్రతిరోజూ ఆహారంలో అల్లం చేర్చుకోవడం వల్ల మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను నివారించుకోవచ్చు. రోజూ ఉదయం ఈ అల్లం రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో చూద్దాం.



వికారం, వాంతులు

అల్లంలోని ఔషధ గుణాలు వికారం, వాంతులు నివారించడంలో ప్రభావవంతంగా పని చేస్తాయి. కీమోథెరపీ, మోషన్ సిక్‌నెస్ వల్ల వచ్చే వికారం నివారించడంలో అల్లం రసం కూడా పనిచేస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయిలు

అల్లం రసం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా తగ్గిస్తుంది.

కొలెస్ట్రాల్

అల్లం ఎల్‌డిఎల్ స్థాయిలను తగ్గించడంలో, హెచ్‌డిఎల్ స్థాయిలను పెంచడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీనితో పాటు గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

రోగనిరోధక శక్తి

మీ రోజువారీ ఆహారంలో అల్లం రసాన్ని చేర్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. సీజనల్ వ్యాధుల నుండి రక్షిస్తుంది. శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడుతుంది.

పంటి నొప్పి

అల్లం రసంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. శరీరంలో ఏ రకమైన నొప్పినైనా నియంత్రిస్తాయి. పంటి నొప్పి, మైగ్రేన్ తలనొప్పికి కూడా సహాయపడుతుంది. పంటి నొప్పి అనిపించినప్పుడు మీ పంటి, చెంప మధ్య అల్లం ముక్కను పెట్టండి.

నోటి దుర్వాసన

అల్లం రసం నోటి దుర్వాసనను తగ్గించడంలో ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. నోటి దుర్వాసన ఉన్నవారు ఒకసారి అల్లం రసం తాగాలి. ఇందులోని విటమిన్ సి నోటి దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. ■

ఫార్మా భూములకు ఫెన్సింగ్

(మొదటిపేజీ తరువాయి)

వెనుతిరిగి వెళ్లిపోవాలని రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఫెన్సింగ్‌ను అడ్డుకునే క్రమంలో పోలీసులు, రైతులకు వాగ్వివాదం జరిగగా, కొంతమంది రైతులను పోలీసులు అరెస్టు చేశారు. రెవెన్యూ, పోలీసు అధికారులు దగ్గరుండి ఫార్మా భూములకు ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయించారు. మహేశ్వరం డీసీపీ సునీతరెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేశారు.

కోర్టు ఆర్డర్‌ను ధిక్కరించిన అధికారులు : రైతుల ఆరోపణ

హైకోర్టు ఆర్డర్‌ను రెవెన్యూ అధికారులు, పోలీసులు ధిక్కరించారని ఫార్మాసిటీ బాధిత రైతులు ఆరోపించారు. కోర్టు ఆర్డర్ ఉన్నా బలవంతంగా ఫార్మా భూములకు ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ ప్రకారం పట్టా భూములను నిషేధిత జాబితాలో నుంచి తొలగించకుండా.. బలవంతంగా ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిపల్లిలోని సర్వేనెంబర్లు 65, 67లో కలకొండ జంగయ్య, కలకొండ యాదయ్య, లిక్కి నిర్మలమ్మ, గడ్డం రమేష్, మెకానిక్ బీరప్ప పట్టా రైతులుగా ఉన్నారు. ఈ భూములపై కోర్టులో స్టే ఉందని, వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటును ఆపాలని డిమాండ్ చేశారు. అధికారులను నిలదీసినందుకు అక్రమంగా అరెస్టు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించిన రైతులను అరెస్టు చేసి కందుకూరు, కడ్తాల పోలీస్ స్టేషన్లకు తరలించారని చెప్పారు. అధికారులు, పోలీసులు వ్యవహరించిన తీరుపై మరోసారి కోర్టును ఆశ్రయిస్తామని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ స్పష్టం చేసింది.

దేశ ఆర్థిక వ్యవస్థ సర్వ నాశనం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అమెరికా విధించే పరస్పర సుంకాలు, దిగుమతి సుంకాలు భారత ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తాయని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ విమర్శించారు. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ మన మిత్రదేశమైన అమెరికా అకస్మాత్తుగా మనపై సుంకాలు విధించాలని నిర్ణయించిందని అన్నారు. ఈ సుంకాలు దేశ ఆర్థిక వ్యవస్థను, ముఖ్యంగా ఆటో పరిశ్రమ, ఔషధాలు, వ్యవసాయ వంటి రంగాలను పూర్తిగా నాశనం చేయబోతున్నాయని పేర్కొన్నారు. ఇందిరా గాంధీని అప్పట్లో ఒకరు మీరు లెఫ్ట్ వైపు అయినా మొగ్గు చూపండి, లేదంటే రైట్ వైపు అయినా మొగ్గు చూపండి అని అడిగారు...దానికి ఆమె తాను లెఫ్ట్ వైపు వెళ్లను, రైట్ వైపు వెళ్లను నేరుగా నిలబడతానని సమాధానం ఇచ్చారని రాహుల్ గాంధీ గుర్తు చేశారు. అయితే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌కు భిన్నమైన తత్వశాస్త్రం ఉందని, వారు లెఫ్ట్ వైపు మొగ్గు చూపుతున్నారా? లేక రైట్ వైపు మొగ్గు చూపుతున్నారా? అని ప్రశ్నించారు. మన మిత్ర దేశం మనపై విధించిన ఈ సుంకాల గురించి మోడీ ప్రభుత్వం ఏమీ చేస్తోందని ప్రశ్నించారు. అలాగే చైనా ఆక్రమణలపై కూడా మోడీ సర్కార్ మౌనంగా ఉందని విమర్శించారు.

కంచ గచ్చిబౌలి భూమిపై సుప్రీం కోర్టు స్టేను స్వాగతిస్తున్నాం

కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ కంచ గచ్చిబౌలి ప్రాంతంలో పర్యావరణ విధ్వంసంపై 'స్టే' విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం నెలరోజుల్లో ఓ నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించడం, ఆరు నెలల్లో కమిటీ నివేదిక ఇవ్వాలని చెప్పటం విద్యార్థుల పోరాటానికి దక్కిన ప్రతిఫలం అని తెలిపారు. ఒక చెట్టు నరికేందుకే అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితుల్లో ఇంత పెద్దమొత్తంలో చెట్లను నరికేందుకు పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? అని సుప్రీంకోర్టు ప్రశ్నించిందని గుర్తుచేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం తమ ఆలోచనను మార్చుకుని.. వ్యక్తిగత అహాన్ని పక్కనపెట్టి.. సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా అరెస్టయిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వాణిజ్య యుద్ధం షురూ

(మొదటిపేజీ తరువాయి)

ప్రశంసిస్తూనే ప్రతీకార చర్యలకు పాల్పడ్డారు. అయితే ఇతర ఆసియా ఎగుమతిదారులైన చైనా (34 శాతం), వియత్నాం (46 శాతం), థాయ్‌లాండ్ (36 శాతం), తైవాన్ (32 శాతం), ఇండోనేషియా (32 శాతం)తో పోలిస్తే భారత్‌పై విధించిన టారిఫ్ కొంత తక్కువేనని ఇండియా చెప్పుకుంటోంది. కాగా భారత్‌తో పోలిస్తే ఆసియా దేశాలైన దక్షిణ కొరియా (25 శాతం), జపాన్ (24 శాతం), మలేసియా (24 శాతం)పై విధించిన సుంకం తక్కువగా ఉండడం గమనార్హం. యాభై దేశాలపై విధించిన సుంకాలకు సంబంధించిన వివరాలను శ్వేతసౌధం సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'విమోచన దినోత్సవ ప్రతీకార సుంకాలు' పేరిట ఈ సమాచారాన్ని అందించింది. ఇప్పటి వరకూ వివిధ దేశాలు తమపై విధించిన సుంకాల నుండి ఊరట పొందినందున ఈ రోజును విమోచన దినం (లిబరేషన్ డే)గా జరుపుకుంటామని ట్రంప్ గతంలోనే ప్రకటించారు. 'అమెరికా చరిత్రలోని ముఖ్యమైన రోజులలో ఇది ఒకటి. ఇది మా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన సందర్భం. అనేక సంవత్సరాలుగా కష్టజీవులైన అమెరికా ప్రజలు నిర్లక్ష్యానికి గురి కావాల్సి వచ్చింది. కానీ ఇప్పుడు అభివృద్ధి చెందేందుకు మాకు సమయం లభించింది' అని ఆయన తెలిపారు. ఇప్పుడు విధించినవి 'రాయితీతో కూడిన' సుంకాలని ట్రంప్ చెప్పుకున్నారు. అమెరికాపై ఆయా దేశాలు విధిస్తున్న సుంకాలలో ఇవి సగం మాత్రమేనని చెప్పారు.

భారత్‌పై విసుర్లు

శ్వేతసౌధం నుంచి చేసిన ప్రసంగంలో ట్రంప్ మరోసారి భారత్ విధిస్తున్న అధిక టారిఫ్‌లను ప్రస్తావించారు. 'భారత్ చాలా చాలా కఠినంగా ఉంటోంది. అవును చాలా చాలా కఠినంగా. ప్రధాని ఇటీవలే మన దేశంలో పర్యటించి వెళ్లారు. ఆయన నాకు చాలా గొప్ప స్నేహితుడు. మీరు నాకు స్నేహితులే కానీ మమ్మల్ని సరిగా చూడడం లేదని నేను ఆయనకు చెప్పాను. వారు మాపై 52 శాతం సుంకం విధిస్తున్నారు. మీరు ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. చాలా సంవత్సరాలుగా...దశాబ్దాలుగా మేము వారిపై ఎలాంటి సుంకాలు విధించడం లేదు. ఏడు సంవత్సరాల క్రితం మాత్రమే...నేను అధికారంలోకి వచ్చినప్పుడు చైనాతో ప్రారంభించాను' అని అన్నారు. ఇతర దేశాల మోటారు సైకిల్స్‌పై తాము 2.4 శాతం టారిఫ్ విధిస్తే భారత్ మాత్రం 70 శాతం విధించిందని చెప్పారు. కాగా ట్రంప్ ప్రకటనపై భారత్ ఇప్పటి వరకూ అధికారికంగా స్పందించలేదు.

వాణిజ్య లోటును తగ్గిస్తాయి

తాజాగా విధించిన సుంకాలు తమ వాణిజ్య లోటును తగ్గిస్తాయని ట్రంప్ ప్రభుత్వం చెబుతోంది. గతంలో సుంకాల నుండి మినహాయించిన స్టీల్, అల్యూమినియం, మోటారు వాహనాలను తాజాగా టారిఫ్ పరిధిలో చేర్చారు. ప్రతి దేశానికీ కనీస బేస్‌లైన్ టారిఫ్‌ను పది శాతంగా నిర్ణయించినప్పటికీ అనేక దేశాలపై దాని కంటే ఎక్కువగానే సుంకాలు విధించారు. చైనా దిగుమతులపై మొత్తంగా 54 శాతం సుంకం వేశారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్ ఉత్పత్తులపై పది శాతం టారిఫ్ మాత్రమే విధించారు. కెనడా, మెక్సికోలను ప్రస్తుతానికి ప్రతీకార సుంకాల నుంచి మినహాయించినా, ఆ దేశాల నుండి దిగుమతి అయ్యే వస్తువులపై మరో ఎగ్జిక్యూటి



వ్ ఆర్డర్ ద్వారా పాతిక శాతం టారిఫ్ విధించారు. అమెరికా విధించిన టారిఫ్‌లపై కెనడా, ఈయూ, చైనా తీవ్రంగా స్పందించాయి. తాము కూడా అదే విధంగా అధిక సుంకాలతో సమాధానం చెబుతామని స్పష్టం చేశాయి.

ఎగుమతిదారుల ఆందోళన

భారత ఉత్పత్తులపై అమెరికా 26 శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో దేశీయ ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని (బీటీఏ) త్వరగా కుదుర్చుకొని తమకు ఊరట కల్పించాలని వారు కేంద్రాన్ని కోరారు. 'అమెరికా విధించిన సుంకాలు సవాళ్లు విసురుతున్నాయి. అయితే ఇతర దేశాలతో పోలిస్తే మనకు కొంత సానుకూలత కన్పిస్తోంది. ఉదాహరణకు వియత్నాం, చైనా, ఇండోనేషియాపై అమెరికా అధిక టారిఫ్ విధించింది. కీలక పోటీదారులైనవియత్నాం, చైనా, ఇండోనేషియా, బంగ్లాదేశ్, శ్రీలంక, మయన్మార్ కంటే మనం మెరుగైన స్థితిలోనే ఉన్నాము. దుస్తులు, రత్నాలు-ఆభరణాలు, తోలు, ఎలక్ట్రానిక్స్, రసాయనాలు, ప్లాస్టిక్స్, ఫర్నీచర్ వంటి కొన్ని రంగాల నుండి ఇతర దేశాలకు ఎగుమతులు జరగవచ్చు. భారత్, అమెరికా మధ్య బీటీఏ సకాలంలో కుదిరితే దేశీయ ఎగుమతిదారులకు కొంత ఊరట లభిస్తుంది' అని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్టర్స్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌ఐఈఓ) డైరెక్టర్ జనరల్, సీఈఓ అజయ్ సహాయ్ తెలిపారు. సుంకాల కారణంగా అమెరికాకు ఇంజినీరింగ్ ఎగుమతులు తగ్గవచ్చునని ఈఈపీసీ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అదిప్ మిత్రా చెప్పారు. మన దేశం నుండి ఎగుమతి అయ్యే ఉక్కు, ఉక్కు ఉత్పత్తులు, అల్యూమినియం-దాని ఉత్పత్తులు, ఆటో విడిభాగాలు, ఎలక్ట్రికల్ యంత్రాలు-సామగ్రి, పారిశ్రామిక యంత్రాలకు బాగా దెబ్బ తగులుతుందని ఆయన అన్నారు. ఈ పరిస్థితులలో ఈయూ, బ్రిటన్, కెనడా, జీసీసీతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని సూచించారు. ఆసియా నుండి అమెరికాకు జరుగుతున్న దుస్తులు, జౌళి సరఫరాలకు విఘాతం కలుగుతుందని కాటన్ టెక్స్‌టైల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిద్ధార్థ రాజగోపాల్ చెప్పారు. ఈ ఉత్పత్తులు అనతి కాలంలోనే దక్షిణ అమెరికాతో పాటు యూరప్, టర్కీ ప్రాంతాలకు ఎగుమతి అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. కాగా సుంకాల భారాన్ని ఎలాగొలా తట్టుకుంటామని బియ్యం ఎగుమతిదారులు చెబుతున్నారు. అమెరికాలో బియ్యాన్ని వాడే వారిలో ఎక్కువ మంది అక్కడ నివసిస్తున్న భారతీయులేనని వారు గుర్తు చేశారు.

అమెరికాలోనూ పెరగనున్న ధరలు

ట్రంప్ ప్రభుత్వం విధించిన సుంకాల కారణంగా విదేశాలపై పడే ప్రభావం ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేము కానీ అమెరికాలో మాత్రం కొన్ని వస్తువుల ధరలు పెరగబోతున్నాయి. ఆటో దిగుమతులపై ట్రంప్ గతంలోనే పాతిక శాతం సుంకంప్రకటించారు. దానితో పాటు దిగుమతి చేసుకునే వస్తువులపై మరో 10 శాతం సుంకం విధిస్తారు. అమెరికాలో ఉత్పత్తి అవుతున్న కొన్ని వాహనాలలో ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకున్న విడిభాగాలు కూడా ఉన్నాయి కాబట్టి వాటిపై టారిఫ్ ప్రభావం పడుతుంది. అంటే కార్ల కొనుగోలు ధరలు పెరుగుతాయన్న మాట. ఇక అమెరికాలోని స్టోర్స్‌లో అమ్మే దుస్తులు, బూట్లు ఎక్కువగా ఇతర దేశాలలో...ముఖ్యంగా చైనా, వియత్నాం, బంగ్లాదేశ్‌లో తయారైనవే. ఈ మూడు దేశాల పైన ట్రంప్ ప్రతీకార టారిఫ్‌లు విధించినందున వాటి ధరలు కూడా పెరుగుతాయి. ఇటాలియన్, ఫ్రెంచ్ వైన్లు, స్కాటిష్ విస్కీ ధరలు కూడా పెరగవచ్చు, ఇవి ఎక్కువగా యూరోపియన్ యూనియన్, బ్రిటన్ నుండి దిగుమతి అవుతున్నాయి. ట్రంప్ ప్రభుత్వం సుంకాలు విధించిన బ్రెజిల్, కొలంబియా నుండి అమెరికాకు కాఫీ, చాక్లెట్లు దిగుమతి అవుతున్నాయి. కాబట్టి వాటి ధరలూ పెరుగుతాయి. మెక్సికో నుండి దిగుమతి అవుతున్న అవకాడో ధరలు కూడా పెరుగుతాయి. అమెరికాకు ముడి చమురును సరఫరా చేసే దేశాలలో కెనడాదే ప్రథమ స్థానం. దానిపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించడంతో దాని ధరలు కూడా పెరగబోతున్నాయి.

హెచ్‌సీయూ భూముల్లో పనులు ఆపండి

(మొదటిపేజీ తరువాయి)

హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)కు సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ నివేదిక వచ్చాక.. 3.45 గంటలకు విచారణ చేపడతామని పేర్కొంది. ఈ వివాదంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు బదులిస్తూ హైకోర్టులో జరిగే విచారణపై తాము ఎలాంటి 'స్టే' ఇవ్వడం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది.

అది అటవీ ప్రాంతం కాదు :సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్

మధ్యాహ్నం 3:48 గంటలకు మరోసారి ఈ సుమోటో రిట్ పిటిషన్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వ తరపు సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపిస్తూ... ప్రస్తుతం పనులు జరుగుతోన్న ప్రాంతం అటవీ ప్రాంతం కాదన్నారు. 30 ఏండ్లుగా ఆ భూమి వివాదంలో ఉందని తెలిపారు. అటవీ భూమి అని ఆధారాలు లేవని కోర్టుకు నివేదించారు. ఈ వాదనలతో ధర్మాసనం విభేదించింది. అటవీ ప్రాంతం కాకపోయినా... చెట్లను నరికేయడానికి అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. 'అడవి కాకపోయినా, చెట్లను నరికివేయడానికి అనుమతి పొందారా?. కేవలం 2, 3 రోజుల్లో 100 ఎకరాల్లో చెట్ల నరికివేత తీవ్రమైంది. ఎవరు ఎంత స్థాయిలో ఉన్నా... చట్టానికి అతీతంగా కాదు.' అని జస్టిస్ గవాయి వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై ఇప్పటికే దాఖలైన పిటిషన్ పై విచారణ జరుగుతుందని గుర్తు చేశారు. మరోవైపు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతోన్న విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారని విద్యార్థుల తరపు సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర నారాయణ్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.



చెట్ల నరికివేతపై దారుణం

హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) నివేదికలో పొందుపరిచిన చెట్ల నరికివేతపై ధర్మాసనం దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. 'పెద్ద సంఖ్యలో చెట్లను నరికివేసి, భారీ యంత్రాలను ఉపయోగించి వందలాది ఎకరాల విస్తీర్ణాన్ని అస్తవ్యస్తం చేశారు. ఈ విధ్వంస కాండ వల్ల నెమళ్ళ, జింకలు ఈ ప్రాంతం నుంచి పారిపోయినట్టు చూపించే చిత్రాలు రిజిస్ట్రార్ నివేదికలో ఉన్నాయి. దీనికి తోడు అక్కడ ఒక చెరువు కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన ప్రకారం.. ఈ ప్రాంతంలో అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉంది' అని వ్యాఖ్యానించింది. అటవీ భూములు గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీలను ఏర్పాటు చేయకపోతే, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని మార్చి 4న కోర్టు తన ఉత్తర్వులో పేర్కొన్నట్టు గుర్తు చేసింది. అలాగే తెలంగాణ రాష్ట్రం అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీ ఏర్పాటైన విషయాన్ని ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో ఆ దిశలో అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ఇంకా ప్రారంభం కానప్పుడు, చెట్లను నరికివేయడం ఏంటని కోర్టు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు, మరే విధమైన కార్యకలాపాలు చేపట్టకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో అండర్ రూల్స్ 61 ఆఫ్ 1923 లోబడి నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఆరు నెలల్లో ఈ కమిటీ రిపోర్ట్ సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

16 లోపు అఫిడవిట్ దాఖలు చేయండి

అలాగే కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని సందర్శించి ఈ నెల 16 లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందులో అమికస్ క్యూరీ పరమేశ్వర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని ఐదు అంశాలు ప్రస్తావించింది. 'ఆరోపించబడిన అటవీ ప్రాంతం నుంచి చెట్లను తొలగించడం వంటి అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టాల్సిన అవసరం ఏంటి?, ఈ కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ శాఖ నుంచి అనుమతి పొందిందా?, చెట్ల నరికివేత కోసం ఫారెస్ట్ అధికారుల నుంచి అవసరమైన అనుమతులు, మరేదైనా స్థానిక చట్టాల ద్వారా అనుమతి తీసుకున్నారా? , మార్చి 15న అటవీ భూమి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో (ఆదేశాల్లో పేర్కొన్న) అధికారులు పెట్టాల్సిన అవసరం ఏంటి?, చివరగా నరికివేయబడిన చెట్లతో రాష్ట్రం ఏం చేస్తోంది?' అనే ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని సీఎస్‌ను ఆదేశించింది. తమ ఆదేశాలను అమలు చేయకపోతే, సీఎస్ వ్యక్తిగతంగా బాధ్యులవుతారని స్పష్టం చేసింది.



ప్రజలు కదులుతున్నారు!

ఎన్నికల్లో ప్రతిఫలించేలా చేయడమే సవాల్

సీతారాం ఏచూరి నగర్ (మదురై) నుంచి నవతెలంగాణ ప్రతినిధి

పశ్చిమబెంగాల్‌లో నిరంతరాయంగా చేస్తున్న పోరాటాల కారణంగా ప్రజలు కదులుతున్నారని, ఆందోళనల్లోకి వస్తున్నారని, అయితే, ఈ బలాన్ని, పెరుగుతున్న మద్దతును ఎన్నికలలో ప్రతిఫలింప జేయడమే పార్టీ ముందున్న సవాల్ అని పశ్చిమ బెంగాల్ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు, పత్రికా రచయిత దేబాశిష్ చక్రవర్తి అన్నారు. మహాసభ ప్రాంగణంలో ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ఇంటర్వ్యూ వివరాలు క్లుప్తంగా...

బెంగాల్‌లో ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంది?

బెంగాల్ రాజకీయాల్లో ముఖ్యమైన మార్పులు చోటుచేసుకోలేదని మా రాష్ట్ర సదస్సు విశ్లేషించింది. అయినప్పటికీ, స్వతంత్ర శక్తిని పెంచుకునేందుకు పార్టీ నిరంతర పోరాటాలు చేస్తోంది. ప్రజలకు సంబంధించిన ప్రతి అంశంలోనూ జోక్యం చేసుకుంటోంది. పార్టీ సంస్థాగత పునర్నిర్మాణం ఎక్కువ జిల్లాల్లో జరిగింది. అక్కడ పోరాటాల్లో ప్రాతినిధ్యం కూడా బాగా పెరిగింది. తక్షణ మార్పు సాధ్యపడక పోయినా, ఐదేండ్ల కిందటితో పోల్చితే ఇప్పుడు బెంగాల్‌లో పరిస్థితి మెరుగైందని స్పష్టంగా చెప్పవచ్చు.

టీఎంసీ, బీజేపీల వైఖరి ఎలా ఉంది?

బీజేపీ తణమూల్ కాంగ్రెస్ పరస్పరం బలాన్ని పెంచుకునే విధంగా పని చేస్తున్నాయి. హిందువుల ప్రయోజనాలను కాపాడేది తామే అని బీజేపీ చెబుతోంది. ముస్లింల రక్షకురాలు తానేనని మమతా బెనర్జీ చెబుతున్నారు. ఈ రెండు పార్టీలు కేవలం రాజకీయంగానే కాకుండా మతపరంగా కూడా విభజన సష్టిస్తున్నాయి.

సీపీఐ(ఎం) ఎలా పనిచేస్తోంది?

వర్గ పోరాటాల ద్వారా బలాన్ని తిరిగి సీపీఐ(ఎం) సాధించుకుం టోంది. వలస కార్మికులు, గిగ్ వర్కర్ల వంటి విభాగాల్లో కూడా పోరాటాలు చేపడుతున్నాం. ఉత్తర బెంగాల్ నుంచి కోల్‌కతా వరకు డీవైఎఫ్ఐ నిర్వహించిన 2000 కిలోమీటర్ల "ఇన్సాఫ్ యాత్ర"కు మంచి ఆదరణ లభించింది. బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన యువజన ర్యాలీ, ఆర్జీ కర్ లైంగికదాడి కేసుపై ప్రదర్శనలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం తదితర సంఘటనలు బెంగాల్‌లో పెరుగుతున్న బలానికి సంకేతాలు.

కార్యకర్తలపై ఒత్తిడి ఉందా?

సీపీఐ(ఎం) మద్దతుదారులు కూడా బెదిరింపుల కారణంగా ఎడతెరిపిలేని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. వర్గ పోరాటాలను మతపరంగా విభజించి దుర్బలపరిచే ప్రయత్నం బీజేపీ, తణమూల్ రెండు పార్టీలు సమానంగా చేస్తున్నాయి. అయితే, దీనిని ప్రజలు గుర్తిస్తున్నారు.

మేధావులు ఎవరి వైపు ఉన్నారు?

ఒక సమయంలో సీపీఐ(ఎం) నుంచి మేధావులు, కళాకారులు దూరమైన విషయం నిజమే. వారు ఇప్పుడు మళ్లీ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారు. తృణమూల్ బెదిరింపులను లెక్కచేయకుండా, మమతా ప్రభుత్వంలోని అవినీతి, మతవివక్షను ఎండగడుతూ "మాయానగర్ (వన్స్ అపాన్ ఎ టైమ్ ఇన్ కోల్‌కతా)" అనే సినిమా ఇటీవల విడుదలైంది. విభజన కాలంలో తీవ్ర మత విభేదాలను కాపాడగలిగింది కేవలం 1950ల నుంచి కమ్యూనిస్టులు నిర్వహించిన రాజకీయ, సాంస్కృతిక పోరాటాలే అన్న విషయాన్ని మేధావులు గుర్తు చేసుకుంటున్నారు. వామపక్షం అధికారంలో ఉన్న సమయంలో మత కలహాలు చోటు చేసుకోని విషయాన్ని కూడా వారు ప్రస్తావిస్తు న్నారు. బెంగాల్‌లో ముస్లింలు గెలిచినట్లయితే, వారిని శాసనసభ నుంచి గెంటి వేస్తామని బీజేపీ నాయకులు ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది.

'విశ్వ గురువు' పెదవి విప్పాలి!

ట్రంప్ టారిఫ్ బాంబు'పై బృందాకరత్

వక్ఫ్ బిల్లును ప్రతిఘటిస్తాం



మీడియా సమావేశంలో బృందాకరత్, అరుణ్

సీతారాం ఏచూరి నగర్ నుంచి నవతెలంగాణ ప్రతినిధి

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మన దేశంపై అమానుషంగా వేసిన టారీఫ్‌బాంబ్‌పై 'విశ్వగురువు'గా చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్రమోడీ మౌనం ఎందుకు పాటిస్తున్నారని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ ప్రశ్నించారు. సీపీఐ(ఎం) అఖిలభారత 24వ మహాసభ సందర్భంగా మదురైలోని సీతారాంఏచూరి నగర్ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ట్రంప్ విధించిన టారీఫ్‌ల భారంపై మోడీ తక్షణం పెదవి విప్పి మాట్లాడాలని డిమాండ్ చేశారు. అమెరికా దిగుమతులు చేసుకునే భారతీయ ఉత్పత్తులపై 26శాతం అదనపు పన్ను విధించడం ద్వారా ట్రంప్ ప్రభుత్వం భారతదేశంపై వాణిజ్య యుద్ధాన్ని ప్రకటించినట్లైందని ఆమె అన్నారు. దేశంపై తీవ్ర ప్రభావం చూపే ఈ చర్యపై ఏం చేయనుందో కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని ఆమె కోరారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై ట్రంప్ ప్రభుత్వం ఇదే రకమైన యుద్ధం చేస్తోందని, ఈ చర్యలను ఆ దేశాల ప్రభుత్వాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని చెప్పారు. నామమాత్రపు చర్చకూడా జరపకుండా, పూర్తి ఏకపక్షంగా ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యపై 'ఎందువల్ల... ఏ కారణం చేత' విశ్వగురువు నేతృత్వంలోని భారత ప్రభుత్వం పెదవి విప్పడం లేదని ఆమె ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ మౌనం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని చెప్పారు. తమను తాము జాతీయవాదులుగా చెప్పుకునే ప్రభుత్వ పెద్దలు ఆచరణలో అమెరికాకు అడుగడుగునా దాసోహం అంటారనడానికి ఇది నిదర్శనమని అన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వం లోని బీజేపీ ప్రభుత్వ అసలుల రంగు ట్రంప్ టారీఫ్‌లతో దేశ ప్రజల ముందు బట్టబయలైందని చెప్పారు. ఈ అంశంతో పాటు లోక్‌సభలో ఉన్న మంద బలంతో మోడీ ప్రభుత్వం బలవంతంగా ఆమోదింప చేసుకున్న వక్ఫ్ సవరణ బిల్లు అంశం కూడా మహాసభలో చర్చకు వచ్చినట్టు చెప్పారు. ఈ బిల్లును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు ఆమె తెలిపారు. మోడీ ప్రభుత్వ ఈ చర్య రాజ్యాంగంపై నేరుగా దాడి చేయడంగా ఆమె అభివర్ణించారు. ముస్లిం మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన ఈ సవరణ బిల్లును ఉపసంహరించుకు నేంత వరకు తాము నిరంతరం పోరాటం చేస్తామని ఆమె చెప్పారు. లోక్‌సభలో తమ పార్టీ సభ్యులు దీనికి వ్యతిరేకంగా పోరాడారని, ఇతర ప్రతిపక్ష పార్టీల సభ్యులు కూడా వ్యతిరేకించారని అయినా మంద బలంతో ప్రభుత్వం ఆమోదింప జేసుకుందని చెప్పారు. రాజ్యసభలో ఏం జరుగనుందో చూడాలని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్రాల స్థాయిలో కూడా తాము పోరాటం చేస్తామని, ఇతర పార్టీలు కూడా కలిసి రావాలని కోరారు.

ఆదివాసీలపై...

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అనేక రాష్ట్రాల్లో ఆదివాసీలపై దాడులను పెంచుతోందని బృందాకరత్ చెప్పారు. ఒకరకంగా ఆదివాసీలపై యుద్ధం జరుగుతోందన్నారు. అడవి బిడ్డల జీవనాధారాన్ని నాశనం చేసి, కార్పొరేట్లకు, అంతర్జాతీయ సంస్థలకు భూములను కట్టబెట్టేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. వాతావరణ మార్పులను కూడా ఆదివాసీల భూములను కబ్జా చేయడానికి వాడుకుంటున్నారని అన్నారు.

మహాసభ గురించి...

మహాసభకు దేశం నలుమూలల నుంచి 729 మంది ప్రతినిధులు, 79 మంది పరిశీలకులు హాజరైనట్టు బృందాకరత్ చెప్పారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ మహాసభలో రాజకీయ సమీక్షా నివేదిక, రాజకీయ తీర్మానం, వాటికి ప్రతినిధుల నుంచి వచ్చిన సవరణలపై చర్చ జరుగుతుందన్నారు. గత మూడు సంవత్సరాల్లో పార్టీ అమలు చేసిన రాజకీయ వ్యూహాలు, రాబోయే మూడేండ్లలో పాటించాల్సిన వ్యూహాల గురించి ఈ సమావేశాల్లో ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా అకస్మాత్తుగా చోటుచేసుకున్న పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం గురించి ఆమె ప్రస్తావించారు. నిరంతరాయంగా ఏచూరి చేసిన కృషి వల్ల ప్రతినిధులు పార్టీని బలోపేతం చేయడానికి సజనాత్మకంగా. అంకితభావంతో చర్చిస్తున్నారని చెప్పారు. పార్టీ ప్రధానకార్యదర్శి లేకుండా మహాసభ జరగడం ఇదే మొదటిసారని, ఆయన స్ఫూర్తితో పార్టీ నాయకత్వంతో పాటు శ్రేణులన్నీ కొంత కాలంగా మహాసభ విజయవంతం చేయడానికి కృషి చేశారని తెలిపారు. సీపీఐ(ఎం) పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేసే పార్టీ అని, అందుకే మహాసభ ప్రారంభానికి రెండు నెలల ముందే పార్టీకి చెందిన అన్ని స్థాయిల్లో రాజకీయ, వ్యూహాత్మక ఎత్తుగడల తీర్మానం పై చర్చలు జరిగాయని ఈ తీర్మానానికి 3,424 సవరణలు, 84 అభిప్రాయాలు వచ్చాయని, వాటిలో 133 సవరణలను ఆమోదించినట్టు చెప్పారు.

మతోన్మాదంతో పాటు కులతత్వం కూడా...

హిందూత్వ శక్తులు, కార్పొరేట్ సంస్థల సహాయంతో బీజేపీ దేశ ప్రజలను విభజించే కుట్ర చేస్తోందని బృందాకరత్ అన్నారు. మూడు పర్యాయాలు కేంద్రంలో అధికారంలో ఉండటంతో మతోన్మాదంతో పాటు, ప్రభుత్వ వ్యవస్థలో కులతత్వాన్ని కూడా పెంచుతోందని చెప్పారు. మనుస్మృతిని ప్రాతిపదికగా చేసుకుని పాలన సాగించేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమగ్ర పోరాటం అవసరమని చెప్పారు. ఈ శక్తులను ఓడించేందుకు కేవలం ఎన్నికల పోరాటం చేయడం సరిపోదని, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లోనూ పోరాడాల్సిన అవసరం ఉందని బృందాకరత్ చెప్పారు. దీనికోసం దేశవ్యాప్తంగా వామపక్ష శక్తులు బలపడటంతో పాటు, సీపీఐ(ఎం) సొంత బలాన్ని గణనీయంగా పెంచుకోవాల్సి ఉందని అన్నారు. మే 20వ తేదీ కేంద్ర కార్మిక సంఘాలు చేస్తున్న ఒక్కరోజు సమ్మెకు మద్దతు తెలుపుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీ, సంఘ్ పరివార్ చేస్తున్న మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేయాలని చేసిన తీర్మానాలను గురువారం నాడు మహాసభ ఆమోదించినట్టు చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు అరుణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. కనకరాజ్ కూడా పాల్గొన్నారు.

యువతే లక్ష్యం

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు కె.బాలకృష్ణన్



ప్రకాశ్‌కరత్‌తో స్టాలిన్



సీతారంం ఏచూరి నగర్ (మదురై) నుంచి నవతెలంగాణ ప్రతినిధి

దేశ రక్షణ, అంతరాల నిర్మూలన లక్ష్యంగా యువతరాన్ని కదిలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు కె. బాలకృష్ణన్ అన్నారు. సీపీఐ(ఎం) అఖిలభారత మహాసభ సంద ర్భంగా మదురైలోని సీతారాం ఏచూరినగర్ (తముక్కం గ్రౌండ్)లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడు లోని రెండు కోట్ల మంది యువతను ఆకర్షించడానికి మహాసభ నిర్వహణ ఉపయోగ పడుతుందని చెప్పారు. 'తమిళనాడులో కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావం నుంచి అనేక దాడులు, అణచివేతను ఎదుర్కొంది. కాంగ్రెస్ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించినప్పటికీ, కమ్యూనిస్టులు అపారమైన త్యాగాలు చేశారు. అంతే కాదు. అణచివేతను, వివక్షను వ్యతిరేకించారు' అని అన్నారు. అందుకే బ్రిటిష్ సామ్రాజ్య వాదం కమ్యూనిస్టులపై తీవ్రమైన దాడి చేసిందని తెలిపారు. 'అది వార్తాపత్రికలను జప్తు చేసింది. ట్రేడ్ యూనియన్, రైతు సంఘంపై తీవ్రమైన అణచివేతను ప్రారంభించింది. అనేక కుట్ర కేసులను పెట్టింది.' అని అన్నారు. వాటన్నింటినీ అధిగమించి కమ్యూనిస్టు ఉద్యమం దేశంలో బలంగా పెరిగిందని చెప్పారు. "దేశ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టులు అపారమైన త్యాగాలు చేశారు. స్వాతంత్ర్యం తర్వాత కూడా, ప్రజల ప్రాథమిక హక్కులు, షెడ్యూల్డ్ కులాలు, గిరిజనులు, రైతులు , వ్యవసాయ కార్మికుల హక్కులు, సమాజంలో ప్రబలంగా ఉన్న అంటరానితనం యొక్క దురాగతాలు, మహిళలపై హింస వంటి వివిధ సమస్యల కోసం మేము పోరాడుతూనే ఉన్నాము. ఫలితంగా మేము తీవ్రమైన అణచివేతను ఎదుర్కొన్నాము. కమ్యూనిస్ట్ పార్టీని నాశనం చేయడానికి ప్రభుత్వాలు వివిధ ప్రయత్నాలు చేశాయి. కుట్ర కేసులు నమోదు చేశారు.' అని చెప్పారు. "వాటినన్నింటినీ అధిగమించి మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ ఎదుగుతోంది" అని ఆయన అన్నారు. 'వెణ్మనీలో 44 మంది వ్యవసాయ కార్మికులను సజీవంగా తగలబెట్టారు. వరి కుట్ర కేసు, మదురై కుట్ర కేసు, చెన్నై కుట్ర కేసు. తంజావూరు కుట్ర కేసుతో సహా అనేక కుట్ర కేసులు పెట్టారు. జైలు లోపల కమ్యూనిస్టులపై, పోలీసులు, రౌడీలు తీవ్ర దాడులు చేశారు. ఇవన్నీ చేయడం ద్వారా కమ్యూనిస్ట్ పార్టీని నాశనం చేయవచ్చని ఆనాటి పాలకులు భావించారు. కానీ, వీటి కారణంగానే తమిళనాడులో కమ్యూనిస్ట్ ఉద్యమం బలమైన సంస్థగా ఉద్భవించింది" అని కె. బాలకష్ణన్ చెప్పారు. "ఈ రోజు దేశంలో బీజేపీకి వ్యతిరేకంగా అనేక రాజకీయ విధులు నిర్వర్తించాల్సి ఉంది. అదే విధంగా తమిళనాడులో 2కోట్లకుపైగా యువతను సామాజికంగా స్పహలోకి తీసుకు రావడాన్ని కూడా మేము లక్ష్యంగా స్వీకరిస్తాం.' అని ఆయన అన్నారు. 'నేడు యువతలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వారు ప్రతిభావంతులు. వారు టెక్నాలజీలో ముందుకు పోతున్నారు. ఇవి అనేక రకాల విజయాలను సష్టిస్తాయి. అదే సమయంలో వారిలో కులం, మతం, ఇతర సంకుచిత భావాలను జొప్పించే ప్రయత్నాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. వీటిని ప్రతిఘటిస్తాం. యువతలో సమత, మమతా భావాలను వెలికితీస్తాం. యువశక్తిని పూర్తిగా ఆవిష్కరించడం ద్వారా కుల, మత, తదితర విచ్ఛిన్న భావాలను అధిగమించి, సమాజాన్ని సంరక్షించే నవతరంగా వారిని మారుస్తాం.' అని కె. బాలకృష్ణన్ చెప్పారు.



డీ లిమిటేషన్‌పై సదస్సులో ప్రసంగిస్తున్న తమిళనాడు సీఎం స్టాలిన్ వేదికపై విజయన్, కారత్



సీఎంల మాటామంతి



అఖిల భారత మహాసభల్లో తెలంగాణ ప్రతినిధి బృందం

క్లిక్... క్లిక్ కె.ఎస్.హరి



చర్చల్లో తెలంగాణ ప్రతినిధులు





తీర్మానాలకు ఆమోదం తెలుపుతున్న డెలిగేట్స్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

భారత్‌కు టారిఫ్‌ల ముప్పు

- ఎగుమతులకు దెబ్బ
- జీడీపీ అర శాతం పడిపోవచ్చు
- వ్యవసాయంపైనా ప్రభావం
- మార్కెట్లకు నష్టాలు
- పరిశీలిస్తున్నామన్న వాణిజ్యమంత్రిత్వ శాఖ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత సన్నిహితుడినని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్‌పై టారిఫ్‌ల పిడుగు వేశారు. ఈ దెబ్బతో భారత్‌కు చెందిన అనేక రంగాలు ప్రతికూలతను ఎదుర్కొనున్నాయి. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ, అభరణాలు, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాల ఎగుమతులు తీవ్ర ముప్పును ఎదుర్కొనున్నాయని ఆ రంగం నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తోన్నారు. మరోవైపు సుంకాలతో భారత జీడీపీ అర శాతం పడిపోనుందని హెచ్చరిస్తోన్నారు. ఏప్రిల్ 2న భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్టు అమెరికా ప్రకటించింది. ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయనుందనే విశ్లేషణలు, హెచ్చరికలు ఊపందుకున్నాయి.

అమెరికా ప్రతీకార టారిఫ్‌లతో చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఎగుమతులు తీవ్రంగా పడిపోవచ్చని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఇఓ) ప్రెసిడెంట్ ఎస్‌సి రాల్హన్ అన్నారు. 10 శాతం వరకు సుంకాలు ఫర్వాలేదని, అంతకు మించి పెంచడం ద్వారా ఇబ్బందులు ఎదురుకానున్నాయన్నారు. అమెరికా మార్కెట్లో భారతీయ ఉత్పత్తుల డిమాండ్‌పై టారిఫ్‌ల ప్రభావం కచ్చితంగా ఉంటుందన్నారు. దిగుమతి సుంకాలపై అనిశ్చితి వల్ల ఇప్పటికే కొనుగోలుదారులు కొత్త ఆర్డర్లు ఇవ్వడాన్ని తాత్కాలికంగా నిలిపివేశారన్నారు. ప్రభుత్వమే చొరవ తీసుకుని పరిస్థితిని సరిదిద్దాలని, టారిఫ్‌ల సమస్యను ఎదుర్కొనడంలో ఎగుమతిదార్లకు మద్దతుగా నిలవాలని రాల్హన్ కోరారు.

భారత ఆర్థిక వ్యవస్థను యుఎస్ సుంకాలు దెబ్బతీయనున్నాయని ఇవై చీఫ్ పాలసీ అడ్వైజర్ డికె శ్రీవాస్తవ హెచ్చరించారు. వీటితో భారత జీడీపీ 50 బేసిస్ పాయింట్లు తగ్గి 6 శాతానికి పరిమితం కావొచ్చని విశ్లేషించారు. అదే విధంగా అమెరికాకు చేసే ఎగుమతుల్లో 2-3 శాతం క్షీణత ఉండొచ్చన్నారు."ట్రంప్ టారిఫ్‌ల వల్ల వ్యవసాయ రంగ సంబంధిత ఎగుమతులపై అత్యధిక ప్రభావం పడొచ్చు. భారత రొయ్యలు, ఇతర సముద్ర ఆహార ఉత్పత్తులకు అమెరికా ప్రధాన దిగుమతిదారుగా ఉంది. 2024లో అమెరికాకు చేపలు, ఇతర ప్రాసెస్డ్ సీఫుడ్ ఎగుమతుల విలువ 2.58 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇప్పుడు తాజా సుంకాల వల్ల అక్కడి మార్కెట్‌లో వీటి ధరలు పెరుగుతాయి. దీంతో డిమాండ్ పడిపోనుంది." అని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) పేర్కొంది. అదే విధంగా డెయిరీ ఉత్పత్తులపై టారిఫ్‌లు 38.23 శాతానికి చేరడంతో అక్కడ వెన్న, నెయ్యి, పాలపొడి ధరలు పెరుగుతాయి. దీంతో పాటు ప్రాసెస్డ్ ఫుడ్, చక్కెర, కోకో ఎగుమతులపై ప్రభావం పడనుంది.

అభరణాలపై..

భారత ఎగుమతుల్లో అభరణాలు కీలక వాటా కలిగి ఉన్నాయి. ప్రతీ ఏడాది అమెరికాకు భారత్ నుంచి ఏటా 11.88 బిలియన్ డాలర్ల విలువైన బంగారం, వెండి, వజ్రాభరణాలు ఎగుమతి అవుతున్నాయి. వీటిపై 13.32 శాతానికి చేరనున్న సుంకంతో భారత ఉత్పత్తులు అమెరికాతో పోటీ పడలేవు. దీంతో ఈ రంగంలోని ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉంది. భారత మొత్తం టెక్స్‌టైల్ ఎగుమతుల్లో అమెరికా వాటా 28 శాతంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 9.6 బిలియన్ డాలర్ల విలువైన దుస్తులు, ఇతర టెక్స్‌టైల్ ఫ్యాబ్రిక్స్ ఎగుమతయ్యాయి. వీటిపైనా ప్రతికూల ప్రభావం పడనుంది.

చెప్పులనూ వదల్లేదు..

పాదరక్షల పరిశ్రమ పైనా సుంకాల ప్రభావం తీవ్రంగా పడనుందని తెలుస్తోంది. 457.66 మిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు అమెరికాకు ఎగమతి అవుతున్నాయి. వీటిపైనా సుంకాలను 15.56 శాతం మేర పెంచడంతో ఈ రంగం దిగాలు పడనుంది. 2024లో 14.39 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేస్తోన్నాము. ఈ రంగంపైనా టారీఫ్‌లను పెంచడంతో అక్కడ భారత ఉత్పత్తులు ప్రియం కావడంతో ప్రజలు కొనుగోళ్లను తగ్గించనున్నారు. అంతిమంగా భారత్‌లోని తయారీపై, విదేశీ మారకంపై ప్రభావం పడనుంది.

యూఎస్‌తో చర్చిస్తున్నాం : వాణిజ్య మంత్రిత్వ శాఖ

అమెరికా పెంచిన సుంకాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 9 నుంచి అమల్లోకి రానున్న అదనపు 26 శాతం పన్ను టారిఫ్‌లను ఎలా అమలు చేస్తోరో విశ్లేషిస్తున్నామని పేర్కొంది. ఎగుమతిదారులు, పారిశ్రామిక వర్గాలు, ఇతర వాటాదారులను అభిప్రాయాలను సేకరిస్తున్నామని వెల్లడించింది. అమెరికా నూతన వాణిజ్య విధానం వల్ల కొత్త అవకాశాలను అధ్యయనం చేస్తోన్నామని తెలిపింది. ఈ పన్నులపై అమెరికా వాణిజ్య బృందాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నట్లు వెల్లడించింది.

మార్కెట్లకు నష్టాలు

ట్రంప్ టారీఫ్‌లు భారత మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో స్టాక్స్‌లో అమ్మకాలు నెలకొన్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ గురువారం ఉదయం నష్టాల్లో ప్రారంభమై.. తుదకు 322 పాయింట్లు కోల్పోయి 76,295కు పడిపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 82 పాయింట్ల నష్టంతో 23,250 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో టిసిఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ షేర్లు అధిక నష్టాలు చవి చూసిన వాటిలో ఉన్నాయి. మరోవైపు పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.

బిజినెస్

మూడేండ్లు రూ.1300 కోట్ల పెట్టుబడులు

- రెట్టింపు ఆదాయం లక్ష్యం
- బిర్లానూ సీఈఓ అక్షత్ సేత్ వెల్లడి

నవ తెలంగాణ - హైదరాబాద్

సికె బిర్లా గ్రూప్‌లో భాగమైన నిర్మాణ రంగ మెటీరియల్స్ సొల్యూషన్స్ విభాగం బిర్లానూ లిమిటెడ్ వచ్చే మూడేండ్లలో రూ.1300 కోట్ల పెట్టుబడుల వ్యయం చేయనున్నట్లు వెల్లడించింది. గురువారం హైదరాబాద్‌లో బిర్లానూ సీఈఓ అక్షత్ సేత్ మీడియాతో మాట్లాడుతూ.. అదే సమయంలో కంపెనీ ఆదాయాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సంస్థను బిలియన్ డాలర్లకు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. పైపులు, నిర్మాణ రంగంలో ఉపయోగించే రసాయనాల వ్యాపార విభాగాలు కీలక వృద్ధిని సాధించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. అంతర్జాతీయ ఇంటీరియర్స్ బ్రాండ్ పారాడోర్ వ్యాపారం కూడా వచ్చే మూడు, నాలుగేళ్లలో రెట్టింపు కాగలదన్నారు. అర్జెంటినా, జర్మనీ సహా భారత్‌లో మొత్తంగా 32 తయారీ యూనిట్లను



కలిగి ఉన్నామన్నారు.

ఆ కంపెనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ విజయ్ లహోటి మాట్లాడుతూ.. తమ కంపెనీ 1946లో హెచ్ఐఎల్ లిమిటెడ్ పేరుతో తొలి తయారీ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పిన విషయాన్ని గుర్తు చేశారు. హెచ్ఐఎల్ లిమిటెడ్‌ను ఇటీవలే బిర్లానూ లిమిటెడ్‌గా మార్చామని వెల్లడించారు. తమ వ్యాపారంలో తెలుగు రాష్ట్రాలు కీలక వాటాను కలిగి ఉన్నాయన్నారు. ఇక్కడ ఏఏసీ బ్లాక్స్, పానెల్స్, బోర్డు అమ్మకాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. పైపుల రంగంలో ప్రతీ ఏడాది 70 శాతం వృద్ధిని సాధిస్తున్నామన్నారు.

హైదరాబాద్‌కు కాథే పసిఫిక్ సేవలు పునరుద్ధరణ

నవ తెలంగాణ - హైదరాబాద్

విమానయాన సేవల సంస్థ కాథే పసిఫిక్ హైదరాబాద్ నుంచి హాంకాంగ్‌కు నాన్ స్టాప్ ప్రయాణాలను ప్రారంభించినట్టు వెల్లడించింది. ఇది భారత్‌లో తమ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయనుందని కాథే దక్షిణాసియా రీజినల్ జనరల్ మేనేజర్ రాకేష్ రైకర్ తెలిపారు. గురువారం ఇక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాథే పసిఫిక్ ఇప్పుడు ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నైల నుంచి సేవలు అందిస్తోందని.. తాజాగా హైదరాబాద్



నుంచి ఈ సేవలు తిరిగి ప్రారంభం కావడంతో భారత్‌లో ఐదు నగరాల నుంచి సంస్థ స్వస్థలమైన హాంకాంగ్‌కు అనుసంధానించే కీలక క్యారియర్‌గా తన పాత్రను పటిష్టం చేస్తుందన్నారు.

ఎఐ వల్లే జొమాటోలో ఉద్వాసనలు

న్యూఢిల్లీ: కృత్రిమ మేధా (ఎఐ) వల్లే జొమాటోలో వందలాది ఉద్యోగులు ఊడినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఆ కంపెనీ 600 మంది కస్టమర్ సపోర్ట్ ఉద్యోగులను తీసేసిన విషయం తెలిసిందే. ఎఐ ప్రభావంతో ఇంకెంతమంది ఉద్యోగాలు ఊడొచ్చోనని వారు ఆందోళనలో ఉన్నారు. చాలా మంది ఉద్యోగులను మార్చడానికి జొమాటో అసోసియేట్ ఆక్సలరేటర్ ప్రోగ్రామ్ అనే ప్లాన్‌ను ఆ సంస్థ అమలు చేస్తోంది. దీనివల్ల ఉద్యోగంలో చేరిన ఏడాదికే చాలా మందిని తీసేశారు. గురుగావ్, హైదరాబాద్ ఆఫీసుల్లో పనిచేసిన చాలా మంది ఉద్యోగాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.

మోటాన్ కార్యకలాపాల విస్తరణ

చెన్నయ్ : ప్లాస్టిక్ ప్రాసెసింగ్ పరిశ్రమ వినూత్న పరిష్కారాలను అందించే మోటాన్ గ్రూప్ భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించినట్లు తెలిపింది. చెన్నయ్‌లో తమ అత్యాధునిక తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతీయ ప్లాస్టిక్ రంగం పెరుగుతున్న డిమాండ్లను తీర్చడంలో కీలక పాత్ర పోశించనుందని పేర్కొంది. నూతన ప్లాంట్ కోసం దాదాపు రూ.17 కోట్ల పెట్టుబడులు పెట్టామని తెలిపింది.

పర్యావరణాన్ని హరించింది బీఆర్ఎస్సే

- లక్షలాది ఎకరాల్లో చెట్లను నరికిన చరిత్ర వారిది : ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో లక్షలాది ఎకరాల్లో చెట్లను నరకడం ద్వారా పర్యావరణాన్ని చెరబట్టారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఫారెస్ట్ కన్సర్వేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఏ)కు విరుద్ధంగా 2016 నుంచి 19 వరకు తెలంగాణలో 12,12,753 చెట్లను తొలిగించారని ఇటీవల పార్లమెంట్‌లో ఒక ఎంపీకి ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో కేంద్ర ప్రభుత్వం తెలిపిందని పేర్కొన్నారు. దేశంలో చెట్లను నరికేసిన రాష్ట్రాల్లో తెలంగాణ టాప్ -3 లో ఉందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని హితవు పలికారు. అధికారంలోకి వస్తే హెచ్‌సీయూ భూములను కాపాడతామంటూ ఆ పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలు హాస్యాస్పదమని పేర్కొన్నారు. తమ సర్కార్ యూనివర్సిటీకి చెందిన ఇంచు భూమి కూడా తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ సంబంధం లేని భూముల విషయంలో విద్యార్థులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఫేక్ ఫోటోలు, వీడియోలతో సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, యువతకు ఉపాధి అవకాశాలను పెంచాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యక్తిగత దూషణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను వెంటనే విడుదల చేయాలి : ఐద్వా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హెచ్‌సీయూ భూములను ప్రయివేటు సంస్థలకు అప్పజెప్పకూడదంటూ విద్యార్థి సంఘాలు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకుని విద్యార్థి నాయకులను అరెస్టు చేయటాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తేయాలనీ, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ప్రొఫెసర్లు, వివిధ రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు ఆందోళనలు చేస్తున్నాయని తెలిపారు. వీటిని ఏమాత్రం పట్టించుకోకుండా ఆందోళన కారులను దుర్మార్గంగా అరెస్టులు చేసి, మహిళలు ఆడపిల్లలని చూడకుండా అసభ్యంగా, దురుసుగా పోలీసులు ప్రవర్తిస్తూ లాటి ఛార్జ్, అరెస్టులు చేశారని పేర్కొన్నారు. విద్యార్థి నాయకులను ఇద్దరిని జైల్లో వేశారని తెలిపారు. ప్రభుత్వ భూమిని విద్యార్థుల కోసం కేటాయించాలనీ, వన్యప్రాణులను రక్షించాలనీ, అటవీ సంపదను కాపాడుకుందామంటూ పోరాడుతున్నవారిపై కేసులు పెట్టడమేంటని ప్రశ్నించారు. అక్కడ 144 సెక్షన్ విధించటం, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని తెలిపారు.

ఐదోతరగగతి గురుకుల సెట్ 2025 ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఐదో తరగతి గురుకుల సెట్ 2025 ఫలితాలను విడుదల చేసినట్టు టీజీసెట్ 2025చీఫ్ కన్వీనర్ డాక్టర్ వీఎస్ అలుగు వర్షిణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్, టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్, టీజీఎంటీపీడబ్ల్యూఆర్ఈఐఎస్, టీజీఆర్ఈఐఎస్ ఐదో తరగతిలో ప్రవేశం కోసం గత నెల ఫిబ్రవరి 23న రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. విడుదల చేసిన ఫలితాల్లో సీట్లు పొందిన ఎస్సీ , ఎస్టీ , బీసీ, ఓసి కేటగిరికి చెందిన విద్యార్థులు 36,334కాగా, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 89,246, పరీక్షకు హాజరైన విద్యార్థులు 84చ672, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకులాలో ఐదో తరగతిలో చేరేందుకు వున్న సీట్ల సంఖ్య 51,408 మంది అని తెలిపారు. ఇదివరకే ప్రత్యేక కేటగిరికి చెందిన (1944) విద్యార్థుల ఫలితాలను వెల్లడించిన సంగతి విధితమే. ఇక మిగిలిన వివిధ కేటగిరీలకు చెందిన 13 ,130 సీట్లకు గాను ఫలితాలను దశల వారీగా విడుదల చేయనున్నట్టు తెలిపారు.

బెంగాల్‌లో 24 వేల నియామకాల రద్దు

- ఉపాధ్యాయ నియామకాల్లో అక్రమాలు
- తృణమూల్ సర్కార్‌కు సుప్రీం చీవాట్లు

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో 2016లో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది నియామకాల ప్రక్రియలో భారీ ఎత్తున అక్రమాలు చోటుచేసుకోవడం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో దాదాపు 24 వేల టీచర్ల, నాన్ టీచింగ్ నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నియామకాల కోసం నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. నియామక ప్రక్రియలో అక్రమాలు జరిగిన కారణంగా 23,123 నియామకాలను రద్దు చేస్తూ గతేడాది ఏప్రిల్ 22న హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును మమత ప్రభుత్వం ఆశ్రయిం చింది. పలువురు అభ్యర్థులు కూడా పిటిషన్లు దాఖలు చేశారు.

వీటిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ఫిబ్రవరి 10న తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. గురువారం తీర్పు వెలువరించింది. ఆ నియామక ప్రక్రియను కలుషితమైనది, కళంకమైనదిగా అభివర్ణించింది. హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకునేందుకు సరైన కారణాలు లేవని పేర్కొంది. ఆ నియామకాలు చెల్లవని స్పష్టంచేసింది. అయితే, ప్రభావిత ఉపాధ్యాయులకు కాస్త ఊరట కల్పించింది. ఈ నియామక ప్రక్రియ కింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు అప్పటివరకు అందుకున్న వేతనాలు, ఇతర భత్యాలను తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని వెల్లడించింది. అలాగే, మూడు నెలల్లో కొత్తగా టీచర్ల నియామకాలు పూర్తి చేయాలని సుప్రీంకోర్టు మమతా ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే, వికలాంగ ఉపాధ్యాయులకు మానవతా కోణంలో ఊరట కల్పించింది. వారు విధుల్లో కొనసాగొచ్చని స్పష్టంచేసింది. అలాగే, ఈ కుంభకోణం వ్యవహారంపై మరింత సమగ్ర దర్యాప్తు జరపాలని గతంలో హైకోర్టు సిబిఐను ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ బెంగాల్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరుపుతామని ధర్మాసనం పేర్కొంది.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి

- 40 ఏండ్లు దాటినవారు మరింత జాగ్రత్త
- స్త్రీలకు డీజీపీ జితేందర్ సూచన
- పోలీసుశాఖలోని మహిళా సిబ్బందికి
- డీజీపీ ఆఫీసులో మెడికల్ క్యాంపు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ఆరోగ్య విషయంలో మహిళలు శ్రద్ధ వహించాలని రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. ప్రత్యేకించి 40 ఏండ్లు దాటిన వారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి డీజీపీ కార్యాలయంలో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ... మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య పరీక్షల ద్వారా వ్యాధుల్ని ముందుగానే గుర్తించడం వల్ల సత్వర చికిత్సకు అవకాశం ఉంటుందన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న వారే కాకుండా 40 ఏండ్లు దాటిన మహిళలు తప్పనిసరిగా ఏడాది, రెండేండ్లకోసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని డీజీపీ జితేందర్ సూచించారు. సీఐడీ చీఫ్ శిఖాగోయల్, ఏడీజీ మహేశ్ భగవత్, ఐజీ ఎం. రమేశ్, ఏఐజీ సీఓఓ కాప్రి జలోట, పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డీజీపీతో యువ ఐఏఎస్‌ల భేటీ

- జితేందర్‌తో ఆయన కార్యాలయంలో సమావేశం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్‌తో యువ ఐఏఎస్‌లు సమావేశమయ్యారు. తెలంగాణ క్యాడర్‌కు కేటాయించిన 2023 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్‌లు ఓరియెంటేషన్‌లో భాగంగా డీజీపీతో ఆయన కార్యాలయంలో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పోలీసింగ్‌కు సంబంధించిన వివిధ అంశాలపై యువ ఐఏఎస్‌లకు డీజీపీ వివరించారు. పోలీస్, ఇతర ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం ప్రాముఖ్యతను అధికారులకు తెలిపారు

అకాల వర్షంతో అగచాట్లు

- కల్లాల్లో తడిసిన ధాన్యం, మిర్చి
- విరిగిన చెట్లు, రోడ్లపై పారిన వరద
- రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం
- భారీ వర్షంలోనూ పునరుద్ధరణ పనుల్లో విద్యుత్ సిబ్బంది

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ముఖ్యంగా రైతులకు తీవ్ర నష్టం సంభవించింది. కల్లాలు, మార్కెట్ యార్డుల్లోని ధాన్యం, ఎండుమిర్చి వర్షానికి తడిసిపోయాయి. దీనితో అన్నదాతలు కుదేలయ్యారు. మరో రెండ్రోజులు రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఆరెంజ్ హెచ్చరికల్ని జారీ చేసింది. భారీ వర్షంతో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉలిక్కి పడింది. ఉద్యోగులు ఆఫీసుల నుంచి ఇండ్లకు బయల్దేరే సమయంలో ఒక్కసారిగా కుండపోత వర్షం పడటంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. చాదర్‌ఘాట్ రోడ్ అండర్ బ్రిడ్జ్ కింద ఆర్టీసీ బస్సు వర్షం నీటిలో చిక్కుకుంది. తీవ్ర ఆందోళన చెందిన ప్రయాణికులు కిటికీల్లోంచి బస్సు పైకి ఎక్కారు. ఇంజన్ మునగడంతో బస్సు స్టార్ట్ కాక అక్కడే నిలిచిపోయింది. బంజారాహిల్స్‌లో ఫ్లెక్సీలు తెగి కరెంటు వైర్లపై పడటంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అనేక ప్రాంతాల్లో కరెంటు వైర్లపై చెట్లు విరిగి పడ్డాయి. ట్రాన్స్‌ఫార్మర్లు బ్రేక్ డౌన్ అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా విద్యుత్ డిమాండ్ పడిపోయింది. పవర్ గ్రిడ్ నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి, ఫ్రీక్వెన్సీని సరిచేశారు. భారీ వర్షంలోనూ విద్యుత్ ఉద్యోగులు ఎక్కడికక్కడ చెట్లను తొలగించే పనులు చేపట్టారు. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కూడా వర్షాల వల్ల సహాయక చర్యలు చేపట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారుల్ని ఆదేశించారు. పలు ప్రాంతాల్లో మూడు, నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయాలు ఏర్పడ్డాయి. ప్రజలు కరెంటు స్తంభాలు, వైర్లకు దూరంగా ఉండాలని టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ విజ్ఞప్తి చేశారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్నామని ఆయన 'నవతెలంగాణ'కు చెప్పారు. రోడ్లపై నీటి ప్రవాహాలు తగ్గాకే ప్రయాణాలు కొనసాగించాలని వాహనదారులు, పాదచారులకు సూచించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై సిట్ మొదటి సమావేశం

- డీజీపీ కార్యాలయంలో పలు కీలక అంశాలపై చర్చ
- అనుసరించాల్సిన విధానాలపై భవిష్యత్ కార్యాచరణ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కట్టడి విషయంలో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తన మొదటి సమావేశాన్ని ఏర్పాటు చేసింది. డీజీపీ కార్యాలయంలో ఇది జరిగింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కట్టడికి ప్రభుత్వ ఆదేశాల మేరకు డీజీపీ జితేందర్ సిట్ ఏర్పాటు చేసిన విషయం విదితమే. సీఐడీ చీఫ్ శిఖాగోయల్ పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో సిట్ ఏర్పాటు చేస్తు డీజీపీ నాలుగు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సిట్‌లో సభ్యులుగా ఉన్న ఐజీ ఎం. రమేష్, ఎస్పీలు సింధు శర్మ, వెంకట లక్ష్మి, అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్, డీఎస్పీ శంకర్‌తో సీఐడీ చీఫ్ గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. సిట్ సభ్యులతో పలు కీలక అంశాలపై చర్చించిన శిఖాగోయల్.. బెట్టింగ్ యాప్స్ కట్టడికి అనుసరించాల్సిన విధానాలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. రాష్ట్రవ్యాప్తంగా బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించి నమోదయ్యే కేసుల దర్యాప్తునకు ప్రత్యేక ఫార్మాట్ రూపొందించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా బెట్టింగ్ కేసులు దర్యాప్తు జరిపే విచారణ అధికారులతో సిట్ మరోసారి సమావేశం కానుంది. బెట్టింగ్ యాప్స్ ప్రకటనల్ని నిరోధించడం, తదితర విషయాలపై సిట్ దృష్టి సారించింది. పోలీస్‌తోపాటు ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల సహకారంతో బెట్టింగ్ యాప్స్ కట్టడిపై సమగ్ర నివేదిక రూపొందించి 90 రోజుల్లోగా డీజీపీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిట్ నివేదిక అందజేయనుంది.

ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్టులు దుర్మార్గం

- విద్యార్థులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలి
- 400 ఎకరాల భూమిని హెచ్‌సీయూ పేరుతో రిజిస్ట్రేషన్ చేయాలి :ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)కు చెందిన 400 ఎకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ తెలిపింది. భూముల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను బుధవారం అర్ధరాత్రి నుంచే ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమని విమర్శించింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. హెచ్‌సీయూ భూములను కార్పొరేట్ శక్తులకు అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేసి బుల్డోజర్, జేసీబీలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. దాన్ని అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసిందని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఎర్రం నవీన్‌ను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు ఎక్కడ ఉన్నాడో చెప్పకుండా, ఫోన్ లాక్కుని హించించారని తెలిపారు. తర్వాత రిమాండ్‌కు పంపారని పేర్కొన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నదని తెలిపారు. పోలీసు బలగాలతో వర్సిటీని నిర్బంధించిందని పేర్కొన్నారు. శాంతియుత కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే పోలీసులు అర్ధరాత్రి నుంచి హైదరాబాద్ సహా వివిధ జిల్లాల్లో ఎస్ఎఫ్ఐ నాయకులను సుమారు 298 మందిని ముందస్తు అరెస్టు చేశారని విమర్శించారు. ఇది దుర్మార్గపు చర్య అని తెలిపారు. ప్రజా పాలనలో నిర్బంధాలు ఉండబోవంటూ అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించిందని పేర్కొన్నారు. ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్లి మరీ విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలని కోరారు.

సుప్రీం స్టేను స్వాగతించిన ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)లో జరగుతున్న విధ్వంసాన్ని, చెట్లను నరకడాన్ని ఆపాలనీ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దంటూ సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ స్వాగతించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ 400 ఎకరాలను కార్పొరేట్ శక్తులకు అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు స్టేతోనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆ వర్సిటీకి 400 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ, నియంతృత్వ చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తేయాలని కోరారు. విద్యార్థుల పోరాటాల ద్వారానే ఈ స్టే విధించారని తెలిపారు. పోరాడిన విద్యార్థి లోకానికి జేజేలు ప్రకటించారు.

ఆస్తుల వివరాలు బహిరంగ పర్చనున్న 'సుప్రీం' జడ్జీలు

న్యూఢిల్లీ : భారత ప్రధాన న్యాయమూర్తితో సహా సుప్రీంకోర్టు జడ్జీలంతా తమ ఆస్తుల వివరాలను ఇక బహిరంగపర్చనున్నారు. ఈ నెల 1న ప్రధాన న్యాయమూర్తి నివాసంలో జరిగిన ఫుల్ కోర్ట్ మీటింగ్‌లో జడ్జీలు ఈ మేరకు ఏకగ్రీవంగా ఒక అంగీకారానికి వచ్చారు. సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్ ద్వారా జడ్జీలు తమ ఆస్తులను బహిరంగ పర్చాలనే ప్రతిపాదనను జడ్జీలు ఆమోదించారు. దీని ప్రకారం ఇప్పటికే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా సహా 30 మంది జడ్జీలు తమ ఆస్తులకు సంబంధించి డిక్లరేషన్లను సమర్పించారు. వీటిని త్వరలోనే సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నారు. అయితే ఆస్తుల ప్రకటనను ఉంచడం స్వచ్ఛంద ప్రాతిపదికన ఉంటుందని వెబ్‌సైట్ తెలిపింది.


వరల్డ్ చాంపియన్‌గా శ్రీ చైతన్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అమెరికా నాసా ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025 లో శ్రీ చైతన్య స్కూల్ వరుసగా 13వ సారి విజయ దుందుభి మ్రోగించింది. ప్రపంచవ్యాప్తంగా 25 దేశాలు పాల్గొన్న ఈ పోటీల్లో ఇండియాకు మొత్తం 60 అవార్డులు రాగా అందులో 50శాతం అంటే 30 అవార్డులు ఒక్క శ్రీ చైతన్య విద్యార్థులే సాధించటం ద్వారా ఇండియాను ప్రపంచ నెంబర్ వన్‌గా నిలబెట్టారని శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సీమ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరుసగా మూడవసారి కూడా శ్రీ చైతన్య స్కూలు క్యాష్ అవార్డులను గెలుచుకోవటం, గర్వకారణమని పేర్కొన్నారు. ఇంతవరకు ప్రపంచంలో ఏ విద్యాసంస్థ ఇటువంటి ఘనత సాధించలేదని తెలిపారు. శ్రీ చైతన్య స్కూలు, ఈ కాంటెస్టులో ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులతో సహా 30 అవార్డులను గెలుచుకుందని తెలిపారు. తమ స్కూలు నుండి ఈ 30 అవార్డ్ విన్నింగ్ ప్రాజెక్టులలో 369 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలను ఇంతటి ఘన విజయాన్ని అందించటంలో భాగస్వాములైన విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బందిని ఆమె ఈ సందర్భంగా అభినందించారు.

27న జరిగే పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి


- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్
- బాలకిషన్ రచించి పాడిన రజతోత్సవ పాటల సీడీ ఆవిష్కరణ



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలిపారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రజతోత్సవ కార్యక్రమాల నేపథ్యంలో పార్టీ అధినేత కేసీఆర్ సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవెల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో గురువారం ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బహిరంగ సభ, పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణపై సమావేశంలో చర్చించారు. అలాగే, జిల్లాలోని పలు అంశాలపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రచయిత, గాయకుడు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం చేసిన బండెనక బండి కట్టి-గులాబీల జెండ పట్టి.." బీఆర్ఎస్ రజతోత్సవ పాటను కేసీఆర్ ఆవిష్కరించారు. రజతోత్సవం సందర్భంగా పాటలు, కళారూపాల్ని రూపొందించాలని కేసీఆర్ రసమయికి సూచించారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్‌కుమార్, జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యేలు డా. కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి, అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, కరీంనగర్, సిరిసిల్ల, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల పార్టీ అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, తోట ఆగయ్య, జోగు రామన్న, బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

వరి కోత మిషన్‌లో ఇరుక్కుని బాలుడు మృతి



(ఫైల్)

నవతెలంగాణ -మల్దకల్

వరి కోత మిషన్‌లో ఇరుక్కుపోయిన బాలుడు ప్రాణం కోల్పోయాడు. ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని మేల్పల్లి గ్రామంలో జరిగింది. ఎస్ఐ నందికర్ తెలిపిన వివరాల ప్రకారం.. హరిజన రాజు పొలంలో వరి చేను కోసేందుకు మిషన్ వచ్చింది. అక్కడకు హరిజన రాజు, భార్య అఖిల, కుమారుడు జీవన్ కుమార్(6) వెళ్లారు. మిషన్ వరి కోయడం ప్రారంభించడంతో భార్యాభర్తలిద్దరూ పక్కకు వెళ్లారు. కానీ, బాలుడు అకస్మాత్తుగా మిషన్ దగ్గరకు వెళ్లడంతో అందులో ఇరుక్కుపోయాడు. మిషన్ నడుస్తుండటం వల్ల రెప్పపాటులో బాలుని తల, మొండెం వేరయ్యాయి. ఈ మేరకు బాలుని తండ్రి రాజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. హార్వెస్టర్ డ్రైవర్‌పై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నందికర్ తెలిపారు.

బాలుడి దారుణ హత్య

- రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పరిధిలో ఘటన



(ఫైల్)

నవతెలంగాణ-రాజేంద్రనగర్

పదిహేనేండ్ల బాలుడి తలపై బండరాయితో మోది దారుణంగా హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మీరాలం చెరువు సమీపంలో ఒక బాలుడు మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించగా.. అతని తలపై బండరాయితో మోది దారుణంగా హత్య చేసినట్టు గుర్తించారు. బాలుడి ఫొటోలు తీసి వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయగా ఆ బాలుడు స్థానికంగా నివసించే రొఫిక్ కుమారుడు రహీం(15)గా గుర్తించారు. రహీం ఎలాంటి పని చేయకుండా జులాయిగా తిరుగుతూ ఉండేవాడు. అతన్ని వేరే ప్రాంతంలో హత్య చేసి ఇక్కడ పడేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. అయితే స్థానికంగా ఉన్న యువకుల మధ్య గంజాయి మత్తులో జరిగిన గొడవలో ఈ బాలుడు హత్య జరిగి ఉండొచ్చని స్థానికులు ఆరోపించారు. ఈ మేరకు బాలుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జార్ఖండ్‌లో 21 మంది జువెనైల్స్ పరారీ

- గార్డులపై దాడి, సీసీటీవీ కెమెరాల ధ్వంసం

రాంచీ : ఒక అబ్జర్వేషనల్ హోమ్ గేటును పగలగొట్టి, గార్డులపై దాడి చేసి 21 మంది జువెనైల్స్ పారిపోయిన ఘటన జార్ఖండ్‌లో చోటు చేసుకుంది. ఈ క్రమంలో వారు సిసిటివి కెమెరాలను కూడా ధ్వంసం చేశారు. పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలోని చైబాసాలో అబ్జర్వేషనల్ హోమ్ వద్ద మంగళవారం సాయంత్రం 5 గంటలకు జరిగిన ఈ ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. హేమంత్ సోరెన్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. పారిపోయిన వారిని వెంటనే పట్టుకోవాలని, ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు నిర్వహించాలని మాజీ ముఖ్యమంత్రి బాబులాల్ మరాండి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విచారణ జరుగుతోందని పోలీసులు తెలిపారు. పారిపోయిన వారిలో నలుగుర్ని పట్టుకున్నట్లు తెలిపారు. వీరిలో ముగ్గురు వారి తల్లిదండ్రుల వద్దకు వెళ్లగా, మరొకర్ని స్థానికుల సహాయంతో పట్టుకున్నారు. మిగిలిన వారందర్నీ కూడా పట్టుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

ఎసీబీకి చిక్కిన డిఎం అండ్ హెచ్‌ఓ

గుజరాతీపేట : తమ శాఖలోనే పనిచేస్తున్న వికలాంగ ఉద్యోగి నుంచి లంచం తీసుకుంటూ శ్రీకాకుళం జిల్లా డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ తెన్నేటి బాలమురళీకృష్ణ గురువారం ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఎసిబి డిఎస్‌పి రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం... శ్రీకాకుళం రూరల్ మండలం కళ్లేపల్లి పిహెచ్‌సి సీనియర్ అసిస్టెంట్ ఆదివరపు కాంతమ్మ పలు కారణాలతో గతేడాది అక్టోబరు నుంచి ఈ ఏడాది జనవరి వరకు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఆమెకు తిరిగి మూవ్‌మెంట్ ఆర్డర్ ఇవ్వాలని డిఎం అండ్ హెచ్‌ఓను ఈ ఏడాది ఫిబ్రవరిలో రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జెడి) ఆదేశించారు. దీనిని అమలు చేయడానికి రూ.20 వేలు ఇవ్వాలని వికలాంగు రాలైన కాంతమ్మను డిఎం అండ్ హెచ్‌ఓ డిమాండ్ చేశారు. దీంతో, ఆమె ఎసిబిని ఆశ్రయించారు. కాంతమ్మ నుంచి డబ్బులు తీసుకొని వాటిని లెక్కపెట్టాలని తన సిసి సురేష్‌కు డిఎం అండ్ హెచ్‌ఓ ఇచ్చారు. ఎసిబి అధికారులు దాడి చేసి ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. డిఎం అండ్ హెచ్‌ఓను, ఆయన సిసిని అదుపులోకి తీసుకున్నారు.

వికలాంగులకు ఇచ్చిన హామీలు
అమలు చేయాలి

మే 24, 25, 26 తేదీల్లో బోధన్‌లో 'వికలాంగుల చట్టాలు-సంక్షేమ పథకాలపై' రాష్ట్ర సదస్సు

33 జిల్లాల నుంచి 500మంది ప్రతినిధులు హాజరు : ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య



నవతెలంగాణ-నిజామాబాద్(బోధన్)

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మే 24, 25, 26 తేదీల్లో బోధన్ పట్టణంలో వికలాంగుల చట్టాలు-సంక్షేమ పథకాలపై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.బస్వరాజు పాటిల్ తెలిపారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గైని రాములు అధ్యక్షతన బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో అడివయ్య మాట్లాడారు. వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో 1,98,426 మంది పింఛన్లు రద్దయ్యాయని, ఇందులో 24,378 మంది వికలాంగులు ఉన్నారని తెలిపారు. రద్దు చేసిన పింఛన్లను వెంటనే పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్లో వికలాంగుల పింఛన్ల పెంపు కోసం నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. కొత్తగా దరఖాస్తు చేసిన 24.85లక్షల పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, 25 శాతం అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్టాండ్స్, బస్సులను వికలాంగులు వినియోగించుకునే విధంగా మార్చాలని డిమాండ్ చేశారు. సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి వికలాంగునికి యూనిక్ డిసెబుల్డ్ ఐడీ కార్డు జారీ చేయాలన్నారు. 21 రకాల వైకల్యాలు కలిగిన వారికి సర్టిఫికెట్స్ జారీ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం వల్ల వికలాంగులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో వికలాంగులకు చేర్చాలని డిమాండ్ చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

మే 24, 25, 26 తేదీల్లో బోధన్ పట్టణంలో రాష్ట్ర సదస్సు..

వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాలపై మే 24, 25, 26 తేదీల్లో బోధన్ పట్టణంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు అడివయ్య తెలిపారు. ఈ సదస్సుకు 33 జిల్లాల నుంచి 500 మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. రాష్ట్ర సదస్సు నిర్వహణ కోసం ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యం బస్వారాజ్, జిల్లా అధ్యక్షులు గైని రాములు, జిల్లా కార్యదర్శి యేశాల గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే నజీర్, ఎన్‌పీఆర్‌డీ మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మి, భాను, జిల్లా నాయకులు సంగప్ప, రాజారెడ్డి, రాజయ్య, చంద్, శాంభర్, రాజు, లకన్‌సింగ్, కృష్ణ, గంగోత్రి, రాజేశ్వరి, శ్రీకాంత్, యం గంగాధర్, పి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి జూనియర్
కాలేజీల గుర్తింపునకు దరఖాస్తు

ఆన్‌లైన్‌లో సమర్పణ గడువు మే 4

ఆలస్య రుసుంతో జూన్ 8 వరకు అవకాశం

ఇంటర్ బోర్డు నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల నుంచి 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి అనుబంధ గుర్తింపు పునరుద్ధరణ, అదనపు సెక్షన్ల అనుమతి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. అనుబంధ గుర్తింపు కోసం జూనియర్ కాలేజీలు శనివారం నుంచి దరఖాస్తు చేయాలని తెలిపారు. వాటి సమర్పణ గడువు ఆలస్య రుసుం లేకుండా మే నాలుగో తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.వెయ్యితో అదేనెల 11 వరకు, రూ.ఐదు వేలతో 18 వరకు, రూ.10 వేలతో 25 వరకు, రూ.15 వేలతో జూన్ ఒకటి వరకు, రూ.20 వేలతో అదేనెల ఎనిమిదో తేదీ వరకు దరఖాస్తులను సమర్పించేందుకు అవకాశముందని వివరించారు. జూన్ ఎనిమిది తర్వాత దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు. దరఖాస్తులను నేరుగా ఇంటర్ బోర్డులో సమర్పిస్తే తిరస్కరిస్తామని వివరించారు. ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేయాలని సూచించారు. జూనియర్ కాలేజీల అనుబంధ గుర్తింపు వివరాలను tsbie.cgg.gov.in లేదా acadts-bie.cgg.gov.in వెబ్‌సైట్లలో పొందుపరుస్తామని తెలిపారు. షిఫ్టింగ్ కోసం అదే మండలంలోనే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ఒక మండలం నుంచి ఇంకో మండలానికి కాలేజీ మార్పును చేయబోమని స్పష్టం చేశారు. సొసైటీ పేరు మార్పు, కాలేజీ పేరు మార్పు, బాలుర జూనియర్ కాలేజీ నుంచి కో ఎడ్యుకేషన్ లేదా బాలికల జూనియర్ కాలేజీగా మార్చాలంటే అనుబంధ గుర్తింపుతోపాటే దరఖాస్తు చేయాలని సూచించారు.

కాలేజీలపై జీఎస్టీ భారం

జూనియర్ కాలేజీ అనుబంధ గుర్తింపు ఫీజు, తనిఖీ ఫీజుకు అదనంగా ఎస్‌జీఎస్టీ తొమ్మిది శాతం, సీజీఎస్టీ తొమ్మిది శాతం కలిపి మొత్తం 18 శాతం జీఎస్టీని చెల్లించాలని కృష్ణ ఆదిత్య తెలిపారు. జీఎస్టీ భారం కాలేజీలపైనే పడుతున్నదని యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జూనియర్ కాలేజీ తనిఖీ ఫీజు మున్సిపల్ కార్పొరేషన్లలో రూ.65 వేలు, మున్సిపాల్టీల్లో రూ.50 వేలు, గ్రామ పంచాయతీల్లో రూ.20 వేలు చెల్లించాలని తెలిపారు. ఐదు కాలేజీల కంటే ఎక్కువున్న యాజమాన్యాలు మున్సిపల్ కార్పొరేషన్లలో రూ.75 వేలు, మున్సిపాల్టీల్లో రూ.62,500, గ్రామపంచాయతీల్లో రూ.25 వేలు కట్టాలని కోరారు. అనుబంధ గుర్తింపు ఫీజు మున్సిపల్ కార్పొరేషన్లలో రూ.16 వేలు, మున్సిపాల్టీల్లో రూ.14 వేలు, గ్రామపంచాయతీల్లో రూ.ఐదు వేలు చెల్లించాలని వివరించారు. ఐదు కాలేజీల కంటే ఎక్కువుంటే గుర్తింపు ఫీజు మున్సిపల్ కార్పొరేషన్లలో రూ.20 వేలు, మున్సిపాల్టీల్లో రూ.15 వేలు, గ్రామపంచాయతీల్లో రూ.10 వేలు చెల్లించాలని తెలిపారు. ఒకేషనల్ జూనియర్ కాలేజీలు తనిఖీ ఫీజు మున్సిపల్ కార్పొరేషన్లలో రూ.60 వేలు, మున్సిపాల్టీల్లో రూ.36 వేలు, గ్రామపంచాయతీల్లో రూ.16 వేలు కట్టాలని కోరారు. అనుబంధ గుర్తింపు ఫీజు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీలు, గ్రామ పంచాయతీల్లో రూ.ఐదు వేలు చెల్లించాలని పేర్కొన్నారు. బిల్డింగ్ ఓనర్‌షిప్/కాలేజీ భవనానికి సంబంధించిన రిజిస్టర్డ్ లీజ్ డీడ్ (ఆర్ఎల్‌డీ), ఆమోదించిన భవన ప్రణాళిక (కాలేజీ షిఫ్ట్ అయితే), ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్/ ఫైర్ ఓన్‌వోసీ, ఎఫ్‌డీఆర్ (కార్పస్‌ఫండ్), స్ట్రక్చరల్ సౌండ్‌నెస్ సర్టిఫికెట్, శానిటరీ సర్టిఫికెట్, బోధనా సిబ్బంది ధ్రువపత్రాలు, ఆటస్థలం పత్రం వంటిని తప్పనిసరిగా దరఖాస్తుతోపాటు జతపర్చాలని సూచించారు. ఇతర వివరాల కోసం కాలేజీ యాజమాన్యాలు tsbie.cgg.gov.in లేదా acadts-bie.cgg.gov.in వెబ్‌సైట్లను సంప్రదించాలని కోరారు.

జూన్ 2 నుంచి ఇంటర్ తరగతులు

నవంబర్ 10 నుంచి అర్ధసంవత్సర పరీక్షలు

2026 జనవరి 19 నుంచి ప్రీఫైనల్

మార్చి మొదటివారంలో వార్షిక పరీక్షలు

జూనియర్ కాలేజీల పనిదినాలు 226

వచ్చే విద్యాసంవత్సరం అకడమిక్ క్యాలెండర్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జూన్ రెండో తేదీ నుంచి జూనియర్ కాలేజీలకు కొత్త విద్యాసంవత్సరం (2024-25) ప్రారంభం కానుంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అదే రోజు నుంచి తరగతులను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన జూనియర్ కాలేజీల అకడమిక్ క్యాలెండర్‌ను ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య గురువారం విడుదల చేశారు. మొత్తం 303 రోజులకుగాను ఆదివారాలు, పండుగలు, ఇతర సాధారణ సెలవులు 77 ఉన్నాయని తెలిపారు. వచ్చేవిద్యాసంవత్సరంలో జూనియర్ కాలేజీలకు 226 పనిదినాలుంటాయని స్పష్టం చేశారు. 48వ ఇంటర్ బోర్డు సమావేశం ప్రకారం జూనియర్ కాలేజీల పనిదినాలు 220 వరకు ఉండాలని పేర్కొన్నారు. ఈ ఏడాది నవంబర్ 10 నుంచి 15వ తేదీ వరకు అర్ధసంవత్సర పరీక్షలుంటాయని తెలిపారు. 2026, జనవరి 19 నుంచి 24 వరకు ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహిస్తామని వివరించారు. ఫిబ్రవరి మొదటి వారంలో ప్రాక్టికల్ పరీక్షలుంటాయని తెలిపారు. మార్చి మొదటివారంలో ఇంటర్ వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూనియర్ కాలేజీలకు చివరి పనిదినం మార్చి 31 అని తెలిపారు. ఏప్రిల్ ఒకటి నుంచి మే 31వ తేదీ వరకు వేసవి సెలవులుంటాయని వివరించారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను మే చివరి వారంలో నిర్వహిస్తామని తెలిపారు. 2026-27 విద్యాసంవత్సరంలో జూనియర్ కాలేజీలు వచ్చే ఏడాది జూన్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమవుతాయని వివరించారు.

సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ ఐదు వరకు దసరా సెలవులు, వచ్చే ఏడాది జనవరి 11 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులుంటాయని తెలిపారు.

సెలవుల్లో కాలేజీలను మూసేయాలి

రాష్ట్రంలోని ప్రయివేటు జూనియర్ కాలేజీలన్నీ గతనెల 30 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు వేసవి సెలవుల్లో మూసేయాలని కృష్ణ ఆదిత్య యాజమాన్యాలను ఆదేశించారు. వేసవి సెలవులు, ఆదివారాలు, పండుగలకు ప్రభుత్వం ఆదేశాల ప్రకారం తప్పనిసరిగా సెలవు ప్రకటించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటర్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే జూనియర్ కాలేజీల్లో ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు కల్పించిన కాలేజీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇంటర్ అకడమిక్ క్యాలెండర్‌లో ముఖ్యాంశాలు

- జూన్ 2 నుంచి జూనియర్ కాలేజీలు పున:ప్రారంభం
- నవంబర్ 10 నుంచి 15 వరకు అర్ధసంవత్సరం పరీక్షలు
- జనవరి 19 నుంచి 24 వరకు ప్రీఫైనల్ ఎగ్జామ్స్
- ఫిబ్రవరి మొదటివారంలో ప్రాక్టికల్స్
- మార్చి మొదటివారంలో వార్షిక పరీక్షలు
- ఏప్రిల్ 1 నుంచి మే 31 వరకు వేసవి సెలవులు
- సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5 వరకు దసరా సెలవులు
- 2026, జనవరి 11 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు

ఏప్రిల్ 7న డీలిమిటేషన్‌పై సెమినార్

ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంటు నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణపై ఏప్రిల్ 7న హైదరాబాద్‌లో డీలిమిటేషన్‌పై సదస్సు తెలంగాణ జన సమితి (టీజేఎస్) పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. ఈ సమావేశానికి వీసీకే పార్టీ నేత తిరుమవళన్‌తో పాటు మరి కొందరు ప్రముఖ నేతలు హాజరు కానున్నట్టు చెప్పారు. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాల పెంపు జరిగితే, ఉత్తరాది రాష్ట్రాలకు ఎంపీ స్థానాలు పెరిగి, దక్షిణాది రాష్ట్రాల్లో వాటి సంఖ్య తగ్గే ప్రమాదం ఉందనీ, దక్షిణాది హక్కుల పట్ల జరుగుతున్న అన్యాయంపై సీరియస్ చర్చ జరగాల్సిన అవసరం ఉందని, అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వానం అందజేసినట్టు చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పునర్విభజన ప్రక్రియపై ముందుగానే చర్చ జరగాలనీ, సరైన ప్రణాళిక ఉండాల్సిన అవసరం ఉందని కోదండరాం అన్నారు. కేంద్రం "సమయం దాటిపోయింది" అంటూ తప్పించుకునే అవకాశముందనీ, రాష్ట్రాల తరఫున ముందుగానే గళమెత్తాల్సిన అవసరం ఉందని తెలిపారు. సెమినార్‌కు అన్ని రాజకీయ పార్టీల నేతలు, నిపుణులు హాజరు కావాలని, ఈ చర్చను విజయవంతం చేయాలని కోదండరాం కోరారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులపై లాఠీచార్జి జరిపిన తీరును కోదండరాం తీవ్రంగా ఖండించారు. ఇది సరైన చర్య కాదనీ, విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీల్లో నిర్బంధం మంచిది కాదనీ, విద్యార్థులకు స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. భూముల రక్షణ, పర్యావరణ పరిరక్షణ రెండు వేర్వేరు అంశాలనీ, ఈ రెండింటిని కలిపేయడం వల్లే సమస్యలు వచ్చాయని కోదండరాం అభిప్రాయపడ్డారు. పర్యావరణ పరిరక్షణ మన తొలి ప్రాధాన్యతగా ఉండాలనీ, కానీ భూముల రక్షణను దాని నుంచి వేరుగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. కంచ గచ్చిబౌలి, దామగుండం విషయాల్లోనూ ఇదే జరిగిందనీ, ఇలాంటి భిన్నమైన అంశాలను కలిపేయడం వల్ల ప్రజలకు అనవసరమైన సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తక్షణ చర్యలు అవసరమనీ, దీనిపై మరో ఆలోచన అవసరం లేదని కోదండరాం పేర్కొన్నారు. ఆందోళనలపై నిషేధం విధించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. మరోసారి అధికారంలోకి వస్తామని కేటీఆర్ కలలు కంటున్నారనీ, కానీ తెలంగాణ ప్రజలు గత పాలనలో ఎదుర్కొన్న అనుభవాలతో చైతన్యవంతులయ్యారని కోదండరాం వ్యాఖ్యానించారు. కలలో ఉండి కేటీఆర్ మాట్లాడుతున్నారనీ, ప్రజల నాడిని సరిగ్గా గ్రహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ధర్మార్జున్, బైరి రమేష్, ముక్కెర రాజు, పల్లె వినయ్, ఆశప్ప, రాష్ట్ర నాయకులు ప్రకాష్ గౌడ్, హనుమంత్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేపాల్‌లో తగ్గుతున్న దారిద్ర్య రేటు

మెరుగుపడుతున్న పలు జీవన ప్రమాణాలు



ఖాట్మండు : ప్రస్తుత సంవత్సరంలో నేపాల్ దారిద్ర్య రేటు 5.6శాతానికి తగ్గుతుందని ప్రపంచ బ్యాంక్ భావిస్తోంది. నేపాలీయుల రోజువారీ ఆదాయం 3.65 అమెరికా డాలర్లుగా వుంది. గత దశాబ్ద కాలంలో పేదరిక నిర్మూలనకు నేపాల్ చేస్తున్న కృషిని ప్రపంచ బ్యాంక్ ప్రశంసించింది. 2022లో 7.5శాతంగా వున్న పేదరికం రేటును ప్రస్తుత సంవత్సరంలో 5.6కి తగ్గించడం ద్వారా గణనీయమైన పురోగతిని సాధించిందని పేర్కొంది. 'దుర్భర దారిద్ర్యం (రోజుకు 2.15 డాలర్లు) దాదాపుగా కనుమరుగైంది.' అని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. నేపాల్ అభివృద్ధిపై తాజా సమాచారం పేరుతో వెలువరించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడించింది. పేదరికాన్ని తగ్గించడంలో వలసలు, చెల్లింపుల ముఖ్య పాత్ర పోషించాయని పేర్కొంది. నేపాల్ వ్యాప్తంగా పలు కోణాల్లో ప్రమాణాలు మెరుగుపడ్డాయని నివేదిక పేర్కొంది. విద్యుత్ సదుపాయం చాలామందికి అందుబాటులోకి వచ్చిందని, ప్రభుత్వ ఆస్పత్రులకు దూరాలు తగ్గాయని, మరింత విస్తారంగా రహదారుల సౌకర్యాలు వచ్చాయని పేర్కొంది. అయితే ఇంకా అనేక సవాళ్ళు మిగిలే వున్నాయని నివేదిక హెచ్చరించింది. అధికంగా వున్న నిరుద్యోగ రేటు, తీవ్రమైన అసమానతలు, ఆర్థిక, వాతావరణ మార్పులను తట్టుకోలేని సున్నితమైన పరిస్థితులు ఇవన్నీ కూడా తీవ్ర సవాళ్లేనని, వీటివల్ల ఇప్పటివరకు సాధించిన ప్రయోజనాలు తుడిచిపెట్టుకుపోయే ప్రమాదముందని హెచ్చరించింది. 2022-23కి సంబంధించి నేపాల్ జీవనప్రమాణాల సర్వే నాల్గవ నివేదిక ప్రకారం 2023లో 20.27శాతం మంది జనాభా దారిద్ర్య రేఖకు దిగువున జీవిస్తున్నారు. ఆనాడు వీరి రోజువారీ ఆదాయం కేవలం 1.9 డాలర్లే. వినిమయం ధోరణి ప్రాతిపదికన తాము సర్వే చేశామని, కానీ ప్రపంచ బ్యాంక్ అనుసరించిన పద్ధతులు అందుకు భిన్నంగా వున్నాయని గణాంక కార్యాలయ ప్రతినిధి ధుండి రాజ్ లామిచానె వ్యాఖ్యానించారు.

'మిట్టల్' స్టీల్ ప్లాంట్‌కు
ఏపీ క్యాబినెట్ ఆమోదం

వైజాగ్ ప్లాంట్ వద్ద రాష్ట్ర పోలీసులు

స్టార్ హోటళ్లలో బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు

జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు

అమరావతి : రాష్ట్రంలో మెస్సర్స్ ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. అనకాపల్లి జిల్లాలోని మిట్టల్ కంపెనీ కోరినట్లు డిఎల్‌పురం వద్ద 2.9 కిలోమీటర్ల వాటర్ ఫ్రంట్‌తో ఒక క్యాప్టివ్ పోర్టు ఏర్పాటుకు కూడా ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. క్యాప్టివ్ పోర్టు అనుమతి కోసం కాకినాడ గేట్వే పోర్టు లిమిటెడ్ (కెజిపిఎల్)కు సంబంధించిన పోర్టు రాయితీ ఒప్పందంలోని క్లాజు నెం 30.1.1 (ఇండియన్ పోర్టు యాక్ట్-1908)ను సవరించినట్లు మంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఎటువంటి అడ్డంకులూ లేకుండా నిర్దేశిత సమయంలో పూర్తిచేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారని వెల్లడించారు. తమ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం కాకుండా చూడటమే కాక, కరెంట్ బిల్లు రూ.2,400 కోట్లను ఈక్విటీగా మార్చేందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. అందువల్లే స్టీల్ ప్లాంట్ మార్చిలో లాభాలను ఆర్జించిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ పోలీసింగ్ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వ పోలీసులను స్టీల్‌ప్లాంట్ వద్ద సెక్యురిటీగా ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని చెప్పారు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఎదురు దెబ్బ : ఈసీ అధ్యక్షురాలు

బ్రస్సెల్స్ : యురోపియన్ యూనియన్‌తో సహా యావత్ ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఎదురుదెబ్బ అని యురోపియన్ కమిషన్ (ఈసీ) అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ వ్యాఖ్యానించారు. "అనిశ్చిత వ్యాప్తి చెందుతుంది. రక్షణ వాద చర్యలు మరింత పెరగడానికి దారి తీస్తుంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలు విపత్కర పర్యవసానాలు ఎదుర్కొంటారు." అని వ్యాఖ్యానించారు.

అమెరికాతో చర్చలకు సుముఖం : చైనా

"కీలకమైన ఆర్థిక, వాణిజ్య అంశాలపై అమెరికాతో చర్చలకు చైనా సుముఖంగా వుంది. సమాన స్థాయిలో చర్చలు, సంప్రదింపుల ద్వారా పరస్పర ఆందోళనలను పరిష్కరించుకుందాం." అని చైనా వాణిజ్య శాఖ ప్రతినిధి హె యాడాంగ్ చెప్పారు.

పరస్పర వాణిజ్య చర్యలు తీసుకునేందుకు అనుమతించేలా బిల్లు తెచ్చిన బ్రెజిల్

ట్రంప్ సుంకాలు ప్రకటించిన గంటల వ్యవధిలోనే బ్రెజిల్ కాంగ్రెస్ ఒక బిల్లును ఆమోదించింది. విదేశీ ఆంక్షలకు వ్యతిరేకంగా పరస్పర వాణిజ, పర్యావరణ చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వాన్ని అనుమతిస్తూ ఈ బిల్లు రూపొందించారు. ఈ బిల్లును అధ్యక్షుడు ఇంకా ధృవీకరించాల్సి వుంది. అయితే చర్చలకు, సంప్రదింపులకు బ్రెజిల్ సిద్ధంగా వుందని అధికారులు తెలిపారు.

దక్షిణాఫ్రికా ఆందోళన

అమెరికా చర్యలపై దక్షిణాఫ్రికా గురువారం ఆందోళన వ్యక్తం చేసింది. వాణిజ్యానికి, భాగస్వామ్య సంక్షేమానికి ఇవొక అవరోధమని వ్యాఖ్యానించింది. అమెరికాతో పరస్పర లబ్ది చేకూర్చే వాణిజ్య సంబంధాలకు తాము కట్టుబడి వున్నామని దక్షిణాఫ్రికా అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటనలోపేర్కొంది.

సింగపూర్‌లో వాణిజ్య ఆందోళనలను పెంచిన టారిఫ్‌లు

ట్రంప్ ప్రభుత్వం విధించిన కొత్త టారిఫ్‌ల వల్ల వాణిజ్యానికి సంబంధించి మరిన్ని ఆందోళనలు పెరిగాయని సింగపూర్‌లోని మూడింట రెండు వంతుల వాణిజ్య మండళ్ళు పేర్కొన్నాయి. తమ కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం వుంటుందని 70శాతానికి పైగా వాణిజ్య మండళ్ళు పేర్కొనగా, ఈ భారాన్ని ప్రజలకు తరలించేస్తామని దాదాపు 50శాతం మండళ్లు తెలిపాయి. ఈ టారిఫ్‌ల వల్ల అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బ తింటాయని 90శాతం వాణిజ్య మండలుల సభ్యులు పేర్కొన్నారు.

క్వారీ లీజు ముగిసినా కబ్జాకు యత్నం

- నాలా కబ్జాపై ఫిర్యాదులు
- క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలోని ప్రభుత్వ భూములను గురువారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. గాజులరామారం గ్రామంలో క్వారీ లీజులు ముగిసినా ఖాళీ చేయకుండా కబ్జాకు ప్రయత్నిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఆ పక్కనే ఉన్న స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ భూమి కబ్జాలు కూడా పరిశీలించారు. ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 78 ఎకరాల వరకు లీజుకు తీసుకున్న వారితో వచ్చేవారం సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం శేరిలింగంపల్లి మండలం నల్లగండ్ల చెరువు నాలాను పరిశీలించారు. నాలా విస్తీర్ణం తగ్గకుండా చూడాలని, అక్కడ పోసిన మట్టిని తొలగించాలని వెర్టెక్స్ నిర్మాణ సంస్థను ఆదేశించారు. నాలా విస్తీర్ణంతోపాటు బఫర్ జోన్‌కు ఆటంకం రాకుండా నిర్మాణం చేపడతామని వెర్టెక్స్ వారు హామీనిచ్చారు. తర్వాత గోపన్నపల్లి గ్రామంలో మేమేల్లకుంట కబ్జాకు గురవుతుందన్న ఫిర్యాదును కూడా పరిశీలించారు. రాజేంద్రనగర్ మండలం పుప్పాలగూడలోని మామా సాని కుంటను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. సర్వే నంబర్ల ప్రకారం చెరువు హద్దులపై వచ్చిన ఫిర్యాదులను అధికారులతో సమీక్షించారు.